కొరిగాడు



నాగప్పగారి సుందరరాజు కథలు

SHOUT
SHARE
IT

దావ

ముందుమాట

1. సంస్కృత భాషా సామ్రాజ్యవాదంపై మాదిగోడి దాడి
   - డా॥ కొల్లూరి చిరంజీవి I

2. దళిత్ ఈస్థటిక్స్ పట్టుకున్న మాదిగోడు
   - కోయి కోటేశ్వరరావు XII

3. కథా శిల్పంలో నూతన విప్లవం
   - దార్ల వెంకటేశ్వరరావు XV

ఉపోద్ఘాతము

4. ఇది నిజాల నిప్పల తప్పెట
   - నాగప్పగారి సుందర్‌రాజు 2

మాదిగోడు కతలు

5. బోడెద్దుకత 8
6. గుండేలక్కకత 10
7. సాట్టకాళ్ళు సద్దుగుణముకత 12
8. సెలివోడికత 14
9. జోరేసావుకత 17
10. పోడేపోడు 21
11. నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద 26
12. ఈరారెడ్డి మనుమురాలుమింద మొనుసుండాది 33
13. పీర్లపండగనాడు యేమయ్యేద్దంటే..... 37
14. మద్దికేరిమార్తమ్మకత యంతమందికి తెలుసప్పా! 42

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

"స్వాతంత్ర్యానంతరం తెలుగు కథ వస్తువులో, శిల్పంలో సంయోజనంలో, సందేశంలో గొప్ప విస్తృతిని, పరిణతిని సాధించింది... వస్తు విస్తృతిలో, సంవేదనలోనూ సంక్లిష్టతను, సంకీర్ణతను కూడా సాధించింది" అని ఇటీవలే ఎక్కడో చదివినట్టు గుర్తు.

కాని....

ఎన్ని విశేషణాలు ఉపయోగించి విశ్లేషించినా తెలుగుతనంలేని కథ 'తెలుగు కథ' మాత్రం కాలేదు.

ఎలాగూ ప్రస్థావన వచ్చింది కాబట్టి 'తెలుగు కథ' వరకే కాకుండా 'తెలుగు సాహిత్యం' గురించీ, 'భారత దేశంలో - భాషా సమస్య' గురించి కూడా లోతుకువెళ్ళి అధ్యయనం చేయడం అవసరం.

సంస్కృత భాషా సామ్రాజ్యవాదంపై మాదిగోడి దాడి

"నా కతలు అచ్చేస్తున్నాను. మీరు దానికి ముందుమాట వ్రాయాలి అని" సుందర్రాజు అడిగినప్పుడు-'సరే! అని ఒప్పుకున్నప్పటికీ 'నేనే వ్రాయాల్సిన అవసరం ఉందా?' అన్న ప్రశ్న నన్ను తొలుస్తూనేఉంది. ఒకటి, రెండుసార్లు నా సందేహాన్ని కూడా ఆయనతో వ్యక్తం చేసాను. ' తప్పకుండా వ్రాయాల'ని పట్టుబట్టాడు. అందుకు తగిన మూల్యం కూడా చెల్లించాడు. ఫలితంగా 'మాదిగోడు' ప్రచురణ రెండు నెలలు ఆలస్యమయింది.

పట్టువదలని సుందర్రాజు బేతాళున్ని చెట్టుదింపి నా భుజాన వేసి తన చేతులు దులుపు కున్నాడు.

చివరకు బేతాళుడు నాచేత మౌనభంగం చేయించాడు.

ఈ నా మౌనానికి వయస్సు రెండు దశకాలు.

వ్రతం ఎలాగు చెడింది. ఫలితమైన దక్కించుకోవాలి కదా! ఇక లాభంలేదని కలం విదించాను.

ఎక్కడ నుండి మొదలెట్టాలివ్వడు?

ఎక్కడో ఎందుకు..... సుందర్రాజుతోనే మొదలిడితే పోలే. 'మాదిగోడు' కదా నా మౌనభంగానికి కారణం.

● ● ●

ముష్టయ్య పల్లె క్రితం కర్నూల్ జిల్లాలోని 'నేమకల్లు' లోని మాదిగేరిలో పుట్టిన ఓ మాదిగోడు కాలక్రమేణ సెంట్రల్ యూనివర్సిటీ లీసెర్చి స్కాలర్ అయినాడు తెలుగులో అధ్యాపకుడుగా కావలసిన వాడు పరిశోధకుడై కవిగా మారాడు. దొరగళి పురుగు 'ప్యూపా' దశలో 'సీతాకోకచిలకగా రూపాంతరం చెందినట్టు ఈ కవి యమస్వీడుగా కథకుడైపోయాడు.

ఈ కథకుడే మన కోసం మళ్ళీ 'మాదిగోడై' మానవ సమాజపు పునాదులను పెళ్లగించి, అట్టడుగున సమాధిచేయబడిన మానవ విలువల యొక్క కడు దయనీయమైన స్థితిని విపులంగా చూపడానికి, కర్నూల్ జిల్లా లోని మొలగవల్లి మాదిగకొట్టాల నుండి మద్దికెర వరకు మనల్ని రెక్కపుచ్చుకుని మరీ లాక్కుపోతాడు.

చాలా వరకు కథల్లో 'కథానాయకుడు' మేకప్ చేసుకొని మరీ మనముందుకొస్తాడు. ఎందుకంటే కథ సాంప్రదాయనుసారం కథానాయకుడు, కథనం, మెలోడ్రామా, యింకా ఎన్నెన్నో అంశాలను కలిపి ఈస్ట్‌మన్ కలర్‌లోనో, టెక్నికలర్‌లోనో, కనీసం గేవా కలర్‌లో మనముందు ప్రొజెక్ట్ చేయాలి కాబట్టి.

'మాదిగోడు' కతుల్లో కథానాయకుడెక్కడా మనకు కనబడడు. కథకుడే మన వెనకాలుండి మనల్ని ముందుకు తోసుక పోతాడు. అంచేత కథకుడే కథానాయకుడైనాడు. అంటే సుందర్రాజు కతుల్లో మాదిగోడే కథానాయకుడై మనల్ని నడిపిస్తాడు. కాదు... కాదు..... బరబరా ఈడ్చుకు పోతాడు సారంగమార్గాన. ఈ 'భాషా సారంగమార్గం' పాడుబడి, చీకటిగా, పాత వాసనతో మెలికలు తిరుగుతూ సాగుతుంది. అందుకే ఈ ప్రయాణం ప్రారంభంలో మందకొడిగా, ఇబ్బందిగా సాగుతుంది. అలవాటు పడుతున్న క్రమంలో వేగాన్ని పుంజుకుంటుంది. అది వేరే విషయం.

రంగుల తళుకుబెళుకులకు అలవాటుపడిన మన కళ్ళకు కొద్దిగా యిబ్బందే..... 'మాదిగోడు' చిత్రీకరణ అంతా బ్లాక్ ఎండ్ వైట్‌లోనే, ఎందుకంటే, ఇది జీవితం కనక.

మాదిగోడు కథకుడే కాదు. చాయాగ్రాహక చిత్రకారుడు కూడా. మనల్ని తోలుకెళ్తున్నవ్వడు "మడసంగా కెమెరా లోడ్ చేసుకొని, సంకలో పెట్టుకొని మరీ బయలుదేరాడు. అందుకే ఈ మాదిగోడు నాటక కర్త అయితే మరీ రాణించే అవకాశం ఉంది. సుందర్రాజుకు నా నలహా కూడా అది.

ఊహా చిత్రకారుడికీ, చాయగ్రాహక చిత్రకారుడికీ ఒక తేడా ఉంది. చాయగ్రహణంలో 'వాస్తవం' చెక్కు చెదరదు. లేని రంగులు వచ్చి చేరవు ప్రతి సీన్ యథాతథంగా భద్రపరచబడుతుంది. అందులోని ప్రతి అంశాన్ని మనం క్షుణ్ణంగా పరీక్షించడానికి, పరిశీలించడానికి అవకాశాన్ని కలిగిస్తుంది.

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

ఇంతవరకు గుర్తింపు పొందిన కథకులందరికీ జీవితాన్ని అన్ని కోణాల్నుండి చూడగల్గిన అవకాశం లేదు. ఎందుకంటే జీవితంలోని అన్ని అంచులకు చేరగల్గడం, అక్కడ బాలెన్స్‌డ్‌గా నిలబడి క్లిక్ చేయగల్గడం కూడా చేతకావాలి. అందులో అంటరానితనపుటంచుల్లో చేరుకోవాలంటే రచయితలుగా గుర్తించబడుతున్న చాలా మందికి ఈ విషయం కనీసం ఊహకందని విషయంగా మిగిలిపోతుంది.

ఈ పుణ్యభూమిలో మానవ జీవితం ప్రారంభమయ్యేదే అక్కడ నుండి మరి.

నేను మెడిసిన్ చదువుతున్న రోజుల్లో చదివిన ఒక కథ చెబుతానిక్కడ. 'సిఫిలిస్' (ఇదొక సుఖరోగము)పై పరిశోధన జరుపుతున్న ఒక శాస్త్రజ్ఞుడు. సిఫిలిస్ సోకినప్పుడు మనిషి శరీరం వచ్చే మార్పులు, వ్యాధి లక్షణాలు వివరించడానికి 'సిఫిలిస్ సూక్ష్మక్రిమి'ని తన శరీరంలోకి ఇంజెక్ట్ చేసుకొని, ఆ వ్యాధి వలన కలిగే బాధల్ని భరిస్తూ ప్రతి దశలో వస్తున్న మార్పుల్ని వివరంగా విశదీకరించాడు. ఆ క్రమంలోనే సిఫిలిస్‌కు మందు కూడా కనిపెట్టబడింది.

అంటే ఆరోగ్యవంతుడైన శాస్త్రవేత్త వ్యాధిగ్రస్తుడై ఒక ఘనమైన కార్యాన్ని సాధించగలిగాడు. అయితే ఈ వేదభూమిలో అంతటి చిత్తశుద్ధి, త్యాగశీలతకల రచయిత ఎంత ప్రయత్నించినా కూడా కులం మార్చుకోలేడు కుళ్ళి కంపుకొడుతున్న వ్యవస్థటంచుల్లోకి పయనించనూ లేరు. 'మహాత్మా' గాంధీలాగా గుడ్డలిప్పుకుని గోచి పెట్టుకొని, బోసి నవ్వులు నవ్వుతూ, హరిజన వాడల్లో కాలం గడపవచ్చు. లేదా ఎర్ర జండాను తుపాకి బైనెట్‌కు చుట్టుకుని, గొంగడి కప్పుకొని ఓ రెడ్డి కామ్రేడ్ మాదిగేరిలోనో, మాదిగవాడలోనో, మాల పల్లెలో తల దాచుకొని ఉండొచ్చు, ఒక బ్రాహ్మణ మేధావి కాల్పిక వర్గం నియంతృత్వంపై కలలు కనవచ్చు. జగన్నాథుని రథచక్రాలను భూమార్గం పట్టించవచ్చు. కాని అదే గుడిసెల్లో, కొట్టాల్లో బతులీడుస్తున్న మాదిగ స్త్రీల గుండెల్లో చెలరేగుతున్న తుఫాను భీభత్సపు తుంపురులు కనీసం వాళ్ళను తాకనుకూడా తాకలేవు. అంటరానితనం యొక్క అనుభవాన్ని కనీసం ఊహాత్మకంగానైనా పొందలేరు. అది వాళ్ళ తప్ప కాదు. వాళ్ళు పుట్టిన కులం ఆ బాధ్యతను స్వీకరించస్తుంది. అయితే ఆ కులాన్ని ఒదల్చుకోలేకపోవడం, అందుకు ప్రయత్నించక పోవడం, కనీసం ఆ దిశగా ఆలోచించక పోవడం వాళ్ళ బలహీనత. దాన్ని వర్గ సమాజపు సమస్యగా చిత్రించబూనడం, సమస్యకు అసలు కారణం భూమిపై (బేస్‌లో) కాక, ఆకాశం (ఉపరితలం)లో చూపడం వాళ్ళ అజ్ఞానాన్ని, కుహనాతత్వాన్ని, కుల తత్వాన్ని వ్యక్తం చేస్తుంది.

అందుకే డప్పకొట్టి, దండోరా వేసి మరీ చెప్పాల్సి వస్తుంది 'కుల సిఫిలిస్‌తో' కుళ్ళి కంపుకొడ్తున్న బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థని విశ్లేషించాలన్నా, దాని మూలాలను వెతకాలన్నా దానిని శస్త్ర చికిత్స చేయాలన్నా ఈ వ్యాధిగ్రస్తపు సమాజాన్ని రక్షించాలన్నా ఒక మాదిగోడో, మాలోడో, డక్కలోడో, చాకలోడో, మంగలోడో, కమ్మరోడో, గొండ్లోడో, నేతకాడో, కటికోడో, దూదేకులోడో... లేదా ఇలాంటి శూద్రుడో, అతి శూద్రుడో పూనుకోవాలి. అట్టడుగు సమాజం నుండి రచయితలు రావాలి. సామాజిక విప్లవ కారులు ఉద్భవించాలి. తప్పెట పుల్లలతో, చర్నకోలతో, మంగలి కత్తితో, కమ్మరి తిత్తితో, మడ్డుకత్తితో, తుడుందెబ్బతో, మాదిగోడి గూటంతో తిరగరాయాలి.

సరిగ్గా చెప్పాలంటే తెలుగు సాహిత్యం ఇంత కాలంగా అందుకోసమే ఎదురు తెన్నులు చూస్తూ ఉంది. ఇక ఇప్పడు చూడండి. అసలు సిసలైన తెలుగు రచనలు కాలం ప్రారంభమవుతున్న సత్తాఉన్న విమర్శకులారా కాచుకోండి. నూతన శకానికి స్వాగతం పలకడానికి సిద్ధంకండి. తెలుగు సాహిత్యాన్ని సాంప్రదాయవాదుల ఖైదునుండి , బ్రాహ్మణవాదుల కబంధ హస్తాలనుండి తెలుగు సాహిత్యాన్ని విముక్తి చేయడానికి సన్నద్ధం కండి. అయితే ఆ పని ఎవరు చేస్తారు? అందుకు అర్హులెవరు? అన్న ప్రశ్నలు కొందరిని వేధిస్తుండవచ్చు.

ఆ ప్రశ్నలకు జవాబు చెప్పడానికన్నా ముందు తెలుగు సాహిత్యం ఈ విప్లవాత్మక మార్పుకు లోనవుతున్న ఈ తరుణంలో తెలుగు సాహిత్య చరిత్రను ఒకసారి ఆత్మావలోకం చేసుకుందాం, అది రెండు రకాలుగా అవసరం.

ఒకటి: తెలుగుసాహిత్యంలో చోటుచేసుకున్న మార్పులు - వాటికి కారణాలు - సమాజంపై దాని ప్రభావం - దానికున్న పరిమితులను అంచనా వేయడానికి అవకాశమేర్పడుతుంది.

రెండు: వస్తురీత్య కాని, శిల్పం రీత్య కాని, భాషాపరంగా కాని, ప్రయోజన రీత్యాకాని, భిన్నభిన్న ప్రక్రియలనుపయోగించడంలో కాని విప్లవాత్మక మార్పులు ఎందుకు రాలేక పోయాయి? అందుకు తగిన కారణాలనన్వేషించడంతో పాటు, ఇప్పడందుకు అనుకూలించిన భౌతిక పరిస్థితులను, లీడ్ (Lead)చేస్తున్న సామాజి శక్తుల, వ్యక్తుల (Subjective factors) ప్రాధాన్యతను సరిగ్గా అంచనా వేయడానికీ, తద్వారా ఆ పరిణామక్రమాన్ని శాస్త్రీయంగా నిర్ధేశించడానికి ఈ ఆత్మవలోకం ఎంతగానో ఉపయోగిస్తుంది. అంతేతప్ప గతాన్ని అవహేళన చేయడానికి మాత్రం కాదు.

నన్నయ్యల నుండి విశ్వనాథుల వరకు, శ్రీశ్రీల నుండి విరసం కవుల వరకూ, ఆ వరుసక్రమంలో వచ్చిన దళిత రచయితల వరకూ, మధ్యకాలంలో వచ్చిన వేమనలు, ఉన్నవలు, గురజాడలు, చిలకమర్తులు, దాసుపాలు... ఇంకా... ఇంకా... ఎందరివో రచనలు, జీవిత చరిత్రలు కలిపితే తెలుగు సాహిత్యానికి ఒక రూపం ఏర్పడుతుంది.

ఇందులో తెలుగు సాహిత్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళారన్న క్రెడిట్ కొందరికి దక్కితే, సాహిత్యాన్ని ప్రజలకు దగ్గరగా తీసుకెళ్ళారన్న క్రెడిట్ ఇంకొందరికి దక్కితే, ప్రజా జీవితాన్ని తమ సాహిత్యంలో కొంత వరకు ప్రతిబింబింప చేయగలిగారన్న క్రెడిట్ మరికొందరికి దక్కింది.

ఏది యేమయినా ఇవి కొంతవరకు మాత్రమే కరెక్ట్. తెలుగు సాహిత్యాన్ని సమూలంగా మార్చి, విప్లవాత్మక మలుపు నిచ్చిన ఘనత మాత్రం వీరికెవరికి దక్కదు.

అందుకు చారిత్రకంగా ముఖ్య కారణాలు రెండు.

ఒకటి: బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థ సాహిత్యాన్ని కొద్ది శాతం ప్రజలకు మాత్రమే పరిమితం చేసింది.

రెండు: ఈ సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చే నూతన సామాజిక శక్తులు ఉద్భవించి, రూపుదిద్దుకోవడం ఇటీవలే ప్రారంభమయింది.

కాబట్టి చారిత్రకంగా ఆ పరిస్థితులు ఏర్పడి, ఇప్పడిప్పడే వేళ్ళూనుకొని, పటిష్టవంతమవుతున్నాయి.

అందుచేత యింత కాలంగా జరిగిన ప్రయత్నాలకు, ఆ లీడ్ (Lead) తీసుకున్న సాహిత్య కారులకు ఉండిన పరిమితులే అడ్డంకులుగా, వాటికి బ్రేకులేస్తూ వచ్చాయి.

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

గతానికి భిన్నంగా ఇప్పడు ఉద్భవిస్తున్న నూతన సామాజిక శక్తులు, సామాజిక మార్పుకోసం ఉద్యమిస్తున్న దశలో విప్లవాత్మక సాహితీ శక్తులతోపాటు, నూతన సాహిత్యప్రక్రియల ఆవశ్యకత కూడా ఎంతగానో ఏర్పడింది. పర్యవసానంగా ఈనాడు తెలుగు సాహిత్యంలో కూడా విప్లవాత్మక మార్పులకు అనుకూల వాతావరణం ఏర్పడింది.

ఈ సందర్భంగా తెలుగు సాహిత్య చరిత్రను క్లుప్తంగా అవలోకిద్దాం. ఎందుకంటే చరిత్ర క్రమాన్ని మార్చాలనుకునే శక్తులు, చరిత్రను అధ్యయనం చేయడంతోపాటు, అందులో నుండి గుణపాఠాలు నేర్చుకోవడం తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది.

తెలుగు సాహిత్య చరిత్రను బ్రాహ్మణవాదులైన సాంప్రదాయవాదులలో ఒక్కొక్క వర్గం, ఒక్కొక్క రకంగా వర్గీకరించింది. సంస్కృత భాషా సామ్రాజ్యవాదానికి (Linguistic Imperialism) ఏజెంట్లయిన వీరు తెలుగు సాహిత్యంలోని చారిత్రక దశలను వారికి అనుకూలమైన రీతిలో వర్గీకరించారు.

సంస్కృత భావ ప్రభావంతో తెనిగించిన సాహిత్యకారుల పేర్లతో మాత్రమే తెలుగు సాహిత్యచరిత్రను యుగాలుగా విభజించడం వీరి వాదనలోని hallowness ను బయటపెడ్తుంది.

అలాంటప్పడు ఏ ప్రాతిపదికపై ఈ వర్గీకరణ జరగాలి అన్న ప్రశ్నకు ముందు జవాబు చెప్పకోవాలి. అంటే అనువాద సాహిత్యాన్ని, అనుసరణ సాహిత్యాన్ని, కొంత సృజనాత్మకత కలిగిన అనువాద సాహిత్యాన్ని మాత్రమే పరిణామాలకు తీసుకోవడం వాళ్ళ మూర్ఖత్వానికి నిదర్శనమవుతుంది తప్ప చరిత్రను విశ్లేషిండం మాత్రం కాదు.

ఏ ప్రాంతంలోనైనా అక్కడి భాషా - సాహిత్యంపై, అక్కడ జరిగే సామాజిక, సాసంస్కృతిక, రాజకీయ, మత పరమైన ఉద్యమాల ప్రభావంతో పాటు, జాతీయ అంతర్జాతీయస్థాయిలో చోటు చేసుకుంటున్న మార్పులతోపాటు, ఇతర భాషా సాహిత్యాలను ప్రభావితం చేస్తున్న అంశాల యొక్క ప్రభావం కూడా ఉంటుంది.

పై అంశాలతో పాటు తెలుగు భాషా పుట్టుక, దాని భాషా కుటుంబం, ఆ భాషా కుటుంబంలోని ఇతర భాషలతో గల సంబంధాలు, భాషా సాహిత్య పరిణామం, సాంస్కృత భాషా సామ్రాజ్యవాదం యొక్క దాడి, దానికి వ్యతిరేకంగా జరిగిన, జరుగుతన్న పోరాటాలు, ఆ క్రమంలో తెలుగు సాహిత్య విలువల ప్రామాణికతను నిర్ణయించడంలో వస్తున్న మార్పులూ, మొదలైన విషయాలనన్నింటిని పరిగణలోకి తీసుకోవడం ద్వారా ఈ వర్గీకరణ జరగాల్సి ఉంటుంది

ఆ రకంగా ఆలోచించినట్టయితే ఇప్పటి వరకున్న తెలుగు సాహిత్య చరిత్రను స్థూలంగా నాలుగు దశలుగా విభజించవచ్చు.

మొదటిదశ: **ప్రాచీన తెలుగు సాహిత్య తొలిదశ:** క్రీ. శ. 11వ శతాబ్దానికి ముందు దశ,

రెండవ దశ: **ప్రాచీన తెలుగు సాహిత్య మలి దశ.** క్రీ.శ. 11 నుండి 19వ శతాబ్దాల మధ్యకాలం,

మూడవ దశ: **ఆధునిక తెలుగు సాహిత్య తొలి దశ:** క్రీ.శ. 19వ శతాబ్దారంభం నుండి రెండవ ప్రపంచ యుద్ధారాంభం వరకు.

నాలుగవ దశ: **ఆధునిక తెలుగు సాహిత్య మలిదశ.** రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభ నుండి ఇటీవల వరకు. అంటే రమారమి గత యాభై ఏళ్ళ తెలుగు సాహిత్య చరిత్ర

అయిదవ దశ: **తెలుగు సాహిత్యంలో విప్లవ దశ.** ఒక దశాబ్దకాలంగా తెలుగు సాహిత్యంలో కానవస్తున్న మార్పులతో ఈ నూతన దశ ప్రారంభమయింది. దీనికేపేరు పెట్టాలన్నది భావి (తెలుగు సాహిత్య) చరిత్రకారులు నిర్ణయిస్తే బావుంటుంది.

ఇక్కడే చాలామంది బహుశ diliberate గా అంశాన్నొకదాన్ని గమనికలోనికి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే జానపద సాహిత్యం. తెలుగు మాండలికాలపై నాటికీ, నేటికీ దీని ప్రభావం ప్రగాఢంగా ఉంది.

I. ప్రాచీన తెలుగు సాహిత్య తొలిదశ: ఈ దశకు చెందిన తెలుగు సాహిత్యం మనకు లభ్యమయ్యే రికార్డులలో దాదాపు లేదనే చెప్పవచ్చు. అందుకోసం పరిశోదనులు జరపాల్సిన అవసరం ఉంది అందులో బాగంగానే ఆకాలానికి సంబంధించిన తెలుగు సాహిత్యం లభ్యం కాకపోవడానికి కారణాలను కూడా అన్వేషించాలి.

ఆరవ శతాబ్ధం నుండి తొమ్మిదవ శతాబ్ధ మధ్య కాలంలో బౌద్ధంపై లోపలినుండి, వెలుపలనుండి భౌతికంగా పెద్ద ఎత్తున జరిగిన దాడుల యొక్క ప్రభావం తెలుగు గడ్డపై కూడా పడింది అంతవరకు తెలుగుపై, 'పాళి' ప్రభావం చాలా ఉండింది. ఆ మధ్యకాలంలోనే తెలుగువారు చాలా వరకు పాళి పదాలను స్వంతం చేసుకున్నారు. అందుకే ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ప్రజలు మాట్లాడే భాషలో (lingua franca) పాళి పదాలు కోకొల్లలుగా మనకు కనిపిస్తాయి. (అవగాహన కోసం 'తెలుగులో పాళి పదాలు' పుస్తకం చదవండి).

బౌద్ధంపై బ్రాహ్మణిజం యొక్క ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి జరిగిన కృషిలో బాగంగానే 'భక్తి ఉద్యమం' దక్షిణాదిన కూడా ఊపందుకుంది దీని ప్రభావం భాషపై కూడా పడింది. ఫలితంగా 'పాళి' భాష ప్రక్కకు నెట్టబడింది.

బ్రాహ్మణిజం దక్షణాదిన క్రమంగా ఎస్టాబ్లిష్ అయి తన ఆధిపత్యాన్ని నెలకొల్పుకుంది. తత్ఫలితంగా సంస్కృతం క్రమంగా తెలుగుపై రుద్దబడింది. ఇవి Linguistic mperialism ఎస్టాబ్లిష్ కావడానికి దోహదం చేసిన చారిత్రక అంశాలు

వైదిక భాషపై ఉత్తర భారతంలో పాళి బాషకు ఏర్పడుతున్న పట్టునుండి వేదబాషను రక్షించడానికి గాను, వైదిక భాషను సంస్కరించి, క్లిష్టతరం చేసి, 'పానిని' వ్యాకరణ, చందస్సులలో బందించి సంస్కృతాన్ని రూపొందించినట్టుగానే తెలుగు గడ్డపై సంస్కృతాన్ని రుద్ది, తెలుగును క్లిష్టతరం చేసి 'గ్రాంధికం'గా మార్చివేసారు ఆ రకంగా స్వచ్ఛమైన అచ్చ తెలుగు స్థానే 'గ్రాందికం' వెలసింది

తెలుగు సాహిత్యాన్ని సంస్కృతం కబలించి వేయడంతో, తెలుగు సాహిత్యం క్రమేణ తన తెలుగుతనాన్ని కోల్పోయి రాజుల ప్రాపకంలో సభామందిరాలలో మాత్రమే మనగల్గింది. ఆ క్రమంలో అశేష జన బాహుళ్యానికి దూరమయింది కాని జానపద సాహిత్యం పరిస్థితి వేరు పురాణాలను మినహాయిస్తే మిగతా జానపద సాహిత్యం నిండా తెలుగుతనపు సుహాసనలు నేటికీ గుబాళిస్తునే ఉన్నాయి

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

ఇంకా జాగ్రత్తగా పరిశీలించినట్టయితే ఇతర ద్రావిడ భాషలైన తమిళ, కన్నడ, మళయాళ, తుళు భాషల చారిత్రక మూలాలు, వాటి ప్రాచీన సాహిత్యం లభ్యమవుతున్నది. తెలుగు ప్రాచీన సాహిత్యం కాని, దాని చారిత్రక మూలాలు కాని లభ్యం కాకపోవడానికి తెలుగుపై సంస్కృతం యొక్క దాడిగానే ప్రధాన కారణం. ఆ రోజుల్లో గ్రంధ దహనాల వరకు ఈ దాడి కొనసాగిందంటే, సంసంస్కృత భాషా సామ్రాజ్యవాద దురహంకారం ఎంత తీవ్రదశకు చేరుకుందో అర్థమవుతుంది.

2. ప్రాచీన తెలుగు సాహిత్య మలిదశ: 11వ శతాబ్దంలో నన్నయ్య భట్టుతో ప్రారంభమయి, పందొమ్మిదవ శతాబ్దం వరకు కొనసాగింది. బ్రాహ్మణీయ సాహిత్యకారులు దీన్ని అనేక యుగాలుగా విభజించడానికి ప్రయత్నించారు

కొంత కాలం పూర్తిగా అనువాద సాహిత్యం, ఇంకొంత కాలం అనుసరణ సాహిత్యం, మరికొంతకాలం సృజనాత్మకతను మేళవించి అనువాద సాహిత్యాన్ని సృష్టించినప్పటికీ, ఈ సుదీర్ఘ దశలో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు సాహిత్యం సంస్కృతం యొక్క కబంధ హస్తాలలో బంధిఅయి linguistic Imperialism ముందు తెలుగు సరస్వతి లజ్జతో తలవంచుకొనే పరిస్థితిని ఈ బ్రాహ్మణీయ సాహిత్యకారులు సృష్టించారన్నది అక్షరవాస్తవం. తెలుగు బ్రాహ్మణీయ సాహితీ కారులు మాత్రం ఈ కాలాన్ని తెలుగు సాహితీ చరిత్రలో ఉచ్ఛదశగా పేర్కొంటారు. అంతకన్నా సిగ్గుపడాల్సిన అంశం ఇంకొకటుందా!

ఈ దశలో తెలుగు సాహిత్యంపై సంస్కృతం యొక్క ముద్ర పరిపూర్ణంగా కనబడుతుంది. ముఖ్యంగా అక్షరమాల, వ్యాకరణం, చంధస్సులపై సంస్కృత ప్రభావం మరీ ఎక్కువగా పడింది. పాళీ మేళవింపుకు సంబంధించిన అంశాలను తొలగించడం కూడా జరిగింది. అయితే ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర, నెల్లూరు, గోదావరి ప్రాంతాలలోని జానపద సాహిత్య, తెలుగు మాండలికాలు ఈ linguistic Imperialism దాడినుండి తమను తాము చాలా వరకు రక్షించుకోగలినాయి.

భక్తి ఉద్యమం పేరుతో ఒకవైపు, హిందూ సామ్రాజ్యవాదులు బ్రాహ్మణిజం ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి, కుల వ్యవస్థను పటిష్టపరుస్తూ, సాహిత్య, సాంస్కృతిక కళా రంగాలను తన గుప్పిట పెట్టుకునే ప్రయత్నం తీవ్రంగా జరుపుతూ ఉంటే మరోవైపు జానపద సాహిత్యం తద్భిన్నమైన భావాజాలంతో, తాత్విక చింతనతో వెల్లివెరిసింది. దీనికి ఏ రకమైన రాజపోషణ అగ్రవర్ణ పండితుల మద్దతు కాని లేక పోయినప్పటికీ బహుజన బాహుళ్యం యొక్క పూర్తి మద్దతు ఉండింది. అందుకే నాటి 'జానపదులతెలుగు' జీవ భాషగా రూపు దిద్దుకున్నది

అంతేకాదు బ్రాహ్మణ సాంస్కృతిని నిర్దించే కుల వ్యతిరేక, సాంప్రదాయ వ్యతిరేక పోరాటాలు కూడా ఉద్యమ రూపాల్ని సంతరించుకున్నాయి. మానవీయ విలువల్ని పుణికిపుచ్చుకుని అసలు సిసలైన తెలుగు సాహిత్యం, ఆయా ఉద్యమాల రూపంలో తెలుగుగడ్డపై జీవనదులై ప్రవహించింది. బసవడు, పోతూలూరి, వేమనల 'బహుజనహిత సాహిత్యం,' 'తత్వాలు' ఇందుకు నిదర్శనం. ఇంకా లోతుకుపోయి పరిశోధనలు జరిపినట్టయితే ఎన్నో చారిత్రక సత్యాలు వెలుగు చూస్తాయి. ఇదే కాలాలలో ఉత్తరాదిన కబీర్.... ఇంకా ఎందరో ఇదే బాటలో కనిపిస్తారు.

అంతేకాదు ఆటవిక జాతులు, తెగలకు చెందిన గోండులు, చెంచులు, కోయలకు సంబంధించిన భాషలకు, తెలుగుకూ దగ్గరం సంబంధం కనబడుతుంది. ఈ విషయంలో పరిశోధనలు జరిగినట్టయితే తెలుగు భాషా పరిధి యొక్క విస్తృతి ఎంతగానో పెరగటానికి అవకాశం కనబడుతుంది. ద్రావిడ భాషల విస్తృతిని, ఘనతను తగ్గించడానికి జరిగిన కుట్రకూడా బయట పడుతుంది.

సాంప్రదాయవాదులూ, సంస్కృత భాషా సామ్రాజ్యవాదానికి ఏజెంట్లు, దాని తాబేదార్లయిన బ్రాహ్మణవాదులు మాత్రం వీటిని ససేమిరా ఒప్పకోరు. అయితే సాంప్రదాయ వాదులు, చాంధసవాదులు మార్పునుకాని, నవ్యతనుకాని, ఎప్పడు, ఏ కాలంలో, ఏ దేశంలో మాత్రం ఒప్పకున్నారు గనక! అందులో వేదాలు వల్లిస్తే సాలుకలు కత్తిరించి, వేదాలను విన్నట్టయితే శూద్రుల చెవులలో సీసం పోసిన ఘనచరిత్ర కలిగిన ఈ పుణ్య భూమిలో, తోటి మానవులను అస్పృష్యులను చేసి, ఊరి బయట పెట్టిన వేదభూమిలో ఆధిపత్యాన్ని నెరుపుతున్న ఈ మనువాదులు చచ్చి మళ్ళీ పుట్టినా ఏ రకమైన మార్పును అంగీకరించనుగాక అంగీకరించరు

అందుకే ఈ సామాజిక పరిణామ క్రమంలో ఉద్భవిస్తున్న నూతన సామాజిక శక్తులూ, వారు నిర్మిస్తున్న ఉద్యమాల ద్వారా తాము ప్రభావితులై, తిరిగి ఆ ఉద్యమాలనూ బహుజనావళినీ కూడా ప్రభావితం చేయగలిగిన నూతన సామాజిక విప్లవ రచయితలు, కళాకారులు, చరిత్రకారులు, మేధావులే ఈ కర్తవ్య నిర్వహణకు సాహసించగలరు. వారు మాత్రమే ఇందుకు తగినవారు కూడా.

3. ఆధునిక తెలుగు సాహిత్య తొలి దశ: పంతొమ్మిదవ శతాబ్దారంభంనుండి, అంటే 1850 ప్రాంతం నుండి ఇది ప్రారంభ మయిందనవచ్చు. జాతీయ స్థాయిలో, అంతర్జాతీయంగానూ పలు మార్పులు చోటుచేసుకుంటున్న సమయమిది అమెరికా అప్పటికే స్వతంత్రదేశంగా మారి 70 ఏళ్ళు దాటింది. ఫ్రెంచ్ విప్లవం యూరప్‌ను కుదిపివేసింది.ఇక్ష్వి, పారిస్ కమ్యూన్ 'స్వాతంత్ర్రం, సమానత్వం, సౌభ్రాతృత్వం' స్లోగన్‌తో 'ప్రజాస్వామ్యం ప్రజల హక్కు'న్న సంకేతాన్ని ప్రపంచ దేశాలకు పంపింది. కార్ల్ మార్క్స్ 'కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళికను ప్రకటించాడు. ఇదే సమయంలో అమెరికాలో అంతర్యుద్ధం ముగియడం, చట్టపరం బానిసత్వాన్ని నిషేధించడం కూడా జరిగింది.

ఇండియాలో బ్రిటిష్ రాజరికపు ఆధిపత్యం పూర్తిగా నెలకొంది. రవాణా, వార్తా సాధనాలు అందుబాటులోకి రావడం మొదలయింది భారతీయులు గణనీయమైన సంఖ్యలో విదేశాలకు పోయిరావడం కూడా మొదలయింది. క్రైస్తవ మిషనరీలు ఇండియాలో తమ కార్యక్రమాల్లో భాగంగా విద్యా వ్యాప్తికి తమ కృషిని పెంచారు. కొన్నివేల సంవత్సరాలనుండి నిషిద్ధంగా ఉన్న 'విద్య' శూద్రులకు, అతి శూద్రులకు, స్త్రీలకు లభ్యం కావడం మొదలయింది.

సిపాయిల తిరుగుబాటు తరువాత స్వాతంత్రోద్యమం క్రమంగా ఊపందుకుంటున్న సమయమిది హిందూ సంస్కరణ వాదులు, బ్రహ్మసమాజ్ స్థాపకుడైన రామ్మోహన్ రాయ్, ఆర్యసమాజ్ స్థాపకులైన దయానందసరస్వతి లాంటి వారి ఉద్యమాలతో ప్రభావితుడై అగ్రవర్ణస్త్రీల సమస్యల పట్ల స్పందించిన కందుకూరి వంటి వారు తెలుగు సాహిత్యాన్ని కొంత ప్రభావితం చేసినప్పటికీ బహుజన బాహుళ్యం యొక్క సామాజిక సమస్యల పట్ల మొగ్గుచూపలేక పోయినందున తెలుగు సాహిత్యంలో కథా వస్తువు పరంగా చెప్పకోదగ్గ మార్పులేవి రాలేదు

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

మహారాష్ట్రలో మాత్రం సామాజిక విప్లవ కారుడైన జ్యోతిరావ్‌పులే తదితరుల ఉద్యమాలు, ముఖ్యంగా బహుజనులను (శూద్రులను అతిశూద్రులను) విద్యావంతులను చేసి ఆర్గనైజ్ చేయడంలో). ఆ ప్రభావం సాహితీరంగంపై కూడా పడడం ప్రారంభమయింది. సామాజిక పోరాటాలు క్రమేపి ఊపందుకోనారంభించాయి.

క్రమంగా దేశవ్యాపితంగా 'గ్రాంథికా'నికి కాలం చెల్లేరోజులు ప్రారంభమయినాయి. వ్యవహారిక భాషకు విధిగా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం, సాంప్రదాయ వాదులను క్రమంగా కార్నర్ చేసింది.

తెలుగు సాహిత్యంలోకూడా, వ్యవహారిక భాషలో రచనలు రావడంతో పాటు, శిల్పంలోనూ, కథావస్తువులోనూ మార్పులు రావడం ఉన్నవలు, గురజాడలు, గిడుగులతో ప్రారంభమయింది. అంటరానితనాన్ని కథావస్తుగా తీసుకొని మిశ్రమ దృక్పథంతో దూసుకొచ్చాడు గుర్రం జాషువా అంటరాని కులం నుండి. మరో ప్రక్కనుండి బ్రాహ్మణ వ్యతిరేక భావాజాలంతో త్రిపురనేని రంగ ప్రవేశం చేసాడు.

అంతలోనే ముంచుకొచ్చింది రెండవ ప్రపంచయుద్ధం. అంతకన్నాముందే మొదటి ప్రపంచ యుద్ధంతోనే విముక్తి పొందింది రష్యా. రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాలు విజయం సాధించినప్పటికీ బ్రిటన్ ఘోరంగా దెబ్బతినింది. దాంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఒకడుగు వెనక్కేసింది.

జాతీయంగా అంతర్జాతీయంగా పరిస్థితులు అతివేగంగా మారిపోనారాంబించాయి. ఇతర దేశాలలో ముఖ్యంగా యురోప్ దేశాల భాషా - సాహిత్యాలపై వాటి ప్రభావం ప్రత్యక్షంగా పడింది. అందులో ఆంగ్లం, ఫ్రెంచ్ రష్యన్ భాషా సాహిత్యాలలో చోటు చేనకుంటున్న మార్పుల ప్రభావం ప్రపంచ భాషా సాహిత్యాలపై కూడా పాడచూపనారంభించాయి. ఆ కాలంలో వచ్చిన తెలుగు సాహిత్యం కూడా ప్రపంచానికి లోనయింది.

తెలుగు సాహితీ, కళారంగాలపై, మేధావులపై వామపక్ష భావాల, కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావంతోపాటు, బెంగాళీ, హిందీ సాహితీరంగాలలో చోటు చేసుకుంటున్న మార్పుల ప్రభావం కూడా పెద్ద ఎత్తున తెలుగు సాహిత్యంపై పడసాగింది. ఎందుకంటే తెలుగు సాహిత్యకారులది మొదటినుండీ అనువాద సాహిత్యంలో అందివేసిన చేయి కదా!

తెలుగు నాట సామాజిక ఉద్యమాలకన్నా ఆర్థిక, భూపోరాటాల ఉధృతి పెరిగింది. సహజంగా సామాజిక ఉద్యమాల కన్నా, వర్గ ప్రాతిపదికగా కొనసాగుతున్న ఆర్థిక-రాజకీయ ఉద్యమాలపట్ల తెలుగు సాహితీరంగం ఆకర్షితమయింది. ఈ శతాబ్దంలోనే తెలుగు జర్నలిజం కూడా వెళ్కొనుకోనారంభించింది. ప్రింటింగ్ టెక్నాలజీ కూడా అభివృద్ధి చెందింది. వీటన్నిటి ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలుగు సాహిత్యంపై పడడం ప్రారంభమయింది.

4. ఆధునిక తెలుగు సాహిత్యమిలిదశ: ఈ రకమైన మార్పుల పర్యవసానంగా వచనానికి, వచన కవిత్వానికి ప్రాధాన్యత పెరిగింది. మొట్టమొదటిసారిగా తెలుగు సాహిత్యం ఉద్యమ రూపాన్ని సంతరించుకోవడం మొదలయింది. మరోవేపు తెలంగాణ సాయుధ పోరాటం. వలితంగా శ్రీశ్రీలు, సుంకరలు, కొకులు, దాశరథులు, వట్టికోటలు రంగంలోకి వచ్చారు.

మరోవేపు అరసం, పీపుల్స్ థియేటర్స్, ప్రజానాట్య మండలి మొదలైనవి రూపదిద్దుకున్నాయి. సాహిత్యానికి కళారంగాలు కూడా తోడైనాయి. మరో మూడు దశాబ్దాలు గడిచే క్రమంలో రావిశాస్త్రులు, కారాలు నవలా సాహిత్యంలతో కథారచనలలో కొత్త ఒరవడిని ప్రారంభించారు.

అరవై దశకం చివరలో నక్సల్‌బరీ రగులుకుంది. శ్రీకాకుళం మండింది. వసంత మేఘం గుర్జించింది. భీర్‌భేమ్ రణభూమిగా మారే తరుణం ఆసన్నమయిందనుకున్నారంతా.

అరసం నీరసించినదని విరసానికి రూపాన్నిచ్చారు దిగంబరులు, విశాఖ విద్యార్థులు, సాహితీ మిత్రులు కురువృద్ధులతో కలిసి.

తెలుగు సాహిత్యంలో వర్గశత్రు నిర్మూలన, గెరిల్లా యుద్ధం, ఇన్వార్మర్లు, ఎన్‌కౌంటర్లు కథావస్తువులయ్యాయి.

జానపద కళారూపాల బూజు దులిపి కొత్త సారంతో విప్లవ సాహిత్యం సృష్టించబడింది. అయితే కాలక్రమేణ ఎవరి యిష్టాయిష్టాలతో సంబంధం లేకుండా నేరుగా వెండితెరమీద హీరోల స్టెప్పులకు నేడవి లయను కూర్చిపెడ్తున్నాయి.

విప్లవ సంఘాలతో తెగతెంపులు చేసుకున్న కొంతమంది, తమపై అనాదిగా జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా కొందరు - 'విప్లవ సాహిత్యాని'కి భిన్నమైన దృక్పథంతో 'దళిత వాద సాహిత్యం' 'స్త్రీవాద సాహిత్యం' పేర్లతో తమ కలాలను సాలించారు, 'సంస్కృత భాషా సామ్రాజ్యవాదుల, వారి ఏజెంట్ల గుండియల్ దిగ్గురనంగా.'

పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమయింది. సాహిత్యసంస్థానాధీశుల కొలువుల్లో దూమారం రేగింది.... కాదు.. గగ్గోలు మొదలయింది. తెలుగు భాషా సాహిత్యం పుట్టినప్పటి నుండి ఎన్నడూ లేదీ వాతావరణం!.. ఇంత కన్ఫ్యూజన్!

తెలుగు సాహిత్యంలో నూతన ఘట్టం ప్రారంభమవుతున్నదా?

తెలుగు సాహిత్య చరిత్రలో అయిదవ దశకిది నాందియా?

తెలుగు సాహిత్యం గతంలో ఎన్నెన్నో మలుపులు తిరిగి, ఆ క్రమంలో సంస్కరణ రచయితలు, అభ్యుదయ రచయితలు, దీనజనోద్ధరణ రచయితలు, తిరుగుబాటు రచయితలు, పాంథర్లు, దిగంబరులు, విప్లవరచయితలు, ఇంకా ఎందరెందరో పుట్టుకొ చ్చినప్పటికీ వీరంతా ఒక చారిత్రక కర్తవ్యాన్ని ఎందుకు నిర్వర్తించలేక పోయారు?

అలాంటప్పుడు మరి ఇప్పుడు వస్తున్న ట్రెండ్స్‌ను ఏ రకంగా అంచనా వేయాలి?

ఈ క్రొత్త తరం రచయితలు ఆ బాధ్యతల్ని నిర్వహించగలరా?

విజయకేతనాన్ని ఎగరవేయగలరా?

ఇవి నా భుజంపై నున్న బేతాళుడి ప్రశ్నలు పాపమతని వేదన ఇది. ఇంతకుముందు ఎంతమందిని ప్రశ్నించాడో.. నా మౌనభంగంతో బేతాళుడు విజయమై తిరిగి చెట్టెక్కితే సుందర్రాజు మళ్ళీ శ్రమ పడాల్సి వస్తుందని తెల్సు. తెలిసీ చెప్పకపోతే నా తలవేయి వ్రక్కలవుతుంది. అదీ తెల్సు. బేతాళుడితో సహా మీరంతా కూడా చెవుల రిక్కరించుకొని వినడానికి సిద్ధంగా ఉన్నారని తెల్సు... చివరకు చెప్పడానికే నిర్ణయించుకున్నాను.. స్మశాన ప్రశాంతత అలుముకొని ఉంది

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

"అయితే వినండి....

"దాదాపు మూడువేల సంవత్సరాల క్రితం ఒక ఘోరాతిఘోరమైన అన్యాయం జరిగిపోయింది, భారతగడ్డ మీద..... అంతకన్నా ఘోరం మరొకటి లేదు..... అంతా యింతా అన్యాయం కాదు. ప్రపంచంలో మరెక్కడా ఇంత అన్యాయం జరగలేదు. ఏ దేశ ప్రజలకూ ఇంత అన్యాయం జరగలేదు. ఏ దేశ ప్రజలు కూడా ఇంత దౌర్జన్యాన్ని ఇన్నివేల సంవత్సరాలు భరించలేదు. అందుకే భారతదేశ మూలవాసులను ముద్దుగా 'సహన శీలుర'న్నారు. వారే దస్యులు, సేవకులు, రాక్షసులు, కిరాతకులు, శూద్రులు... అందులో కొందరు... కాలక్రమంలో మనుష్యులుగా బ్రతకగోరి బౌద్ధులుగా మారి... భంగపడి.... అతిశూద్రులయ్యారు. వారే అశ్పృస్యులు. నేడు ముద్దుగా 'దళితుల'ని పిలువబడుతున్నారు. వీరందరూ కలిస్తేనే బహుజనులయ్యారు. ఈ గడ్డకు హక్కుదారులు అసలు సిసలైన భూమిపుత్రులు వీరే. The original inhabitants of India.

"మరి వీరికి జరిగిన అన్యాయమేంటి?

అది ఎలా జరిగింది? "అంటే వీరిని శూద్రులుగా మార్చిన వైనం.

● ● ●

"బలి చక్రవర్తి అమిత దయాళువు. ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకుంటాడన్న ప్రతీతి. బహు ధార్మికుడు దర్మవర్తనుడు. దానశీలి అన్నిటి మించి రుజువర్తనుడు. ప్రాణాలైన వదులుకుంటాడు కాని ఇచ్చిన మాట తప్పడు. అయితేనేం అతడు రాక్షస రాజు.

"పాలు, తేనెలు ప్రవహించకపోయినా అతని రాజ్యంలో గంగా సింధు నదులు ప్రవహిస్తాయి. అవి సారవంతం చేస్తున్న నేలమీద పడ్డాయి దేవతల కళ్ళు ఆకాశమార్గాన పయనిస్తుంటే. అక్కడ దిగుదామనుకున్నారు. తాత్కాలికంగానైనా సంచరిద్దామన్నా అది రాక్షస రాజు రాజ్యం. ఎలా సంచరించగలరు? అందునా అసలే దేవతలాయె. తలకొట్టేసినంత అక్కడకు వెళ్ళి మొరపెట్టుకున్నారు స్వర్గంకన్నా గంగాసింధు మైదానాలే గొప్ప ప్రాంతమని వివరించి మరీ చెప్పారు.

"హిమాలయాలడ్డంగా ఉంటే ఇంతకాలం చూడలేకపోయాడు కాని, ఖైబర్, బొలాన్ కనుమలగుండా తొంగి చూస్తే అతి దగ్గరగా కనబడింది మొహంజదారో, హరప్పల వైభవం. ఈ సింధులోయ నాగరికతే ఇంత గొప్పగా ఉంటే, గంగానది లోతట్టు ప్రాంతం (Tharai Region) ఇంకెలా ఉంటుందో కదా. తొంగోని చూస్తున్న వామనుడి కన్ను ఏకంగా బలి చక్రవర్తి సింహాసనం మీదే పడింది.

"ఎకాఎకిన పయనమయ్యాడు వామనుడు దేవతలు వెంటరాగ.

"వామనుడంటే అజానుభాహుడు. గొప్ప చక్రవర్తి లేదా కనీసం సేనాధిపతి, అసమాన పరాక్రమ శాలి అనుకునేరు! .

"పారపాటు.. మూడడుగుల ఎత్తున్న పిలక బ్రాహ్మడు. కాళ్ళకు పాదరక్షలు. నడుము క్రింద పంచె. నడుము పై భాగాన జందెం తప్ప ఏ ఆచ్ఛాదన లేకపోయినా విభూతి రేకలు, నుదుట నామం. చిరు బొజ్జతో, అనాకారి అయినా, చూడగానే నవ్వు తెప్పిస్తాడు వామనమూర్తి అమాయకంగా కనబడ్తూ. మరి బలి చక్రవర్తి సైన్యాన్ని ఎలా ఎదుర్కోగలడు? ఇంతపెద్ద దేశాన్ని ఏ రకంగా హస్తగతం చేసుకోగలడు? దేవతల కోర్కెను ఎలా తీర్చగలడు? ఇవే కదా మిమ్మల్ని తొలుస్తున్న ప్రశ్నలు?

"ఆ సందేహం కాని, అసలా ఆలోచన కాని వామనుడికున్నట్టు లేదు నిర్వికారంగా ఉందతని ముఖ వర్చస్సు. వామనుడు గొప్ప టక్కులాడి. జిత్తుల రాశి. వృత్తి - బిక్షాటన. స్వర్గంలో ఉండగానే విన్నాడు బలి చక్రవర్తి గురించి. దానకర్ణున్ని మించిన వాడని. అది చాలు కవచకుండలాలు నిలువునా వలువడానికి. "పొట్టివాడి బుర్రలో పుట్టుడు బుద్ధులు" అనే సామెత పుట్టడానికి బహుశ వామనుడే కారణమేమో?

"అంతకన్నా గొప్ప ప్లానుతోనే చేరుకున్నాడు బలి ఆస్థానానికి. చూసీ చూడగానే అలవాటు ప్రకారం కావలసింది కోరుకోమన్నాడు వామనున్ని బలి చక్రవర్తి. అదే అతని బలహీనత. కాదు... కాదు... వామనుడి ప్లస్ పాయింట్

"కేవలం మూడు అడుగుల స్థలమిప్పించమని అర్థించాడు వామనుడు.

"సరే. తీసుకొమ్మన్నాడు బలి. వామనుడు మోపాడు. ఒక అడుగు భూమిపై.... మరో అడుగు ఆకాశంపై... మూడో అడుగుకు స్థలం లేదు. మరి..... తప్పలేదు బలికి కిరీటం తీసి శిరస్సు వంచాడు.

"అంతే..... మూడవ అడుగు చక్రవర్తి తలపై పెట్టి ఏకంగా పాతాళంలోకి అనగదొక్కాడు, మళ్ళీ పైకి లేవకుండా పర్మనెంటుగా.

"మూడు అడుగుల స్థలాన్ని లాక్కొని ఆర్యులు ఈ దేశంలో పర్మనెంటుగా సెటిలయిపోయారు, రాజ్యాధినేతలుగా, ఆ మూడు అడుగుల స్థలాన్ని (మానవ హక్కులను) కోల్పోయి అధఃపాతాళం అట్టడుక్కి తొక్కబడ్డాడు 'బలి' హమేషాకే లియే, ఈ సామాజిక వ్యవస్థలో శూద్రుడై.

"ఆ కోల్పోయిన మూడు మానవ హక్కులలో మొదటిది విద్య తరువాతది ఆస్థి హక్కు. ఆ తరువాతది ఆయుధాలు కలిగి ఉండే హక్కు. భారతదేశ మూల వాసులకు, గత మూడువేల సంవత్సరాల నుండి విద్య, ఆస్థి, ఆయుదాలు కలిగి ఉండటం నిషిద్ధం అందుకే శూద్రులు వేదాలు విన్నట్టయితే చెవుల్లో సీసం పోయాలని చదివినట్టయితే నాలుకలు కత్తరించాలని శాసించాడు మనువు. అప్పటినుండి కొనసాగుతూనే ఉంది తంతు

"అంతవరకేనా? - భారతీయులపై బలవంతంగా 'కులం' రుద్దబడింది. ఫలితంగా భారతీయ సమాజం ముక్కలు చెక్కలు చేయబడింది. (ఆరువేల నాలుగువందల కన్నా ఎక్కువే ఉన్నాయీ కులాలు). పూర్తి అసమానతలతో కూడిన వ్యవస్థగా (a systems perfect inequality) మార్చబడింది భారత సమాజం.

"ఈ కులమున్నది చూసారూ! ఇది క్యాన్సర్ కన్నా, ఎయిడ్స్ కన్నా ప్రమాదకరమైన జబ్బులేమయినా ఉంటే వాటన్నిటి కన్నా ప్రమాదమయింది. వెనకట 'రాచపుండు' (Carbancle) రాజులకు, రాజ వంశస్తులకే వచ్చేదట. "రాచపుండు" వచ్చిన వాడు అది

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

వచ్చినందుకు ఏడువాలో, వచ్చినందుకు నన్ను రాజవంశస్తుడిగా అందరూ గుర్తిస్తారని సంభరపడాలో తెలియని మానసిక పరిస్థితి నేటి భారతీయులది. ముఖ్యంగా బహుజనులది.

"ఈ 'కులం' ఏ కులాన్ని తనతో సమానంగా చూడదు. ఇతర కులాలను సోదర భ వంతో అంతకన్నా చూడదు. పైగా తనదికాని ప్రతి ఇతర కులాన్ని ద్వేషిస్తుంది.

"ద్వేషం పునాదిపైనే కులవ్యవస్థ నిర్మించబడింది. ద్వేషం మానవత్వాన్నే దహించివేస్తుంది..... చివరకు మనిషిని కూడా... అని తెలిసో తెలియకో సగటు భారతీయుడు కులం నీడన రక్షణ పొందడానికి అభ్యంతరం తెలుసుండే పరిస్థితిని కల్పించారు మనువాదులు.

"ఈ కులం కొంతమందికి మేలు చేస్తుంది. అయితే ఈ లబ్దిదారుల సంఖ్య అత్యల్పం. అన్ని అధికారాలకు, అర్హతలకు హక్కుదారులు. స్వంతదారులు. వారే దేవతలు. వామనుడి వారసులు. మోహిని కుట్ర వలన అమృతాన్ని స్వంతం చేసుకున్న దేవతా గణం. ఆర్యపుత్రులు. వారే ఈ కుల వ్యవస్థకు పరిరక్షకులు. తమకున్న అధికారాలను (powers) ఉపయోగించి ఈ బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థను చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు.

"కులం వల్ల లాభం పొందుతున్నవారు కుల వ్యవస్థ కొనసాగాలని కోరుకుంటారు. దాన్ని పరిరక్షించడానికి పూనుకుంటారు, తమ శక్తి-యుక్తుల్ని ఉపయోగించి.

"శక్తి, అధికారం (strength and powers) ఉంటేనే సరిపోదు. వారు అల్ప సంఖ్యలో ఉన్నారు మరి. అందుకే యుక్తిని ఉపయోగిస్తారు.

"కులం విభజిస్తుందీ సమాజాన్ని - అది కూడా అంతస్థులవారిగా. (Cast is a divisive factor and hence anti soc'al) అందుకే ప్రజలను విడదీయాలంటే కులాన్ని మించిన ఆయుధం మరొకటి లేదు. కుల ప్రయోగం నుండి వచ్చిందే 'విభజించి పాలించు' అన్న సిద్ధాంతం.

"విబజించి పాలించడం' బ్రిటిష్ వారి సిద్ధాంతమని నమ్మబలికారు, చరిత్రను వక్రీకరించిన బ్రాహ్మణవాద రచయితలు. ఇది వాస్తవాన్ని వక్రీకరించబూనడమే. మనువు ముందు పుట్టాడా? భారతదేశానికి బ్రిటిష్‌వాడు ముందు వచ్చాడా? బ్రిటి ష్ వారు భారతగడ్డ సై ఎంతకాలం అధికారం చెలాయించగలిగారు? అదే కులం భారత జాతిపై ఎన్నినేల సంవత్సరాల నుండి ఆధిపత్యాన్ని నెరపల్లుతుంది? విభజించి పాలించడం ఒకవేళ బ్రిటిష్ వారు నేర్చుకుంటే బహుశ మనువు నుండో, మనువు వారసుల నుండో, కులనీతి నుండో నేర్చుకొని ఉండొచ్చు. వేదాలే కదా అన్నిటికి మూలం "అందుకే కాబోలు కులం భారతదేశంలో.... తప్ప... తప్ప.... పుణ్యభూమిగా పేరుబడ్డ.. ఈ వేదభూమిలో తప్ప ఇంకెక్కడా మచ్చుకయినా కనబడదు.

"ఏం... భేతాళా? ... ఇప్పటికయినా కొంచమయినా అర్థమయిందా 'కులం' అంటే. అయినా నీకెలా అర్థమవుతుందిలే ... ముక్కుసూటిగా ఆలోచించేవాడివి. నిజంగా అర్థం చేసుకునే సత్తాయే నీకుంటే ఆ చెట్టుకెందుకు వ్రేళాడుతావు ఈ స్మశానంలో. ఈ పాటికెప్పుడో డిల్లీ సింహాసనాన్ని అధిష్టించి ఉండేవాడివి. రెండువందల ఏళ్లు పరిపాలించిన బ్రిటిష్ వారికే అర్థం కాలేదు కులమంటే. మాకెందుకులే ఈ గొడవ అని, లెంపలేసుకొని ముక్కు మూసుకొని మరీ వెళ్ళారు, మనువాదులకు భద్రంగా అధికారాన్ని అప్పజెప్పి.... గతి తార్కిక భౌతికవాద సిద్ధాంతాన్ని చంకలో పెట్టుకొని కూడా కులాన్ని అర్థం చేసుకోలేక, కుల సమస్యకు పరిష్కారమార్గం కనుగొనలేక, కమ్యూనిస్టులీ దేశంలో 70 ఏళ్ళ నుండీ ఒక్కడుగు కూడా ముందుకు వేయలేక, చివరకు బ్రాహ్మణ వాగులతో మిలాఖత్తై దొడ్డి దారిలోనైనా ఢిల్లీ సింహాసనమెక్కడానికి ప్రయత్నాలు ప్రారంభించారిప్పడు...

"అదీ కులమంటే... మజాకా మరి!.

"అవునూ! తెలుగు సాహిత్యాన్ని గురించి ప్రశ్నిస్తే అసలు విషయాన్ని వదలి కులం మీద పడ్డానేమిటని ఆలోచిస్తున్నావా? ఏమీ లేదు జవాబు చాలా సింపుల్. 'తీగెను కదిపితే డొంకంత కదిలి'నట్టు భారతదేశంలో ఏ సమస్యను కదిపినా కులము, కుల వ్యవస్థ, బ్రాహ్మణిజం వరకు కదులుతుంది సమస్యలు కులంతోనూ, బ్రాహ్మణిజంతో ముడివడి ఉన్నా ఈ దేశంలో 'ప్రతి సమస్యకు పరిష్కారం దానిమూలంలో ఉన్నట్టే' దీనికి కూడా

"ఇహ మళ్ళీ మన ఒరిజినల్ టాపికొద్దాం. తెలుగు సాహిత్య చరిత్ర గురించి కదూ నేను చెబుతున్నది?

"తెలుగు సాహిత్యమంటే గుర్తుకొచ్చింది. ఏ ప్రజల మీదైనా అధికారాన్ని, ఆధిపత్యాన్ని సంపూర్ణంగా నెలకొల్పాలంటే, ఆ ప్రజలకు స్వంత ఆలోచనలు, అలవాట్లు లేకుండా చేయాలి. తమకనుకూలంగా ఆలోచించేట్టుగా వారిని మలచుకోవాలి తమ సంస్కృతిని చివరకు భాషను కూడా వారిపై రుద్దడం ద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుంది. అప్పుడు మాత్రమే బలపడుతుంది.

"రాజకీయ, ఆర్థిక సామ్రాజ్యవాదం (Politico-economical Imperialism) యొక్క ప్రభావం దీర్ఘకాలం కొనసాగడం కష్టసాధ్యమైన విషయం సాంస్కృతిక సామ్రాజ్యవాదం (Cultural Imperialism), భాషా సామ్రాజ్యవాదం (Linguistic Imperialism) మద్దతు తోడైనప్పడే ఏ సామ్రాజ్యవాదమైనా దీర్ఘకాలం పటిష్టంగా మనగల్గుతుంది. అంటే ప్రజల సంస్కృతిని, భాషను శాసించగల్గినప్పడు మాత్రమే పాలకవర్గం, రాజ్యాధికారాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకోగలరు. అంటే ప్రజల యొక్క జీవన విధానాన్ని, అలవాట్లను, ఆలోచనలను, మాటను కూడా నియంత్రించి శాసించడమన్నమాట.

"ఈ సూత్రాన్ని ఆర్యన్ సామ్రాజ్యవాదులైన (Aryan Imperialists) మనువాదులు విజయవంతంగా అమలు చేయగలిగారు. అందులో భాగమే తెలుగుపై సంస్కృత భాషా సామ్రాజ్యవాదం దాడి ఇది రెండు రంగాలలో కూడా విజయవంతంగా నిర్వహించగలిగారు

ఒకటి: గ్రంథస్థ సాహిత్యం (Bookish Literature) లో 'తెలుగు గ్రాంథికాన్ని" ప్రవేశపెట్టడం ద్వారా సాధ్యమయింది. నన్నయను అందుకు ఆధ్యుడుగా పేర్కొనవచ్చు

రెండవది: ప్రజల భాష (Lingua franca) కు సంబంధించినంత వరకు జానపద సాహిత్యంలో పురాణాల ద్వారా కొంతవరకు సాధించారు. అంటే పురాణ సాహిత్యంలో తమ ఆలోచనా సారాన్ని (content) జొప్పించగలిగారు అయినప్పటికి మాండలీకాలు మాత్రమే తమ తెలుగుతనం యొక్క పాశస్థతను ఎక్కువ భాగం, రక్షించుకోగలిగాయి.

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

"ఒక రకంగా చెప్పాలంటే ప్రజల భాషగా మిగిలిన జానపదాల ద్వారా, మాండలికాల ద్వారా మాత్రమే తెలుగుభావ, తెలుగు కట్టు బొట్టు, అలవాట్లు, తెలుగు నుడికారం రక్షించబడింది. అందుకే అది జీవభాష అయింది.

"తెలుగులో జర్నలిజం ప్రారంభమయిన క్రొత్తలో, పత్రికలు మరి ముఖ్యంగా 'మాగ్జైన్లు' సంస్కృత ప్రభావాన్ని, సంస్కృతీకరణను ప్రజలపై రుద్ధడంలో ప్రముఖ పాత్ర వహించడం ద్వారా చాలా హానికరమైన పాత్రను (damaging role) నిర్వహించాయి. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా వాటి సర్కులేషన్ పెంచుకుంటున్నేందుకు స్థానిక ఎడిషన్లు ప్రారంభిస్తున్న తరుణంలో, అన్ని వర్ణాల, కులాల (బి.సి., ఎస్సి, ఎస్టీ, ముస్లిం) నుండి పాత్రికేయులు తయ్యారవుతున్న పరిస్థితులలో దినపత్రికలు క్రమంగా ప్రజల భాషకు దగ్గరగా రావడానికి ప్రయత్నిస్తున్నాయి.

"ఈనాడు మనం జాగ్రత్తగా పరిశీలించినట్లయితే నేటి దిన పత్రికలలో ఒక విషయం మనకు స్పష్టంగా గోచరిస్తుంది. మొదటి పేజీ వార్తలకు, ఎడిట్ పేజీ (ఎడిటోరియల్ ఉన్న పేజీ)లోని వ్యాసాలకు, స్టోరీలకు భిన్నత్వం కొట్టొచ్చినట్టు కనపడుతుంది. కొంచెం జాగ్రత్తగా ఆలోచిస్తే దీని వెనుకగల రహస్యం అర్థమవుతుంది.

"ఆ విషయాలను ప్రక్కకుపెట్టి భాష యొక్క ప్రాముఖ్యతను గురించి ఆలోచిద్దాం. ప్రజల యొక్క ఆలోచనలను నియంత్రించేదే భాష. ప్రాథమికంగా మనిషి సంఘజీవి. And language is the communication link. భాష ద్వారానే ఆలోచన మొదలవుతుంది. 'జ్ఞాన సిద్ధాంతం' (Theory of knowledge) ప్రకారం 'మొదట భాష తరువాత ఆలోచన'. అంటే మానవ జీవితంలో భాష యొక్క ప్రాముఖ్యత ఎంతో అర్థమవుతుంది. ఆ భాషకు జీవాన్నిచ్చేది సాహిత్యం. అందుకే ఒక జాతి యొక్క అభ్యున్నతికి సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుంది

"తెలుగు భాష విషయానికొస్తే నేటి భారతదేశంలో హిందీ తరువాత అత్యధిక జనాభా మాటలాడే భాష తెలుగు. అంతే కాదు సెంట్రల్ ఇండియాలో (ముఖ్యంగా) ఆదివాసులు మాటలాడే భాషలలో (dielects) ఎక్కువ భాషలు తెలుగుకు అతి దగ్గరగా ఉన్నాయి. కుయీ, ఖోండ్, హోలాని, కొండ, గోండి, నాయికి, పార్జి, కోయా తదితర ఆదివాసుల భాషలు ఈ కోవలోకి వస్తాయి. వీటికీ తెలుగు భాషకి దగ్గర సంబంధం కనబడుతుంది. అంటే మొదటి నుండీ తెలుగు అత్యధిక శాతం భారతీయులను ఆకర్షించగల్గింది. ప్రభావితం చేయగల్గిందన్నమాట అదీ తెలుగు భాషకున్న ప్రాముఖ్యత.

"మనం ఇంతవరకు విశ్లేషించిన తెలుగు సాహిత్య చరిత్రను సమీక్షించినట్టయితే కొన్ని వాస్తవాలు బయటపడుతాయి. వాటి సారాంశసంద్రహాన్ని పరిశీలిందాం.

"మనం ఇంతవరకు విశ్లేంచిన తెలుగు సాహిత్య చరిత్రను సమీక్షించినట్టయితే ఎన్నో వాస్తవాలు బయట పడతాయి. వాటి సారాంశసంగ్రహాన్ని పరిశీలిద్దాం.

"ప్రాచీన తెలుగు సాహిత్య తొలిదశకు సంబంధించిన సాహిత్యం కాని, చారిత్రక ఆధారాలు కాని మనకు పెద్దగా లభ్యం కావడం లేదు. పదకొండ శతాబ్దంనుండి మాత్రమే ఇది లభ్యమవుతున్నాయి.

" అయితే క్రీస్తు శకానికి పూర్వం నుండీ తెలుగు జాతి ఉన్నదన్నదాంట్లో ఎవరికి సందేహం లేదు. అంతకాదు. క్రీస్తు శకం ప్రారంభం నుండి తెలుగువారు సముద్రయానం వేస్తూ ఇతర ప్రాంతాలతోనూ, దేశాలతోనూ వర్తక సంబంధాలు, సంస్కృతిక సంబంధాలు, సంస్కృతిక సంబంధాలు కలిగి ఉన్నారనటానికి కూడా దాఖలాలున్నాయి. ఇతర దేశాల నుండి విద్యార్థులను ఆకర్షించిన విశ్వవిద్యాలయాలు మనకున్నాయి. అశోకుడి కాలానికి చెందిన శాసనాలు, విహారాలు, స్థూపాలు అంతకన్నా పూర్వపు పురావస్తు ఆధారాలు నేడు లభ్యమవుతున్నాయి. వీటన్నింటిని బట్టి చూస్తే తెలుగు సామ్రాట్యానికి కూడా తెలుగు జాతి గర్వించదని చరిత్ర గలిగిన వారన్నది వాస్తవం. నన్నయ కూడా "ఉభయ భాషా ప్రవీణుడుగా" రాజరాజ నరేంద్రుడిచే కీర్తింపబడినాడంటే అంతకు చాలా కాలం ముందు నుండే తెలుగు కార్యరచన, వుందనీ, తెలుగు సాహిత్యానికి చాలా పురాతన చరిత్ర ఉందనీ తేట తెల్లమవుతుంది.

"అంతకు రుజువులీనాడు లభ్యం కాకపోవడానికి ముఖ్యంగా మూడు కారణాలుండడానికి అవకాశముంది. భారతదేశ చరిత్రో మిస్సింగ్ లింక్స్ ఉన్నట్టే యిది కూడా. అంటే చరిత్రను పరిశోధించాడాని, పురావస్తు సాక్ష్యాలను సేకరించడానికి ఏమాత్రం నిజాయితీ పూర్వకమైన కృషి జరగలేదని సామ్రాజ్య వాదులు, వారి తాబేదార్లు తెలుగు సాహిత్యాన్ని, వాటి చారిత్రికాధరలను ధ్వంసం చేయడం రెండవ కారణం. అంటే కాకుండా అసలు సిసలైన తెలుగు సాహిత్యాన్ని (ప్రజల భాష - Lingua Franca) గ్రంధస్థం కాకుండా నిరోధకచి ఉండాలి. అందుకే సంస్కృతం యొక్క ప్రభావానికి లొంగని తెలుగు సాహిత్యం నేటికి తెలుగు మాండలికాలంలో, జానపడ సాహిత్యం మాత్రమే లభ్యమవుతున్నది. అయితే అది నేటికీ (ఈనాడు కూడా) బహుజన బాహుళ్యం నాకుకల మీద మన గల్లుతున్నదే తప్ప, గ్రంథస్థానికి కాని, ముద్రణ కాని నోచుకోలేక పోతున్నది. ఇ్ య యాదృచ్ఛికం మాత్రం కాదు. సరిగ్గా చెప్పాలంటే సంస్కృత భాషా దురహంకారుల, బ్రాహ్మణ వాదుల, ఆర్యపుత్రుల Planned Conspiracy... ప్రణాళికాబద్ధమైన కుట్ర !

"అయితే ఈ కుట్ర తెలుగు గడ్డకు మాత్రమే పరిమితమైనది కాదు. ఆర్యవర్తం (బ్రహ్మవర్తం - Cow belt)లో ప్రారంభమయి యావద్భారత ప్రజల మూలవాసుల, బహుజనుల పరోభవృద్ధిని అవరోధించడానికి, వారిని శూద్రులుగా - అతిశూద్రులుగా మిగిల్చడానికి పన్ని Master Conspiracy లో భాగమే ఇది. అయితే 'దేశ భాషలలోకెల్లె లెస్స తెలుగు భాష' అని కీర్తించబడి దేశంలో ప్రాంతీయ భాషలలో అత్యధిక శాతం ప్రజలు ఉపయోగిస్తున్న భాష అయిన తెలుగుపై ఈ కుట్ర యొక్క ప్రభాతం ఎక్కువగా పడింది.... కాదు ..... కాదు..... చాలా పకడ్బందీగా అమలు చేయబడింది.

"మనం ఇంతవరకు విశ్లేషించిన తెలుగు సాహిత్య చరిత్రను సమీక్షించినట్టయితే ఎన్నో వాస్తవాలు బయట పడతాయి. వాటి సారాంశ సంగ్రహాన్ని పరిశీలిద్దాం.

"ప్రాచీన తెలుగు సాహిత్య తొలి దశకు సంబంధించిన సాహిత్యం కాని, చారిత్రక ఆధారాలు కాని మనకు పెద్దగా లభ్యం కావడం లేదు. పదకొండవ శతాబ్దంనుండి మాత్రమే ఇవి లభ్యమవుతున్నాయి.

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

"అయితే క్రీస్తుకు పూర్వం నుండే తెలుగు జాతి ఉనికి ఉన్నదన్నదాంట్లో ఎవరికి సందేహం లేదు. అంతకాదు. క్రీస్తు శకం ప్రారంభం నుండి తెలుగువారు సముద్రయానం చేస్తూ ఇతర ప్రాంతాలతోనూ, దేశాలతోనూ వర్తక సంబంధాలు, మత, సంస్కృతిక సంబంధాలు కలిగి ఉన్నారనటానికి కూడా దాఖలాలున్నాయి. ఇతర దేశాల నుండి విద్యార్థులను ఆకర్షించిన విశ్వవిద్యాలయాలు తెలుగు గడ్డపై ఉండినాయి. అశోకుడి కాలానికి చెందిన శాసనాలు, విహారాలు, స్థూపాలు, అంతకన్నా పూర్వపు పురావస్తు ఆధారాలు నేడు లభ్యమవుతున్నాయి. కృషి చేస్తే కొద్దిగా చాలా చాలా లభిస్తాయి. వీటన్నిటిని బట్టి చూస్తే తెలుగు సాహిత్యానికి కూడా తెలుగు జాతి తాము గర్వించదని చరిత్ర గలిగినవారన్నది వాస్తవం. నన్నయ్యకూడా ఉభయ భాషా ప్రవీణుడుగా రాజరాజ నరేంద్రుడిచే కీర్తింపబడినాడంటే అంతకు చాలా కాలం ముందు నుండే తెలుగు కావ్య రచన వుందనీ, తెలుగు సాహిత్యానికి చాలా పురాతన చరిత్ర ఉందనీ తేట తెల్లమవుతుంది.

"అందుకు రుజువులీనాడు లభ్యం కాకపోవడానికి ముఖ్యంగా మూడు కారణాలుండడానికి అవకాశముంది. భారతదేశ చరిత్రలో missing links ఉన్నట్టే యిది కూడా. అంటే చరిత్రను పరిశోధించడాన్ని, పురావస్తు సాక్ష్యాలను సేకరించడానికి ఏ మాత్రం నిజాయితీ పూర్వకమైన కృషి జరగలేదన్న మొదటిది. సంస్కృత భాషా సామ్రాజ్యవాదులు, వారి తాబేదార్లు తెలుగు సాహిత్యాన్ని, వాటి చారిత్రకాధారాలను ధ్వంసం చేయడం రెండవ కారణం. అంతే కాకుండా అసలు సిసలైన తెలుగు సాహిత్యాన్ని (ప్రజల భాష - lingua franca) గ్రంధస్థంకాకుండా సాంప్రదాయ వాదులు, భాషా సామ్రాజ్యవాదులు నిరోధించి ఉండాలి. అందుకే సంస్కృతం యొక్క ప్రభావానికి లొంగని తెలుగు సాహిత్యం నేటికి తెలుగు మాండలికకాలంలో, జానపద సాహిత్యంలో మాత్రమే లభ్యమవుతున్నది. అయితే అది నాటికీ, నేటికీ బహుజన బాహుళ్యం నాలుకలమీద మనగల్లుతున్నదే తప్ప, గ్రంధస్థానికి కాని, ముద్రణకు కాని నోచుకోలేక పోయింది. ఇది యాదృచ్ఛికం ఎంత మాత్రమూ కాదు. పొరపాటు అంతకాన్న కాదు. సరిగ్గా చెప్పాలంటే సంస్కృత భాషా దురహంకారుల, బ్రాహ్మణ వాదుల, ఆర్యాపుత్రుల Planned Conspiracy... ప్రణాళికాబద్ధమైన కుట్ర!

"అయితే ఈ కుట్ర తెలుగు గడ్డకు మాత్రమే పరిమితమైనది కాదు. ఆర్యవర్తం (బ్రహ్మవర్తం=Cow belt)లో ప్రారంభమయి యావద్భారత ప్రజల, మూలవాసుల, బహుజనుల పురోభివృద్ధిని అవరోధించడానికి, వారిని శూద్రులుగా - అతి శూద్రులుగా మిగిల్చడానికి పన్ని Master Conspiracy లో భాగమే ఇది. అయితే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని కీర్తించబడి దేశంలోని ప్రాంతీయ భాషలలో అత్యధిక శాతం ప్రజలు ఉపయోగిస్తున్న భాష అయిన తెలుగుపై ఈ కుట్ర యొక్క ప్రభావం మరింత ఎక్కువగా పడింది... కాదు.... కాదు..... చాలా పకడ్బంధీగా అమలు చేయబడింది.

"ప్రాచీన తెలుగు సాహిత్య మలిదశ"కు చెందిన చరిత్రంతా ఇదే తప్ప మరేమి కాదు.

"ఈ రకంగా తాము సాధించిన 'ఘనకార్యాన్ని' కప్పిపుచ్చుకోవడానికి, చరిత్రను వక్రీకరించడానికి, సమాజాన్ని తప్పదోవ పట్టించడానికి, బహుజన బాహుళ్యం యొక్క అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని ఆధారం చేసుకొని ఇంకా కీర్తింపబడడానికి గాను తెలుగు ప్రాచీన, సాహిత్య మలిదశను యుగాలుగా విభజించి నన్నయ్య యుగమని, ప్రబంధ యుగమని, శ్రీనాథయుగమని, యక్షగాన యుగమని ఈలాంటి ఇంపైన పేర్లు పెట్టినంత మాత్రానా, తెలుగు సాహిత్యానికి తెలుగు భాషకు, తెలుగు జాతికి వీరు చేసిన ద్రోహాన్ని ఇంకానా... ఇంకా..... కప్పిపుచ్చుకోలేరు.

"బేతాళా! ఇక్కడే ఒక చిన్న విషయం కూడా చెప్పాలి. తెలుగు భాషపట్ల తెలుగు గడ్డపై పుట్టిన బ్రాహ్మణవాదులకు గల అభిమానానికి ఉదాహరణగా తెలుగు జాతి ఓట్లతో ఎం.ఎల్.ఏ.గా, ఎం.పీగా ఎన్నికై మంత్రి, చివరకు ప్రధాన మంత్రయిన ఒక తెలుగు బిడ్డ కథ. ఈ తెలుగు బిడ్డ - తెలుగు జాతికి, తెలుగు గడ్డకు, తెలుగు భాషకు ఒరగబెట్టిందేమిలేదుగాని, దేశంలో కనీసం 0.01శాతం ప్రజలకు కూడా అర్థంకాని 'మృతభాషయిన', సంస్కృత భాషలో వార్తలు ఆకాశవాణి ద్వారానే కాకుండా దూరదర్శినిలో కూడా ప్రసారం చేయించడానికి తన శక్తియుక్తులనన్నింటిని కూడా ఉపయోగించాడు.

"నీకొక విషయం తెలుసా బేతాళా! ఈ పుణ్యభూమిలో భాషకు కూడా కులమున్నది. అందుకే శూద్రులు, అతి శూద్రులయిన బహుజనబాహుళ్యం యొక్క భాష కూడా ఇంతకాలంగా అస్పృశ్యతకు గురై గ్రంధస్థానికి కాని, ముద్రణకు కాని నోచుకోవడం లేదు. ఎక్కడైనా పొరపాటున సినిమాలలో చోటు చేసుకున్నా అక్కడ కూడా అంటారానివాళ్ళ పాత్రలకు, బోకర్ల పాత్రలకో, మహాఎక్కువయితే సమాజానికి చీడపురుగులుగా చిత్రించబడుతున్న విలన్ పాత్రలకో పరిమితం చేసారు. ఈ ప్రస్తుత సమాజంలో గుర్తింపు పొందిన వారెవ్వరూ బహుజనబాహుళ్యం యొక్క భాషనుపయోగించడానికి సాహసించని ప్రస్తుత తరుణంలో ఏ కారణంచేతనైతేనేమి మన (ఇప్పడు లేని) మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్యలాంటి వారిని అపహస్యం పాలు చేయడానికి వెనుదీయని వార్తపత్రికలు కలిగిన తెలుగు గడ్డ ఇది.

"అంటే - మనిషి స్థాయిని బట్టి కాకుండా, ఈ దేశంలో వ్యక్తి కులాన్ని బట్టి, అతను మాటలాడే 'కుల-భాషను'ను బట్టి వ్యక్తి సామాజిక స్థాయి నిర్ణయించబడుతున్న విషయం నీకు అర్థమయ్యుంటే, బహుశా నేను మౌనభంగం చేసినా. చేయకపోయినా ఒక అస్పృశ్యుడి భుజం మీద నీవింతసేపు ఉండలేవు బేతాళా!

"ఈ బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థలో కులం ముందు మనిషికే విలువ లేకుండా పోయినప్పడు, మనిషి రూపొందించుకున్న 'భాష'కు, 'సాహిత్యా'నికేమి విలువ ఉంటుంది? ఈ దృక్కోణం నుండి చూడనట్టయితే తెలుగు సాహిత్య చరిత్ర పరిణామక్రమాన్ని ఖచ్చితంగా అంచనా వేయలేము. అందుకే బేతాళా! తెలుగు సాహిత్య చరిత్రతో పాటు పిట్టకథలు కూడా వినిపిస్తున్నాను.

"ముఖ్యంగా చరిత్రను మలుపు తిప్పనున్న నూతన సామాజిక శక్తులు, సాహిత్య కారులు, మేధావులు, చరిత్రను, చారిత్రక కారణాలను సరిగ్గా అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే తమ కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వహించగలరు.

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

"అంతే కాదు ఈ కోణం నుంచి విశ్లేషించినప్పుడు మాత్రమే ఆధునిక సాహిత్య తొలి - మలి దశలలోని సంస్కరణ రచయితలు, అభ్యుదయ రచయితలు, దిగంబరులు, విప్లవ రచయితల వంటి వారు కూడా ఎందుకు తెలుగు సాహిత్యంలో విప్లవకర మార్పుల్ని తీసుకరాలేకపోయారో అర్థంచేసుడం ద్వారానే నేటి నూతన కొత్త సాహితీ శక్తులు గుణపాఠాలను తీసుకోవడానికి వీలవుతుంది.

"అంటే ఇటీవల కాలం వరకు వెలుగు చూసిన తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలించినట్టయితే ఒక విషయాన్ని స్పష్టమనుతుంది. బ్రాహ్మణిజం యొక్క ప్రభావంతో సంస్కృత భాషా సామ్రాజ్యవాదం దాడికి తలవంచి, తెలుగు సాహితీవేత్తలు మానసికంగానూ, సాహిత్యపరంగానూ కూడా బ్రాహ్మణిజాన్ని, సంస్కృత ప్రభావాన్ని పరిరక్షిస్తూనే ఉన్నారు.

"అందుకు ముఖ్యకారణం ఈ సాహితీ కారుల సామాజిక స్థాయి. అంటేవారు పుట్టిన కులం, పెరగిన వాతావరణం, వారి సంస్కృతి. చుట్టున్న వాతావరణం, భౌతిక పరిస్థితుల యొక్క ప్రభావం. ఎవరు కూడా వీటికి అతీతంగా వ్యవహరించలేరు. దానికి తోడు సాహిత్యం ఆకొంతమందికి మాత్రమే పరిమితమైంది. అంటే ఈ బ్రాహ్మణీయ సామాజిక వ్యవస్థ, అనేక అంశాలతోపాటు, విద్యను, తద్వారా సాహిత్యాన్ని వారికి మాత్రమే రిజర్వు చేసి పెట్టింది, ఇటీవలి కాలం వరకు.

"మరోవేపు అత్యధిక శాతంగా ఉన్న బహుజన బాహుళ్యం కొన్ని వేల సంవత్సరాలనుండి విద్యకు, విద్యాలయాలకు, గురుకులాలకు, విద్యాపీఠాలకు, అలాగే ఈనాడు అకాడమీలకు, పరిషత్తులకు దూరంగా పెట్టబడడం మూలంగా సాహిత్య విభాగంలోకి వారికి పవేశమే దుర్లభమయింది. ఆ రకంగా తెలుగు సాహిత్యాన్ని శాసిస్తున్న విభాగాలు, శాఖలు (departments) అన్నీ ఒకే వర్గం యొక్క గుత్తాధిపత్యంలో బంధీ అయినాయి.

"అయితే బ్రాహ్మణిజాన్ని, బ్రాహ్మణిజం యొక్క తాత్విక పునాదిని, దాని భావాజాలాన్ని expose చేయడం, తద్వారా దాన్ని defeat చేసే కార్యక్రమానికి రూపానిచ్చిన 'అంబేద్కరిజం' ఆధారంగా నూతన సామాజిక శక్తులు, సాహిత్య కారులు, మేధావులు ఉద్భవిస్తున్న ఈ తరుణంలో క్రమంలో నూతన విప్లవాత్మక సాహిత్యం పుట్టుక రావడానికీ అవసరమై వాతావరణం ఏర్పడింది. విద్యావరంగానే కాక ఉద్యోగ, రాజకీయ రంగాలలో లభించిన రిజర్వేషన్లు, రాజ్యాంగ పరంగా లభించిన ప్రాధమిక హక్కులు, మహాత్మా పులే, అంబేద్కర్ తదితరులు 'ఆత్మగౌరవం' కోసం ప్రారంభించిన ఉద్యమాలు నేడీ వాతావరణం ఏర్పడడానికి ఎంతగానో దోహదం చేసాయి. చరిత్రను వెలికి తీయడానికి, ఆధారాలను సేకరించడానికి చిత్తశుద్ధితో కృషి జరగలేదనే చెప్పవచ్చు.

" ఒకరకంగా చెప్పాలంటే ఈ వాతావరణం దాదాపు రెండు దశాబ్దల కాలం నుండి తెలుగు సాహిత్యరంగంలో కనపడుతున్నప్పటికీ, దానికి పునాదులు మాత్రం దాదాపు అర్ధ శతాబ్దం క్రిందిటి పడినాయని చెప్పవచ్చు. ఒకవేపు జాషువాలు, మరొకవేపు కుసుమ ధర్మన్నలు ఈ నూతన సామాజిక శక్తులకు సాహిత్యాభిలాష పట్ల ప్రేరణకు కారణభూతమయ్యారనిచెప్పవచ్చు.

"అంతకు అర్ధ శతాబ్ధానికి ముందే జ్యోతిరావ్ పులే ఎన్నో అవమానాలను, ఒత్తిడులకు తట్టుకొని, ప్రాణాలకు. కూడా తెగించి శూద్రులకు, అస్పృశ్యులకు ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంబించడమే కాకుండా, మహారాష్ట్ర ప్రాంతంలో, బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమానికి నడుములు బిగించి, మనువాద సాహిత్యానికి, భావాజాలానికి వ్యతిరేకంగా, బహుజన సాహిత్యోద్యమానికి అంకురార్పణ చేసి, ఆ రోజుల్లోనే దానికి సారథ్యం వహించాడు. అంతేకాక 'పవాడ' పేరుతో సాంస్కృతిక - కళాబృందాలను ఏర్పరచి విస్తృత ప్రచారానికి పూనుకొన్నారు.

"పులే ఉద్యమ ప్రభావంతోనే అంబేద్కర్‌ను విద్యావేత్తగా తీర్చిదిద్దే స్ఫూర్తిని పొందాడు అంబేద్కర్‌ను కన్న రామ్‌జీరావు. షాయజిరావ్ గైక్వాడ్ ('బరోడా సంస్థానం రాజు) చత్రపతి షాహుజీ మహరాజ్ (కొల్హాపూర్ సంస్థానం), చలన చిత్ర దర్శక, నిర్మాత శాంతారామ్ మొదలైన వారు పులే ప్రోద్భలంతోనే 'సామాజిక పోరాటంలో కార్యోన్ముఖులయ్యారు.

"జ్యోతిరావ్ పులే తరువాత ముఖ్యంగా పందొమ్మిదవ శతాబ్ద ఉత్తరార్ధంలో దేశం యావత్తు 'ఆత్మగౌరవం' కోసం చెలరేగిన ఉద్యమాల నుండి నూతన భావాజాలం పొంగి పారలింది. పంజాబ్‌లో 1920-30 ప్రాంతంలో 'ఆది ధర్మి ఉద్యమం', యు.పి.లో 'జాటవ్‌ల' 'కురీలుల', 'ఆది హిందూవుల' ఉద్యమం, బెంగాల్‌లో 'చాండాలుర ఉద్యమం' 'నామ శూద్రుల' ఉద్యమం, మధ్య భారతంలో 'రామ్‌నామి, సత్నామిల' ఉద్యమం, 'మహర్ ఉద్యమం', దక్షిణ భారతంలో 'ఆది ఆంధ్ర', 'ఆది కర్ణాటక', 'ఆది ద్రావిడ', ఉద్యమాలు, 'పలయాల', 'థియాల' 'ఇజివాల' ఉద్యమాల ప్రభావంవలన నూతన సాహిత్యోద్యమానికి ప్రేరణ లభించింది. ఈ ఉద్యమాలు చాలా వరకు అస్పృశ్యులచే నిర్వహించినవే.

"ఈ ఉద్యమాల కాలంలో ప్రవహించిన సాహిత్యంలో నుండి ఉదాహరణ కోసం 1920 ప్రాంతంలో పంజాబ్‌లో 'ఆదిధర్మి' ఉద్యమంతో ప్రేరితుడైన ఒక 'రామదాస్యకవి' వ్రాసిన కొన్ని పంక్తులను వినిపిస్తాను. వినుబేతాళా!

"ఆ కవిత పేరు **'రబే అవుర్ చమార్'** - అంటే **'దేవుడు మరియు చమార్** (చర్మకారుడు)' అని అర్థం.

"....

నేనే దేవుణ్ణయితే
దేవుడా.....!
నిన్ను చమార్‌గా పుట్టిస్తా!!
అప్పుడు వీటర్థమవుద్ది!
అంటరానితనమంటే ఏమిటో!!

....."

"పైన పేర్కొన్న ఉద్యమాలకు తలమానికంగా రూపుదిద్దుకున్నది. డా॥ అంబేద్కర్ (మహారాష్ట్రలో ప్రారంభించి) దేశ వ్యాపితంగా నిర్వహించిన ఉద్యమం. అదే సమయంలో దక్షిణాదిన పెరియార్ బ్రాహ్మణ వ్యతిరేక ద్రావిడ ఉద్యమం మిలిటెంట్ రూపాన్ని సంతరించుకున్నది.

Dr. Chiranjeevi Kolluri

6-1-1060, Zen College,
Lakdi-ka-pul, Hyd-4.

వీటికి తోడుగా సాహిత్యోద్యమములు కూడా రూపు దిద్దుకున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర సాహిత్యంపై దీని ప్రభావం కొట్టొచ్చినట్టు కనబడింది. క్రమంగా ప్రక్క రాష్ట్రమయిన తెలుగు గడ్డపై కూడా దీని ప్రభావం కొంతవరకు పడడం ప్రారంభమయింది.

"మహారాష్ట్రలోని కమ్యూనిస్టు నాయకుల అండతో అరువుతెచ్చుకున్న millitencyతో 'దళిత పాంథర్లు'చ్చారు.

"డా॥ అంబేద్కర్ మహా పరినిర్యాణం తరువాత ప్రారంభమయిన 'దళితోద్యమం' చుక్కానిలేని నావలాగా, రాజ్యాధికారం లక్ష్యం కూడా తొలగిపోయి, రాజీధోరణులవలంబించి, తమ కార్యక్రమాల పట్ల స్పష్టతను కోల్పోయి Protest Movement గా మిగిలిపోయింది.

"క్రమంగా ఆ దళితోద్యమంలో 'దళితిం' ప్రవేశించింది. ఆ క్రమంలో పుట్టిందే 'దళితమహాసభ'. అంతేనా అన్ని రాజకీయ పార్టీలలో కూడా 'దళిత సెల్లులు' ఏర్పాటు కావడం ప్రారంభమయింది. భారతదేశ నిమ్న వర్గాలపై మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 'చలువ వల్ల రుద్దబడిన 'పూణాపాక్ట్' (Poona Pact) ప్రభావంతో ప్రారంభమయిన 'చాంచాల యుగం' (Chancha Age) ప్రభావం షెడ్యూల్డ్ కాస్ట్‌లపై పడడం ప్రారంభమయింది. ఆత్మగౌరవ లక్ష్యం మరుగున పడింది. సహజంగా దాని ఛాయలు సాహితీ రంగంపై కూడా ప్రసరించాయి.

"అప్పటికే తెలుగు సాహిత్యంపై వామపక్ష సిద్ధాంతాల ప్రభావం ఉంది. కొత్తగా వస్తున్న మార్పులు లోతుకు వెళ్ళి అధ్యయనం చేయలేక అంతకముందు నుండే వాళ్ళపై నున్న ప్రభావాన్ని తొలగించుకోనూ లేక తాము కన్ఫ్యూజన్‌కు గురై ఒక గందరగోళ వాతావరణాన్ని సృష్టించే సంకరజాతి మేధావులూ, సాహితీ కారులూ బయలు దేరారు. వాళ్ళ పూర్వ జీవితంలో అటు మార్క్సిజం - లెనినిజాన్ని కమ్యూనిస్టు ఉద్యమాలను లోతుగా, శాస్త్రీయంగా అధ్యయనం చేసినవాళ్ళు కాదు. ఇప్పడు అంబేద్కర్‌ను, భారతదేశంలో చెలరేగిన సామాజిక ఉద్యమాలను, వాటి పరిణామ క్రమాన్ని అంతకన్నా అధ్యయనం చేసి అర్థం చేసుకున్న వాళ్ళూ కాదు. దాని పర్యవసానంగా 'బ్రహ్మణిజం' పట్ల కాని, 'కులం'పట్ల కాని, కుల సమస్యకు పరిష్కార మార్గం పట్ల కాని ఒక స్పష్టమయిన అభిప్రాయం ఏర్పరచుకోలేకపోయారు.

"మొదటి నుండి పడికట్టు - పదజాలాన్ని (Jargon) ఉపయోగించి తమలో ఉన్న శూన్యతను (Vacum) కప్పిపుచు కోవడానికి ఎదుటి వారిని గందరగోళంలో పడవేయటానికి అలవాటుపడిన వీరు, ఇప్పటికీ అదే విధానాన్ని కొనసాగిస్తున్నారు.

"ఆ వివరాలలోకి వెళ్ళడం ఇప్పడు కుదరదులే. ఎందుకంటే ఇంకా నీవు సుందర్రాజు కతులు వినాల్సి కూడా ఉందిగదా బేతాళా!

"ఆఁ !.....సుందర్రాజు కతులంటే గుర్తుకొచ్చింది. ఇది మాదిగోడి కతులకు ముందుమాటే అయినా, వాటి గురించి ఒక్క మాట కూడా చెప్పడం లేదమని అడగొచ్చు నీవు.

"అయినా తినబోతు రుచి అడగడమెందుకు? వినబోతు అభిప్రాయ మడగడమెంతుకు ? అందుకే సుందర్రాజు నుండే వినడం మంచింది.

"అయితే.....నేను నోరు మూసుకోగానే మాయమై చెట్టెక్కెవు, నీవు అలవాటు ప్రకారం. అదేంకుదరదు. నీ పప్పలేం ఉడకవు సుందర్రాజు కాడ. చాలా గట్టివాడులే సుందర్రాజు. నిన్ను మాత్రం వదలిపెట్టడు. నీ వెంటపడి పట్టుకొని మరీ వినిపిస్తాడు నీకు. మరి నీ ఇష్టం. నా మాట వినకపోతే అనవసరంగా భంగ పడుతావు.

"ఆఁ !.....దళితోద్యమంలో చోటు చేసుకున్న మార్పులను గురించి కదూ నీకు చెబుతున్నది.

"పై వాతావరణంలో 'దళితవాదం', 'స్త్రీవాదం' పేర్లతో సాహిత్యం కూడా పుట్టుక వచ్చింది. చివరకు మాదిగలు కూడా సాహిత్య పిపాసను పెంచుకొని, తమను తాము ఆర్గనైజ్ చేసుకొని, మిగతా శూద్ర, అతి శూద్ర కులాలతో మమేకమై, బానిస సంకెళ్ళను తెంచుకొని బహుజన బాహుళ్యాన్ని విముక్తివథం వేపు నడివంచడానికి ఉద్యుక్తులవుతున్నారు. 'బ్రాహ్మణిజాన్ని' ఓడించే క్రమంలో 'సంస్కృత భాషా సామ్రాజ్యవాదం'పై దాడిని ప్రకటించే స్థితికి చేరుకున్నారు.

"అందుకే చెబుతున్నాను....

"ఇప్పడు వస్తున్నది, రానున్నది అనలు సిసలైన తెలుగు సాహిత్యం. కొత్త సమాజాన్ని నిర్మించుకోవడానికి నడుములు బిగిస్తున్న బహుజన బాహుళ్యాన్ని ఉత్తేజపరిచే సాహిత్యం. అయితే అవి తెలుగు మాండలికాలలోనే రావాలి... ఇంకా రావాలి.... కుప్పలు తెప్పలుగా వచ్చి పడాలి. సంస్కృత భాషా సామ్రాజ్యవాద నియంతృత్వాన్ని కమ్మేసి, భూస్థాపితం చేసేంత, తీవ్ర-ప్రచండ వేగంతో రావాలి". అని ముగించాను.

బేతాళుడు మాయమయ్యాడు. సుందర్రాజు మళ్ళీ వెనుదిరిగాడు చెట్టు వేపు వడివడిగా అడుగులేసుకుంటూ.

● ● ●

అందుకే సుందర్రాజును అభినందిస్తున్నాను !
మాదిగోడికి హాట్సాఫ్ !!
పట్టుదలనీ, ధైర్యసాహసాలనీ అందరూ అలవర్చుకోవాలి. ఇంకేమి ఆలోచించవలసిన పని లేదు.
బహుజన బాహుళ్యం ఎంతగానో ఆదరిస్తారు హర్షిస్తారు ఈ ప్రయత్నాన్ని.
ప్రస్తుతానికి సెలవ్!
మళ్ళీ కలుద్దాం చర్చలలో..... చర్చాయుద్ధాలలో..... అందుకు హామేషా. ఆహ్వానం. !!

బహుజన హితాయః బహుజన సుఖాయః

Date : 26 November 1997.

Koyi Koteswara Rao
Research Scholar

Dept. of Telugu,
Osmania University,
Hyderabad-3.

25 October 1997

దళిత్ ఈస్థటిక్స్ పట్టుకున్న 'మాదిగోడు'

ఇంతకాలమైనా దళితవాదం కవిత్వేతర ప్రక్రియల్లోకి విస్తరించటం లేదని నలుగురూ నానా రకాలుగా మాట్లాడుకుంటున్నారు. దళితవాదం వచన కవిత్వం చుట్టూ పద్దాక ప్రదక్షణలు చేస్తుందని, అసలు దళితవాదానికి కవిత్వం తగిన మీడియాకాదని కొంతమంది గగ్గోలు పెడుతున్నారు. దళితకవులు కవిత్వమనే ఇమేజ్‌చట్రం నుంచి తొందరగా బయటపడి కథ, నవల వంటి వచన సాహిత్య ప్రక్రియలవైపు 'కలం' సారించాల్సిన అవసరం ఉందని సురేంద్రరాజు లాంటివాళ్ళు సందు దొరికినపుడల్లా, యమ సీరియస్‌గా కేకలేస్తున్నారు. ఇలాంటి విమర్శల్ని ఆసరాగా తీసుకొని "ఇంకేముంది దళిత సాహిత్యం పనైపోయిందని" అగ్రకుల కవులు చాటుమాటుగా చంకలు గుద్దుకుంటున్నారు. ఈ చాటుమాటు సంబడాల సంగతి పక్కన బెడితే సురేంద్రరాజు మాటల్లో ఎంతో కొంత నిజం లేకపోలేదు. ఏ మాటకామాట చెప్పుకోవాలి? నేటి దళిత కవులంతా కవిత్వం ద్వారా సులభంగా లభించే కీర్తి ప్రతిష్టలను ఎంజాయ్ చేస్తూ, జీవన చిత్రణకు అద్దంపట్టే కథ, నవల వంటి ప్రక్రియలను నెగ్లెట్ చేశారు. ఫలితంగా దళిత సాహిత్యంలో స్తబ్దత ఏర్పడింది. అయితే ఇటీవల వచ్చిన ఖాకీ బతుకులు నవల కొంతవరకూ ఈ స్తబ్దతను బద్దలు చేసింది. పోలీసు యంత్రాగం ముసుగులో జరుగుతున్న రాజ్యహింసను తీవ్రంగా ఎండగట్టిన ఖాకీ బతుకులు మంచి దళితనవలగా అందరి ప్రశంసలందుకొంది.

దళితవాద అవగాహనతో నిర్దిష్టమైన దళిత కథలు నిన్నమొన్నటి వరకూ రాలేదు. దళిత కథల పేరుతో ఈ మధ్య రెండు పుస్తకాలొచ్చాయి కాని అవి దళిత కథలు కావు. సుబ్బుడు, వెంకడు, కోటిగాడు, ఇలాంటి దళిత పాత్రలున్న కథలన్నిటినీ ఒక చోటచేర్చి వాటికి దళిత కథల లేబుల్ అంటించి 'విశాలాంధ్ర' వాళ్ళు ప్రచురించారు. పాతమందును కొత్తసీసాలో పోసి అమ్ముకున్నట్లే ఇదోరకం సాహిత్య వ్యాపారం. లెట్... దెమ్... డు... దళిత కథలు ఇంతవరకూ రానేరాలేదా? అని మనం నిరాశ పడాల్సిన పనిలేదు. దళిత ఉద్యమ చైతన్యం లేకపోయినప్పటికీ కొలకలూరి ఇనాక్, బోయ జంగయ్య, బి.యస్. రాములు, కాలువ మల్లయ్య, చిలుకూరి దేవపుత్ర మొదలగు రచయితలు ఎప్పట్నుంచో దళిత కథలు రాస్తున్నారు. దళిత క్రైస్తవుల ప్రత్యేక బాధల్ని తెలియజేస్తూ దారాగోపి రాసిన 'గుడిసె ఏసేఱు' కథలకు పాఠకుల నుంచి మంచి స్పందన లభించింది. తెరేష్‌బాబు, నగేష్‌బాబు, కలేకూరి ప్రసాద్, ఖాజా తదితర కవులు ఇప్పడిప్పడే దళిత కథలు రాస్తున్నారు. ఇప్పటివరకూ దళిత కథలు రాసిన రచయితలందరూ తమ రచనల్లో దళిత సమస్యను లోతుగా చిత్రించినప్పటికీ జనరల్ కథారూపాన్నే ఫాలో అయ్యారు.ఈ రచయితలంతా 'దళిత కథ'లో రూపపరమైన నిర్దిష్టతను సాధించలేక పోయారు. ఎండ్లూరి సుధాకర్ 'అంటరానోళ్ళ ఆత్మకథల్లో' కొంతవరకు రూపపరమైన నిర్దిష్టతను సాధించినప్పటికీ దళితుల సాంఘిక జీవితానికంటే వారి సాంస్కృతిక జీవన చిత్రణవైపే ఆయన మొగ్గు చూపాడు. వస్తుపరంగా, రూపపరంగా నిర్దిష్టతను సాధించిన దళిత కథల కోసం దళిత సాహిత్యోద్యమం ఎదురు చూస్తుంది. "ఇది నా బతుకు, ఇదంతా నా భాష, ఇవన్నీ మా సమస్యలే" అని ఆత్మీయంగా గుండెలకు హత్తుకునే కథా సంపుటి కోసం దళిత పాఠకులు పడిగాపులు కాస్తున్నారు. ఈ చారిత్రక అవసరాన్ని తీర్చేవే నాగప్పగారి సుందర్రాజు 'మాదిగోడు' కథలు

గత సంవత్సరమే నాగప్పగారి సుందర్రాజు 'చండాల చాటింపు' కవితా సంపుటి వేసి దళిత సాహిత్యంలో మరో కొత్త ధోరణియైన మాదిగ కవిత్వానికి ఎరువాక సాగించాడు రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది మాదిగ కవుల కవితలను సేకరించి 'మాదిగ చైతన్యం' సంకలనాన్ని ప్రచురించడమే కాకుండా దళితుల్లో దళితులైన మాదిగల్లో సాహిత్య చైతన్యానికి నారుపోసి, నీరుపోసాడు. A.B.C.D.ల వర్గీకరణ కోసం ఇరవైనాలుగు గంటలూ అవిశ్రాంతంగా పోరాడే మాదిగ మహానాయకులు ససేమిరా ఒప్పకోరు కాని 'చండాల చాటింపు', 'మాదిగ చైతన్యం' పుస్తకాలు దండోరా ఉద్యమానికి సాంస్కృతిక ఆలంబనగా నిలిచాయని ఖచ్చితంగా చెప్పొచ్చు దండోరా

కృష్ణ పరమాత్మల కృపా కటాక్షవీక్షణాల కోసం పాకులాడకుండా, సుందర్రాజు మాదిగ సాహిత్య అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూనే ఉన్నాడు. ఈ సాహిత్య కృషిలో భాగంగానే 'మాదిగోడు' కథల్ని తీసుకొస్తున్నాడు. 'చండాల చాటింపు' పుస్తకం వేసి సంవత్సరం తిరగక్కుండానే సుందర్రాజు 'మాదిగోడు' అనే పేరుతో డైరక్ట్ కథల్ని ప్రచురించటం గొప్ప విషయం సాహిత్య రంగంలో కవిగా కాలుమోపిన వాళ్ళు, కవిత్వపు మత్తులో నుంచి త్వరగా తేరుకోలేరు కుమ్మరి పురుగులా అక్కడక్కడే తచ్చాడుతుంటారు. సుందర్రాజు ఇంత త్వరగా ఎలా బయటపడ్డాడు చెప్మా....? సుందర్రాజు అట్టడుగు బతుకు తాలుకు బాధలన్నిటినీ స్వయంగా అనుభవించాడు. పేదరికం, అంటరానితనాల నడుమ తిరగలి కింద రాగిపిండిలా నలిగిపోయాడు. గ్రామీణ దళిత జీవితాలను పట్టి పీడిస్తున్న అవమానాలు, అణిచివేతలు, దౌర్జన్యాలు, అగ్నీ కలిసి ఆరని నిప్పలకుంపటై రచయిత గుండెను దహించి వేశాయి. బాధాతప్తమైన, బహుముఖీనమైన దళిత జీవన చిత్రణకు అనువైన ప్రక్రియ కథేనని ఈ రచయిత తొందరగానే గుర్తించాడు. అంతేకాకుండా సుందర్రాజు కథలపై పరిశోధన చేస్తున్నాడు. అందువలన కథాప్రక్రియ ఆవశ్యకత, కథ సాధించే ప్రయోజనం, కథారచనా సంవిధానం తదితర విషయాల పట్ల సుందర్రాజుకు మంచి అవగాహన ఉంది అన్నిటికీ మించి పోస్ట్ కల్చర్‌కు ఆలవాలమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పి హెచ్.డి చేస్తున్నప్పటికీ ఇతను అర్బనైజ్ కాకుండా తన సొంత తనాన్ని కాపాడుకున్నాడు. రాయలసీమ ప్రాంతానికి చెందిన మాదిగ నరసక్క బిడ్డ సుందర్రాజుగాడి లాగానే స్వచ్ఛంగానే ఉన్నాడు అందుకే మాదిగోడు కథలు రాయగలిగాడు. అప్రస్తుత విషయమని పాఠకులు గొణుకున్నా ఇక్కడ రాయలసీమ గురించి నాలుగు మాటలు చెప్పకొని తీరాలి. నిన్న రతనాల సీమ అయిన రాయలసీమ ఇప్పడు రతనాల కథలకు శాశ్వత చిరునామాగా పేరు పొందుతుంది. ఇప్పడు ఇక్కడ కృష్ణదేవరాయలు లేకపోయినా మంచి కథారచయితలున్నారు రాయలసీమ రచయితలు 'కథ' స్వరూప స్వభావాలను సమూలంగా మార్చివేయడమే కాకుండా, తెలుగు కథకు కొత్త ఊపిరి పోసారు మొత్తం తెలుగు కథా రచయితలందరిలోకంటే కూడా రాయలసీమ కథా రచయితల్లో "బతుకు స్వర్శ"తోపాటు గొప్ప 'నేటిటివిటి'

కనిపిస్తుంది. ఈ రచయితలంతా సిద్ధాంత రాద్ధాంతాల గజిబిజి గందరగోళంలో కొట్టుకుపోకుండా, బతుకు లోతుల్లోకి కథను నడిపించారు. మూసధోరణిలో చిక్కుకోకుండా 'కథ'లో కొత్తదనాన్ని, విశిష్టతను సాధించారు. అయితే రాయలసీమ రచయితలంతా కరువు కాటకాలు, నీటి సమస్య, భూమి సమస్య, పాలేగాళ్ళవ్యవస్థ మొదలగు సమస్యల్ని పట్టించుకున్నంతగా కుల సమస్యను పట్టించుకోలేదు. అడవ దడప పట్టించుకున్న రచయితలు కూడా మాదిగల జీవన స్థితిగతులను, ఆచార వ్యవహారాలను, భాషా సాంస్కృతిక విశేషాలను కథల్లో ఆవిష్కరించలేకపోయారు. ఈ సందర్భంగా ఆయా రచయితల పరిమితుల్ని కూడా విస్మరించాల్సిన పని లేదు. రాయలసీమ కథా రచయితలు ఎక్కడ ఆగిపోయారో... అక్కడే సుందర్రాజు కథకుడుగా ప్రారంభమయ్యాడు.

మాదిగోడు కథలు ఊహల్లోనుంచి అమాంతంగా ఊడిపడినవి కావు. ఏసీ గదిలో కూర్చొని ఎండలో శ్రమించే వాడి బాధల్ని కలగని, వీరావేశంతో రాసిపారేసిన కథలు అంతకంటే కావు. ఇవి కష్టాలనుండి కన్నీళ్ళనుండి సొంత అనుభవాలనుండి పెల్లుబికిన కథలు. బతుకు పేగు తెంచుకొని పుట్టిన బరువైన కథలు. అందుకే ఈ కథల్లో 'ప్రెష్‌నెస్' కనిపిస్తుంది.

మాదిగోడు కథల్ని నా సావాసగాడు మద్దిలరాజుతో కలిసి చదివాను. భాషా విషయంలో కొంచెం ఇబ్బందిపడినా కథలుచదివిన తరువాత రాయలసీమ మాదిగల సామాజిక సాంస్కృతిక చరిత్ర చదివినట్లు ఫీలయ్యాను. ఆలస్యంగానైనా దళిత సాహిత్యంలో మంచి కథలొచ్చాయని గొంతుచించుకొని అందరికి చెప్పాలనిపించింది. మాదిగ రంగన్న, పత్తికొండ ఈరన్న, ఈడిగ రంగయ్య, గోపాలు మామ, సుందర్రాజుగాడు, నడిమింటి బోడెక్క, మాదిగ నరసక్క లాంటి పాత్రలు పాఠకుల చేయిపట్టుకొని రాయలసీమ వల్లెల్లోకి తీసుకుపోతాయి. అసలు దళిత కథలంటే ఇలాగే ఉండాలి అన్నంతగా సుందర్రాజు ఈ కథల్ని మలిచాడు. గౌతమ్, శాంతయ్య, ఖాజా, రాజు వంటి దళిత కవులతోనూ, లీల, భారతి, షర్మద, క్రిస్టఫర్ (విస్కాన్సన్ యూనివర్సిటీ - అమెరికా) మొదలగు దళితేతర సాహిత్యమిత్రులతోనూ 'మాదిగోడు' కథల గురించి చర్చించాను. వాళ్ళందరూ నా అభిప్రాయాన్ని సమర్థించారు. తప్పకుండా ఈకథలకు మంచి పేరొస్తుందని కితాబు ఇచ్చారు. ఇవన్నీ రాయలసీమలో కర్నూలు ప్రాంతానికి చెందిన కథలు. ఆ ప్రాంతపు మాల మాదిగోళ్ళు ఈ కథల్ని ఎలా రిసీవ్ చేసుకుంటారో తెలుసుకో వాలనిపించింది. రామ్‌నగర్, విద్యానగర్, శివంరోడ్ పరిసర ప్రాంతాల్లో గూర్ఖాలాగా గాలించగా... శివంరోడ్‌లో అనంతపురం జిల్లాకు చెందిన రామప్ప అనే రిక్షా కూలి దొరకాడు రామప్పను బతిమలాడి, టీస్టాల్లో కూర్చోబెట్టి, 'జోరేసావు', 'నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద' అనే రెండు కథల్ని వినిపించి కథలు ఎలా ఉన్నాయని అడిగాను. "అరేనీయమ్మ!... ఇందులో కతేముంది అయివారూ... గిట్లాది మా మాదిగ్గేర్లో యప్పుడు జరిగేదేగదా?!! పతియేడు మా మాదిగోళ్ళు ఇండ్లో యెవురో వొగుర్ని బసివిరాల్ని ఇడిసిపెడ్తారు. వొగు కమ్మోడన్నా, వొగు రొడ్డోడన్నా, వొగు బావునోడన్నా ఆళ్ళు పిల్లుల్ని యేంటికో మడి బసివిరాల్ని ఇడుసురు. మడి మా పిల్లుల్ని బసివిరాల్ని ఇడిపిస్తారు. మడి మా బసివిరాల్నే పెట్టుకుంటారు. అదేందో మడి ఈ నమ్మ గాల్ని దే... మాదిగోళ్ళంటే పతివొగునికి లోకువే. అదిసరేగాని అయివారూ... ఇట్లా ఇసయాలన్నీ పాల్లుగుచ్చినట్లు ఈ కతుల్లో యట్లా రాసినారూ.." (రామప్ప మాట్లోనే) అన్నాడు ఆశ్చర్యంగా. రామప్ప అమాయకంగా అన్నమాటల్లో కథకుడిగా సుందర్రాజు సక్సస్ అయ్యాడనిపించింది. రామప్ప మాటలు సాహిత్య విమర్శకులు వేసే ISI ముద్రల కంటే విలువైనవి. ఈ కథల్లో రామప్ప తన్నుతాను చూసుకున్నాడు. కథలు విని రామప్ప చేసిన కామెంట్ కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు రావటం కంటే గొప్పది. ఒక సగటు దళితులకు ఇది 'నా కథ' అని ఓన్ చేసుకోవడం కంటే రచయితకు ఇంకేమి కావాలి?

రాయలసీమలో కర్నూలు, అనంతపురం ప్రాంతాల్లోని మాదిగలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ తత్వాన్ని ఈ కథల్లో రచయిత అద్భుతంగా బొమ్మ కట్టించాడు. వీధిలో, బడిలో, పాలంలో, ఆటపాటల్లో, జాతర్లలో చివరికి వాడలో కూడా కుల సర్పం ఎలా బుసలు కొడుతుందో, "మాదిగోడు" కథల్లో మనకు తేటతెల్లమవుతుంది. కేవలం 'కులం' కారణంగా మాదిగ జీవితాల్లో తలెత్తుతున్న రకరకాల సమస్యల్ని. వాటి పూర్వాపరాలను ఈ కథల్లో సుందర్రాజు కూలంకషంగా చర్చించాడు. "నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద" "మద్దికెర మార్తమ్మ" కత ఎంతమందికి తెలుసప్పా" కథలు అచ్చమైన దళిత స్త్రీవాద కథలు. దళిత స్త్రీ ఎదుర్కొంటున్న లింగకుల వివక్షలను శ్రమదోపిడిని రచయిత ఈ కథల్లో సజీవంగా చిత్రించాడు. అగ్రకులస్థుల కులతత్వం, పురుషాధిపత్యం దళిత స్త్రీ శరీరం మీద ఎలా ప్రతిఫలిస్తాయో... మార్తమ్మ కథలో రచయిత స్పష్టంగా తెలియజేసాడు. రోజు రోజుకు సాగిలబడిపోతున్న దళిత నాయకులను, మాదిగ నాయకులను, అగ్రకుల స్త్రీవాదులను ఈ కథలో రచయిత తీవ్రంగా విమర్శించాడు దళిత నాయకుల్లో పెరిగిపోతున్న స్వార్థపరత్వాన్ని, మోసపూరితమైన వ్యక్తిత్వాన్ని ఉదాహరణలతో సహా ధైర్యంగా బయటపెట్టాడు. ఒక్క మాదిగల సమస్య దగ్గరే ఆగిపోకుండా ఇతర బహుజన కులాల మధ్య ఉండే సామాజిక సంబంధాలను వైరుధ్యాలను, కక్షలు కార్పణ్యాలను, వారి సమస్యలను 'జోరేసావు', 'పీర్లపండగ నాడు ఏమయిందంటే' కథల్లో సుందర్రాజు సహజంగా చిత్రించాడు. 'పోడేపోడు' ఫక్తు స్త్రీవాద కథ. పురుషుల్లో బాల్యదశ నుంచే పురుషాహంకారం ఎలా తీవ్రరూపం దాలుస్తుందో ఈ కథలో సూక్ష్మంగా రచయిత తెలియజేసాడు. ఇంతకు ముందు ఏ రచయిత తడమని అంశాలపై కూడా సుందర్రాజు ఒకటి రెండు కథలు రాసాడు. బోడెద్దు కత, పీర్లవండగనాడు ఏమయిందంటే" కతలు ఇందుకు ఉదాహరణలు. దళితులను అంటరాని వాళ్ళని నిందిస్తూనే అగ్రకులస్థులు వారి శ్రమతో ఎలా వ్యాపారం చేస్తారో ఈ కథల్లో రచయిత నిరూపించాడు.

"మాదిగ్గేల నిండా సెప్పలుకుట్టే వోల్లే. వొగిని కాళ్ళో నన్నా సెప్పలు వుండవు. యండ్లుకి బయిపడన్నా సెప్పలు యేసుకుండామని ఎవుడన్నా సెప్పలు యేసుకుంటే "ఈ మాదిగ నా కొడుకులకి కండ్లు నెత్తికెక్కేవ. సెప్పలు యేసుకోని తిరుగుతార్రా నా కొడుకులు" అంటాని సిన్నా పెద్ద సూడు కోకుండ వూర్లో వాళ్ళంతా యేకమయ్యి తంతారని బయిపడి మాదిగోడు యెవుడు దేరము సేసి సెప్పలు యేసుకొని తిరుగుడు". అంటూ పోడేపోడు కథలో ఒకచోట చెబుతాడు. ఇక్కడ మాదిగల అమాయకత్వాన్ని - వాళ్ళ దోపిడికి గురవుతున్న తీరు తెన్నుల్ని ఈ కథలో ఆవిష్కరించాడు రచయిత.

Koyi Koteswara Rao
Research Scholar

కథల్లో పాత్రచిత్రణ కంటే జీవన చిత్రణకే రచయిత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు. ఈ రచయితది ఎక్స్‌రే చూపు. గుండెపైభాగాన్ని ఫోటో తీస్తే గుండెలోపలి నిర్మాణం స్పష్టంగా కనబడినట్లుగానే ఏ పాత్ర గురించి చెబుతున్నా.. ఆయా పాత్రలను నడిపించే సామాజిక వ్యవస్థ రూపు రేఖలన్నీ అచ్చుగుద్దినట్లుగా కథల్లో కనిపిస్తాయి. బోరేసావు గురించి చెప్పినా నడిమింటి బోడెక్క గురించి రాసినా... ఆ పాత్రలను అంటిపెట్టుకొని వుండే.. జీవన వాతావరణ మంతా కథల్లో ఉట్టిపడుతుంది. నడిమింటి బోడెక్కకతలో కేవలం బోడెక్కపాత్రకే పరిమితం కాకుండా బసివిరాలను ఎందుకు చేస్తారు? ఎలా చేస్తారు? ఆ సమయంలో జరిగే ఆచార వ్యవహారాలు ఎలా ఉంటాయి. ఈ విషయాలన్నిటిని చాలా లోతుల్లోకి వెళ్ళి సుందర్రాజు చిత్రించాడు. ఈ పద్ధతి ఇంచుమించుగా అన్ని కథల్లోనూ కనబడుతుంది. ఒకే సమస్యకు పరిమితం కాకుండ, రాయలసీమ ప్రాంతంలోని ఇతర సమస్యలను కూడా సందర్భానుసారంగా ఈ కథల్లో రచయిత చర్చించాడు.

"నాకు బుద్దిపొచ్చినప్పట్నుంచి ఆ బాయిలో నుక్కనీళ్ళు వూరిందిలేదు. వాండ్ల కాలము పడిన్నీళ్ళు మూడు దినాలకి రెట్లుగాలే పెంచుమిందికేసిన నీళ్ళలక్క పీరుసుకు పోతాయి. యండా కాలము అయితే ఆవుర్లావుర్లుపొస్తాయి బాయిలోనుంచి. ఇంత నీళ్ళుకి కొరువు వుండేపూరు ఈ దేసములో యావూరు వుండుదేమొ." (నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద) అని రాయలసీమ నీటి సమస్యను నాలుగు మాటల్లో తేల్చి చెప్పాడు. పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థ, ప్రభుత్వరంగ సంస్థలన్నీ దళితులపై సముద్రమంత సానుభూతిని ప్రకటిస్తూనే, అగ్రకుల భూస్వాములకు ఏ విధంగా కొమ్ముకాస్తాయో రచయిత బోరేసావు కథలో నిరూపించాడు 'మిండ్లుకుపుట్టిన గవర్నమెంటు' అంటూ ప్రభుత్వం యొక్క మాయలమారితనాన్ని ఈ కథలో తీవ్రంగా ఎండగట్టాడు.

మామూలుగా కథల్లో ఉండే సన్నివేశ చిత్రణ, పాత్ర చిత్రణ, కథలోని మలుపులు, కథాకథనశైలి, ఇలాంటి లక్షణాలు 'మాదిగోడు' కథల్లో పెద్దగా కనిపించవు. వీటన్నిటికి మించిన దళిత జీవన వాస్తవికత ఈ కథల్లో విస్తృతంగా చోటు చేసుకుంది. కథ మధ్యలో రచయిత ప్రవేశించి రామకృష్ణ పరమహంసలా నీతి బోధచేయడం, మహాకవి కళిదాసులా వర్ణనా వైదుష్యాన్ని గుప్పించటం లాంటి పైత్యం 'మాదిగోడు' కథల్లో ఎంత వెదికినా దొరకదు. పాత్ర సంభాషణల గుండానే కథమొత్తం నడుస్తుంది. ఇది మంచి టెక్నిక్. ఈ టెక్నిక్ దాదాపుగా అన్ని కథల్లో వుమ్మలంగా ఉంది. ఎన్ని కష్టాలనుభవిస్తున్నప్పటికీ దళితుల మాట తీరులో పరిమళించే హాస్యాన్ని ఈ కథలన్నిటిలో రచయిత ఆవిష్కరించాడు. ఎక్కడా హాస్యపాత్ర లేకపోయినప్పటికీ కథల్లో అడుగడుగున ఆరోగ్యకరమైన హాస్యం తొణికిసలాడుతుంది. దళితుల సంభాషణల్లో అలవోకగా వ్యక్తమయ్యే బోలెడంత వ్యంగ్యాన్ని సుందర్రాజు ప్రతిభావంతగా కథల్లో ఉపయోగించుకున్నాడు. ఇవన్నీ సీరియస్ కథలైనప్పటికీ దండలో దారం లాగా వీటిలో హాస్యం అంతస్సూత్రంగా ప్రవహిస్తుంది. అందువల్ల ఈ కథల్లో రిడబులిటీకి మరింత అవకాశం ఏర్పడింది. దళిత కుటుంబాల్లో ఉండే అనుబంధాలను, ఆత్మీయ సంబంధాలను కథల్లో కళ్ళకు కట్టినట్లుగా రచయిత చిత్రించాడు.

మాదిగోడు కథల్లో ప్రధానంగా చెప్పకోవాల్సిన విషయం దళిత్ ఈస్థటిక్స్. దళితుల ఆచార వ్యవహారాలను, జీవన విధానాన్ని వారి వలుకుబడిని, మడికారాన్ని, జాతీయాలను పాత్రల సంభాషణల్లో ఇబ్బడి ముబ్బడిగా రచయిత పొందుపరిచాడు. అందువలన దళిత్ ఈస్థటిక్ వాల్యూస్‌కు ఈ కథలు ఆనవాళ్ళుగా కనబడతాయి. ముఖ్యంగా భాష విషయంలో తెలుగు కథా రచయితలందరి కంటే సుందర్రాజు చాలాముందున్నాడు. రాయలసీమలో కర్నూలు ప్రాంతంలోని మాదిగల సజీవభాషను యథాతథంగా తొలిసారిగా కథల్లో ప్రవేశపెట్టిన ఘనత కూడా సుందర్రాజుకే దక్కుతుంది. గతంలో తెలంగాణా, రాయలసీమ మాండలిక భాషల్లో వచ్చిన కథల్లోలేని 'ఒరిజినాలిటీని' ఈ కథల్లో రచయిత సాధించాడు. మాదిగ్గేరిలో వ్రజలు మాట్లాకునేటప్పుడు ఆ మాటల్నిరికార్డు చేసి, కథల్లో రాసాడా! అన్నంత సహజంగా ఈ కథల్లో రచయిత భాషను ప్రయోగించాడు. అయితే అగ్రకులస్థులు "హా... శ్రీహరీ" అంటూ చెవులు మూసుకునే పదాలు ఈ కథల్లో అడుగడుగున కనబడతాయి. భాషా విషయంలో కూడా వాస్తవికతకు పెద్ద పీటవేయాలనే ఉద్దేశంతో దళితుల నిత్యజీవితంలోని వ్యవహారిక భాషను రచయిత యాజ్‌టీజ్‌గా ప్రయోగించాడు. వాళ్ళు మాట్లాడుకునే భాషను ఎడిట్‌చేసి సంస్కారవంతుల భాషలాగా దాన్ని ప్రజెంట్ చేయాల్సిన అవసరం లేదని సుందర్రాజు భావించాడు. అందుకే భాషలో సహజత్వాన్ని అతను తీసుకు రాగలిగాడు. వెంకటేశ్వర సుప్రభాతంలోనూ, అన్నమచార్య సంకీర్తనల్లోనూ ఉండే అశ్లీలాన్ని మితిమీరిన శృంగారాన్ని పరమ భక్తితత్వంగా భావించి, ఒళ్ళు తెలియకుండా గానం చేసే బ్రాహ్మణవాదులు ఈ కథల్లో బూతులున్నాయని కందిరీగల్లాగా చుట్టుముట్టి నానా రబసా చేయొచ్చు. అలాగే స్త్రీలను కించపరిచే పదాలున్నాయని స్త్రీవాదులు గొడవ చేయవచ్చు. ఆ తాటాకు చప్పళ్ళకు రచయితగా భయపడకుండా ధైర్యంగా మొండిగా ఈ కథలు రాసాడు. అయితే కథలోని భాషను వాస్తవ దృష్టితో అర్థం చేసుకోవాలి. ఈ కథల్లో 'కథ' (Story) కంటే దళిత జీవన వాతావరణానికి సంబంధించిన ఇన్‌ఫరమేషన్‌కే రచయిత ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు. మధ్య తరగతి దళితులు, దళిత మేధావులు, కవులు, రచయితలకు కూడా తెలియని ఎన్నో సాంస్కృతిక అంశాలు ఈ కథల్లో ఉన్నాయి. పీర్లపండగనాడు ఏమయిందంటే, మార్తమ్మ మొదలగు కథల్లో రిపోర్టింగ్ ధోరణి ఎక్కువగా కనిపిస్తుంది. కేవలం రిపోర్టింగ్‌నే కథగా మలచటానికి రెండు మూడు చోట్ల రచయిత ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో రచయితగా ఇంకా పర్‌ఫెక్షన్ సాధించాల్సిన అవసరం ఉంది. ఏమైనప్పటికీ నిర్దిష్టమైన, సజీవమైన దళిత కథలకు, 'మాదిగోడు' కథలు ఉత్తమ ఉదాహరణలుగా చెప్పకోవచ్చు. అటు దళిత సాహిత్యంలోనూ, ఇటు తెలుగు సాహిత్యంలోనూ మాదిగోడు కథలకు మంచి ఇంపార్టెన్స్ ఉంటుందని ఆశించవచ్చు.

Darla Venkateswara Rao
Research Scholar

Dept. of Telugu,
University of Hyderabad,
Hyderabad-46

26 October 1997

కథాశిల్పంలో నూతన విప్లవం

'మాదిగ' అనే పదం, మా ఆత్మగౌరవం కూడా దిగువస్థాయిది కాదని గమనించమని దండోరావేయటానికి నినాదంగా మారింది. మాదిగలు తెచ్చిన చైతన్యం అణచివేతకు గురౌతున్న మిగిలిన అన్ని కులాల్లోనూ ఇపుడిప్పడే బాగా వ్యాపిస్తున్నది. చైతన్యం అనేది అన్ని కోణాల నుండీ, అన్ని రంగాలనుండీ జరగవల్సి ఉంది. దానికి ఎన్నో ప్రేరణ శక్తులు బలాన్ని చేకూరుస్తుంటాయి. వాటి అన్నింటిని సమీకరించుకొని, సరైన బాటలో పయనించేటట్లు చేయగలిగినప్పడే ఆశించిన ఫలితాలను పొందగలగటం సాధ్యమవుతుంది. దీనిలో భాగమే "మాదిగోడు" కథల సంపుటి.

తరాలుమారేసరికి ఒకతరం సమాధుల్లో మరొకతరం చరిత్ర మరుగున పడిపోతుంటుంది. దానితోపాటు వాళ్ల నిజజీవితం కూడా అడుగునపడి, పరాయీకరణకు, కృత్రిమత్వానికి దారితీస్తుంటుంది. నిజ జీవితం నిలబడాలంటే ఎన్ని తరాలైనా కథలు కథలుగా చెప్పకోవటం వల్లనే అది నిలుస్తుంది. నాగప్పగారి సుందర్ రాజు కొన్నినిజ జీవితాలను కథలుగా అందిస్తూ ఆ ప్రయత్నమే చేస్తున్నాడనిపించింది

మొదటి 'బోడెద్దుకత'లో దళితేతరులు తాము ఏది చేస్తే అది 'కథ'గా, సాహిత్యంగా చలామణీ అయ్యిందనీ, అటువంటపుడు మాదిగల అలవాట్లు, ఆచారాలు, జీవిత వాస్తవాలన్నీ కూడా కథావస్తువులుగా తీసుకోవటంలో తప్పలేదనీ, పైగా ఆత్మగౌరవ ప్రకటన, అస్తిత్వానికై జరిగే సంఘర్షణలో భాగమేననే ధ్వనింపజేశాడు రచయిత. ఈ కథలో ఎద్దుని కోసి చూవటంలోనే రాబోయే కథలన్నింటికీ బీజాన్నినాటి ఇంచుమించు అన్ని కథల్లోనూ మాదిగల జీవితాల్ని విశదీకరించి చూపాడు. మాదిగలు అత్యంత ప్రియంగా గొడ్డును కోసుకొనే, పంచుకొనే దృశ్యాల్ని రమణీయంగా తన కలం కుంచెతో చిత్రీకరించిన నేర్పు తెలుగు సాహిత్యంలో సుందర్ రాజుకే దక్కుతుందేమో! గతంలో ఒకటి రెండు కథలు ఈ వస్తువుతో వచ్చినా ఇంత దృశ్య చిత్రీకరణ జరగలేదు!

ఈ కథల సంపుటిలో 'శోరేసావు కత', 'ఈరారెడ్డి మనమురాలి మింద మొనుసుండాది'లలో అంటరాని పిల్లలు చదువుకోవటానికి మానసికంగా, శారీరకంగా ఎన్ని చిత్రవధలకు గురికావల్సివస్తుందో చాలావరకూ మనో విశ్లేషణతో చూపాడు రచయిత. ఊరు బావిలో ఉమ్మివేయటం, బావిలో తన నీడను చూసుకొని ఆనందించటం, తరగతి గదిలో అగ్రవర్ణాల వారి పిల్లలకు కాళ్లు తగిలించటం, తన గురించి ఊరు అందరూ చెప్పకుంటుంటే గౌరవంగా ఫీలవ్వటం, మానసికంగా కల్గిన గాయాలకు కొంత ఉపశమనం కల్గించుకోవటానికి చేసిన పనులు. తీరని కోరికలను ఆ విధంగానైనా తీర్చుకొని సంతృప్తి చెందడానికే అంటరాని పిల్లవాడు ఆ ప్రయత్నాలు చేశాడనిపిస్తుంది. నేటికీ దళితులు తమకు నచ్చిన అంశం మీద పరిశోధన చేయాలంటే విశ్వవిద్యాలయసామ్రాజ్యాల్లో సూపర్ వైజర్ 'రాజ్యా'ధిపత్యం నుండి ఎంతో హెరాస్‌మెంటుని భరించవల్సి వస్తుంది. మరి ప్రాథమిక స్థాయిలో దళిత పిల్లలు ఇటువంటి అవమాన కరమైన సంఘటనలకు ఎంత ఒక్రుంగిపోవాల్సి వస్తుందో కదా! 'ఈరారెడ్డి మనమురాలి మింద మొను సుండాదిలో ప్రాథమిక పాఠశాలస్థాయిలో ఏ అడ్డుగోడలు బందించలేని స్వేచ్ఛను, నిష్కళంక ప్రేమను పిల్లలు అనుభవించే ఆహ్లాదవాతావరణాన్నీ, కలిసిమెలిసి ఆడుకుంటూ, పాడుకుంటూ ఉండగా కలిగే ఆకర్షణ, ఉత్సాహాలను చెప్పాడు. అంతటితో ఆగిపోతే విశేషం ఏమీ లేదు. ఈ విధమైన పరిస్థితి కొనసాగితే సామాజిక అంతరువులు వ్యత్యాసాలు తొలిగిపోతాయి. కాబట్టే పిల్లల్లో కూడా కులమత వర్గ విభేదాలు సృష్టిస్తున్న సంకుచిత పెద్దలను దుయ్యబడున్నాడు. కాన్వెంటు విద్యావిధానం వచ్చి ఈ పసి పిల్లలు ఆడుకొనే, పూల తోటల్లో బ్రహ్మజెముళ్లను నాటే వ్యవస్థను ప్రతిఘటిస్తున్నాడు. అందిన అవకాశాలతోనే దళితపిల్లలు ప్రదర్శించే ప్రతిభను గుర్తించవల్సిన అవసరాన్ని కూడా ప్రబోధించే కథ ఇది. దానితోపాటు ఆగస్టుపదిహేనునాడు జాతీయ పతాకాన్ని ఎగురవేసి కులం - మతం లేదంటూ, సమైక్యతాగీతాలతోపాటు గాంధీ, నెహ్రూలను కీర్తిస్తూ, దానికి దళితపిల్లలనే సాధనంగా వాడుకోవటంలో చక్కని అధిక్షేపకధోరణి వెల్లడి చేశాడు. దళితులను వాళ్లకళ్లను వాళ్ల చేతనే ఎంత నాజూకుగా పొడిపించుకొనేలా చేస్తున్నారో, తేనెవూసిన కత్తులతో నాలుకలను ఎలా తెగ్గోసుకుంటున్నారో చెప్పాడు కులం లేదంటూ పాట పాడినందుకు మెచ్చుకుంటూనే, పాడిన మాదిగపిల్లలను అసహ్యించుకోవటం స్వర్ణోత్సవ భారతదేశ రాజకీయ, సామాజిక విలువల పతనాన్ని తెలియజేస్తుంది. నిజంగా కుల నిర్మూలన గురించి కృషిచేసిన డా॥ బి. ఆర్. అంబేద్కర్, డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్‌లకు సంబంధించిన గేయాల్ని స్వాతంత్ర్య వేడుకల్లో పాడించగలిగే చైతన్యం దళితుల్లో రావాలనేదే రచయిత తపన!

'నడిమింటిబోడెక్క బసివిరాలయ్యేద' భయంకరమైన మూఢాచారాల నుండి ప్రజలకు విముక్తి లభించవల్సిన ఆవశ్యకతను గుర్తుచేస్తున్నది.

'మద్దికెరమార్తమ్మ'ను అత్యాచారం చేసి చంపేసిన ఆ వాస్తవపరిస్థితిని కథ కంటే సంఘటనలను చదువుతున్నట్లే మొదట్లో అన్నించినా, మనకు తెలియకుండానే పిడికిళ్లు బిగిసుకోవటం ప్రారంభిస్తాయి. దళిత సంఘాలు ఉద్యమాలు కూడా అన్ని సంఘాలు మాదిరిగానే మారిపోకూడదనీ ప్రక్కదారి పడుతున్న దళిత ఉద్యమబాటని సరిచేసుకోమనే సునిశిత విమర్శతో కూడిన సూచన ఉంది. సమస్యల ప్రాధాన్యవివక్షతను గుర్తించవల్సిన అవసరాన్ని మరింత స్పష్టం చేస్తున్నది.

Darla Venkateswara Rao
Research Scholar

ఈ కథాసంపుటిలో మరో విశేషమేమిటంటే అందరిలాగానే దళితులూ పేర్లు పెట్టుకున్నప్పటికీ, వాటికి బదులు కులం (మాదిగ రంగన్న కొడుకు, ఈడిగ రంగయ్య), మతం (తురకోడు ఖాజా), గుణం (సెలివోడు - సాట్టకాళ్ల సద్దుగుణం), వంశాల (సాలంజొళ్లు) చరిత్రల ప్రాధాన్యతను బట్టే పేర్లు మార్పు చెంది, అవే స్థిరపడి పోతుంటాయనే నగ్నసత్యాన్ని చరిత్రీకరించాడు. దళితులకు కూడా స్వంత ఆలోచనలు ఉంటాయి, స్వంత జీవితం జీవించాలని ఉంటుంది. కానీ, బలవంతంగా మోపబడిన వాటినుండి తప్పించుకోలేక, వాటితోనే జీవితాల్ని లాక్కొని రావల్సి వస్తుందని, తమవి కాని జీవితాల్లో జీవిస్తున్నారనేది ఔచిత్యభరితంగా వాచ్యం చేయకుండా శిల్పనైపుణ్యంతో సాధించగలిగాడు రచయిత.

ఈ కథారచయిత దళిత విద్యార్థి జీవిత చిత్రణ దిశగా వయసిస్తే మరిన్ని మంచి జీవం ఉన్న కథలను అందించగలుగుతాడనిపిస్తుంది. రాయలసీమ మాండలికంలోనా? రాయలసీమలోని దళితుల భాషను రాశాడా? అనేది గమనించి మాత్రమే కథల్లోని మాండలిక భాషానిర్ణయం చేయటం మంచిది.

మాతృస్వామ్య భావజాలన్ని సమర్థిస్తున్నట్లు పైకి కన్పిస్తున్నా పితృస్వామిక భావజాలం, పురుషాహంకారం స్త్రీని విలాస వస్తువుగా చూసే దృష్టి (పోడేపోడు లో 'మదరాసాయమ్మ') రచయితలో అంతర్లీనంగా దాగి ఉందనిపిస్తుంది. పురుష పాత్రలచేత నానా బూతులు తిట్టించిన రచయిత (సెలివోడికత - ఈశ్వరక్క, సుందర్రాజుగాడి సంభాషణ మొదలైనవి) స్త్రీ పాత్రలు కనీసం మానసికంగానైనా ఏ విధంగా వ్యథకు లోనయ్యారనే విషయం ప్రస్తావించకపోవటం విచారకరం! స్త్రీలను వర్ణించేటప్పుడు బూతుపదాలను అంతవిరివిగా ప్రయోగించటం నాకైతే అభ్యంతరకరంగానే తోచింది.

సాధారణంగా పేర్లను కథల్లో మార్పులు చేస్తుంటారు. కానీ సుందర్‌రాజు చాలా కథల్లో కొంతమంది నాయకులపేర్లు యథాతథంగానే ఉంచేశాడు. తీసుకొన్న కథా వస్తువులు కూడా వాస్తవాలే. సమాజంలో కొన్ని రుగ్మతలు ఉంటాయి. వాటిని యధాతథంగా చెప్పటం వాస్తవిక రచన అనిపించుకోదు. ఆ పరిస్థితులు ఉత్పన్నం కావటానికి దారితీసిన కారణాలు ఏమిటి? దానికి రచయిత ఇచ్చే పరిష్కారమేమిటి? అనేది తన సృజనాత్మక శక్తితో పాఠకునికి స్ఫురించగలిగేటట్లు చేయగలిగేది వాస్తవిక రచన. ఆ ప్రతిభ రచయితలో ఉన్నప్పుడే ప్రజల్లో భావాత్మక చైతన్యం కలిగి, అది క్రియాత్మక చైతన్యానికి దారి తీస్తుంది. కొన్ని కథల్లో సుందర్‌రాజు ఈ లక్షణాన్ని అనుసరించాడు. కొన్నింటిలో శిథిలీకరణలోకి నెట్టి పాఠకులకే వదిలేశాడు. పాఠకుల ఆలోచనలకు పదును పెట్టటానికైతేపర్వాలేదు. కానీ అసమర్థతకైతే పలాయనవాదమే అవుతుంది. ఏదిఏమైనా దళిత రచయితల్లో సుందర్‌రాజు నూతన విప్లవాన్ని తెచ్చిన వానిగా మిగిలిపోతాడనే సత్యాన్ని "మాదిగోడు" విన్పిస్తుంది.

వ్యవస్థలోని లోపాల్ని ఎత్తిచూపి, ఆలోచింపజేయటానికి రచయిత తన రచనల్లో వాస్తవికతకు కొంత కళాత్మక అభివ్యక్తిని జోడించటం ద్వారా సాధించవచ్చు. కొంతమంది తన రచనల్లో తీవ్రపదజాలాన్ని (బూతుల్ని) ప్రయోగించటం వల్లకూడా తొందరగా ప్రజల్ని ఆకర్షించగలుగుతారు. సుందర్‌రాజు గతంలో ప్రచురించిన 'చండాల చాటింపు'చ 'మాదిగ చైతన్యం' కవితా సంకలనాల్లోనూ ఇప్పుడు ప్రచురిస్తున్న 'మాదిగోడు' కథల్లోనూ బూతుల్నే ప్రయోగించి, ఆలోచింపజేయటానికి బదులు, ఆవేశాన్ని రెచ్చగొడుతున్నాడేమోననిపస్తుంది. మన సాహిత్య చరిత్రను తిరగేస్తే ఇటువంటి సాహిత్యం ఎగిసిపడే కెరటాల్లా వచ్చిపోయిందనేది జగమెరిగిన నిజం. దిగంబర కవిత్వం ఏమైంది? ప్రజలే నిషేధించారు. 'మాదిగోడు' కూడా నిషేధానికి దారితీస్తే?!. రచయితకు ముందుగానే నాజూకుని ప్రకటిస్తున్నాను!



కొత్తగాది ముందీకోరిక కథలు

కవితలు

ఈ దేశంలో.....
ఆమె అందగత్తె !
అంతకుమించి.....
అంటరాని మనిషి !
అయితేనేమి.....
అగ్రకుల పురుష అహంకారులంతా
ఆశపడ్డారు !
గుణం లేని కులం దేనికి ?!!
కుటిల ప్రేమను
ఎడమకాలి కొనగోటితో.....
ఎగిచ్చి తన్నింది !
మిండ్లకు పుట్టిన్నాయాండ్లు.....
ముఖం మీద యాసిడ్ పోస్తే !
ఈ పురుష దౌర్భాగ్యస్థితికి
నిలువుటద్దంలా.....
నిర్భయంగా నిలుచున్న నిలువెత్తు నిజం !
కొంగనపల్లి - మూదిగ
నెట్టికంటెమ్మ కు.....

అంకితం

Naaannagari Sundar Raju
A., M. Phil., (Ph.D.)

University of Hyderabad,
Hyderabad - 46.

26 November-1997

ఇది "మాదిగోడు"
ఇది మాదిగల గోడు
ఇది మట్టి మనుషుల గోడు
అసలు సిసలు ఆదివాసుల గోడు
మొత్తంగా మానవుల గోడు
నిజమైన మనిషి గోడు
ఇది మనసు గోడు. అందుకే.....

ఇది నిజాల నిప్పుల తప్పెట !

ఇందులో జీవం ఉంది. ఇందులో జీతం ఉంది. ఇందులో జీవితం ఉంది. జాతి సమస్య ఉంది. జనం ఆలోచన ఉంది. జన చైతన్యం ఉంది. జాతి జాగృతం అవుతుంది.

ఇంకా.....లోపలికిపోతే కసి, కోపం, క్రోధం కనిపిస్తాయి. అవి వ్యక్తిగతమైనవి కావు. వ్యవస్థాగతమైన లోపంపై తిరుగుబడ్డ ఆయుధాలు.

మాదిగోడికి ఆవేశం వచ్చినా, ఆలోచన వచ్చినా ఆపడం కష్టం. మాదిగోడు అమాయకంగా కనిపిస్తాడు. అటూ ఇటూ కదలని ఊరి బొడ్రాయిలాగ ఉంటాడు. కానీ ఊరికి దూరంగానే ఉన్నాడు. అయినా ఊరిఉనికి మాదిగోడి పనితనంలోనే వుంది. ప్రపంచాభివృద్ధికి మూల పురుషుడైన మాదిగోడు ముట్టరాని వాడైనాడు. అంటరానివారిలో అంటరానివాడైనాడు. కంప్యూటరీయుగంలోకూడా కుళ్ళికంపుకొడుతున్న కులవ్యవస్థకు బలిఅవుతున్నాడు. ఆలోచించడమే నేరమైన ఈ నేలలో మాదిగోడు "నిజాలనిప్పల తప్పెట మీద సత్య శబ్దాలను పలికిస్తున్నాడు'

మాదిగోడికి సుఖం కలిగినా దుఃఖం కలిగినా ఆగడు. ఆపడం ఎవరితరంకాదు. అది అంతే, ప్రకృతి సహజం. పరీక్షించుకోవడానికి ప్రయోగశాలలు పనికిరావు. హైపోథీసిస్‌లు తలక్రిందలవుతాయి. అధికారం తడబడుతుంది. అనాలోచితంగా ఎవరైనా అడ్డుకాలు వేయడానికి ప్రయత్నిస్తే నడ్డి విరిగిపోతుంది.

మాదిగోడికి "బోడెద్దు" గొంతుకోయడం తెలుసు. కుతికినుంచి తోకదాక దారంపెట్టి కొలచినట్లు చెక్క చెదరకుండా తోలుతీయడం తెలుసు. శరీరంలోపల ఏ భాగం ఎక్కడ ఉంటుందో మాదిగోడికి తెలుసు. అక్షరజ్ఞానానికి అనాదిగా దూరంగా ఉంచబడ్డ మాదిగోడు M.B.B.S. చదివిన డాక్టర్‌కన్నా మంచిగా శరీరఅమరిక గూర్చి, శరీరంలోపల అవయవాల ఉనికి గూర్చి, దేని స్థానం ఎక్కడో వివరంగా తెలియజేయగల ఇదిగో....."గుండె, నెరడి, ఈరిగ, చేదు ఈరిగ, దబ్బ, పచ్చి, పేగు, ఉలవకాయ, పక్కటిముకలు, మూలుగెముకలు, ముద్దు మూలుగ, మెదుడు, గోరోజనం" - ఇలా వివరంగా డాక్టర్‌లా మాదిగోడు మంచిగా చెప్పగలడు. చూసేధైర్యంఉంటే చూపించగలడు.

అష్టాదశ పురాణాలు, అష్టపదులు, అరిషడ్వర్గాలు, మాదిగోడికి తెలుసు. నవరంధ్రాలు, నవగ్రహాలు, నవరసాలు మరదిగోడికి తెలుసు. పల్లె, గల్లీ, ఢిల్లీ మాదిగోడికి తెలుసు పంచాయితీ నుండి పార్లమెంటుదాక అధికారాన్ని "హస్త"గతం చేసుకోవడానికి "అగ్రకులం' ' వేస్తున్న ఎత్తుగడలు మాదిగోడికి తెలుసు. తెలివి ఎవడి సొంతంకాదు. తెలుసుకున్న మాదిగోడు "తెరువు" పట్టాడు.

II

మాదిగ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి పూనుకున్న "ఆంధ్రప్రదేశ్ మాదిగ సాహిత్య వేదిక" తన మొదటి ప్రచురణ "చండాల చాటింపు"ను 0-8-1997న హైదరాబాదు ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించింది. రెండవ కవితా సంకలనం "మాదిగ చైతన్యం"ను 2-2-1997న ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంనడిబొడ్డు లలితకళాతోరణంలో ఆవిష్కరించింది. ఇప్పడు "మాదిగోడు" మాదిగల ధైనందిన జీవితకథలను ఆవిష్కరిస్తున్నది.

మనిషిని మనిషిగాకాక మనిషిని కులంచేత గుర్తిస్తున్న ఈ భారత దేశంలో మనిషికంటే ముందు మనిషి కులం నిర్ణయింపబడుతుంది. ఆ కులం అమ్మ కడుపులోనే నిర్ధారింపబడుతుంది. కులం ఒకటి కాదు. కులం వేలాదిగా విస్తరించింది. కులాలన్నీ సమానం కావు. కొందరికి కులం గర్వకారణం, గౌరవ సూచకం. కొందరికి కులం, అగౌరవ సూచకం, అమానవీకరణ చిహ్నం.

పశువును పూజించే ఈ భారతదేశంలో, పందిని దశావతారాలలో చేర్చిన ఈ పుణ్య భూమిలో, చెప్పలకు పట్టాభిషేకం చేసిన ఈ పవిత్ర నేలలో మనుషులను ముట్టరానివారిగా, అంటరానివారిగా నిర్ణయించి కులసరిహద్దురేఖనుగీసి మానవసమాజాన్ని ముక్కలు చెక్కలుగా వేరు చేయడం జరిగింది. ఇది ఎవరు చేసారు? ఎప్పడు చేసారు? ఇప్పటికీ ఎందుకు పాటిస్తున్నారు? ఈ దుర్నీతిని ఇంకెంత కాలం సహించాలి? ఈ సమస్యకు పరిష్కారం లేదా?!!

భారత దేశంలో కులం నిజం. కులం వాస్తవం. కులం చాలా స్పష్టంగా కనిపించే దృశ్యం. కులాన్ని కొలమానంలో కొలవవచ్చు. కులాన్ని తూకం వేయవచ్చు. కులాన్ని పసునుచేసి విత్తునేసి వంటనుతీయవచ్చు. కులం ప్రాణంవున్నజీవి. కులం మాట్లాడుతుంది. కులం

వింటుంది. కులం చూస్తుంది. కులం చేయలేనిపనిలేదు. ఈ దేశంలో కులం ఏమైనా చేయగలదు.

కులం కామధేనువు. అది అందరికీ అందవలసినది. కానీ కొందరే దానిని అందరికీ అందకుండా ఎక్కడో దాచి వుంచారు. అప్పడప్పడు అవసరమైన అగ్రకులం 'కథానాయకులు'కాళ్ళతో గాక "కల్పన"తో నడిచిపోయి కామధేనువును కొగిలించుకుని సుఖించి వస్తున్నారు. సుఖించివచ్చిన ప్రతి "వెధవ" చెప్పింది ఏమిటంటే "కులం కామధేనువుకు ఎయిడ్స్ సోకింది'

కులం సర్వస్వం అయినచోట, కులంతప్ప నిజంలేనిచోట, కులం ఒక ఆయుధం అయినచోట, ఆ ఆయుధాన్ని వట్టుకునేఅధికారం ఇంకా నర్వప్రజానీకానిరాలేదు.

కుల ఆయుధాన్ని వట్టుకున్నవాడు ఏమైనాచేస్తాడు. ఏమైనా చేయగలిగినవాడు ఎదుటివాడి మంచితనాన్ని అసమర్థతగా భావించి అణచివుంచడానికి ప్రయత్నిస్తాడు. తరతరాలుగా యుగయుగాలుగా మనువాదం మనుషులను విభజించి అల్పసంఖ్యాకులైన అగ్రకులస్తులను పాలకులుగాను, అధికసంఖ్యాకులుఅయిన ఎస్.సి, ఎస్.టి., బి.సి., ముస్లీము ప్రజలను పాలితులుగా ఉంచగలిగింది. అంటే అందులో రహస్యం - కులంను ఆయుధంగా మలుచుకోవడంలో రహస్యం ఉంది. రహస్యాన్ని రహస్యంగా హత్య చేయడంలో మనువాదం ఉంది. ఈ రహస్యహత్యను బహుజనులకు తెలియజేయవలసిన సమయం ఆసన్నమైంది. సర్వసమస్యలకు రాజ్యాధికారం పరిష్కారమన్న నగ్నసత్యాన్ని నడిబజారులో ఆవిష్కరించాల్సి ఉంది. జనాభా ప్రాతివదికన కులానికి ప్రాతినిధ్యం ఇవ్వాల్సిఉంది. ఇవ్వడు ఇక్కడ కులమే ఖడ్గం. "పెన్"ను "గన్"గా వ్రయోగించాల్సి ఉంది. ట్రిగ్గర్ నొక్కబడింది. బుల్లెట్ దూసుకెకుతుంది. ముందుకేగాని వెనక్కికాదు.

III

"మా"దిగోడు" (మాదిగల దైనందిన జీవిత కథలు) రాయలసీమభాషలో వ్రాయడం జరిగింది. రాయలసీమ నాలుగుజిల్లాలకు నాలుగు విధాల వ్యవహారశైలిఉంది. అందులో ప్రాంతాలవారిగా భేదాలుఉన్నాయి. మరి ఈ మాదిగకథలు ఏ ప్రాంతానికి చెందినవో తెలుసుకోవాలి కదా ! ఆ భాషలోనే ఎందుకు వ్రాయవలసి వచ్చింది? ఇవన్నీ చర్వనీయాంశాలు.

ఇవుడు రాయలసీమ సాహిత్యజగత్తుగురించి కొంత మాట్లాడు కోవలసిఉంది. రాయలసీమ పద్యానికి పుట్టినిల్లు. అవధాన ప్రక్రియకు, అవధానులకు ఇది అందెవేసిన చేయి. సాంప్రదాయ సాహిత్యం నుండి ఆధునికతకు ఆలస్యంగా మేలుకొన్న రాయలసీమ రచయితలు ఇప్పడిప్పడు కథలు, కవితలు మొదలుపెట్టారు.

౧౯౦లో ఆధునిక తెలుగుకథానిక పుట్టింది అనుకుంటే, ఆ ప్రక్రియకు రాయలసీమ రచయితలు ౧౯౫౦-౫౫ తరువాతగాని స్పందించలేదని ప్రాథమిక పరిశోధనలో తేలింది. మొదటితరం రాయలసీమ కథారచయితలు అందరూ శిష్టవ్యవహారికం అనబడే "ఆంధ్ర' ' భాషలోవ్రాసి పేరుతెచ్చుకున్నారు. ప్రాంతీయభాష (మాండలికం) మంచిదే ! ప్రపంచ వ్యాప్తంగా మాండలికంలో రచనలు వస్తున్నవ్పడు, పరిశోధనలు జరుగుతున్నప్పడు, మనము ఎందుకు రాయలసీమ భాషలో (మాండలికం) రచనలు చేయకూడదని ఆలస్య ఆలోచనతో కొందరు రచయితలు ముందుకు వచ్చి రచనలు చేసారు. కదలికకు మంచిస్పందన వచ్చేసరికి యువ రచయితలు ఉప్పెనలా విరుచుకువడుతున్నారు. పెద్దమనుషులు సమాలోచనచేసి "సీమ కథలు" పేరున ఒక కథా సంకలనాన్ని "విశాలాంధ్ర" ప్రచురణగా తీసుకువచ్చారు.

"సీమకథలు" సంకలనంలో కర్నూలు జిల్లాకు ప్రాతినిథ్యం లేదు. అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకే ప్రాతినిథ్యం ఇవ్వడం జరిగింది. దీన్నిబట్టి చూస్తుంటే కర్నూలుజిల్లాను ఉద్దేశ పూర్వకంగానే పక్కన పెట్టినట్టు కనిపిస్తుంది. అంతేగాక ఆ పుస్తకం ముందు మాటలో ఒక చారిత్రాత్మక తీర్పును ప్రకటించారు. అది ఏమిటంటే.... "ఈ సంకలనంలో కర్నూలు జిల్లాకు ప్రాతినిథ్యం లభించక పోవడం కొంత విచారంగానే వుంది. సంకలనం పరిమితులకు, ప్రమాణాలకు తగిన కథలు లభించకపోవటమే ఇందుకు కారణం'

(సీమ కథ - (సంకలన కర్త) పేజీ నెం. 7)

రాయలసీమ పెద్దలు (కథా రచయితలు)కు వున్న పరిమితులు ఏమిటి? ప్రమాణాలు ఏమిటి? వాటిని సృష్టించింది ఎవరు? పరిమితులు ప్రమాణాలకు తగిన కథ, జిల్లా (కర్నూలు) మొత్తంగా ఒకటికాని దొరకలేదా? కర్నూలు జిల్లా రచయితలు, రాయలసీమ రచయితల స్థాయికితగిన కథలురాసేస్థితికి ఎదగలేదా? రాయలసీమలోవున్న నాలుగు జిల్లాలలో ప్రథమాంధ్ర రాష్ట్రరాజధానిఅయిన కర్నూలుజిల్లాకు "సీమకథలు"లో స్థానం లేదంటే? ప్రమాణాలకు తగిన స్థాయిలో కథలురాసే రచయితలులేరంటే? ఇది కర్నూలు జిల్లా వాసులకు సిగ్గు చేటుకాదా? ఇలాంటివి ఎన్నో విషయాలు ఆలోచించాల్సి ఉంది. అనవసరమైన ఆవేశానికి, కోవతాపాలకి, తొందరపాటు నిర్ణయానికి రాకుండా సమాలోచన చేయవలసి ఉంది.

సీమకథా సంకలనకర్త తనతీర్పును ఉప సంహరించుకోక తవదన్నట్లు కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్ "మదార్" గారు కథలు వ్రాసారు. ఇంకా విస్తృత పరిశోధనలోకి వెళితే సీమ కథారచయితల ప్రమాణాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా "రాయలసీమ నేటివిటీ కాన్షెప్ట్ యాన్షెక్ట్" నుండి వ్రాసిన కథలు ఉండనే ఉన్నాయి. వాస్తవాలు ఇలా ఉండగా రాయలసీమ పెద్దలు కర్నూలు జిల్లాకు ఉద్దేశ పూర్వకంగానే ప్రాతినిథ్యం ఇవ్వలేదా? లేక వారి పరిశీలన, పరిశోధన లోపం వలన పొరపాటు జరిగిందో వారే వివరణ ఇచ్చుకోవలసి వుంది.

రాయలసీమ కథా రచయితలు తరతరాల సాంప్రదాయ, ప్రాచీన, అవధాన సాహిత్య పీఠాలను కదిలించి ఆధునిక కథా వ్రక్రియకు అవకాశాన్ని కల్పించినమాట వాస్తవం. అయితే అటు ప్రాచీన సాహిత్యంలోకాని, ఇటు ఆధునిక సాహిత్యంలోకాని అగ్రకుల ఆధివత్యమే రాజ్యమేలుతుంది. చారిత్రక పోరాటమైతే ఉంది కానీ సామాన్యునికి సాహిత్యంలో స్థానం ఎక్కడిది? ఈ ప్రశ్నకు సమాధానం

శూన్యం! బహుజనులకు తగిన ప్రాతినిధ్యం లేదు. అంటరానివారికి అసలు ప్రవేశమే లేదు. అధికారమైనా, ప్రతి పక్ష స్థానమైనా అగ్రకులస్తులే ఆక్రమించుకుంటున్నారు. శివభారతమైనా, శివతాండవమైన, ఆధునిక సాహిత్య విమర్శలోనైనా, అత్యాధునిక కథానికా ప్రక్రియలోనైనా అగ్రకుల రచయితలే రాజ్యమేలుతున్నారు. కులాన్ని తన పాటతో, మాటతో, ప్రశ్నించిన మొట్టమొదటి రాయలసీమ మాదిగరత్నం "కక్కయ్య' ' నుండి "కులములెన్నియున్న గుణము గొప్పదటంచు - సజ్జనుండవు గమ్ము సంఘజీవి " - అన్న శ్రీసవ్వప్పగారి ఈరన్నగారి వరకు రాయలసీ లో అనేకమంది మూలమాదిగ మరియు బి.సి. రచయితలు ఉండనే ఉన్నారు. కానీ సామాజిక ఆర్థిక రాజకీయ సాహిత్య సాంస్కృతిక కళారంగాలు అన్నింటిలోను అగ్రకుల పెత్తందారులే అధికారికపత్రంలా చెలామణి అవుతున్నారు.

బ్రాహ్మణాధిపత్యాన్ని దెబ్బకొడుతున్నామంటూ బ్రాహ్మణీకరింపబడ్డ రెడ్డి, కమ్మా (ఒకప్పటి శూద్రులు. ఇప్పటి శూద్రబ్రాహ్మణులు)లు రాయలసీమలో రాజ్యమేలుతున్నారు. (రాయలసీమలోనే కాదు, రాష్ట్రసరిహద్దులు దాటి జాతీయ అంతర్జాతీయస్థాయిలోకూడా కులాధిపత్యాన్ని నిలుపుకోడానికి ప్రయత్నిస్తున్నారు లేండి) రాయలు ఏలిన సీమ రత్నాలు సీమ రాళ్ళసీమగా మారిందంటూ అవసరమైనప్పడల్లా పోరాటంపేరుతో స్వార్థప్రయోజనాలు సాధించుకొంటూ, "రాయలసీమ కన్నీటి గాథ"ను కడు రమ్యంగా కాపాడుకుంటు వస్తున్నారు రాయలసీమ "ఎడ్డిరెడ్లూ" ఇది యోగి వేమారెడ్డి మాట. ఎడ్డి రెడ్డికులము యేమని తెలుపుదు - విశ్వదాభిరామ వినురవేమ) అదే మార్గంలో ప్రయణిస్తున్న కమ్మదొరలు.

"కరువు" మారాయలసీమ అగ్రకులపెద్దలకు అవసరాలుతీర్చే ఆధునిక ఆయుధం అయ్యింది. శ్రీబాగ్ ఒడంబడిక, పెద్దమనుషుల ఒప్పందంను.... "సంకలో పెట్టుకుని" - "రాయలసీమ నాయకులకు అంబారీల ఊరేగింపు: కోస్తా ప్రాంతానికి నీటి తరలింపు" - (కదలికः తరతరాల రాయలసీమ. పేజీ. నెం. VII జరిగింది. "సీమ" శతావధానరంగంలో అయినా "సీమ సాహితి"లో అయినా "సీమ కథ"లో అయినా "సీమ కవిత"లో అయినా, "పాళేగాండ్రు" విధానంలోనైనా, "బాంబులు సంస్కృతి"లో అయినా బడుగుజీవి బ్రతుకు పునాది మీద భవనాలు నిర్మించుకుని "కులమును దాచి మేడపై కులికెటి అగ్రకుల సానికి కోటి సత్కృతుల్" జరుగుచున్నాయి.

రాయలసీమ సమస్యలు - 1. కరువు, 2. తాగునీటి సమస్య, 3. సాగునీటి సమస్య, 4. పాళేగాండ్రు వ్యవస్థ, 5. భూమి సమస్య, 6. మధ్యతరగతి రైతు - కూలీ సమస్య, 7. బాంబుల సంస్కృతి, 8. కులసమస్య మొదలగునవి. ఈ సమస్యలు గూర్చి పంచాయితీ నుండి పార్లమెంటుదాక, అవధానం మొదులుకొని ఆధునికకథవరకు పెద్దనోటికేసుకుని లబ్బాలబ్బా నోరుకొట్టుకుంటున్న అగ్రకులపెద్దలు తమఅవసరాలుతీరగానే అయిదేండ్లు హాయిగా నిద్రపోతున్నారు. ఆ తరువాత "రెడ్డొచ్చె మొదలెట్టు" అన్నట్లు అయితాండాది.

ఈ తరతరాల రాయలసీమలో నిర్దిష్టమైన కులపోరాటాలు జరిగాయి. అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రశ్నించిన మాదిగ గేర్లు (మాదిగ పల్లెలు) బ్యాగేరిగేర్లు (మాల పల్లెలు) ఉన్నాయి. అగ్రకులస్థానంలో బహుజన ఆధిపత్యంవహించిన సంఘటనలు సందర్భాలు ఉన్నాయి. చరిత్ర అక్షరరూపం దాల్చేసరికి అగ్రకులమే కేంద్రబిందువు అవుతుంది. నిరంతర పోరాటాల చరిత్రలో అధికసంఖ్యాకులుఅయిన బహుజనులు అగ్రకులఆధిపత్యాన్ని సహించరని అధికార ప్రాతినిధ్యంలో ఎవరివాటా వారికి రావలసిందేనని ఆదిశగానే, ఆ భావజాలంతోనే పోరాటాలు జరుగుతున్నాయని అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

కర్నూలుజిల్లా పత్తికొండమండలం "సందోలి" గ్రామ మాదిగలు కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసారు. ఏడూర్లు జనం ఏకంగా పది మాదిగ కుటుంబాలపై విరుచుకు పడితే, ఆత్మగౌరవ పోరాటంలో ప్రాణాలుపోయినా వెనుకడుగువేసేది లేదంటూ సందోలి మాదిగలు తిరగబడ్డారు. శత్రువులను, శత్రు శిబిరాలను సర్వనాశనంచేసి విజయకేతనం ఎగురవేశారు. నేడు రాయలసీమలో సందోలిమాదిగలుఅంటే నిజమైన వీరులుగా, ధీరులుగా కీర్తింపబడుతున్నారు.

పెరవలి మాదిగలు అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే, ఊరి పెద్దలు అనుకుంటున్న అగ్రకుల భూస్వాములు కాళ్ళ బేరాలకు వచ్చారు

ఆలూరు మండలం మొలగవల్లి మాదిగలు అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా బహిరంగ యుద్ధానికి సిద్ధమై, బాంబులు బరిసెలు తీసుకుని ఊరిమీదికి ఉరికి పోతే, "ఊపిరి ఉంటే ఉప్ప అమ్ముకొని బతకవచ్చు" అంటాని ఊరువదలి పారిపోయారు అగ్రకుల అహంకారులు

రెడ్ల నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా దేగులుపాడు బోయలు (బి.సి.) ఒక మాదిగ నాయకుడి ఆధ్వర్యంలో ఊరి దహనానికి సిద్ధపడితే భూమి, బుట్రా, ఆస్తి, అంతస్తులు, వదులుకొని పరాయి ఊర్లకు పారిపయిన సంఘటనలు ఉన్నాయి. "భాస్కర్‌రెడ్డి" అను మారుపేరుతో అనంతపురం, కర్నూలు, బళ్ళారి (కర్నాటక) జిల్లాలలోని అగ్రకుల పాలేగాండ్లు అందరినీ అదరగొట్టి, అదుపులో పెట్టుకొని తిరుగులేని మొనగాడుగా వెలిగిన మాదిగమహా పాలేగాడి చరిత్ర రాయలసీమలో ఉంది

పెద్ద కడుబూరు మాదిగలు అంటే అగ్రకులస్తులు అదరిపడతారు. నందవరం, వెల్దుర్తి, తెర్నేకల్లు, నేమకల్లు, పోలకల్లు తదితర కర్నూలుజిల్లా గ్రామాలలోని మాదిగలు అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసారు. ఎక్కడికక్కడ చైతన్యమైన మాదిగలు అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నారు పోరాటక్రమంలో అసువులుబాసిన అమరవీరులుఉన్నారు. అత్యాచారానికిగురి అయిన అబలలుఉన్నారు. పోరాటాన్ని బలపరుచుకునే క్రమంలో వెనకడుగు వేసినట్లు వేసి ఎత్తుగడ మార్చుకుంటున్న మాదిగ పల్లెలు కనిపిస్తున్నాయి.

అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కేవలం కర్నూలు జిల్లాలోనేగాక రాయలసీమ అంతటా మాదిగలు పోరాటం చేస్తున్నే సంఘటనలు కనిపిస్తున్నాయి. ఈమధ్యకాలంలో మాదిగలు మరింత చైతన్యమై ముందడుగు వేస్తున్నారు. ఊరూగా చైతన్యమైన మాదిగలు అంతా కలిసి ఒక వర్గంగా ఏర్పడి రాయలసీమ రాజకీయచరిత్రనే మార్చవలసి ఉంది.

ఒక కులం పునాది మీద ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు. అన్న డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనానుసారం మాదిగలు మాత్రమే చరిత్ర గతిని మార్చలేదు. ఈ చరిత్రను తిరగ రాయాలంటే ఆలోచించే మాదిగలు, చైతన్యమైన మాదిగలు ఉద్యమం నిర్మించి నడిపించి, నడుస్తున్న చరిత్రగతిని మలుపుతిప్పిన మాదిగలు ఇప్పుడు నిర్దిష్టమైన సైద్ధాంతిక లక్ష్యనిర్దేశంవైపు పయనించవలసి ఉంది. తరతరాల అగ్రకుల అధిపత్యానికి వ్యతిరేకంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిము ప్రజలందరినీ కూడగట్టి బహుజన సిద్ధాంతంతో రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవలసి ఉంది. మేలుకొన్న మాదిగలకు ఈ స్పష్టత ఉండాలి. లేదంటే తీరందాటిన కెరటంలా ఎక్కడ పడుతుందో ఏమై పోతుందో చెప్పలేము. సమగ్రమైన అవగాహనతో నిర్దిష్టలక్ష్యంతో నిశ్చల అభిప్రాయంతో రాజ్యాధికార దిశగా నడవటం, బహుజనులను నడిపించటం ఇప్పుడు మాదిగలబాధ్యత అన్నది మరవరానివిషయం.

ఈ "మాదిగోడు" (మాదిగ జీవిత కథలు) రాయలసీమలోని కర్నూలుజిల్లా ఆలూరు ప్రాంతం జనవ్యవహారభాషలో వ్రాయడం జరిగింది. ఆదోని, పత్తికొండ, ఆస్పరి, చిప్పగిరి, మద్దికెర, గుంతకల్, మండలాలు చుట్టుముట్టి వున్న, ఆలూరు మండలం కేంద్రంగా వున్న మొలగవల్లి కొట్టాల, నేమకల్ గ్రామాల నేపథ్యంగా కథలు నడుస్తాయి. ఈగ్రామ ప్రజలు కర్నూలుజిల్లావాసులు అయినప్పటికీ అతి సమీపంలోఉన్న అనంతపురం జిల్లా, కర్నాటక రాష్ట్రంతోను సంబంధ బాంధవ్యాలు ఉండటంవలన అయా ప్రాంతాల జనవ్యవహారశైలి, సాంస్కృతిక జీవన విధానం వీరిలో కూడ కనిపిస్తుంది.

'అవు కడుపు కోయడం అహింసే !" అన్న లీడర్ కంచ ఐలయ్య ధళిత సిద్ధాంతం నుంచి ఈ మాదిగోడు బోడెద్దుకత మొదలవుతుంది. నడుస్తున్న దళిత పోరాట యుగచరిత్రలో అత్యాచారానికి గురిఅయ్యి హత్యకావింపబడి సంవత్సరకాలం గడిచినా "ఎఫ్ అయ్యిఆర్" ఫైల్ కాని మద్దికేర మాదిగ మార్తమ్మ కథ వరకు - కథా సూత్రం కనిపిస్తుంది.

మాదిగల సైన్స్ పరిజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం, సామాజిక సంబంధాలు, సాంఘిక సంఘర్షణ, ఆత్మగౌరవ తాత్విక దృక్పథాన్ని అక్షరీకరించే ప్రయత్నం ఇది. కవితలో కన్నా కథలో మానవ జీవితం స్పష్టంగా కనిపిస్తుంది కనుక మాదిగల దైనందిన జీవితాన్ని ఈ పోరాటాల యుగంలో అక్షరీకరించడానికి కథమంచి ఆయుధం అవుతుందనీ ఆ మార్గాన ప్రయాణం మొదలెట్టించడం జరిగింది.

IV

రాయలసీమ అగ్రకుల రచయితలు చేసిన అతి దుర్మార్గమైన విషయాలలో ఒకటి దళిత బహుజన "పాళేగాండ్రు" జీవిత చరిత్రలు వ్రాయకపోవడం. దీనికి సంబంధించిన విషయం కొంత పరిశీలించాల్సి ఉంది.

ఆంగ్లేయ పాలకుడు సర్ థామస్ మన్రో కలెక్టర్‌గా వచ్చేనాటికి రాయలసీమలో ।8ం మందికి పైగా పాళేగాండ్రు ఉన్నారు. అవ్వటికి అభివృద్ధి నిరోధకంగా తయారు అయినా పాళేగాళ్ళ విధానాన్ని రూపుమాపడానికి ఆంగ్లేయ ప్రభుత్వం అనేక నంస్కరణలు ప్రవేశపెట్టింది. సహకరించని పాళేగాళ్లను అణచివేయడానికి తగిన చట్టాలు కూడా చేయడం జరిగింది. ఈ విషయం ఇలా ఉండగా...

ఇప్పుడు రాయలసీమ పాళేగాండ్లుగా చరిత్రకెక్కింది ఎంతమంది అన్నది ప్రశ్న! ఈ పాళేగాండ్ల జీవితచరిత్ర సాహితీకరించబడిందా లేదా? సాహిత్యంలో చోటు చేసుకున్న పాళేగాళ్ళ కులం ఏది? కవిత్వంలోకూడా కులం ఎలా ప్రాతిపదికఅయ్యిందో వరామర్శించుకోవలసి ఉంది. ఇందుకు సంబంధించి కొన్ని వివరాలు చూద్దాం.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, కోనగిదొరలు చంద్రగిరిరాజులు కడపకోథరెడ్లు, చిత్తూరు నాయుళ్ళు (కమ్మలు) తదితరులపై కథలు, బుర్రకథలు' జీవిత చరిత్రలు, నవలలు' నాటకాలు వచ్చాయి. వత్రికలలో వ్యాసాలు, రేడియోలలో ప్రసంగాలు, టి.వి.లలో సీరియల్‌లు కూడా వచ్చాయి.

ఆంగ్లేయులు కాలంనాటికి ।8ం మందికి పైగా పాళేగాండ్రు ఉన్నారని అధికారిక రికార్డు చెపుతుండగా కొందరు రెడ్లు, కమ్మలు, ఇతర అగ్రకుల పాళేగాండ్రు జీవిత చరిత్రలే అక్షర రూపం దాల్చటమేంటి? మిగిలిన ।8ం మంది పాళేగాండ్రు ఎవరు? వారి కులాలు ఏంటి? వారి జీవితం, పోరాటం ఏమైనట్లు?

నిజానికి విజయనగర సామ్రాజ్య కాలమున పాళేగాండ్రు విధానాన్ని నదుద్దేశంతో ప్రవేశపెట్టారు. "పాళేగార్" అనేది "కలెక్టర్" అనే దానికి సమానమైనది. పాళేగాడు అనేది ప్రభుత్వ ఉద్యోగం. నాడు మొత్తంగా బి.సి. ఎక్కువగా బోయలు) అక్కడక్కడ ఎస్.సి. (ఎక్కువగాది మాదిగలు)లు ఈ విధానాన్ని అందిపుచ్చుకున్నారు. నిజానికి అగ్రకులస్తులు (ముఖ్యంగా రెడ్లు, కమ్మలు) ఈ విధానంలోకి ప్రవేశించేదాక ఈ పాళేగాండ్రు విధానం మంచిగానే కొనసాగింది. ఎప్పడైతే అగ్రకుల భూస్వాములు తమ జాగీర్లను కాపాడుకోవడానికి పాళేగాండ్రుగా మారారో అప్పటి నుండే పాళేగాండ్రు విధానం పెడదారిన పట్టింది. అభివృద్ధి నిరోధకంగా మారింది.

ఇప్పటికీ అత్యధికులు బి.సి.లు.ఎస్.సి.లే పాళేగాండ్రు. అయితే వీరి చరిత్రలు అక్షర రూపం దాల్చడం లేదు. ఇప్పటిదాక రాయలసీమ రచయితలుగా చలామణి అయిన, అవుతున్న అగ్రకుల రచయితల చేతులకు పక్షపాతమో? పక్షవాతమో? తెలియదు గాని ఒక బి.సి. పాళేగాడి చరిత్రగాని ఒక ఎస్.సి. పాళేగాడి చరిత్రగాని వ్రాయలేదు.

ఎవడో మనగురించి ఏదో మాట్లాడలేదని మనమెందుకు బాధపడాలి? మన గురించి మనమే మాట్లాడుకుందాం! మన జీవితాలను మనమే రాసుకుందాం! మన సంస్కృతిని మనమే సాహితీకరించుకుందాం! మన వృత్తి, పనిముట్లు, వారసత్వాన్ని మనమే అక్షరీకరించుకుందాం! ఇంటికో కవిని, కులానికో సాహితీ సంస్థను పల్లెకో సంఘాన్ని స్థాపించుకుందాం. బహుజనులంతా నమైక్యమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకుందాం. సర్వ సమస్యలను పరిష్కరించుకుందాం!

V

ఇప్పుడు తెలుగు సాహిత్య ప్రపంచం ఎలా ఉందో ఒకసారి సమాలోచన చేయవలసి ఉంది. "మాతృభాషా సమితి" "అధికార భాషాసంఘం" తదితర పేర్లతో కొందరు అగ్రకుల పెద్దలు బయలు దేరారు. ఈ కంప్యూటరీ యుగంలో సామాజిక శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలు మనిషి దైనందిన జీవితానికి, మార్కెట్ వ్యాత్యాకి ఏమాత్రం నిలబడలేక పోతున్నాయి. ఇవి మనిషికి ఉపయోగపడుట లేదు అన్న వాదన ఒకటి ఉండగా, తమ పీఠాలు ఎక్కడ కదలి పోతాయోనని భయంతో అగ్రకుల దొరబాబులు "అధికార భాషాసంఘం", "మాతృభాషా సమితి" పేరుతో ఉద్యమాలు నడుపుతామంటూ నడిబజారులోకి నడుచుకుంటు వస్తున్నారు. ఈ పెద్ద మనుషుల మాతృభాషాభిమానం ఎంత గొప్పది అంటే ఈ ఉద్యమాలు నడుపుతున్న పెద్దలు తమ పిల్లలకు "అ-ఆ" లు ఎలా ఉంటాయో కూడా తెలియనీయకుండా, కాన్వెంటులలో, ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇంగ్లీషు కాలేజీలలో చదివిస్తున్నారు.

ఇక "ఆంధ్రసారస్వత పరిషత్తు" విషయం కొంత తెలుసుకోవలసి ఉంది.

"ఆంధ్ర రాష్ట్రంలోనే అతి ప్రతిష్టాకరమైన సంస్థ ఆంధ్రసారస్వత పరిషత్తు. దీనిని నాటి నీరుపోసి పెంచిపెద్దచేసి వివిధశాఖలతో ఒక పెద్దమర్రిచెట్టును చేసిన కార్యకర్తలలో శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ప్రముఖుడు" - అని ఒక పరిశోధకుడు అన్నాడు.

నిజంగానే ఆంధ్రసారస్వత పరిషత్తు ఒక "మర్రి" చెట్టులాంటిది. అంతేకాదు కోరితే వరాలు ఇచ్చే కల్పతరువు. కామధేనువుకన్నా మిన్న అయినది. ఈ మాట నిన్నా మొన్నటి దాక నిజమేనేమో కానీ నేడు కాదు.

ఈనాడు ఆంధ్రసారస్వత పరిషత్తు అవినీతికి అక్రమాలకు అన్యాయాలకు నిరంకుశ ఆర్ష సంస్కృతికి అగ్రకుల విషనాగులు కసరి బుసకొట్టే నీచ సంస్కృతికి నిలయం కాబోతున్నది. సహృదయపెద్దలు ఎంతో మంచి ఉద్దేశంతో స్థాపించిన సంస్థ, నేడు కొందరు దుర్మార్గ అధికారుల దుర్నీతికి బలి అయిపోతున్నది. పరిషత్తు అధ్వర్యంలో నడుస్తున్న "తెలుగు పండిత శిక్షణ" కు సంబంధించిన విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి శిక్షణ తరగతులను నిర్వహించాలి. ప్రవేశం కూడా అదే విధంగా జరగాలి. కానీ అందుకు విరుద్ధంగా ప్రవేశ సమయంలో బదిలీ పత్రం (Transfer Certificate) లేకుండానే ప్రవేశం (Admission) ఇచ్చి దానికి సంబంధించిన అభ్యర్థులనుండి "గురుదక్షిణ' ' (లంచం) కింద డబ్బులు తీసుకుంటున్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులు తరగతులకు హాజరు కావలసి ఉండగా పరిషత్తులో నూటికి 75శాతం మంది హాజరు కారు. ఇలా హాజరు కాని అభ్యర్థుల నుండి రెండవ దశ "గురుదక్షిణ" (లంచం) వసూళ్ళు చేసుకుంటారు. ఈ పరిషత్తులో ఎక్కువ మంది ఉద్యోగాలు చేసుకునేవారు, ఎం.ఏ., పి.హెచ్.డి.లు చేసే వారు ప్రవేశం తీసుకుంటారు. అలాంటి అభ్యర్థులు టి.సి. లు చూపలేరు. తరగతులకు హాజరు కాలేరు. ఇలాంటి అభ్యర్థులనుండే "ప్రధాన ఆచార్యులు" వారు అదనపు ఆదాయాన్ని పొందుతుంటారు. అందుకేనేమో ఎల్లప్పుడు పంగనామాలు పెట్టుకొని ఫకఫకా నవ్వుతూ అప్పుడే వేసిన జొన్నలాంటి పళ్లవరసను ప్రపంచానికి చూపిస్తూ సుఖంగా జీవిస్తుంటారు.

ఈ విధానం వలన ఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు ముస్లీము విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుంది. ఎవరైనా ఈ విధానానికి వ్యతిరేకంగా పెదవి విప్పితే, లేదా ఆచార్యులు అడిగినంత "గురుదక్షిణ" (లంచం) ఇవ్వక పోయినా, "సోడా" (మద్యం: మందుకు మన ఆచార్యులవారు పెట్టుకున్న ముద్దు పేరు సోడా) తావక పోయినా ఆ అభ్యర్థుల ప్రవేశం రద్దు చేస్తారు. అదే ప్రవేశాన్ని అధిక ధరలకు అమ్ముకునే విధానం కూడా ఇక్కడ కొనసాగుతుంది.

నిన్నా మొన్నటిదాక ఆంధ్రసారస్వత పరిషత్తు బ్రాహ్మణుల గుత్తాధిపత్యంగా ఉండేది. నేడు.. చారిత్రకంగా శూద్రులుగా చెప్పబడుతూ ఈనాడు అగ్రకులంగా, బ్రాహ్మణీకరింపబడిన "రెడ్లు" పరిషత్తును తమ పిడికిట్లోకి తీసుకున్నారు. ఈ ఎడ్డి రెడ్ల అరాచకం ఎక్కడదాక పోయింది అంటే..... దళిత, బహుజనులకు, ఏకైక సంస్కృత పండితుడైన ఒకానొక "బి.సి. ప్రొఫెసర్" - ను బహిరంగంగా బండబూతులు తిట్టి అంగీపట్టుకొని కొట్టి ప్రధాన కార్యదర్శి పదవి నుండి రాజీనామా చేయించి "రెడ్డి" గార్లు అధికారం చేజిక్కించుకున్నారు. ఇంకా ఇలాంటి అరాచకాలు ఘోరాల్లలు.

తెలుగుసాహిత్యం వ్యాపారవస్తువు అయ్యింది. సాహిత్యంలో "గూండా ఇజం" ప్రవేశించింది. 'తిక్కోని పెండ్లిలో తిన్నోడు మొగోడు' అన్నట్లు అడిగే వాడులేడని అగ్రకుల దురహంకారులు సాహిత్యంలో అరచకాలు సృష్టిస్తున్నారు. ఆధిపత్య పోరులో పతాకాన్ని అంచెలంచెలుగా ఆవిష్కరించుకుంటున్నారు. ఇలాంటి ఆంధ్రసారస్వత రాజ్యసభ సభ్యుడు "జ్ఞాన పీఠ" పురస్కార గ్రహీత, పద్మభూషణ్, ప్రముఖ సినిమా పాటల రచయిత ప్రొఫెసర్, డా॥ సి. నారాయణరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్న విషయం గుర్తించదగింది!

తెలుగు అకాడమీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సైతం అగ్రకుల దురహంకారులే తెలుగు సాహిత్యంతో వ్యాపారం చేసుకుంటు అధికలాభాలు ఆర్జిస్తున్నారు. తమ తమ కులస్తులకే అధికారాలు, ఆర్థిక సహాయం, అవార్డులు - అందించుకొంటున్నారు.

ఇక ప్రపంచ తెలుగు మహాసభలు, ప్రపంచ తెలుగు సమాఖ్య పేర్లతో రెడ్లు, కమ్మలు, అటూ ఇటుకాని మరికొన్ని అగ్రకులాలు తమతమ ఆధిపత్యం కోసం ప్రపంచ వ్యాప్తంగా కుల సంఘాలను స్థాపించారు. తరతరాలుగా బ్రాహ్మణిజం తన ఆర్ష సంస్కృతిని అధిపత్యాన్ని నిలుపుకుంటూనే వస్తుంది. ఆర్య వైశ్యసంఘాలు, రెడ్ల సంఘాలు (రెడ్డి హాస్టల్లను ఒక సారి గుర్తుచేసుకోవలసి ఉంది) కమ్మనాడులు, (ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరి గారు నడిపిన హేతువాద ఉద్యమాన్ని గుర్తుచేసుకోవాలి. కమ్మవారి అభివృద్ధికి శూద్రుల చరిత్ర, శంబూకవధ - ఎలా ఉపయోగపడిందో చర్చించుకొనవలసి ఉంది.) కాపునాడులు ఉండనే ఉన్నాయి. "జుట్టు లొంపుఉన్నమనిషి ఎటుతిప్పినా అందమే!" అన్నట్లు ఈ అగ్రకుల భూస్వాములు, పెట్టుబడి దారులు, కుల సంఘాలు పెట్టినప్పుడు లేని సంకుచిత తత్వం, ఇప్పుడు

అణగారినకులాలు ఉద్యమాలు మొదలుపెట్టేసరికి అందరూ బెంబేలెత్తిపోతున్నారు. ఐక్యమత్యం గురించి మాట్లాడుతున్నారు. సమాజ శ్రేయెస్సుదృష్ట్యా కులసంఘాలు మంచివి కాదంటున్నారు. సాహిత్యానికి కులమేమిటి అంటున్నారు. అనాదిగా అంటరానివారిగా చూడబడుతున్న వారు ఆలోచించడం మొదలెట్టగానే అగ్రకులపెత్తందారులకు గుండె ఆగిపోయినంత పని అయింది. చండాలురు చరిత్రను తిరగ రాస్తున్నారని తెలిసేసరికి పిలక జుట్టు రాలి నేలపడ్డట్టుఅయింది. పంచములు పరిపాలనలో భాగస్వామ్యం అడిగేసరికి జంధ్యాలు తెగిపోతున్నాయి. ఊరవతలి వారు ఊరు ఎవరిదని ప్రశ్నించేసరికి, మిగులువిలువ ముప్పాతిక మూలవాసులకు వంచిపెట్టవలసి వస్తుందని అహింసావాదాన్ని అడ్డుపెట్టుకుని అర్ధనగ్నఅవతారి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్నాడు.

VI

తెలుగు సాహిత్య చరిత్రలో చాలా ఉద్యమాలు నడిచాయి. ప్రాచీన సాహిత్యం నుండి ప్రబంధం. అభ్యుదయ, దిగంబర, విప్లవ, స్త్రీవాద, దళితవాద కవితోద్యమాలను ప్రధానంగా పేర్కొంటే "ఇప్పడు నడుస్తున్నది మాదిగ సాహిత్యోద్యమం".

ఆంధ్రప్రదేశ్ మాదిగ సాహిత్య వేదిక గత రెండుసంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య ఉద్యమం, సామాజిక ఉద్యమం కలగలసి విప్లవాత్మకమైన పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసినదే. కేవలం సభలు సమావేశాలు చర్చా గోష్ఠులే గాక చారిత్రాత్మకమైన పద్ధతిలో తాత్విక భూమికతో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలలో భాగంగా 1. చండాల చాటింపు, 2. మాదిగ చైతన్యం పుస్తకాలను ప్రచురించడం జరిగింది. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్రను యాభైయేళ్ళ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రను ఒక్కసారిగా కదిలించి అలోచన విధానానికి ఒక మార్గాన్ని సూచించి కొత్త ఆలోచనలను ఎజెండా మీదికి తీసుకువచ్చినఘనత మాదిగఉద్యమానికి, మాదిగ సాహిత్య వేదికకే దక్కింది అన్నది నిర్వివాదాంశం.

మాదిగసాహిత్యవేదిక ఇప్పడు "మాదిగోడు" కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తుంది. ఇది మాదిగల దైనందిన జీవితానికి నిలువుటద్దం. మాదిగల నిజజీవితం, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక జీవితం, సమాజంలోని వివిధకులాలతోగల పరస్పర సంబంధ బాంధవ్యాలు, భేదాభిప్రాయాలు, కులవృత్తి, వారసత్వం, సమాజాభివృద్ధికి మాదిగలసేవ తదితర విషయాలకు సంబంధించిన సర్వలక్షణ సంగ్రహాన్ని మాదిగోడు పుస్తకం ఆవిష్కరిస్తుంది. యావత్తు ఆంధ్రప్రదేశ్ మాదిగల ఆత్మగౌరవపోరాటాన్ని మాదిగసాహిత్యవేదిక ముందుకు తీసుకు వెళ్ళే క్రమంలో ఎన్ని అడ్డంకులనైనా ఎదుర్కొంటూ మునుముందుకు సాగిపోవడానికి నిశ్చయించుకొని నిర్దిష్టలక్ష్యంతో నిశ్చల అభిప్రాయంతో అవిశ్రాంతంగా పరిశ్రమిస్తుంది.

ఈ భారతదేశంలో మొట్టమొదటిసారిగా కులప్రాతిపదికన సాహిత్య వేదికను స్థాపించి సాహిత్య ఉద్యమాన్ని నడిపిన, నడుపుతున్న క్రెడిట్ మాదిగ సాహిత్య వేదికకే దక్కింది. మాదిగ సాహిత్య వేదిక కులప్రాతిపదికన సాహిత్యాన్ని సృష్టించి నలుగురిని ఆలోచింపచేయగలిగింది. నేడు మాదిగ సాహిత్య వేదిక నుంచి స్ఫూర్తినిపొందిన అనేక బహుజనకులాలు తమ తమ కులాలపేరుతోసాహిత్యవేదికలు స్థాపించుకుంటున్నారు. కులప్రాదిపదికనే కవిత్వం, పాటలు, కథలు, తదితర సాహిత్య ప్రక్రియలు అన్నింటిలోను తమ జీవితాన్ని అక్షరీకరించుకొని, పుస్తకాలుగా ప్రకటించుకొని నగరం నడి బొడ్డున ఆవిష్కరిస్తున్నారు.

"సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాల వెనకబడ్డ ఎస్.సి., ఎస్.టి., బి.సి. "ముస్లీమ్ మరియు అగ్రకుల స్త్రీలు కూడా దళితులే" అంటూ విశ్వజనీన నిర్వచనమిచ్చి, ఒక కులానికి, కొన్నివర్గాలకే పరిమితం చేసుకున్నారు దళితఉద్యమాన్ని, దళిత సాహిత్య ఉద్యమాన్ని, ఆంధ్రప్రదేశ్‌లోని స్వార్థపరశక్తులు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "దళిత" పదాన్ని కేవలం ఎస్.సి.లకే పరిమితం చేస్తూ జి.ఓ.ను జారీ చేస్తే, పెదవివిప్పి మాట్లాడకపోగా, ఇదే దళిత నాయకులు ఆ జి.ఓ.ని తమ "మాన పత్రిక" లో ప్రచురించి మరింతప్రచారం ఇచ్చారు. దళిత ఉద్యమనాయకుల నిర్వచనానికి, నిజ జీవిత విధానానికి పొంతనలేని వ్యవహారం బయటపడింది. దళిత ఉద్యమం దారిదప్పినవేళ, నిర్ధిష్టకులపోరాటాన్ని మాదిగలు ముందుకుతీసుకువచ్చారు. తీసుకు పోతున్నారు.

డప్పకొట్టిన చేత్తో మనువాద డొక్క చీలుస్తాం. చెప్పలు కుట్టిన చేత్తో ఈ చరిత్రను తిరగరాస్తాం. అవమానింప బడ్డ అరికాళ్ళకు అధికారమిస్తాం. - అంటూ మాదిగ సాహిత్య వేదిక చాలా స్పష్టంగా తన మ్యేనిఫిస్టోని ప్రకటిస్తుంది.

ఈ దేశంలో అణగారినకులాలు అన్నిటిని మాదిగ సాహిత్య వేదిక నిద్రలేపి "నిజాల నిప్పల తప్పెట మీద సత్య శబ్దాలు ప్రకటించి' 'చైతన్య పరుస్తున్నది. ఏ కులానికి ఆ కులాన్ని చైతన్యం కమ్మని ప్రబోధిస్తుంది. ఒక కులం చైతన్యం కాని, అభివృద్ధికాని మరొక కులానికి అడ్డంకి కాకూడదని తెలియజేస్తుంది. అణగారిన కులాలన్ని ఐక్యమై అధికారాన్ని హస్తగతం చేసుకొమ్మని నినదిస్తుంది. సర్వసమస్యలు పరిష్కరించుకోవడానికి నిప్పలమీద నడిచి అయినానరే నిజాన్ని తెలుసుకొమ్మంటుంది.

ఈ "మాదిగోడు" "నిజాల నిప్పల తప్పెట"ను చూస్తున్నారు కదా! ఇంకేం.... మౌనం వీడండి. ముసుగులు తీయండి. మనసు విప్పి మాట్లాడేది నేర్చుకోండి. మంచి అయినా చెడు అయినా, ప్రశంసనైనా విమర్శనైనా అక్షరరూపంలో నిక్షేపించండి. మీ అభిప్రాయాలను రేపటి తరానికి అందిస్తారని ఆశిస్తూ.....

మీ

నాగప్పగారి సుందర్‌రాజు

బోడ్డు కత

కేరకర పొద్దు పొడుస్తావుంది.
డూరు డూరంతా క్యారు బీరు మంటుంది.
వానాలి వానెక్క కరిపండగంటే దానికలే.....కళ.
తాడు తీసుకోలే.....కత్తి తీసుకోలే.....డేగిసా తీసుకురాలే..... తడికెత్తుకో నిరాలే....ఫరకలే!
ఫరక మరిసి పోయేవ్!..... రాండ్లే బిరీన.....సుంకలమ్మ గుడికాడేనప్పా !
మా కాలంలో అయితే ఇయాలికే పొయ్యిమీదుండేది.....పదండ్లే పదండి
! - అందరూ సుంకలమ్మ గుడికాడికి సేర్నారు.

ఈలోగా నా పని నేను చేసుకున్నాను. కెమెరా లోడు చేసుకొని మడనవంగా వంకలో పెట్టుకుని, గుద్దెనక సేతులు పెట్టుకుని సప్పిడి కాకుండా పోయి సుంకలమ్మ గుడికట్ట మీద కుసునేన.

యామాద్రి పంతాడు తీసుకొని బోడెద్దు మీదేసి బొడ్డు కింది నుంచి తీసుకొని, అవతల పక్క వండ్రప్పని ఇగ్గమని అరిసినాడు. పత్తికొండ ఈరన్న ముక్కునులుకును వట్టుకొని తలకాయిని పురితిప్పినాడు. వండ్రప్ప యామాద్రి పమ్ముదన్ని ఇగ్గేసరికి అంతలేసిన మొగోనట్లా బోడెద్దు కుప్పకూలి పడిపోయింది. గబుక్కున ఎనక్కాళ్ళు ఎనుకొళ్ళు, ముందు కాళ్ళు ముందొళ్ళు కట్టేసేర !

తోకను గుద్దు కింద నుంచి తీసుకుని కడుపుమీద చెయ్యేసి నాగప్ప పట్టుకున్నాడు. బెల్దోన్నారాయణ కత్తుల్ని కసిబిసి అనిసించి, మెడమీద మోకాళు ఆనించి కుతికి మీద కత్తిపెట్టి, కండ్లు మూసుకొని కుతికిలో ఏమో అనుకుంటా పెదాలు లటవట మనిపించినాడు. ఒకసారి తలకాయి పైకెత్తి మాడుముతిక్క సూసి కత్తిని గాలిలో అట్టిట్లని కసుక్కున బోడెద్దు గొంతును సరసరమని కోసినాడు. నెత్తురు పసుక్కున సిమ్ముతుంటే ముక్కిడినారాయణ, బడెద్దులు నారాయణ, ననికినారాయణ, కాసన్న, సామేలు - సేతుల్లో గిన్నులున్నోళ్ళంతా లబుక్కున దూరిచ్చి నెత్తురు పట్టుకుంటుండారు.

వాళ్ళ పన్లో వాళ్ళుంటే నా ఆత్రం నాకుంది. గొంతుకోసేది, నెత్తురు జిమ్మేది ఫోటోలు తీసుకునేకి నేను తండ్లాడుతుండాను. వాళ్ళు ఒకురుకొకరు దొబ్బుకుంటుంటే నాకు నరయిన సీను దొరకదని నాయతార. యట్లయితేనేమి అట్లబడి ఇట్లబడి నాలుగయిదేసుకున్నాను.

ఒలే వండ్రుగా!.... సుంద్రాజుగాడు ఫోటో తీసుకుంటుండాడు మడసనంగా వుండ్లే - అని ఎరిసామి అరిసినాడు. యక్కడొళ్ళు అక్కడ నాతుక్క నూసినారు. నాతుక్కే సూడొద్దండ్లే ! మీ పని మీరు సేసుకోండి ! నా పని నేను సేసుకుంటానని ఒక ఫోటో అందరు చూస్తుండగా దించినా.

మా నడిమింటి ఇసువురప్ప సిన్నాయిన నా పక్కులోకొచ్చి....

ఏం పాపాడా ! ఇట్లా పని సేస్తుండావు? ఎంతలేసిన సదువు సదివేవ ! నీకింతగూడ బుద్దిలే జ్ఞాడి ! ఎవరన్నా సదువుకున్నోళ్ళు ఇట్లాతాకి వస్తారా ? ఇట్లావి మీరు సూడుగూడుదప్పా! కావాలంటే కిమ్మలంగా తెప్పించుకుని నూనీ నూన్నట్లు తిని

ఊరుకుండాల. అంతే గాని నంజిరి కోసేతాకి వస్తే ఏం మర్యాదుంటాది. ఒస్తే ఒచ్చేవులే! వూరి కేనన్న వున్నావా? నన్ను సూడండమ్మా అంటూ తిరిగి తిరిగి ఫోటోలు తీస్తున్నావే?!! ఇదేమి బాగులేదప్పా ! మనిండ్లాళ్ళు ఎప్పుడన్న ఎద్దులుకోసే కాడికి రాంగా సూసినావా?

నూస్కోనాసామి ! మా నడిమింటాయప్ప ఉపన్యాస్ము ఇస్తుంటే నాకి యక్కల్లేని తిక్కరేగింది. అవతలేమో బోడెద్దు నాలుగుకాళ్ళు నలుగురు పట్టుకొనివుంటే నడిమద్దిల నిలబడి యామాద్రి గొంతుకాడ్నించి తోకదాక దారముబెట్టి గీతగీసినట్లు సెక్కు సెదురుకుండ తోలు ఇడిపిస్తుండాడు. ఇంగో పక్కేమో పెద్దిరిగాడు గొడ్లి తీసుకొని నీలిగి నీలిగి కొమ్ములు నరుకుతుండాడు. ఇవతల పక్కేమో కసువూడిసి తడికేసి ఇడిపిచ్చిన సొప్పులు తెచ్చి యేస్తున్నారు. ఒక్కొక్క సీను చూస్తుంటే ఎంత అద్భుతంగా ఉందని ! అవన్నిటిని ఫోటోలు తీయాలని తండ్లాడుతుంటే మానడిమింటి సిన్నాయనేమో నా గుద్దెనుక తిరుగుతూ తిడుతుండాడు.

ఇంతులోకి గోపాలు మామ వచ్చినాడు. వచ్చిరాంగానే....ఒతినీ! వగులోడా.....నీ కొడుకేమి లంజతనము సేస్తుండ్లేదు... దొంగతనము సేస్తుండ్లేదు లేసామీ ! మనొళ్ళమీద ఏదో రాసే దానికి ఫోటోలు తీసుకుంటాడంట! ఫోటోలు తీస్కోనిపోయి హైద్రాబాదులో వాళ్ళ అయివార్లుకి సూపించి బుక్కులు రాస్తాడంట. ఆ పిల్లోని సదువే అదంట ! నీవెందుకు అంత మనుసునొచ్చుకుంటావ్ ! ఇంత కాలానికి మనొళ్ళ మీద మనోడే బుక్కురాని మనగొప్పతనము లోకానికి సెప్తానంటుంటే యేడుస్తావేంటికి ?!

బాపనోళ్ళు.... వాళ్ళు తినేది, తాగేది, కట్టుకునేది, సేసే పతియదవ పనిని కయితంలో రాసి, బుక్కులు రాస్కోని మాయంత మర్యాదన్తుల్లేరని అందర్ని మోసుము జేసినారంట ! ఈ దేసుములో మనమెంత మందున్నామొ..... అంత మందికి సంబంధించిన ఇసయాలన్నీ సెడ్డవని మంచివి కాదని ఏమేమో రాసి మనల్ని అంటరానోళ్ళని ఊరవతల ఉండమని యదవల్ని జేస్నారని నిన్నమాపుసారికాడ సుంద్రాజుగాడు యంతబాగ జెప్పినాడని !

సూసినావా మామా ! బాపనొళ్ళు మనల్ని యంతమోసుము జేసినారని! ఇపుడు మనము ఎద్దును కోసినాము కదా? దీనికడుపులో గోరోజనం దొరికిందనుకో..... మనము ఏం జేస్తాం.... నీవే జెప్పు.... నిన్నేమమా ! అడిగేది... సెప్పు? - గోపాలుమామ నిలుదీసినాడు.

గుంతకంటికి కండాని పోతాము.

ఆడ, దాన్ని ఏమిజేస్తాము?

అమ్ముతాము.....

ఎవురికి?

జయంతి కివ్వయ్యకో ..... ఈరబద్రసామికో.....

వాళ్ళు ఏమిటొళ్ళు ?

బాపనొళ్ళు.....కోమిటొళ్ళు....

సూసావా మరి? పసువులు కోసుకొని తినేవొళ్ళని చెప్పలు చేసేవొళ్ళని మనం అంటరానొళ్ళమని దూరముండమన్నారు గదా! మనము కోసిన పశువులోని గోరోజనాన్ని వాళ్ళు తీసుకుంటారు. మనము చేసిన చెప్పులు వాళ్ళు ఏసుకుంటారు. వాల్కి అవసరమున్నవన్నీ మనతోనే చేయించుకుంటారు. కడాకి మనల్నే అంటరానొళ్ళు అంటారు. మనము ముట్టరానొళ్ళము కాదని మనము కూడా మనుషులని, మనకీ మనసుందని, మనకీ మంచి చెడులు తెలునని సెప్పాలంటే నుంద్రాజుగాండ్లెక్క నదువుకొని బుక్కుల్రాయాల్మరి !

గోపాలు మామ గుక్కు తిప్పుకోకుండా ఏకుదమ్మున ఉన్నింది లేనిది ఎగేసి సెప్పేతలకాల మానడిమింటి సిన్నాయన ఎనిక్కి తిరిగి సూడుకోకుండా జారుకున్నాడు.

బెల్లోన్నారాయణ కొవ్వుఆరేసేది, నాగవ్వమామ యముకులు నరికేది, సివరామప్ప కుప్పలేసేది, సినిరన్నమామ తలకాయ పగలగొట్టేది, బడెద్దులు నారాయణ పుటుకుపచ్చి, పెగులు, కడిగేది, సప్పమామ తోలునంజిరి బాగాలు యేసేది - అవీ ఇవీ అన్నికలిపి ముప్పయి ఫోటోలు తీసుకున్నాను.

యక్కనుంచో ఒన్త్రా.....ఓ అయివారు..... మీయమ్మ పిలుస్తుండాది ఫోనంట ఫోదురా!.... కురాకు అయిందంట! - అని ఉచ్చప్ప మామ అరిసినాడు.

ఈడ కుప్పలేసేకే లేదు మా యింట్లో కురాకెట్టుడికేది మామా - అంటి.

నేనే ఇంత మెత్తమెత్తనిది ఇచ్చి పంపించింట్లే! ఏదో అయివారుగదా ఊరునించి ఒచ్చేవని..... నోరుసెడిపోయింటాదిగదా..... అయిదరాబాదులో అదీ ఇదీ తిని..... - అంటాని నాగప్పమామ అనె.

బాపనోళ్ళు.... వాళ్ళు తినేది, తాగేది, కట్టుకునేది, సేసే పతియదవ పనిని కయితంలో రాసి, బుక్కులు రాస్కోని మాయంత మర్యాదన్తుల్లేరని అందర్ని మోసుము జేసినారంట! ఈదేసుములోమనమెంతమందున్నామొ.... అంత మందికి సంబంధించిన ఇసయాలన్నీ సెడ్డవని మంచివి కాదని ఏమేమో రాసి మనల్ని అంటరానోళ్ళని ఊరవతల ఉండమని యదవల్ని జేస్నారని నిన్నమాపు సారికాడ సుంద్రాజుగాడు యంతబాగ జెప్పినాడని !

అవుర్రా మొగోడా?!. నేను అప్పుడే అనుకునేన్లే ! ఏంరా దీనెవ్మా ఇంత సంతవుండాది గుండికాయ, ఈరిగి, నెరిడి, వలువుకాయి - ఏమయినట్లు అని, మీయాలి మీయక్కా మీరు నమ్మకాసాముర్రా ! యంత నీ యల్లుడు ఊరునించి ఒస్తే మాత్రం అందురు సామ్ము అట్లా ఇచ్చి పంపిస్తే ఎట్లప్పా ? - అని బీమన్న అనేసినాడు.

సస్.... వగలాతినీ! ఇప్పుడుదాక నంజిరి కోనుకుంటా తిరిగినిదిక్కల్లా ఫోటోలు తీపించుకుంటివే? ఒక్కొక్క ఫోటోకి యాభై రూపాయలు దుడ్లుకక్కమ్మా ! ఏదోలే మనకోనుమని అయివారు అంత తండ్లాడుతుండాడని పిడికిట్నిండ కురాకు ఇచ్చి పంపిస్తే - ఏమాయినమ్మా.... అని గుక్కీరుగాడు అంటుకున్నాడు.

ఇవుడు నేనేమనేనని అంతసించుకుంటుండావు గుక్కాతినీ?! మావోడేనని ఒక మాట అంట్నీ. అంత రోనుముండే మొగొళ్ళయితే మావోనికి పిల్లనీయండమ్మా !.... ఏ మంటావుర్రా నుంద్రాజుగా - అని బీమన్న పెద్దప్ప క్కెక్కెక్కెమని నక్కంట నాతుక్కు తిరిగినాడు.

ఆడ మాయమ్మ కూతేస్తాండాది నేను పోవళ్ళ పెద్దప్పా ! - అని నంజిరి కురాకు తినేకి ఆత్రుముతో యలబారు తాండాను. మోసుము జరిగ. పసులు తినే గడ్డికొనే దాంట్లో నా మోసు ముజరిగ. ఆ కుంటుకోనుమని ఈ కుంబుకోనుమని ఎవురికి సాతనైనంత, దేసాన్ని దోసుకు తినేదే ఈ దేసుములో ప్రజాసేవ అయ్యేద. ప్రెజల్ని పీక్కుతినే తినే మాదిగ సంస్కృతే నుంచిదేమొ ! అనిస్తాండాదినాకి.

నంజిరి కోసేతా నుంచి అట్లకదిలానో లేదో గుండేలక్క తగిలింది.

మీరు ఇంటామంటే గుండేలక్క కతసెప్తా !



మా నాయిన నన్ని గుండేలక్క మిండాగాడు అనేవోడు.

రానురాను అంద్రు అట్లె అనెవోళ్ళు.

మొదుట్లోనేమొ యేడ్సేవోణ్ణి. రానాను ఎదురు తిరిగేవోణ్ణి. అంచకారికి ఎదురుకత చెప్పేవోణ్ణి.

ఇంతకీ గుండేలక్క అంటే ఎవరు? అనేది గద మీక్కావల్సింది!

ఇది నా సిన్నప్పటి మాట.

మా రాజెక్క సద్దికట్టిస్తే మోసుకుని రాగిడిసేనికి ఎలబారిన. రాగిడిసేనికి మా గేరికి మూడాములు దూరుముంటది. పయిర్లు కాలుముగద! రేతిరికి బాయెళ్ళు, సేన్లో సొప్పగిప్ప పీక్కుపోతారని, పాలుకంకులు గిల్లుకుపోతారని అద్దరాటమొల్లంత సెండ్లుకాడ కావిలివుండల్సిందే. మాదపలే దావులో సేను. మా సేన్లోయెల్లే బాయెళ్ళు సేనికి దావ. సేనికాడ మనిషిలేడంటె ఎవడన్న సెయి పెడతడు. బాయెళ్ళంటనె మిండ్లుకు బుట్టిన్నాయండ్లు. ఉన్నొళని సూడ్రు లేనోళని సూడ్రు. సందులో సందని దొరికినంత దొంగ్లుకుంటారు నా కొడుకులు. అందుకని ఈ పయిర్లు కాలుము మాయమ్మ, నాయిన, సేనికాడె వుండి నన్ని సద్దిమోయమండ్రి. మా రాజెక్కేమొ బడికిపోతా బువ్వ ఒండిపెడతది. నేనేమొ ఒగపూట బడికిపొయ్యి ఒగపూట సద్ది మోసేది.

ఒగనాపొద్దు సద్దినెత్తిమీద పెట్టుకోని ఎలబారిన. సింతమాకులు దాటి రాములమ్మ గుడిదాటి ఒడ్డెఒళ్ళు వంకలో బడితి. సెవిటిసేనుతాకి వచ్చే తలకాల పింజిరొళ్ళు సేనిమీదపొతే దెగ్గిరయితదని అడ్డదారెంటబడితి. సేకన్నొళ్ళు సేన్లోవరికి బాగ్నేపొయినగాని బోగప్ప సేను గుర్తుపట్టాక ముందికి పొయిడిసెన. పొయ్యిపొయ్యి మద్దికెరి మిట్టెక్కి సరికి నంచర్ల స్టేషను కనపడ. ఒసెనీయాడో! దావదప్పేనా అని ఎనిక్కి తిరిగి నూస్తే కుడిసెయ్యి వక్క రాగిడిసెన్లో వెయిచ్చుకనవడతండె. సామీరామని కాళ్ళీడుసుకుంట సేన్లోకొచ్చేతలకల అమిలి పొద్దు అయ్యేద. అవుతుల మేర్లో దొంట్లు పెరుకుతున్న, మాయమ్మ నాయిన ఆకులుగున్నట్లున్నారు నన్ని జూసి మొచ్చుతాకి వచ్చినారు.

నన్ని జూసి మాయమ్మ యేమరే నా బట్టా! అక్కిడి దిక్కినించి వస్తాండవని అడిగ.

పొమ్మా పొరాద.... నెనేవెయి దావదప్పొయి కంపుము బట్టి ఒస్తాండానంటి.

యేంటికి కంపుము బట్టేదతినీ ? దావబట్టుకోని వచ్చింటె అయిపొయ. అనె మా నాయిన.

దెగ్గిరయితాదని సెవిటి సేన్లో యెల్లొచ్చేనప్పా ! అంటి.

బోగప్పసేన్లో నుంచి ఇవితిలికి వస్తే అయిపొగద్లే ! అనె మా నాయిన. ఆటికొచ్చేతలకాల కంపుము బట్టి అవుతులు సేన్లోకి పొయినా నాయినా అంటి. అంతే.....

అవున్లే వాయ్! గుండేలక్కతాకి పొయ్యింటావు? నీవ్వెమన్న సిన్న మొగోడా? గుండేలక్కని పెట్టుకునేవునంట గద. అని యగసెక్క మాడతాండె. నాకేమొ యేడుపొచ్చె.

నీయమ్మానాకొడకాని కిందబడి పొర్లాడి పొర్లాడి యేడిస్తి. మాయమ్మెమొ లెయ్యరె లెయ్యి వగుల్నాబట్టా ! యేంటికి వగులుబడతావు. అతని మాట్లుకేమిగాని సద్దిగిన్నులు తీసుకుని ఇంటికి పొదురా అని గదమాయించె.

నేనేవెయి ఇట్లేరొంచేవు యేడిస్తే ఆరబెట్టిన గింజులు కట్టిచ్చి కార్ముబొరుగులు కొనుకొమ్మంటరని నాయపలాసన.

సంసారి లెయ్యతినీ ! నీ సంగితి మాకి తెల్దనుకునేవునేమొ ? మాకంతా తెలుసు! నీవు గుండేలక్కను వుంచుకునేవునంట గద.

దినాము గుండేలక్కతాకి పాయ్యొస్తావంట గద. గుండేలక్కతన్నీ, తన్నీ, గొటిక్కి పడేవునంట్లే ! యేంటికప్పా పిల్లోడు ఇట్లుండాడు కోలుకోకుండ అనుకుంటుండాము. గుండేలక్కతాకి యాలగాని యాలకాడ పాయింటే యడమకాళుతో ఎగిచ్చి తన్నిందంట: బోర్లుబొక్కిలిబడి మొన్ను నాక్కునేవునంట. బూమురావు గొట్టుకునేద్దుంటగద. - అంటాని మానాయిన ఒగిటే యగసెక్కమాడతా యేడివిస్తాండె. నాకేమొ యక్కిడ్లేని యేడుపువస్తాండ.

ఆ పొద్దుట్నుంచి మా నాయిన నన్ని గుండేలక్క మిండాగాడని యేడిపిస్తాండే. ఈ మాట ఆడబడి ఈడబడి అందరికి తెలిసిపాయ. నేనుకూడ యేడిసీ యేడిసీ యాసిరికొచ్చి సాటుకుబడితి.

ఎవరన్న నన్ని గుండేలక్క మిండాగాడా! అంటే.....అవునప్పా నేను గుండేలక్క మిండాగాణ్ణే అని ఎదురు సెప్పేవోణ్ణి. ఇపొద్దు యేమి ఒండి పెట్టేద్లే - అంటే, పాస్కిము సాబువ్వ ఓలిగులు వంకాయి మజ్జిగి మరివుకాయులు - అనేవోణ్ణి. యాడ పొండుకునింట్రుంటే సిల్కులు మాడ్లో అనేవోణ్ణి. ఇట్లా మావోళ్ళంత నన్ని గుండేలక్క మిండాగాడని, నాతో అరికతులు సెప్పిచుకునేవోళ్ళు.

ఇంతకీ ఆ గుండేలక్క యెవురో నాకి ముప్పయ్యేండ్లు వచ్చేదాక తెలియకపాయ. ఒగసారి మాయమ్మని ఇంగన్న సెప్పమ్మా సెప్పరద, నేనే ముసిలోణ్ణి అయిపోతని అడిగితే సెప్పింది.

నేమకంట్లో నిక్కినీలిగి మాట్లాడే ఆడ మనిషి యవరంటే గుండేలక్కంట ! సక్కదనమంటే కడ్డీతో గీసిన బొమ్మేనంట. పాయ్యి గడ్డకాడ పెంచున్నట్లు నల్లగున్నా నానిమయిందంట. కొటారేసినట్లా ముక్కంట. మొగోనట్లా మనిషంట. పనికిడిస్తే పదిమంది వన్నేస్తాదంట. నద్దికిడిస్తే సేరునంగిటి తింటాదంట. పెండిండ్లు గిండిండ్లుకి పోతే నడుముకట్టు ఇప్పి బక్కిట్టిండ పాస్కిము తాగుతాదంట. నేనమ్మా మొగోణ్ణి అన్నోన్ని ఇడిసిపెట్టదంట. జుట్టుబట్టుకొని లగంట్లు కొట్టిస్తాదంట. సీతమ్మట్లా పతివతి అని పేరు తెచ్చుకునేద్దుంట. అట్ల కష్టముబడి బతికిందానికే గుండేలక్కని తలసుకుంటారంట. ముప్పయ్యేండ్లు అప్పుడు మొగుడు సచ్చిపాయినా రెక్కులు కష్టముజేసి పిల్లల్ని సాకి, యాభైయకరాలు బూమి సంపాయించిందంట. అట్లాదానికే గుండేలక్క యప్పుడో సచ్చిపాయినా, ఆయమ్మ ముని మనుములే ముసిలొల్లు అయినా ఇంగా తలుసుకుంటుండారంట.

సాలిడివ్మో..... సాలిర్రాద ! ఇంగేమిజెప్తావు గుండేలక్కకత. యప్పుడో సచ్చిపాయిందాన్ని బట్టుకోని నన్నిమిండాగాణ్ణి జేసి మోసము జేస్తిరని ఫకఫకఫక నవ్వివిస్తి. ఇప్పుడు మీక్కంపుము బట్టింటాది కదా?!!

బోడెద్దును కోసిన తాన, నేను ఎనిక్కి తిరిగి ఇంటికి వస్తుంటే గుండేలక్క తగిలిందని జెప్తి. ఇప్పుడేమొ గుండేలక్క సచ్చిపాయ్యిందని కత జెప్పిరి. ఇదేందిరా తకరారుకత అనిపిస్తాండాదికదా ?

సూడండప్పా ! ఇందులో తకరారు యేమీ లేదు.

గుండేలక్క సచ్చిపోయిన మాట సత్తెము

నాకు గుండేలక్క తగిలిన మాట సత్తెము.

అయితే సచ్చిన గుండేలక్క పింజిరొళ్ళముసిల్ది నాకి నంజిరికాడ తగిలింది మాదిగ గుండేలక్క.

ఇప్పుడు మాదిగ గుండేలక్క సంగితి రోంత సెప్పుకోవళ్ళ. యేంటికంటే మాదిగ గుండేలక్క గుండేలక్కకాదు. ముసిల్ది అంతకంటే కాదు. పాపం ఈ మాదిగ పిల్లికి పదేండ్లు గూడ వుండువు. ఆ పిల్ల అసులు పేరు మల్లక్క. మల్లక్క తాతపేరు సిద్రామప్ప. మాదిగి సిద్రామవ్వంటే నుట్టుముట్టు వూర్లొల్లందిరికి తెలిసినోడు. ఆలూరు తాలుకాలో సిద్రామప్పకి వున్నన్ని పనిండ్లు యెవురికి వుండువు. అతిని ప్రాయములో ఒగ పెద్ద కత జరిగేద్దుంట.

సిద్రామవ్వకి వయసొచ్చినాక పెండ్లిసేస్కుందామని పిల్లకోనుము యేడు జతులు సెప్పులు అరిగేతట్ల తిరిగినాడంట. యెవురు పిల్లనీలేదంట. ఎందుకప్పాని ఆరా తీస్తే సిద్రామప్ప బసివిరాల్కి పుట్నాడంట. తండ్రెవుడో తెలియునోనికి పిల్లనెవుడు ఇస్తాడని ఎవురు ఊలేదంట. తల్లి కూడ సిన్నప్పుడే సచ్చిపాయిందంట. అట్లా అగసాట్లుపడి ఇట్లగసాట్లువడి ఒగనమ్మందుము కుదిరిందంట వడిమిటి దిక్క. అయితే ఆవూరోళ్ళు అనేర్నంట పనిండ్లులేని మాదిగోనికి పిల్లనిచ్చేకి మావోళ్ళు ఒప్పుకోరప్పా. ఒగాడాది పిల్లని నిలబెడుతాము కావు లిండ్లు సూస్కొమనేర్నంట.

సిద్రామప్పకి ఇది శివు పరిచ్చ అయిందంట. ఆ పొద్దుట్నుంచి తిరిగి యాడాది తలకాల రాత్రనక పగలనక కష్టము జేసి పెద రెడ్డొళ్ళుని మెప్పిచ్చి జీతము జేరేన్నంట. సిద్రామప్ప సెప్పులజ్జేస్తే అద్దుములక్క వుంటాయంట. మోకులు జేసినా బండిసెరుగులు జేసినా జతికిలు జేసినా వారిని జేసినా యేమి జేసినా సిద్రామప్పే జేయ్యాలని పేరు తెచ్చుకునేన్నంట. యాడాది తలకాల ఇంత పేరు తెచ్చుకుని ముప్ఫయిమూడు కాపులిండ్లు కాసుకునేన్నంట. అది సూసి యేడూర్లు మాదిగోళ్ళు మేమిస్తాము పిల్లని, మేమిస్తాము పిల్లనని సిద్రామప్ప కాళ్ళు కాడికొచ్చినారంట.

నేమకంట్లో నిక్కినీలిగి మాట్లాడే ఆడ మనిషి యవరంటే గుండేలక్కంట ! సక్కదనమంటే కడ్డీతో గీసిన బొమ్మేనంట. పాయ్యి గడ్డకాడ పెంచున్నట్లు నల్లగున్నా నానిమయిందంట. కొటారేసినట్లా ముక్కంట. మొగోనట్లా మనిషంట. పనికిడిస్తే పదిమంది వన్నేస్తాదంట. నద్దికిడిస్తే సేరునంగిటి తింటాదంట. పెండిండ్లు గిండిండ్లుకి పోతే నడుముకట్టు ఇప్పి బక్కిట్టిండ పాస్కిము తాగుతాదంట నేనమ్మా మొగోణ్ణి అన్నోన్ని ఇడిసిపెట్టదంట. జుట్టుబట్టుకొని లగంట్లు కొట్టిస్తాదంట.

అట్లాంటి పెద్దమాదిగ సిద్రామప్ప సినుకొడుకు బడెద్దులు నారాయిని బిడ్డ మల్లక్క. మల్లక్క సిమింతున్నా మంచిమాటకారి. యాముసిలాయమ్మికి వుండుదు ఆ పిల్లకి వున్నంత యతార సంసారము మీద. అంత సిమిందానికి యంత యతారని సంసారము మీద. పొద్దు పొడిసేతలకాల పాడాకసువూడిసి ఇంటిముందుర నీళ్ళునల్లి ముగ్గేసి తలిసెంబులు తిక్కి ట్యాంగుతాకిపోయి మసిగుండాళుతో నీళ్ళు ఎత్తుకొచ్చి పయిటాలు తలకాల సేనికి సద్ది కండాని పోతాది. అందకనే అంటారు ఇది మాదిగొళ్ళు యింట్లో పుట్టాల్సింది కాదు. యేదొరసొండ్లు యింట్లోనో పుట్టుంటే రాజ్యము యేలుండేదని.

మా నాయినుండాడుగద వగులు మారోడు. వూరికే వుంటాడా? ఒగనాడు సిద్రామప్ప మనుమరాలు మాయింటి ముందు ర్నుంచిపోతుంటే ఇది గుండేలక్కట్లాదనేడ. ఆ పొద్దుట్నుంచి మాదిగ మల్లక్క గుండేలక్క అయ్యిడిసెద.

నన్ని మాత్రం ఈ పొద్దుటికీ గుండేలక్క మిండాగాడే అంటాండారు. నాకుండే అడ్డు పేర్లుల్లో గుండేలక్క మిండాగాడనేది ఒగిటి మాత్రమే. సెప్పాలంటే సాలా వుండాయి. ఇంటామంటే సెప్పండప్పా ?

సొట్టగొళ్ళు సద్దుగుణముకత జెప్తా !

సినిరన్న మామికి కొత్తగ పెండ్లయ్యేద. పెండ్లామొగుళ్ళు కలిసి మా వూరి కొచ్చేర. మాయమ్మికి సినిర్న మామ రెండో తమ్ముడు. కొత్తగ పెండ్లయ్యేద గదాని అలుగుడుపు పెట్టేకి మాయమ్మ తమ్మున్ని తోలుకొని వచ్చేద మెలిగేలి కొట్టాల నుంచి. మాయమ్మది ఆవూరే పుట్టిల్లు.

మెలిగేలి కొట్టాల్ని మాదిగొళ్ళ కొట్టాలని కూడా అంటారు. యేంటికంటే ? ఆ వూర్లో వుండేదంతా మాదిగొళ్ళే. అట్లాగని అది వూరు కాదు.....వూరికొకురొచ్చి అక్కడ వుండారంట. సుట్టుముట్టు మూడు పారువులు దూరములో యేవూరు లేదు. మెలిగేలే రోంత దెగ్గిర్లో వుండాదని ఆ వూర్లోకి కలిపి పంచాయితీ పేరు రాస్తాండారు. మాదిగొళ్ళు కొట్టాలికి మంచినీళ్ళు లేవు. కరెంటు లేదు. బొస్సు సొక్కర్యములేదు. ఉప్పు కావాలన్నా ఊరిమిండి కావాలన్నా మాదిగొళ్ళు గుంతకంటికో ఆదోనికో ఆలూరుకో పత్తికొండుకో పొయ్యి తెచ్చుకోవళ్ళ.

అంత పనికిరాని మాదిగొళ్ళ కొట్టాలికి పెద్దకతే వుండాదంట ! ఆలూరు తాలుకాలో రొడ్డొళ్ళుకి యేలు యేలు యకరాలు బూముండాది. రొడ్డొళ్ళికి ప్యాడాకసువు వూడ్సి పెట్టేది, తోలుపని సేసిపెట్టేది సమస్తము మాదిగొళ్ళే. రొడ్డొళ్ళుకి యెట్టిసాకిరి సేయల్యాక యాసిరికొచ్చిన మాదిగోడళ్ళ బొంబాయికో దేవురోడుకో మిరోజికో పారిపాయేవాళ్ళంట. ఇది తెలిసి తెల్లుదొర్లు మాదిగొళ్ళ ఇముక్తికి ఇనామి బూమిస్తామని, మదిగొళ్ళు యాటికి పారిపొయ్యే పనిల్లేదని కష్టిము జేసుకుని బతుకుమని సాటింపు యేస్నారంట. ఇంగసూస్కోండి.... సుట్టు ముట్టు ఊర్లుల్లేకాక దూరాబారుము నుంచి కూడ మాదిగొళ్ళు వొచ్చి సాతనైనంత సెట్లునరుక్కొని సేన్లు సేసుకున్నేర్నంట. అట్లా యేర్పడిందే ఈవూరంట. పునిసార్దానికని తెల్లుదొర్లు బూములిచ్చినారు గనుకే సాగు సేసుకున్నోనికి సాగుసేసుకున్నంత బూమి అయ్యిందంట. అట్లా దానికే పెద్ద పెద్ద సావుకార్లులక్క మాదిగొళ్ళుకి ఆ వూర్లో నూరారు యకరాలు బూములుండాయి.

అట్లా వూరుకొకుడొచ్చి ఈ వూర్లో బూడిదేస్తుండాడు కనుకే ఒగుడంటే ఒగిడికి పడదు. ఎవురు యెవుర్ని లెక్కజ్జేయురు. నేనేనమ్మా "పాశెగాణ్ణి" అనే రొడ్డొళ్ళుకుగాని మాదిగొళ్ళు బయపడ్రు. మేము ఎవునికి బయపడేదే లేదని తొడగొట్టి సెపుతారు. ఎక్కువ శక్కువ నీలిగితే మేము గూటుము రెడ్లు సూస్కుందాము రండని, రెడ్డొళ్ళునే సవాల్జేసి, మాపిక్కిమింద యెంటికి పీక్కొలేరు పొండ్లే పొండని యట్లబడితే అట్ల మాట్లాడుతారు మాదిగొళ్ళ కొట్టాలొళ్ళు.

మాయమ్మది మాదిగొళ్ళ కొట్టాల పుట్టిల్లని సెప్పానుగద ! మాయమ్మ కూడా మొగోనట్లాది. ఎవునికి బయవడుదు. మొగోండ్లక్క కష్టిము జేస్తది, కాళుమీద కాళేసుకొని బతుకుతాది.

మానాయినే యక్కడదప్పినోడు. మల్లిపూలు రంగుడు లక్క తెల్లగా పుల్లుగా తిరిగేదే తప్ప పనిసేసే బాపతుకాదు. తినేకి నంగిటి ల్యాకపోయినా నాలంజకొక బులాకంటాడు. ఈడెట్లాగో పనికి రానోడుగదాని మాయమ్మమ్మతమ్ముని బతుగ్గోరి మాయమ్మని తగులు గట్టింది. మాయమ్మ ఎద్దులక్క దుడిసిపెడుతుంటే మా నాయిననే వోడు ఎట్టిగ తిని తిరగతాండాడు. అట్లా దానికే మాయమ్మకి కోపుము వచ్చినప్పుడు అడ్డుము పెడ్డుము ల్యాకుండ మాట్లాడుతాది. మా నాయినికి మాయమ్మకి పొందునే పొందదు. అయ్యి అంటే గయ్యంటారు. వాళ్ళు తకరారు సూళ్ళాక మాకి యాసిరికొచ్చేది.

యట్టైతేనేమి సినిరన్న మామ అలుగుడుపు తినేకి వొచ్చేడ. ఇంగో నెలదినాలు సింతాయసునుముల్యాకుండ వుంటాదని నంతోనుము వట్ల్యాకుండాది. మా సినిరన్నమామ పెండ్లాము రంగమ్మక్కది మెలిగేలికొట్టాలే. రంగమ్మక్కని నూస్తే మాదిగొళ్ళు కొట్టాల పిల్లలక్క వుండుదు. సానా అమాయకురాల్లక్క, మెత్తుని దాని లక్క. మంచిదానిలక్క కనబడతాది.

మా సినిరన్న మామ మాత్రుము సానవొగులోడు. యెగిసెక్కుము ఆడేదాంట్లో నయినా, యవురుతోనన్న రంకులాడే దాంట్లో నయినా అతినికి అతినేసాటి. వొచ్చేవోడు వూరికే

రాకుండా యర్రెద్దులు బండి కట్టుకొచ్చేడ. అతిని కొత్తగ పెండ్లిసేస్కునేనని వాళ్ళపతో కొట్లాడి కొత్తెద్దులు బండి కొనుకునేన్నంట. కొత్తెద్దులు బండి మింద కొత్తు పెండ్లాముని కూసో బెట్టుకుని కునుసుకుంటు వొచ్చేన్నంట.

వొచ్చినాపాద్దు మావుసారే వాళ్ళు పెండ్లాము మొగినితో కలిసి నేను యలబారి నాను యర్నాలు సేనికి.

మేము ఇంట్లో నుంచి గేర్లోకి యలబారే తలకాల "పెండ్లామొగుడు యీడు జోడు బాగానేవున్నారు. నిక్కి నీలిగి సెయ్యెత్తితే మిద్దితగుల్తాదమ్మో"! - అనింది వులిగెమ్మవ్వ.

"పిల్లబాగానేవుంది కాని ఈరిబాణి ముడ్డిది" - అనె బెలిగెంటాయమ్మ.

"బలె వొగులుదానివే బెలిగెంటిదాన..... పిల్లకి యేమయ్యేదనా? నాయమ్మ నాతల్లి నే మికంటి బొమ్మయ్యేద. నూడి నాతల్లి యవురుబిడ్డయితేనేమి కదిలితే తేరుగడ్డ కదిలినట్లే నని నవురమ్మగుడి దాటేతలకాల రంగమ్మక్కిని అవుతులు గేరొళ్ళు ఇవుతులు గేరొళ్ళు యనకాముందు యగదీసి దిగిదీసి, అట్లాగమాట ఇట్లాగమాటని కడిగిపాడేసిరి.

సినిరన్న మావేమెయి నన్ను సూడండమ్మా.... మొగోడంటే పెండ్లామునిడిసి మూరిడిముందు నడిసి పోవల్లన్నట్లు వాముదొడ్డెండ్లసేరేడ. రంగమ్మక్క తలకాయివొంచుకుని నెత్తినిండ కొంగేసుకుని నా యెనకాలె వొస్తాండాది.

ఓ మామాయ్! ఆగురదా! ..... అనే తలకాల అతిని యరిసామి గుట్టుదాటేడ. నాను రంగమ్మక్క యరిసామి గుట్టుతాకి వచ్చేతలకాల అతిని యర్నాలు సేన్లోసెనిక్కట్టి పీక్కోని తింటుండాడు.

మెల్లగ దిగిక్కేయ్! అని నేను గోడదిగి సేన్లోకి అడుగుపెడితి. ఆయమ్మ నుంగులెత్తుకుని గోడెక్కి దిగేతలకాల నేను సినిరన్న మామతాకిపోయి "యేమతిని మాయక్కని అట్లిడిసి వొస్తేయట్లా"! అంటాని అడిగితి.

"సొట్టగాళ్ళతినీ" నా నరిగ్గ నడుసుకుంటురాలేరా! అనిడిస. "నీయమ్మా నాకొడకా! నన్ని సొట్టుగాళ్లోడంటివ"-ని ఎగిచ్చితన్నిడిస్తి.

"అవుర్రా సొట్టగాళ్ళోడా"! అని మామామనన్ని పట్టుకునేకి వొచ్చే తలకాల దూరుము పారిపోతి.

నిన్న మావుసారి కాడ బాగవాన పడిండాది. సేనంత బురుదు బురుదుగా వుండ. నేను మామామిని యనుకునుంచి ఎగిచ్చి తన్నింటే, తెల్లిపంచిమింద నా బురుదు కాళ్ళు అచ్చులు పడుండాయి. అట్నియేమన్నా అంటే ఇంగా పంచంతా సెడిపోతాదని, మడసనంగా రంగమ్మక్క జొన్నుదొంట్లు రవిది తీనకుని తుడున్నుండాది. నేను నిల్లాటు కుము ఆడు కుంటా సెనిక్కాయి సేనంత తిరుగుతుండాను. ఇంతులోకి సినిరన్న మామ రంగమ్మక్కనిరెండు సేతులతో దెగ్గిరికి ఇగ్గుకోని సెవులో యెమోవూదిడిసేడ.

నేను యాప్మానితాకి పోయిడిసెతలకాల రంగమ్మక్క నన్ని "సొట్టుగాళ్ళోడు" అనిడిన.

అమ్మమ్మో అపుడు నాకి కోపుము వొచ్చిడిసెద నూడీ... యాప్మానికాడ్నించి జారేబండదాక పారిపొయ్యి రంగమ్మక్కిని ఎగిచ్చితన్ని పారిపొయ్యిన.

ఆయమ్మ పొమ్మెరివిని సీరకట్టుకుని కొత్తగవూరికి వొచ్చేదకద. నేను తన్నే తలకాల మెరివిని సీరమింద నా బురుదుకాళ్ళు అచ్చులు పడిడిసెవ.

యేమిరే దొంగనాబట్టా ! అట్ల తన్నిడిస్తివి? నీ నోట్లోకీ ... నేనేమంట్రే నా బట్టా ... అనె.

మడి నన్నేంటికంటివి - అంటి.

నేనేమంటిరే నా బట్టా! అని రంగమ్మక్క బురుద తీసుకుంటుండాది. సినిరన్న మామ ఆయమ్మ మిందికి వొంగి సెవులోకి నోరుబెట్టి యేమొ సెప్పిడిసెడ.

ఒరేయ్ సొట్టగాళ్ళు నా బట్టా అని మడీ అనిడిస రంగమ్మక్క. ఇంగ సూస్కో నా సామి నేను తన్నితన్ని సిక్కుకుండ పారిపొయ్యేది, ఆయమ్మ నన్ని సొట్టగాళ్ళోడా అనేది. సినిరన్న మామ పడివడి నగేది. అన్నంతసేపు అని, నాతో తన్నిచ్చుకోల్యాక రంగమ్మక్క అలిగి ఇంటిముకుము పట్టిడిన.

ఇంగ సాలు పావాయ్ ! సొట్టగాళ్ళతినీ .... ఇంటికి పదా. మీ యమ్మకి సెప్పుతానని బయపెట్టిడిన సినిరన్నమామ.

నన్ని అడ్డుపేరుతో పిలిస్తే నేను యేమన్నా చేస్తానని అందరికీ తెలుసు. మా యమ్మకి కూడ బయపడనని తెలుసు అదొక్క ఇనయములో. పావ్ము తెలియుకుండ ఇరుక్కునుంది రంగమ్మక్క.

ఇంటికొచ్చే తలకాల మాయమ్మ అగ్గిమీద బొగ్గయ్యేద. ఒరే నా బట్టా..... నీ నోట్లక్కాసాడు .... ఆడిపిల్లని సూడుకుండా ఎగిచ్చి యెగిచ్చి తంతవట్రా బాడుతినేవోడా! .... సొట్టగాళ్ళోడా! అంటే నీకేమాయతినీ . . . నీ కాళ్ళేమన్నా నక్కుగున్నా - మాయమ్మ అనీ అనగానే కడుపుమొద్దు, కాడ్నించి వాకిలికి పెట్టిన గుండ్రాయి తీసుకుని ఇసిరితేసరి, ఫాపటక, ఫాంతుకుండ, బద్దిసివ పిచ్చులు పిచ్చులయపాయ.

మాయమ్మ తెడ్డికట్టి తీసుకుని పాయిగడ్డుమింది నుంచి గాటిపాట్లోకి గయ్యాళి గంగమ్మ యెగిరినట్లు యెగిరి కడప్మాను తాకి వొచ్చేతలకాల నేను యెనిక్కి తిరిగి సూడుకుండ యెరిసామి గుట్టు సేరిడిసెన.

మా సినిరన్న మామ మాత్రము పావకొగులి యెగిసెక్కుము అదేదాంట్లో వయినా, యవురుతో రంకులాదేదాంట్లోవయినా అతినికిఅతినేసాటి. వొచ్చే వూలకే రాకుండా యర్రెద్దులు బండి కట్టుకొచ్చేడ. అ కొత్తగ పెండ్లినన్నుసేని వాళ్ళపతో కొట్లాడి కొత్తెద్ద బండి కొనుకునేన్నంట. కొత్తెద్దులు బండి మింద కొ పెండ్లాముని కూసోబెట్టుకుని కునుసుకుంటు వొచ్చేన్నం

పాద్దు మునిగి నసుకయ్యేద. నేను యెరిసామి గుట్టుమిందె కునునేన. బాగ వెుబ్బయితాండాది. ఒగతిక్క బయమయితాండాది. మరోగ దిక్క మొండి పట్టుదలకి పోతాండాను. అట్లానే యెరిసామి గుట్టుమింద కూసోని యర్నాలసేనికెల్లి సూస్తుండాను.

యెనికినుంచి వొచ్చి సినిరన్న మామ పట్టుకునె తలకాల "యమ్మెలే"! అని అరిసిడిసెన. గేర్లో పిల్లాల్లంత జాత్రొచ్చినట్లొచ్చి యెరిసామి గుట్టునుట్టు దాక్కోని వుండారు. మామామ నన్ని వండ్లు కేసుకొని కరునుకునే తలకాల పిల్లాల్లంత క్కెక్కెక్కెని క్యాకిలేసి నగేతలకాల ఓ ఓ. . . అని యేడ్పిడిస్తి.

సినిరన్న మామ నన్ని మిందికేసుకుని లేదులే... లేదులే.... అని జోకొట్టుకుంట యింటికి తీసుకుపోయి పక్కులో పడుకో బెట్టుకుని ఊపిమీద సెయ్యేసి తడుతుంటే నేను నిద్రులోకి జారుకుంటా వుండాను.

యేంటికనా ! ఈడికి సొట్టగాళ్ళోడు అంటే అంత రోసుము - అని రంగమ్మక్క సినిరన్న మామని తెలియక అడుగుతుండాది.

మనూర్లో సద్దుగుణుము వుండాదుకదా! అతిని కాళ్ళు సూసేవునా? పంగులుకట్టిలక్క వొంగిపాయ్యి వుండాయి కదా! ఈన్ని సొట్టగాళ్ళోడంటే అసద్దుగుణుములక్క కాళ్ళు సొట్లు పోతాయని బయపడి అట్లు జేస్తాడు. మనమేమె తమాస్కి అంటుండాము. ఈడేమె నిజ్జంగానే సొట్టగాళ్ళు వొస్తాయేమెనని రంకుసేస్తాడు.

రంగమ్మక్క సినిరన్నమామ గుసుగుసులాడుకునే సద్దులు నాకి ఇనిపించి ఇనిపించక ఇనిపిస్తుంటే కండ్రెప్పలు బొరువు బొరువుగా మూసుకుంటుండాయి.

సెప్పల్లంటే సెలివోడికత వుండాది.



నేను ఇసువురక్క యర్నాల సేనికాడ కావిలుండాము.

ఇసువురక్క రెడ్డొళ్ళు సేనికి కావిలుండాది, జీతానికి.

నేను మాసేనికి కావిలుండాను.

రెడ్డొళ్ళుసేను సంగాలు బాటవుతు లుండాది. మాది ఇవుతులుండాది. ఇద్దురము కలిసి బాటమీద సింతమానికింద కుసుంటే సుట్టుముట్టు సేన్లన్ని కనిపిస్తాయి. పయిర్లు కాలుము వొచ్చేదంటే ఇసువురక్కిది నాది సేన్లుకాసేవనె. వేమిద్దురము సింతుసెట్టుకింద కు సోని బువ్వాపొప్పాట, పెండ్లాము మొగుడాట అడుకుంటా మద్దిమద్దిలో లేసి సేనితుక్కజూసి కూతేస్తే సేన్లోకి యవురురారు. ల్యాకుపోతే తవేటుపాండ్లు, మరివుకాయలు, సద్దుకంకులు, బీరుకాయులు గీరుకాయులు తెంపుకోని పోతారు. రొవుంత ద్యాసాతప్పితే దావెంట పాయ్యెవొళ్ళు లబుక్కున దొంగ్లుకుని పోతారు. అది సూసినొళ్ళు మీసేన్లో యెవురో పడిండ్రే అని మా యమ్మకి సెప్పితే నన్ని సింతుపొండు సార్నిళ్ళు జేస్తది. ఇసువురక్క నేను యన్నాట్లు ఆడుకున్నా మాకన్నంతా సేనిమిందే వుంటాది.

ఇసువురక్క సానా బాగుంటాది. ఆ పిల్ల మా మాదిగ్గేర్లో వొళ్ళు అందిరికంటే యర్రుగుంటాది. అట్లా దానికే ఆ పిల్లని యరుమూతులు దానా అంటారు. ఇసువురక్కొళ్ళ నాయినకూడా యర్రుగుండే దానికి యరునుంకన్నంటారు. ఇరువై నాలుగ్గంట్లు కష్టిము జేసుకునే మనుషులు వాళ్ళు. అయినా వొన్ని మాత్రము తగ్గిలేదు. ఇసువురక్క కున్నెమ్మ లెక్క వుంటాది.

మాయమ్మ ఆ పిల్ని బట్టుకుని..... "ఒసేయ్! .. బడికిపోరాదా? కున్నెమ్మయ్యేవునే! సదువుకుంటే డాకుట్రు అయితావు" - అనేది. వలప్ప కనిపిస్తే ... "ఒస్నెయ్ ! నీ బిడ్ని సదివియప్పా! వుండేది ఒగితేకదా! సదువుకుంటే వుద్దోగస్తురాలు అయితాది. యెవుడన్న మంచి వుద్దోగన్తుడు సేనుకుంటే నీడుపాట్న నుకువడుతాది" - అని మాయమ్మ అంగలార్సేది.

అదికాదు పపా ! నాబిడ్డ సదువుకుంటే యేమి? సదువుకోకుపోతే యేమి? నీ కొడుకుని ఒగిటి బాగ సదివిపించుకోమ్మా. నీ కొడుకు సదువుకుని వుద్దోగము తెచ్చుకుంటే నా బిడ్డ సుకుబడతాది కదా! అనేవోడు యరుసుంకన్న మామ.

ఒప్పో! నా కొడుకు పెద్దరంకులోడు. నీ బిడ్డ పూడుపాము అట్లాది. అనాబట్టతో యాడేగుతాది నీ బిడ్డ. నీ బిడ్డిడిసిపెట్టి మా వొదిన్ని కాపురానికి పంపించాల సూడి - అని మాయమ్మ నీలిగి నీలిగి మాట్లాడేది.

నీవేమన్నా జెప్పు పపా! నా బిడ్ని నీ కొడుక్కి ఇచ్చిందిచ్చిందే - అంటాని ఆ మామ అంటే, మాయమ్మ - ఆ పొద్దుటికి బతికిందెవురో సచ్చిందెవురో లేప్పో! బతికింటే ఆ పొద్దు సూస్కుందాము లేప్పో! ఈ మాటమాత్రము మరిసిపోవొద్దు - అని అగ్రిమెంటు సేస్కున్నట్లు మాట్లాడేది.

యర్నాలుసేను కాపుకొచ్చిందంటే నేను

బడికి నాయము బెట్టేది. వంట అయ్యిపొయ్యితలకాల మూన్నెళ్ళు అయితాది. మూన్నెళ్ళు ఇసువురక్క నేను పెండ్లామ్మొగినాట ఆడిందే ఆడేది.

వారుము దినాలికి ఒగనాడు ఇన్నితమేటు ఫాండ్లు, సితారాము ఫాండ్లు, కలివికాయులు, యలకఫాండ్లు, సింతసిగుర, గెనిసిపూత, పుండుకూర, సోడేకాయులు, సెరుకులు, గాముగొగ్గిరి అవీ ఇవీ అన్ని కలిపి ఒడ్డేగంపనిండా కండానిపోయి అయివారమ్మకి, సల్మానుసారికి, బుదళ్ళయివారికి ఇచ్చిడిసి రోంత సూస్కోమంటే ఆపుసెంట్లు ల్యాకుండ అంటే మూడో తరగతినుంచి నాల్గో తరగతికి పాయినట్లే. ఒగుటోతరగతి నుంచి ఇట్లుజేసే అయివారమ్మకి నాకి మంచి న్యాస్తుముండాది.

యర్నాలు సేను కాపుకొచ్చేదంటే మాకింక యక్కడ్లేని సంతోసుము. పొద్దున్లేస్తేనే వున్నింది సద్దిదో బద్దిదో ఇంత తింటిమేమొ లేదో.... సేనితాకి తుర్రుమని పారిపాయిడిసేది. పొద్దుమునిగి నొసుగయ్యేదాక సేనికాడ కావిలుండేది. సేనికాడ కావులుండేదంటే యేమనుకునేర!

సెనిక్కాయ బుడ్లు, ఆలుసొందు బుడ్లు, కందిబుడ్లు వుడుగుబెట్టుకుని తినచ్చు. పెసులుబుడ్లు పీక్కుని తినచ్చు. సద్దుకంకులు, సెరుకులు, తమేటుపొండ్లు, సితారాముపొండ్లు, బలిసిపొండ్లు, నారుడుపొండ్లు, సింతకాయులు, కరుబుచ్చికాయులు, దానుకాయులు, యలుకు పొండ్లు, ఒకటని సెప్పాల్నా రెండాని సెప్పాల్నా బూమమ్మతల్లి యన్ని పండుతాయి అవన్నితిరిగిని దిక్కల్లా తినింది తినిందే. మ్యాకు మేసినట్లు తిరిగిని దిక్కల్లా సిటిగింజులుతిని, తిననివి అరక్క యేరిగితే తిననివి తిన్నట్లు యెనిక్కోచ్చేవి. ఇంగ సల్లుబూట్నయితే కాకుల్ని, గువ్వల్ని, కోతుల్ని తోలేది అదొక పెద్దాట. అదే పనికి కొత్త ఒడిసెండ్లు సేసుకుని, నార సలకాల్లు బుజుమిందేసుకుని, సాముకట్టి పట్టుకుని సేనుతో వుండామంటే యప్పుడు పొద్దుబుట్టి యప్పుడు పొద్దు మునుగుతాదో తెలిసేది కాదు. రొవుంత పొద్దుమునిగి నొసుగు అయిందంటే రామాంజనేయులు వద్యాలు, కుష్టురాయిబారుము పద్యాలు రాగాలుతీసి రాగాలు తీసి పాడితే ఊర్లోకి ఇనిపిచ్చేవి. మొబ్బులో యవురన్న గొంతు గురుతుబట్టికాసి యేమెలేయ్! నిన్న మాపుసారికాడ బలెపద్యాలు పాడుతుంటివే అంటే ఇంగా ఆ పొద్దు ఆరున్నర నుతిలో పాడిందే పదిసార్లు పాడేది.

ఇంగ రాతిరి బువుతిన్నంక కోలన్న ఆడేవొళ్ళుము. వానాలి వానెక్క అదేమి రనికత్తేవెు వెుదులు బెట్టేమంటే నగురుబొద్దయినా ఇడిసిపెట్టేదే లేదు. యాపొద్దన్న అత్తొల్లయ్యేవొళ్ళు మా యాతినీ బాగ్గనుస్తాండాడే అంటే ఇంగ తిరుగ మరునునాడు లేసేకి సాతుగాకుండట్లా యెగిరింది యెగిరిందేనప్ప. కునునుకోలన్న, జడికోలన్న, సిత్తారి, లోనాబయటాట, "ఇగడ దయ్యాతదిమిత" - అని యేకుదమ్మున కోలన్న ఆడేవొళ్ళుము.

ఇవన్నీ బాగ్నే వుండాయి. ఆట్లు గురించి సెప్పాలంటే అత్తురుదగిడి నాకెవురు వుద్దెమ్మా! యేమి జెప్పాలన్నా సుంద్రాజుగాడే సెప్పాలని, అందిర్ని ముక్కుమింద యేలేసుకునేట్లు సెప్తాను. కానీ అసులు సెప్తానని, సెప్పినట్లు సెప్పి సెయ్యి జారిడిసేను జూడి సెలివోనికత మీరు మరిసిపాయ్యేర్నే.

నాకుండే అడ్డు పేర్లల్లో సెలివోడు ఒగిటని సెప్తిగద. ఆ పేరు యేంటికొచ్చేదంటే....

నేను ఇసువురక్క యర్నాలు సేనికాడ కావులుండేవొళ్ళమని సెప్పేనిజూడి అది గురుతుకి తెచ్చుకోండి. బువ్వా ఫాప్పాట అంటాని, పెండ్లాము మొగినాటంటాని మేము ఆడని ఆటంటు లేదని అప్పుడే జెప్తికదా!

మేము పెండ్లాము వెుగినాట ఆడేతప్పుడు ఆ పిల్ల..... "యేమనా! ఇంగా బువ్వాండేకి సానాయాలయతాది నువ్వు గెలిమేసుకునిపో ..... నేను పయిటాల తలకాల సద్దితీసుకుని వస్తానే ..... - అని ఇసువురక్క, పెండ్లాములక్క అనేది.

"ఒసేయ్.... లంజా! ఇయాలు వరుకు యేమిజ్జేస్తివే! పొద్దు బారుడెక్కేద. అమిలిపొద్దు వొరుకు ఆరేసుకుని ఫొండుకుంటే సంసారము యట్లసాగుతాది. పనిసాతుగాని దాన్ని మీయప్పా మీ యమ్మ నాకోసురుమే కన్నట్లుండారు. ఫాయ్యిలో బెడితే కాలువు ఫొంతులోబెడితే నానువు; నీతో యట్లేగల్ల తుడుగు దానా!

ఒప్పోవ్! అట్లయితే కుంద్రంగన్న పెండ్లాములక్క..... నీ నోట్లాకునా వుచ్చులు... నీ నోట్లాకునా సాడు... బాడుకావ్ .... బాడోడా... అట్లనాబట్టా.... ఇట్లనాబట్టా - అని నేను తిడితినా మరి. అంటాని ఆ పిల్ల వున్న కనంతా నా మిందకక్కేకి సూసేది. అక్కిడికి కోపుము తీరుక మూ బర్రుగుపెట్టుకుని సాకిరేవు తిక్కు తిరిగేది.

ఇంగన్నా నంసారుము సేసేది నేర్సుకో... ముసిలిదానివి అయితివే. నేను గెలిమేసుకుని ఫోతాను. బిరీన సద్దితీసుకుని నీళ్ళు తీసుకుని బీడీలుకట్ట అగ్గిపెట్టి తీసుకునిరా! యాలదప్పిచ్చేవంటే నలకాల తెగుతాది సూడి. అన్నట్లు .... యేమే... నిన్నే.... అంగిడికి పొయ్యినపుడు ఇంగో సారుడు గింజులు యక్కువేసుకుని పొయ్యి ఆకొక్కు నసిపొడి తెచ్చుకో! సేన్లోకొచ్చినంక నాకి అదిలేదు నాకిదిలేదని నా మింద ఇరగబడద్దు. ఈ పొద్దు పొద్దుమునిగే వొరుకు నీకి మరుపుసెట్లో కలుపుతీసేది వుండాది. నేను.... ఫోతాను మరి'! అని నేను మొగిని లక్క. నాటుకుము ఆడేవోణ్ణి.

ఇసువురక్క తిట్టిచ్చుకున్నంత సేపు తిట్టిచ్చుకుని.... యేమన్నా! లంజగింజ అంటావు... మా యవ్వకీ మాయమ్మకీ తెలిసేద్దుంటే నీ పిసురుపడేతట్లు తంతారు సూడి. మడసనంగ ఆడుకుందా మంటే గొబ్బు గొబ్బు మాట్లు మాట్లాడుతావే? అని గబుక్కున అలిగిడిసేది.

ఒపే... ఇసువురక్కా! లేదులేపే! మొగుడు పెండ్లామాటంటే అట్లాగే గదమ్మా? మీ యప్ప మీయమ్మని అట్ల తిట్టుడా? యేవెునమ్మ! మా నాయినయితే ఇంగారోతురోత మాట్లన్నీ తిడతాంటాడు. మన మాదిగ్గేర్లో మొగొల్లంతా అట్లామాట్లే గదమ్మా తిట్టేది - అని ఇసువురక్కని మంచిగి సేసుకునేకి బంగఫాయ్యేవోణ్ణి.

ఒప్పోవ్! అట్లయితే కుంద్రంగన్న పెండ్లాములక్క..... నీ నోట్లాకునా వుచ్చులు... నీ నోట్లాకునా సాడు... బాడుకావ్ .... బాడోడా... అట్లనాబట్టా.... ఇట్లనాబట్టా - అని నేను తిడితినా మరి. అంటాని ఆ పిల్ల వున్న కసంతా నా మిందకక్కేకి సూసేది. అక్కిడికి కోపుము

తీరుక మూతి బిర్రుగు పెట్టుకుని సొకిరేవు తిక్కు తిరిగేది.

ఒపేయ్ ఒపేయ్! ఇసువురక్కా..... ఇక్కుడ నూడమ్మా. నువ్వు అట్ల అలిగితే యట్లుపే... నూడమ్మా నూడి మీ రెడ్డొళ్ళు పేండ్లో సద్దుకంకులు లేవుకదా! మా పేండ్లోకి పాయ్యి సద్దుకంకులు తిందామురా - అని పిలిపేవోజ్జి.

ఆ పిల్లరోంత తగ్గేది.

నీఇస్టమమ్మా... ఈటికే కండాని రమ్మంబే పాయ్యి సద్దుకంకులు ఇరుసుకోని వొస్తానని నమ్మిచ్చుకునే వోజ్జి.

ఇసువురక్క అడుగుల్యాక... సొకిరేవుతిక్కునుంచి పింతుమాకులు తిక్క మకుము తిప్పేది. నాకి ఆ పిల్ల పైగులు తెలుసుకదా! పెండ్లాము మొగిసాట అడీ అడీ అలువాటయి పాయిండాది కదా!

ఒక్కసారి కుప్పిలిచ్చి రెడ్డొళ్ళు తెట్టిగోడుమింది మంచి సంగాలు బాట్లోకెగిరి మా తెట్టిగోడెక్కి పేన్లోకెగిరి బాయిగడ్డతాకి పాయ్యి మంచి మంచి సద్దుకంకులు ఇరుసుకొచ్చేవోజ్జి.

పిడికిట్నింద తెచ్చిన సద్దుకంకుల్ని ఇది బాగులేదు ఇది బాగులేదు అని నగుము యేరిపారేసి మంచిగింజులు పట్టిన కంకులు యేరుకుని, కాళ్ళారుజాపుకుని లంగాని యెడెల్సనుకుని సద్దుకంకిని యడుము సేత్తో పట్టుకుని కుడిసేత్తో సద్దుగింజల్ని లంగాలోకి రుద్దుకుని, రాలిన సద్దుల్ని, గూగుని, యడుముసేత్తో తీసుకుని కుడిసేతులోకి, కుడిసేత్తో తీసుకుని యడుముసేతులోకి తూరుపెత్తి, మిగిలిన గూగుని, పాట్టుని, నుసిని, పూ... అని నోటితో వూది... లబుక్కున నోట్లో పోసుకుని కప్పాకప్పా నమిలి పాలు, పిండి, మింగి బొబ్బుటంతిట్ని థూ.... అన్ని వుమిసేది ఇసువురక్క.

అయవారమ్మ లక్క నువ్వంత సోక్కా తింటావుకదమ్మా! ఇట్లుజూడి. సద్దుకంకి యట్ల తినల్లో నేను సూపిస్తాను.. అని సద్దుకంకిని రెండు సేతులుతో ఆసివురా ఈసివురా పట్టుకుని నోట్లో పెట్టుకుని ముని పంటితో కసుక్కు కసుక్కుమని సద్దుగింజల్ని కొరుకుతూ... కంకిని తిప్పతుంటే నోట్లోకి పడేవి నోట్లోకి కిందికి పడేవి కిందికి పడుతుంటే... ఆత్రుము యక్కువయ్యే కొద్ది గూగు, గుబురు, పాట్టు నోట్లోకి పాయ్యేది. కింది పెదువులు పై పెదువులు యక్కిడివి అక్కడ యెడెల్సు సేసి పర్రా పర్రాని సద్దుకంకిని సీకుతుంటే కింది పెదువు కిందికి సెలుగుల్లోకి గూగుపాయ్యేది. రెండుపక్కుల సెలువుల్లోకి సద్దుపాలు కారీకారీ రాతుబట్టేవి. యెనికా ముందు నూడుకుండా తినింది తినిందే. ఆ గూగుపాట్టుని తీసుకోవళ్ళనే ద్యాసాగాని, సెలువులు నిండ కారిన పాలుని తూడుసుకోవాలన్న ద్యాసా వుండేది కాదు. పొద్దున లేసినప్పుడు కూడ "అదరా బదురా పాయ్యిరా మొగుడా" అన్నట్లు నోట్లోకి నీళ్ళు పోసుకుని ఉమిసి పాసిందో గీసిందో ఇంత బువ్వకి కునునేదేగాని యా పొద్దన్న ఇంతమంచిగ పొండ్లు దోముకుని, నాలుకుదోముకుని, కాలుమకుము మడసనంగ కడుక్కుంటే కదా బాగుండేది.

ఇసువురక్క ముందు నా ఈరుప్రతాపము సూపించేకి సద్దుకంకులు సీకీ సీకి నాకింది పెదువుకింద సిన్న గుంతలాగ అయ్యి సద్దుగూగుసేరి ఒగ నెల్లాలికి పుండయ్యి సీముబట్టి నొప్పిలేసేద. సెలువులు కూడా పాలుగారి పాలుగారి అంటుగట్టి త్యల్లగ అయ్యి సీలిడిసేవ.

ఇంగ సూస్కో... నా తల్లి తడాక!

కోతి గుద్దుకి వుండయితే బెమ్మాండమయినట్లు ... నాకేమన్న అప్పులు వొస్తే మాయమ్మికి సిత్రుసమే. నాకి ఇంత అయితే అంతజేస్తాను. వూరుకూరుకే... ఓయమ్మో.. ఓయప్పో.. ఊఁహూఁ.. హూఁ.. హూఁ... అని మూలిగింది మూలిగిందే. యెక్కిళ్ళు పట్టేతట్లా యేడిసేది, లబ్బా లబ్బా నోరు కొట్టుకునేది; ఒక్క రాగాన వుంటే కదా! మెవురన్న యేమన్నసేసేకి. నా వొగులే వొగులు. నన్ని సూసి అందురు నవ్వుకునిందే నవుకుంటారు. ఈ సొట్టకాళ్ళు సద్దుగుణుము సద్దుకంకులు జోలికి యేంటికి బొవ్వల్లా, ఇప్పుడేంటికి ఇట్లా యేడునల్లా, అంటాని.. ఒలేయ్! గుండేలక్కతాకి పోవాయ్! గూగుతీసి మొందేసి పంపిస్తాదని మామొళ్ళు అయ్యేవొళ్ళు యగతాలి సేసేవొళ్ళు.

నేను పార్లాడి పార్లాడి యేడుస్తాంటే మాయమ్మ నా సంగటుము సూళ్ళాక... కందారుగాజ్జి, బళ్ళోజ్జి, యంగుటుగాజ్జి, బుగ్గయ్యగాజ్జి, డొళ్ళోజ్జి, అవుతులుగేర్లోన ఇవుతులుగేర్లోన వున్న మొగుపిల్లాల్లదర్నికూతేసి కూతేసి పిలిసి సేతులు కాళ్ళు పట్టుకోమని సెప్పి, తలకాయిని తొడమింద పెట్టుకుని బెలిగెంటాయమ్మ క్వాల్లిని యెంటుకులు యెనిక్కి ఇగ్గి పట్టుకోమని సెప్పి, వుసేనక్కిని, సినిపిల్లని నా కిందిపెదివిని పయిపెదివిని తలాకొకిటి యెడెల్సు తెరిపించి, కొక్కి తీసుకుని కింది పెదువు కింద పుండును పొడిసి సీమనంత కారిపిచ్చేది. గూడు కట్టుకున్న గూగునంత గెలికేసి కొంగుతో కన్నిగ తుడిసేసి అయిపాయ్యేద పోతినీ! గుండేలక్క తాకన్న పో... సెవిటి మారెక్క తాకన్న పో... అనిడిసేద మాయమ్మ.

వూఁ... వూఁ... వూఁ... అని నేను యల్లెలుకులుపడి యేడునుకుంట కాళ్ళు సేతులు న్యాలుకేసి కొడుతాంటే మల్లన్న మామ వొచ్చి.... ఒల్లేల్లేల్లే... సుంద్రాజుగానికి సెలువులు తెగేవులేయ్... యమ్మోలేయ్!.. ఈనికి యెవురు పిల్లనిస్తారప్పా? ఒసెనీ యాడో... ఈడు అన్నాయంగ సెలువోడయిపాయ గదప్పా! ... అయ్యెయ్యె... యేమి జేస్తాముర్రా... లెయ్యిలే... సెలివోడాలెయ్. అనిడిస మల్లన్నమామ.

ఇంగ ఆ పొద్దుట్నుంచి సూసినోళ్ళంత నన్ని సెలివోడని అనబట్రి. సెపుతుండానుకదా! నాకుండేది సానా అడ్డుపేర్లని. మీకి జోరేసావుకత తెలుసా?



"సిక్క దీసి కొప్పు కట్టి తుమ్మదియలో.....
సిరి గందము బొట్టుపెట్టి తుమ్మదియలో!"
నాకి జెడేసుకోవాలన్నా, బొట్టు పెట్టుకోవాలన్నా సానా పానము. మాయమ్మ నా యెంటుకులు పట్టుకుని వొంగుబెట్టి సెప్పు సెప్పుతో కొట్టి.... "పుట్టెంటుకులు కూడ తీపిచ్చుకో లేదు గదరే యక్కడదప్పినా బట్టా! ఇంగెన్ని దినాలు ఆడదాన్లక్క యెంటికులు ఇరిబోసుకుని సూడండమ్మాని సిగ్గుల్యాకుండ తిరుగుతావురా దరిద్రము నా బట్టా!" అని అయిదో తరగతి అయిపోయిన సెలువుల్లో సీతుకు తనే వొరుకు నేను జెడేసుకునే బడికి పాయ్యేవోణ్ణి.

నేనిప్పుడు సెప్పేది నాలుగో తరుగతి లోని సంగితి.

మా రాణెక్క అయిదో తరుగతి నదినేది.

మేము బడికి పాయ్యే తప్పిటికి మాల మాదిగొళ్ళ గేర్లో బడికి పాయ్యేవొళ్ళు యెవురు వుండ్లా.

మాలొళ్ళు గేరికి మాదిగొళ్ళు గేరికి కలిసి మాయక్కా నేనే బడికి పాయ్యే పిల్లాల్లు.

బడి వుండేది వూర్లోన.

మా మాదిగ్గేర్లో నుంచి యెల్లి, ఈడిగి రంగయ్యోళ్ళు ఇంటిముందుర యెల్లి, కటికే వొళ్ళు గేర్లో యెల్లి, కొలిమొళ్ళు ఇంటిముందెళ్ళి, పావురాళు గూటి ముందెళ్ళి, సింతమాకులు బడిలో నన్నిడిసి మాయక్క సావుట్లో బడికి పాయ్యేది. మా ఇద్దిరిది వొగిటే బడి అయినా సింతుమాకుల్లో వుండే గొర్మెంటు బడిలో వొగుట్నుంచి నాలుగు వొరుకు, సావుట్లోని బాయెళ్లు ఇంట్లో వుండే సరుకారు బళ్ళో అయిదో తరుగతి వుండేది.

ఇంటికాడ వున్నప్పుడు రుబ్బెన్లుకని, ఊరిబానికని, దువ్వానికని, అద్దుముకని, కిలుకుముకని, పోడ్రుకని మా రాణెక్కా నేను జగ్గి కొట్లాడుకునే వొళ్ళము. కాని బడికి బయలుదేరే తలకాల యంత న్యాస్తంగా పాయ్యేవొళ్ళు మంటే, దావెంట సూసిన వూర్లో వొళ్ళంతా పిల్లాల్లంటే మాదిగి రంగన్న పిల్లుల్లక్క వుండల్లని అనేవొళ్ళు.

ఈ పాద్దు సామారుము.ఆయితార్నాడు కోసిన యెద్దునంజిరి బలెసగు తుండ. బువ్వతినే తలకాల సెయ్యి నోరు పేరుకుపోతుండ. నిన్నిడిదింత మిగిలింటే యచ్చుకు బెట్టుకుని నేను మా యక్క కడుపు నిండతిని మసి బట్టతో సెయ్యి నోరు తుడుసుకునెమ. కస్సిగ తుడుసుకునేమ లేమ్మే అంటే మాయమ్మ ఇందు. గొబ్బునా బట్టా! పాయ్యి సొబ్బుతో సెయ్యి నోరు కడుకుని వొల్లితో తుడుసుకుని బడికి పొమ్మని అరిసే తలకాల రాణెక్క నేను కిమ్మలంగ పాయ్యి వాసును సొబ్బుతో కడుకునెమ. సద్ది నంజిరి వాసున రాకుండ మాయమ్మ సబ్బుతో సెయ్యి కడుకోమనిందే మంచిదయ్యెద.

నాసెయ్యి సూడమ్మా! గమగమలాడు

తాండాదని మారాణెక్క మూతికాడ వాపెయ్యి బెట్టేవ. వా పెయ్యికూడ గమ్‌గమ్ అంటాది సూడప్పా! అంటాని ఆయమ్మ పెయ్యి నా మూతికాడ బెట్టేద. వొగురు పెయ్యి వొగురు వాసును సూసుకుంటా, మేము పెద్దనంజిరి తినొచ్చిండేది ఇంగొగురికి తెలియకుండ వుండాదని సంతోసముతో బడిలోకి పాయ్యెమ.

బళ్ళో యెవురు లేరు. పలకాలు పుస్కాలు యెవురుకుసునే జాగాలో వాళ్ళివి పెట్టుండాయి. టేబుల్ మింద బెత్తము వుండాది. అంటే కర్నుము సామి సంకురప్ప అయ్యివారు వొచ్చేడ్డనమాట. అయితే యెవురు బళ్ళోగాని బడిముందురుగాని లేరు. యేమయ్యేరప్పా! అంటాని యనకాల నా జాగాలో నేను పలకాపుస్కాలు పెట్టిడిసెన.

మీరు మాదిగొళ్ళు. మమ్ముల్ని ముట్టుకోరాదు. దూరము కుసోవొళ్ళ సూడని బాయెళ్ళ పిల్లోళ్ళు, పింజిరొళ్ళు పిల్లోళ్ళు దినాము అయివారు లేనప్పుడు అనేవొళ్ళు. కర్నుముసామి సంకరప్ప అయివారు గూడ. యేమలే మాదిగిరంగుని కొడకా వొచ్చేవునా అంటాని దినామునన్ని పలికిరించి పైకిలేపి. "ఆ.. ఆఆ... వొచ్చేవు కదా! .. కుసో.... కుసోకుసో... ఇంగా రోంత యెనిక్కేకుసో" అంటాని ఆజారేసుకునేవోడు.

ఈ పాద్దు యేమయిండాదప్పా! యెవుర్లేరు. బడివున్నట్లా లేనట్లా - అంటాని అనకంట వుంటే మా రాణెక్క కిటికీ తెరిసి బెయిటికి సూసుకుంటా... వొలేయ్... ఆడ యేమో అయ్యేదలేయ్... యంతమంది గుమిగూడేర్నో సూతురాలేయ్... అంటాని పిలిసిందిననన్ని.

యాడిక్కేయ్... అనకంట పాయ్యి సూస్తిన, సెరువుకట్టకాడ సింత మాకుల్లో డొర్రమాను కింద యంతమంది వుండారని "వొక్కేయ్ మన అయ్యివార్లు బడిపిల్లోల్లు వుండారు. పొదాం పదక్కేయ్!" అనిడిస్తి.

వొద్దులాలేయ్! నువ్వు ఈడ్నేవుండు. నేను పాయ్యి సూసొస్తాను. అనిడిసి రాణెక్క సింతమాకుల్లాకి పాయ. నేను వూరుకుంటానా! పాయ్యిలో పెడితే ఫొంతులో తేలే అట్లా మొగోన్ని. సుంద్రాజుగాడు సిమింతున్నా మొగోనట్లా వోడని అనివిచ్చుకునేన. యాటకంటే ఆటికి, మొబ్బులో గూడ పోతానని, నాకి బలే దేరుముండాదని మాయమ్మ సెప్పేది.

మరాణెక్క అట్లా పాయ్యే తలకాల నేను బడి యెనిక్కి పాయ్యి తోటికి పెట్టిని కడ్డీ తెంతులు పైకెత్తి మట్ట సనంగ అవుతులుకి దూరి సుబద్రమ్మోళ్ళు సేండ్లో యెల్లి కరెంటు బాయి తాకి వొచ్చేన.

వూర్లో ట్యాంగుకి నీళ్ళులేనప్పుడు ఈ బాయిలో నీళ్ళునే కరెంటు పెట్టి మొట్రుతో ట్యాంగుకి నీళ్ళు యెక్కిస్తారు. ల్యాకపోతే బాయిలో నీళ్ళునే సేదుకొని పాయ్యిడిస్తారు, వూర్లోవొళ్ళు. మామాదిగొళ్ళుకు గాని మాలోళ్ళకు గాని బాయిలో నీళ్ళుని సేదుకున్నీరు. ట్యాంగుకూడ కొలాయిని ముట్టుకున్నీరు.

మా వొళ్ళు కడువులు పెటుకొని బజార్లో దూరంగా పాతురు గడ్లుకాడ కుసుంటే యెవురుకన్న దయదలని వొంతులు పకారముగా నీళ్ళుపోస్తారు. నేను మారాణెక్క బజార్లో యెళ్ళి బడికి పోయ్యేతప్పుడు గాని వొచ్చేతప్పుడు గాని ట్యాంగుకాడ యెవురు ల్యాకపోతే అక్కడా ఇక్కడ సూసి మెల్లగ ట్యాంగు తాకి పాయ్యి కొలాయి ముట్టుకొని పారొచ్చిడిస్తాము. ఇపాద్దు కరెంటు బాయి దెగ్గిర యెవురు ల్యాకపాయ్యే తలకాల బాయి యట్లుండాదో దాంట్లో నీళ్ళు యంతవొరుకు వుండాయో సూడాలనిపిచ్చి మెల్లిగ బాయి దెగ్గిరికి పాయ్యి లోపలికి తొంగి సూస్తిని కదా!

కరెంటు బాయిలో నీళ్ళు మింద నా బొమ్మ కనపడిడిసెద. నా బొమ్మ కనబడిన నీళ్ళు వూరంతమంది తాగుతార్లే అనుకొని తుపుక్కున యంగిలి వుముసిడిసి యెవురుకన్నా తెలిసిడిస్తే తొంతారని సప్పిడి కాకుండొచ్చి సింతు మాకులు లోన గుంపులు గుంపులు వుండేతాకి సేరేన.

అంతా గుమిగూడి వుంటే యేమి కనబడుకుండ వుండ్దాది. సీకిరేవులు సిలుకులు కోతులు కొరికేసిన సింతకాయులు యేరుకుంటుండాను. తురుకొళ్ళంతా సింతమాకుల్లోనే యేరుగుతారు. పీతులో పడిన సింతకాయులు యేరుకునేనని యాడంటారోనని మంచి మంచి కాడ పడిన సింతకాయులు యేరుకొని నిక్కారు జోబులో యేసుకుంట గుంపులోకి దూరిడిసేన.

సెరువు కట్ట పైపక్కి నుంచి మా రాణెక్క "వొలేయ్.. ఫోలేయ్ పక్కికి ఫోలేయ్... దూరుము పోలేయ్!" అంటాని అరుస్తాండాది.

ఈడు సిమింతున్నాయంత బయము ల్యాకుండా ముందికి వొచ్చేడ సూడండప్పా! ... వొలేయ్ మాదిగ రంగన్న కొడుకా... సస్.. అటీట పోలేయ్, రేతిరికి బయపడి సచ్చేవు అంటాని బాయాతిని గుడ్డెమ్మ మనుముడు తిట్టే తలకాల కిందికొంగి సింతకాయులు యేరుకునే వోన్ని తలకాయి పైకెత్తి సూస్తినికదా...

కొమ్మకి వురేసుకుని మనిసి యాలాడ బడేడ. ముసులోడు సచ్చిపాయ్యేడ. తలకాయి యడుము పక్కి వాలింటే మ్యాక్కుండే అట్లా యేలుపాడువంత గడ్డము బుక్కులో సివాజికున్న ట్లుండాది. సరిగ్గ కాళ్ళుకాడ నిండుసెంబుండాది.

పాప్పు.... జోరేసావు సానా మంచోడు. యెందుకి వురేసుకునేన్నో యేమో. వొగురు సామ్మకి ఆసించే వోడుకాదు. మంచి బతుకు బతికినోడు. అట్లా మంచోనికే దేవుడు యట్లారాత రాసేడసూడీ.... అంటాని ఆడ సేరినోళ్ళుంత అంగలారుస్తుండారు.

పోలీసోళ్ళు వొస్తాండారు పక్కాకి పోండన్నా! అంటాని తలారి నాగన్న తలారి కట్టితో అందిర్ని దూరుము జరుపుతాండాడు.

ఒక యస్సయ్యి ఇద్దురు పోలీసోళ్ళు వొచ్చేర. యస్సయ్య సేతులో పెన్ను పేపర్లు వుండాయి. కుడిపక్కులో నడుముకి సిన్న రివలువరు వుండాది. పోలీసోళ్ళు ఈపులుకి తుపాకులు తగిలిచ్చుకుని సేతుల్లో లాటీలు పట్టుకునెర.

వొచ్చీరాగానే దూరుము జరగండీ... దూరుము జరగండీ అంటానాని గట్టిగట్టిగ అరిసి యస్సయ్యితాకిపాయ్యి నిలబడిడిసేర. యస్సయ్య పయికీ కిందికీ, సుట్టపక్కల. యనకాముందు అంతా సూసిడిన.

ఊఁ... సెప్పండి! ఈ జోరేసాయిబు వురేసుకునింది యెవురన్న నూసేర్నా? ల్యాకపోతే ఇతిన్ని యెవురన్న వురేసేర్నా?

సెప్పండి! - అంటనాని యస్సయ్య గట్టిగ అరిసినట్ల అందురు తుక్క నూసి అడిగిడిస.

యవురేమి మాట్లాల్లేదు.

ఏమన్నా సెప్పదలుసుకునింటే ఇపుడే సెప్పండి. లేదంటే అంచకారికి యెవురేమి సెప్పినా ల్యక్కులోకి రాదనిడిస యస్సయ్యి.

గుంపులో నుంచి రోంత ముందురు కొచ్చి వొగాయమ్మ... ద్యావురా! త్యాలరు జామున ఇంట్లో నుంచి యేరిగేకి పాయ్యేవోని లక్క సెంబు తీసుకొని నీళ్ళు ముంచుకొని, జోటికుండే తాడుని తీసుకొని వాకిలి తెరుసుకొని బయిటికి వొస్తుంటే నేను లేసి పలికిరిస్తిని.

దొడ్డికి పోతాండాలే.. వాకిలేసుకో అనె-తాడ కండాని పోతాండావే యేంటికీ అంటి -

యెద్దులుకి మ్యాతకట్టుకోనొస్తాన్లా అనె-త్యల్లార తలకాల జోరేసావు వురేసుకునేడని వూరంత అంటాంటే నమ్మల్యాక పోతి ద్యావురా" అంటాని యేడుస్తుండాది ఆయమ్మ.

నీకి జోరేసావు యేమయితాడని యస్సయ్యి ఆ యమ్మని అడిగినాడు.

మా మామ ద్యావురా.

నీ మొగుడు యాడుండాడు.

మా మామ రొడ్డోళ్ళుకి అప్పుండాడని నా మొగున్ని అప్పకిందికి అయిదేండ్లు గానుముండ మనేర. లేదు రొడ్డీ నాను బతుక్కునే వోణ్ణి. ఈ యేడే యెద్దుల్ని పెట్టుకునేన - అంటని యంత బంగపాయిన, కాదు గూడుదని రొడ్డోళ్ళు నిలబెట్టిడిసేర. అప్పన్న తీరుసు నీ కొడుకునన్న గానుము పెట్టుమని.

వున్నట్టుండి అప్ప తీరునుమంటే యక్కునుంచి తీరిసేది ద్యావురా! అదేమన్న రూపాయా పది రూపాయలా. అయిదు వెయ్యిలంట. అదిగూడ మా సేతికిచ్చిందికాదు. రొడ్డోళ్ళు గుత్తుకిచ్చిన సేను వాండ్లుల్యాక వండుకుపోతే వొవ్వకునినదుడ్లు అప్పయ్యిడిసెద. దానికి ఆ వొడ్డని ఈ వొడ్డని లేనిపోనివన్ని కలిపి అయిదేలుకి అగ్రిమెంటు రాపించుకునేర. యాడదరెండేండ్లు నిలబడితే వొడ్డీతో నగా అవ్వ తీరుస్తామంటే.. కాదుగూడుదు పదిమందిముందే అప్ప గట్టన్నపో... ల్యాకపోతే కొడుకుని గానుమన్న పెట్టుమని నిలబెట్టిడిసెర. పదిమందిలో పరువు పోతాదని నా మొగుణ్ణి గానికి రాసిచ్చేడ మా మామ. అది నా మొగినికి తెలికిపాయ.

నేను కట్టిము సేసన్న అప్ప తీరుస్తాను కాని రొడ్డోళ్ళు ఇంట్లో గానుముండునని నా మొగుడు మొండికేసుకునేడ. అవుతులేమో రొడ్డోళ్ళు మామాటంటే ఈ వూర్లో యెవునికి ల్యక్కల్యా కుండ పోతుండాదని, వాళ్ళింట్లో దొంగతనుము అయ్యేదని ఆపని నా మొగుడే సేసేడ్డని దొంగతనుము కేసు పెట్టిడిసెర. సిప్పిగీరి పోలీసోళ్ళు వొచ్చి మొన్ననే నా మొగున్ని పట్టుకోని పాయ్యెర. ఇట్లా దాన్కి యెవురు సామ్ముకు ఆశిపడుకుండ మంచి బతుకు బతికినా రొడ్డోళ్ళు ఇట్లా మోసుము సేసిరి కదాని రాత్రంత నిగ్రపోకుండ మా మామ సింత సేసీసేసీ, c: డ్రీ యేడ్రీ త్యలారు జాముకాడ ఇట్లా పని సేస్కునిడిసేడ - అంటాని జోరే సావుక్వాల్లి వొగిబే తరంగ యేడుస్తుండాది.

సరే... సెప్పేది అయిపాయ్యేదకదా. ఇంగ పక్కాకి పదా. అని యస్సయ్య ఆ యమ్మని పక్కాకి జరిపి ఒరేయ్... తలారీ... మానెక్కి ఆ తాడు ఇప్ప అనిడిస.

కావాలంటే ఈ వూరంత మందిని అడగండి ద్యావురా! మేము యట్లా వొళ్ళుమో.. అంటాని జోరేసావు క్వాల్లి యేడినిందే యేడుస్తాండాది. అందురు తుక్క సూస్కంటా.

సరే సర్లే... అన్ని స్టేసున్లోకి పాయ్యినంక తేలుస్తాము అంటాని జీపులోకి శవాన్ని యేపిస్తాండాడు యస్సయ్యి.

మేము యట్లా వొళ్ళుమో... యంత మర్యాదగ బతికి వొళ్ళుమో కావాలంటే ఆ రొడ్డోళ్ళునే సెప్మనండని ఆయమ్మ కాళ్ళా యేళ్ళా బడి యస్సయ్యని అడుక్కుంటుంటే మీసాలు పోలీసోడు ముందు కొచ్చి....

యేయ్! ఏమనా.. సానా సానా యక్కువ తక్కువుల మాట్లాడుతాండావు. మేము ముందుగాలుగ రెడ్డోళ్ళు ఇంటికాడికి పాయ్యే ఈడికి వొచ్చేము. మాకి అన్ని సంగతులు తెలుసు. నువ్వు జీపు యెక్కు. ఆలూరులో డాట్రు పరీచ్చ అయ్యిపాయ్యినంక శవాన్ని తెచ్చుకొని దాపురము సేసుకో. అంచకారికి మిగిలినవి మాట్లాడుకోవచ్చు. అంటాని ఆ యమ్మని బలవంతంగా జీపెక్కిచ్చుకుని బుర్రున పాయ్యిడిసేర పోలీసోళ్ళు.

శంకరప్ప అయ్యివారు ఈతబర్రి తీసుకొని "లేయ్... బడికి పదండవాయ్" అనే తలకాల పిల్లాల్లంత వుర్రికి పాయ్యి బడిలో కుసినిడిసెము.

యేయ్! ఏమనా..సానాసానాయక్కువు తక్కువుల మాట్లాడుతాండావు. మేము ముందుగాలుగ రెడ్డోళ్ళు ఇంటికాడికి పాయ్యే ఈడికి వొచ్చేము. మాకి అన్ని సంగతులు తెలుసు. నువ్వు జీపు యెక్కు. ఆలూరులో డాట్రు పరీచ్చ అయ్యిపాయ్యినంక శవాన్ని తెచ్చుకొని దాపురము సేసుకో. అంచకారికి మిగిలినవి మాట్లాడుకోవచ్చు. అంటాని ఆ యమ్మని బలవంతంగా జీపెక్కిచ్చుకుని బుర్రున పాయ్యిడిసేర పోలీసోళ్ళు

యేమండవాయ్... వోము వొర్కు సేసేర్నా. వొగొగురు వొరుసులో కండానిరండి... ముందు ఆడి ముండ్లువి సూస్తాను. ఓ ప్లేయ్... ఉమాదేవీ నీది సూపీపేయ్ - అంటాని శంకరప్ప అయివారు పిలిసే తలకాల నిక్కార్లో వుచ్చులు పడిడిసేవ అందిరికి. యంతబాగ ల్యక్కులు సేసినా ఈ కర్నుము అయివారుతో కిరికిరే. యేదో వొగ తప్పు బట్టుకొని దినానికి వొగసారన్నా నన్ని వొగ తన్నన్నా తన్నందే అతనికి పొద్దుపోదు. యేమి గాసారుముండి ఇట్లాబడికి వొస్తావుండానని అనుకుంటుంటి.

యేమతినీ... నిన్ని పేరుపెట్టి పిలసల్నా. అందురు అయిపోయ్యేర కనపల్లా, అవుతులు పక్కి గోడమార్నెల్లి యెవుర్ని తగులుకుండ బుక్కు తీసుకోన్రా. నీవసులే సొట్టగాళ్ళు. సూల్లేదని యెవురుకన్నా వూర్లో పిల్లాల్లికి కాలు తగిలిచ్చేవునా నీ పెయ్యి సున్నుముసేస్తాను నూడి. అంటాని కర్నుము అయివారు యెచ్చిరిచ్చ.

నన్ని యట్లాగో అందురు పిల్లాల్లులో కలిసి కూసో బెట్రుకదా. వొగోగుసారి అయివారు లేనప్పుడు వూర్లో పిల్లాల్లు అంతా కలిసి నన్ని, మాదిగోడని అట్లావోడని ఇట్లావోడని దూరుము వుండమని, నీ వొగుడు బడికి రాకపోతే ఈ బడిలో అంట్రానోళ్ళు లేనట్లేనని నన్ని యేడిపిచ్చే వొళ్ళు. నాకి యేమి సేసేకి సాతకాక ఇట్లా అయివారు పిలిసినపుడు నన్ని మాదిగ నాకొడుకా, గిడుకా అంటానాని తిట్టినోన్ని

గురుతు బెట్టుకొని పోకంటపోకంట క్కాలు తగిలిచ్చేవోణ్ణి.

వొసార్... ఈ మాదిగోడు నన్ని కాలుతో తన్నేడని యెవుడన్న లేసి సెప్పిడిస్తే, నూల్లేదు సారు ... కాలు తగిలేదని, పరపాటయ్యేద్దని నాటుకుము ఆడి తప్పిచ్చుకునేకి సూసేవోణ్ణి.

కర్నుము అయివారు యేమన్న కండ్లు లేనోడయితే కద. నాకు తెలుసు ల్యావాయ్. మాదిగాతిని... మీకి గోరుమెంటు గుద్దుకింద పీటేసేద్దని నిక్కి నీలుగుతారు. సిన్నా పెద్దనేది ల్యాకుండ పాయ్యేద. పెద్దకులస్తులు పిల్లాల్లుని తగులద్దులేయ్... దూరంగ వుండమని యన్నిసార్లు సెప్పినా సెవులో కెక్కదా అంటాని సేతులుతో ముట్టుకో కుండ కుర్చీమిందునుంచే కాలితో తన్నేవోడు.

ఈ పొద్దు అట్లా పనిసెయ్యి కూడుదు. అయ్యివారుతో తన్నిచ్చు కోకూడుదు. అనుకొని గెట్టిగ నిర్నయిము తీసుకునేన. సానా మడతనంగ కాళ్ళును బిగబట్టుకొని గోడమార్న యెల్లి కర్నుము అయివారు తాకి పాయ్యి యడమ సెయ్యి పక్క దూరంగ నిలబడేన.

వోము వొరుకు సేసుకొచ్చిన లెక్కలన్నీ అయ్యివారు సూస్తుంటే, ఈ పొద్దు యట్లాగన్నా తన్నులు తప్పీసామీ అంటానాని మెతికి వొచ్చిన దేవుల్లు అందిరికి మొక్కుంటుండాను.

యేమలేయ్! ల్యక్కులు బాగ్నే సేసేవుగాని వారాలు పేర్లు సెప్పవాయ్... అనిడిన అయివారు.

ఆదివారము, సోమువారుము, మంగుళువారుము, బుధువారుము, గురువారుము, సుక్రారుము, సనివారుము - అంటనాని సిటికేసే తలకాల సెప్పిడిస్తి.

మడి సెప్పవాయ్ అనిడిన గద ళయివారు.

మడి సిటి కేసేతలకాల సెప్పిడిస్తి.

అయివారేమో మడి సెప్పమన. మడిసిటికేసే తలకాల సెప్పిడిస్తి.

సస్ యక్కడ దప్పినోడా... అవు... "శని" వారుము అని పలకమన.

నేము 'సని"వారుము అని సెప్పెడిసెన.

"శని" వారమని పలికేకి సాతగాదతిని... అంటాని కుర్చీలో కునున్నోడు కునున్నట్లే యడమకాలుతో యెగిచ్చి నాయదలమిందతంతే యల్లెలుకులు పడిడిసెన.

యట్ల పడేన్నే యేమోగాని "వుమాదేవి' ' మీద పాయ్యి పడిడిసెన. సక్కుముక్కు లేసుకునిన వుమాదేవి మింద నేను పడేతలకాల ఆయమ్మ యెనిక్కి కునునీన నవీసావు బిర్ర మింద వడేద. ఆ పిల్లపాయ్యి ఈరబద్రుసామి కొడుకు మింద పడేద.

కర్నుము అయివారు తంతే తన్నేడకాని ఈరారెడ్డి మనుమురాలు వుమాదేవి మింద నేను పడితే జంగమయ్య ఈరుబద్రుసామి కొడుకుతాకి నా "ముట్టు" సేరిడిసేద, కరెంటు సాకులక్క. యట్లాగయితేనేమి ఈ పొద్దు యంత మందికి బజార్లో నిలబడి సన్నీళ్ళు పోసుకునే పని బెట్టిడిసెన. ఇపుడనులే సలికాలము. బజార్లో నిలబడి యేడునుకుంట నీళ్ళు పోసుకునల్లంటే యేమన్నసిన్నపనా. యెవురన్నా సూసినోళ్ళు యేమయ్యేద్దాని అడిగితే ఈ పొద్దు బళ్ళో మాదిగ రంగన్న కొడుకు ముట్టుకునేన్నంటాని సెప్పల్ల. పెదివి దాటితే పెన్నేరు దాటినట్లంట. ఆ పొద్దల్లా వూరంతా నా పేరే సెప్పుకుంటారంటాని లోవుల సాంతోనుము అయితాంటే నంకరప్ప అయివారు తన్నింది మరిసిపాయ్యి వుమాదేవి మిందినుంచి పెయికిలేసి దుమ్ము ఇదిరిచ్చుకుని కిందబడిన నా బుక్కులు తీసుకుంటా వొగసారి వుమక్క మగములోకి సూసి లటుక్కున కన్నుకొట్టి పారిపాయ్యి యేమి యరుగునట్లు యెనిక్కి కునునేన.

బడి ఇడిసేర. ఇంగా మా యక్కోళ్ళు బడిడిసినట్లు లేరు. అందుకని నేనే మా యక్కోళ్ళు బడితాకి యల్లబారిడిసెన. నాను నగిరి నంజవెమ్మోళ్ళు ఇంటి వోట్లోకి పాయ్యేతలకాల మా రాణెక్కోళ్ళు బడిగంట గొట్టార. సోడాలు సాయిబోళ్ళు ఇంటతా నుంచి సింతలమ్మోళ్ళు ఇంటి ముందెళ్ళి నర్సింగప్ప అంగిడితాకి వొచ్చే తలకాల రేడీరాముకాడ వూరంత మంది వుండారు.

జోరేసావు పీనిగిని తీసుకుని వనుకులు తుక్క పోతాంటే వూరంత మంది సూసేకొచ్చేర.

అయ్యో పాప్పు యంత మంచోడు. ఇట్లయిపాయ. దేవుడేమి గుడ్డోడు కాదులా. సూపిస్తాడు. జోరేసావుకి పట్టిన గతే ఆనాబట్లకి పట్టుకుండ పోతాదా. అంటాని ఆడోళ్ళు అపలాసన సేస్కంట సాపిస్తుండారు.

మనుమేమి జేస్తామప్పా. రొడ్డోళ్ళుతో పెట్టుకుంటే ఈ వూర్లో బూడిదేసేమ్నా. సన్నజీవాళుము. వాళ్ళేమో దుడ్డు బలుము మాట బలుము వున్నోళ్ళు. ఇంగాడిల్లీ వొరుకు వాలొల్లే వుండారంట. మనుమే యనకా ముందు సూస్కోని బయంగ బతకల్ల. రొడ్డోల్లుకి అణిగిమనిగి వుంటే యాడన్న బాగుంటాది. నీదంతంటే నీదెంత - అంటానంటే ఇట్లే మడి అయ్యేది. అంటాని మొగుళ్ళు అనుకుంటుండారు.

నాను మా రాణెక్క ట్యాంగుముందెళ్ళి మాదిగ్గేరి మోట్లోకి పాయ్యేతలకాల సవాన్ని సూసేకి మావొళ్ళందురు వొచ్చేర. ఇంటికాటికి తీసుకుపోకుండ సక్కగ సవాన్నిసిదిగాయప్పాళ్ళ ఇంటి ముందురెల్లి వనుకుల్లోకి కండాని పాయ్యెర.బుంచేకి.

యంతసేపు అయ్యేదరే బడిడిసి. ప్యద్ధమనిషి లక్క నూనుకుంటుండావని మాయమ్మ సెయ్యి బట్టుకొని ఇంటి తుక్క ఇగ్గుకు పాయ.

ఒమ్మ్యా... జోరేసావు యేంటికి వురేసుకునెడమ్మ్యా... అంటాని మాయమ్మని అడిగిడిస్తి.

జోరేసావు కొడుకు మంచోడు కాదంట. తండ్రికి బువ్వ పెట్టడంట. కొడుతాడంట. కొడుకు అట్లా తయారయ్యిడిసేన్నని జోరేసావు సింతజేసి సింతజేసి తిక్కరేగేద్దుంట. అట్లా తప్పడే అతినికొడుకు రొడ్డాలింట్లో దొంగతనము సెన్కుంట పట్టుబడిడిసేన్నుంట. రొడ్డోళ్ళు జోరేసావు కొడుకిని పోలీసోళ్ళకి పట్టిచ్చేర్నుంట. మొదుటికే తిక్కవట్టిన జోరేసావుకి ఇది తెలిసేతలకాల కంవుముపట్టి పాయ్యి సింతమాకుల్లో వురేసుకునేన్నుంట. రొడ్డోళ్ళు గాసాగాడు అందిరికి సెప్పతాండాడు ల్యా, అంటాని మాయమ్మ సెప్పకంట సెప్పకంటే మద్దిలో ఆపిడిసి...

సిమింత లేవు నీకేంటిరే నా బట్టా ఇట్లా గుద్దులో గిరిగిత్తులన్నీ - అంటాని

మా యమ్మ నా జెడి బట్టుకొని ఈపుమింద సప్పిరిచ్చి నాలుగు సతికే తలకాల వయ్యోయ్యోయ్యో... అనకంట ఇంట్లో పాయ్యి తిరిగి సూసేన.



సుంద్రాజుగా నట్లా మంచోడు అవుతులు గేర్లోన ఇవుతులు గేర్లోన యెవురు లేర్రా, అనిపిచ్చుకునేన.

నన్ని మంచోడనేది ముసులొల్లే.

ముసులొల్లులోన ఆడొళ్ళు నన్ని సానా మెచ్చుకుంటారు.

అవుతులు గేర్లోన బంగారప్పమామ పెండ్లామికి, కెంచమ్మవ్వికి, రోగప్ప పెండ్లామికి, ఇసువురక్కొళ్ళు వళమ్మికి, సుగుణక్కొళ్ళు వాళమ్మికి, నరసప్ప మామ పెండ్లామికి మంచి మంచి ఆడపిల్లొల్లు వళమ్మొళ్ళు అందిరికి నేను బలేమాటినేది. అవుతులు గేర్లో వొళ్ళంత వొరిసైతారు కాబట్టి కన్నిగ కనబడిన ఆడపిల్లోల్లు వాళమ్మొళ్ళు అందిరికి యాయాల కాడ పనిసెప్పినా సేసిపెట్టేవోణ్ణి.

నిమింతున్నా నేను సానా వగులుబడతానని అందురికి తెలుసు. ఇట్లా వగులు వడతానని తెలిసే వులిగెమ్మవ్వ నాకి పనిసెపుతాది. నాను ఆ యవ్వకి పనినెల్లేదు. వొవరా... నుంద్రాజుగా! నాకి తెల్లనుకునేన్నా. యర్రుమూతులుదాని వళమ్మకి ఇప్పుడే గదతినీ నసిపాడి తెచ్చిస్తివి. నేను పని సెప్పేతలకాల మొగుతనుము అడ్డుమొచ్చేద్దా. మీ యమ్మకి సెప్తాను వుండు బాడోడా అనిడిస.

ఒసెనీంగాడో... ఈ ముసిల్ది యక్కడు దప్పింది. సెప్పినా సెప్పేదే. అహా అనే తలకాల వూర్లో యువ్వారాలన్నీ యట్లు తెలుసుకునుంటాదో యేమో. అందురు వుచ్చు బయట పెట్టిడిస్తాది. అస్లే మాయమ్మ కొరిసే మారెక్క అట్లాది. కరుసుకుంటే రేణిగళ్ళ కరుసుకున్నట్లే. నేను ఇసువురక్కొళ్ళు వళమ్మకి నసిపాడి తెచ్చిచ్చేనని తెలిస్తే... అవుర్రా మొగోడా అపుడే మీసాలు నోట్లోకి పడేవ్నాతినీ - అంటాని గాటి పాట్టుకి యేసుకుని తొంతాది. యేంటి కొచ్చిన రొంకు. వులిగెమ్మవ్వకి మాటినేదే మంచిదని వొప్పేసుకునేన.

త్యావ్వేత్యా... ఏమేమి కండ్రావొల్లో సెప్పమ్మా. ఆకులు వక్కులు, కట్టిపాడి, పగాకు, నసిపాడి, ఇంగేమి... సెప్పింగే! స్యారుట్టిండ గింజులు యక్కువ యేసుకొచ్చేవ్నా లేదా. నాకి వొగ పొప్పరు మింటన్నా వొచ్చే తట్ల నూడింగే - అని సేర్లో గింజులు తీసుకుని బజారు మకుము పట్టిడిసెన.

బడేసావొళ్ళు ఇల్లు దాటి కొమ్ము కర్రెన్నొళ్ళు ఇంటి మోట్లోకి పొయ్యి అక్కడ ఇక్కడ సూసి మాదేవప్పొళ్ళు దిబ్బమింది గాట్లోనత్త ఇంత తీసుకుని సేర్లోకేసుకుని జొండ్లుల్లోకి కలువుకుని నప్పిడి కాకుండ పొయ్యి మదరాను ఆయమ్మొళ్ళు అంగిడిముందు నిలబడిసెన.

అంగిట్టిండ జనముండారు. వొగురో ఇద్దురో ఆడొళ్ళు వుండారు. మిగతా మందంతా మొగొల్లే.

మదరాను ఆయమ్మ అంగట్లో కునునేద్దుంటే వూర్లో మొగొళ్ళ కన్నంతా ఆయమ్మ అంగిడి మిందేవుంటాది. ఆయమ్మ మొగుడేమో సరుకులుకంటాని గుంతకంటి నంతకి తిరిగేకే సరిపోతాడు. వూర్లో యన్ని అంగిడిండ్లు వున్నా మదరాను ఆయమ్మ అంగిడికి వున్నంత గిరాకీ ఇంగ యా అంగిడికి వుండుదు.

ఒమ్మో.... ఓ బ్యాగేరి నెట్టికల్లు వ్యండ్లామో... రొవుంత పక్కాకి జరగమ్మో. వాడు మాదిగ రంగన్న కొడుకు గింజులు తీసుకొచ్చేడ. వాని గింజులు జెల్లిడి పట్నీయమ్మో. నీవేమి దుడ్లేకదా - అంటాని అవుతులు పక్క నిలబడిన బాయిలసమన్న అనిడిస.

గుంపులు గుంపుల్లు నిలబడిన మనుసులంతా పక్కాకి జరిగి నాకి దావిచ్చిరి. నేను పాయ్యి మదరాసు ఆయమ్మకి సేరిచ్చి కొలుసుకోమని, ఆకులు, వక్కులు, ఫగాకు, కట్లపొడి, నసిపొడి వొగు పొప్పరుమింట ఇమ్మనిడిస్తి.

అవుర్రా మొగోడా... సానా వగులు మింద అడుగుతావు కదాత్తీ. సెర్లో గింజులు పావుమింద నటాకవ్వా లేవు. అన్నొట్టు యట్లోస్తావని - కుమ్మురొళ్ళుకుంటి అంజినమ్మ అనిడిసెద.

మదరాసు ఆయమ్మ యేమి సప్పిడి సెయికుండ సేర్లోకి సెయ్యి పెట్టి గింజులు పైకెత్తి సూసి లటుక్కున జెల్లిట్లోకి పోసిడిసి సాటతీసి కిందపెట్టి జెల్లిడి పడతాండాది.

కాదరే యక్కడ దప్పిన్నా బట్టా... పావు గింజుల్లోకి అంతపత్త యేసుకోవొస్తే యట్లారే. అంటానాని కటికే మస్తావమ్మ తిట్టిడిన.

మదరాసు ఆయమ్మ రెండు సేతులుతో జెల్లిడిని పట్టి తిప్పతుండే యదమింద కొంగు యాలడబడిడిసెద.

సొందువాని గుద్దిలెయ్యర్రా మొండేలినాగా - అనట్లు మదరాసు ఆయమ్మ సొండ్లు తుక్క నూనుకుంటా, "నాకేమి తెలునమ్మో... మా వులిగెమ్మవ్వ గాజిలో గింజులు తీసిస్తే నూసుకో కుండ తీసుకొచ్చేన. అంటావి కటికే ఆయమ్మ తుక్క కన్నెత్తి సూడుకోకుండానే జబాబు సెప్పిడిస్తి.

ఒనన్.... వక్కాకి జరగలే... పెద్దమొగోన్లక్కయట్ల అడ్డము నిలబడేద్న నూడండివాడు. అంటాని అవులు అనుమంతుకొడుకు, అడ్డము నిలబడి మదరాసు ఆయమ్మ రెండు సేతులుతో జెల్లిడి వూపే ఊపుకి ఊగే సొండ్లు సూసే బాగ్యము ల్యాకుండ సేసిడిసేనని నా మింద ఇరుసుకొని పడిడిసెద.

వొప్పో.... మీ కతులు మాకు తెలువు అనుకునేర్నా. వూర్లో అంగుళ్ళన్ని ఇడిసి పెట్టి మాదిగ్గేరి కాడుండే మదరాసు ఆయమ్మొళ్ళు అంగిటితాకి మొగొళ్ళు ఏంటి కొస్తారో అందిరికి తెలుసులాప్పో! ఆ మాదిగొళ్ళ పాట్టేగాని లక్క నువ్వు ఇన్ని సొరుగ్గింజులు తెచ్చుకుని ఆయమ్మతో జెల్లిడి పట్టిచ్చుకుని గంటసేపు సూస్కోకు పోతివా. దుర్లిస్తే ఏమి కనబడతాది. సొరుగ్గింజులు తెచ్చి ఆయమ్మతో జెల్లిడి పట్టిస్తే అప్పుడు మీ క్కావల్సింది కనబడతాది. మీ జొల్లంతా కారుసుకోండి.

థూ..... యక్కడ దప్పిన నాబట్లు.... ఆడదాని వాసున కనబడే తలకాల ముడ్డికింత నిక్కారు కట్టుకునేకి సాతగాని యేలంతలేని మొగునాబట్లు కూడ నిగురు బెట్టుకుని నిలబడుతారు. ఇట్లా పాపాలు పండిపోయ్యే ప్రపంచము నాసినుము అయిపోతాండాది. ఆ పడుముటు దిక్కేమో బూకంప్మంట. అక్కడ యక్కడో గుంటూరు తుక్క తుపాన్లు కురిసి వూర్లుకు ఊర్లు వూడుసుకొని పాయ్యేవునంట. ఈ నీళ్ళు లేని కొంపలోనేమొ వాండ్లుల్యాక తాగేకి నీళ్ళుల్యాక, పంట్లు పండక డొక్కులు కొరువొచ్చి వున్నీన జనమంత సచ్చిపోతుండారు. అయినా ఈ గొబ్బునా బట్లుకి బుద్దిరాదు. యెవుడు సేనుకునింది వాడు తప్పిచ్చుకోలేడంట్లే. దేవుడేమి గుడ్డోడుకాదు గదా. అంటాని రామయ్యతాత మటుములో గురూపుదేసుము తీసుకునిన మంగులోళ్ళు నెట్టికల్లు పెండ్లాము నోరు ఇప్పే తలకాల యక్కడోళ్ళు అక్కడ మదరాసు ఆయమ్మొళ్ళు అంగిటికాడ్నించి మొగోళ్ళంతా పరారయ్యిడిసిరి.

అవ్వడు వరుకు యేమి పట్టిచ్చుకోకుండ యాపారము ఇచ్చకంట వున్న మదరాసు ఆయమ్మ తలకాయెత్తి సూసిడిస. మంచి యాపారము సెడుగొట్టిడిస్తివి గదమ్మా మంగళాయమ్మా అనుకున్నట్లు మొనుసు నొచ్చుకొని నా గింజులు కొలుతేసుకోని నాకిచ్చేవి నాకిచ్చిడిస.

ఈ ముసిలావిట్లు తోన ఇదేకత. వొయిసులోన పతి ఆడిది బాగ్నే వొగులు వడింటాది. ముసిలివి అయ్యేతలకాల మాయట్లా పతివతి లేదన్నట్లా బడాయి మాట్లు మాట్లాడతావి. అంటానిగోడసొట్ల గుమిగూడిన మొగొళ్ళు గుసుగుసు లాడుకొంటుంటే నాకేమి నా పని అయ్యిపాయ్యిడిసేద కదాని ఇంటిదావ పట్టిడిస్తి. గేర్లోకి వొచ్చేతలకాల యండికి కాళ్ళు మండి పోతుండాయి.

గొల్కొంటోళ్ళు మాదిగ్గేర్లో అదరాబదరా పారిసిన నాబ్బండ్లు మంచి మద్దేనుము పూట బగ్గుబగ్గుమని మండిపోతుండాయి. కాళ్ళు పెడితే సురుక్కు మంటాయి. మాదిగ్గేరినిండా సెప్పులు కుట్టేవొల్లే. వొగిని కాళ్ళేనన్నా సెప్పులు వుండువు. యండ్లుకి బయిపడన్నా సెప్పులు యేసుకుందామని ఎవుడన్నా సెప్పులు యేసుకుంటే, "ఈ మాదిగనా కొడుకులికి కండ్లు నెత్తికెక్కేవ సెప్పులు యేసుకొని తిరుగుతార్రా నా కొడుకులు" - అంటాని సిన్నా పెద్దా సూడుకోకుండ వూర్లో వొళ్ళంతా యేకమయ్యి తొంతారని బయిపడి మాదిగొళ్ళు యెవురు దేరుము సేసి సెప్పులు యేసుకొని తిరుగురు.

వొవరెయ్.... మిండ్లుకు బుట్టిన్నాబట్టా; యండపొద్దుకాడ బయట తిరగద్దురే అంటే సెవులోకి యేసుకోవు గదరే. రేతిరికి వుచ్చులు పోసేకిరావు, మంట పడతాది, కొడుపు నొస్తాది అంటాని యేడిసి నప్పుడు నెప్పతా ల్యావాయ్ నీకత. సెప్ప సెప్పతో కొడతాను.

వొవరేయ్ గొబ్బునా బట్టా... నేనీడ నెత్తికి నోరుకి కొట్టుకుని అరుస్తుంటే ఆడ నూడండవమ్మా... ఆనాబట్టా మండి పాయ్యేనాబ్బుండ్లు మింద యంత మెల్లిగ నడుసుకుంట వొస్తుండాడు. థూ... నీ నోట్లాకినా సాడు... యంత తిట్నా నన్ని కాదంటావు - అంటాని మాయమ్మ మా పెద్దింటి ముందుర యాప్మాను నీడికి బారాకట్ట ఆడకంటా అరస్తాండాది.

మా కొత్తింటి యాప్మాను కట్టమింద గుండును బార్లించి గుండుకింద బండమింద బొగ్గుతో పులికట్ట గీసుకొని మా నాయిన మల్లన్న మామ ఆడతాండారు. వుంగో తుక్క వులిగన్న కందారుగాడు ఆడతాండారు. ఇంగో తుక్కేమొ నాగరాజుగాడు బొజ్జిలుగాడు ఆడతాండారు. మూడు జట్లు పులికట్ట సుట్టూరు గేర్లోవుండే మాదిగోళ్ళంతా గుమిగూడి వొగొగురు వొగొగు తుక్క పందిమేసుకుని సెప్తుండారు. పులికట్ట ఆట మంచి రసుకత్తమింద వుండాది.

యాప్మాను కట్టకింద మా పెద్దింటి గోడమార్న మెటికిలు సొట్ట మాయమ్మ వులిగమ్మవ్వ బెలిగెంటి పెద్దమ్మ గుంతకంటి మస్తానమ్మ పెద్దమ్మ పెద్ద బారాకట్ట ఆడతాండారు. బోడెక్క మారాణెక్క సినబరాకట్ట ఆడతాండారు. మెలిగేలి ఆయమ్మ కుండ్రంగన్న పెండ్లాము మార్లమడి కాయమ్మ కాయిలుజరుపుకంట అక్కుడుతుక్కవొగురు ఇడదుక్కవొగురు నుద్దులు సెప్పకంట వుండారు.

అంగిడికి పాయ్యి తెచ్చిన ఆకొక్కు పాడి వులిగెమ్మవ్వికి ఇచ్చి, నన్ని బారాకట్ట ఆట్లోకి పిలుసుకోమని అడిగిడిస్తి.

సిమింతున్నా ఈనాబట్ట సిట్లు పడతాడు సూడండమ్మా. పెద్దోళ్ళు సారిగ్గా ఆడ్లాడు తాను పాట్లు పాడుతాను అనకంట వొస్తుండాడు - అంటాని బెలిగి బెలిగి మాయమ్మకి సెపుతుండాది వులిగెమ్మవ్వ.

వొవరా... నాకి కోప్మాచ్చేద్దుంటే మంచినా లంజిని కాదు. మడసనంగా పక్కాకి పొమ్మని మాయమ్మ ఆడ్రేసిడిసేద.

అదిగాదమ్మా... నా తోనేమొ మంచోడు మంచోడని అన్నిపన్లు సెప్పి సేపిచ్చుకుంటారు. మరి నన్నేంటికి ఆట్లోకి పిలునుకోరో సెప్పండమ్మా అంటానాని లా పాయింటు తీసిడిసేన.

నీ నోట్లాకు నా సాడు... నీకి యంత సెప్పినా అర్థముకాదు. ఆట మద్దిలో వుండాది. రోంచేవు ఆగరే. అంచకారికి పిలుసుకుంటాములే అంటాని మల్లన్న మామ వాళ్ళమ్మ అనిడిస.

నాకి సటుము లేసేద. నాకి సటుము లేస్తే ఆగేదేలేదు. యట్లాగన్నా ఇప్పుడే బారాకట్ట ఆడల్లని, రాణెక్కోళ్ళుని ఆట్లోకి పిలుసుకో మని బంగుపోతిని.

రాణెక్కేమొ కాలు యెత్తుకోని వొచ్చిడిసెదనన్ని తోన్నేకి. అదిగాదపే రాణెక్కా..... మన్ననే నీకి మూడు పీతకచ్చులు, రెండు వొట్టి కచ్చులు మోపేన కదమ్మా. అవితీరుసుకుంటే నీకే మంచిది కదమ్మా. యట్లన్నా ఆట్లోకి పిలుసుకోపే - అంటాని అడిగితి.

అనాప్లే రాణక్కా... ఆనాబట్ట నీకి అయిదు కచ్చులు మోపేడ్నా. వాన్నోట్లాకి... సూసేకి గింతుండాడు. పెద్దోళ్ళుకే కచ్చులు మోపుతాడా - అంటాని కర్రన్న పెండ్లాము దీర్గము తీసి డిస.

యా లేదిడివ్వే, వాడు మొండినా బట్ట. కొన్నుమూసి కొన్ను తెరిసిడిసే తలకాల ఇండ్లు మారిసిడిస్తాడు. మనికి యక్కువ బడితే తక్కువంటాడు. వానికి తక్కువ బడితే యక్కవు అంటాడు. అట్టావన్నీ కచ్చులు యట్లయితావి సెప్పింగే. అని రాణక్క నా బండారుము అంతా బయట పెట్టిడిస.

సూడండమ్మా మడసనంగా సెప్పతుండాను నన్ని బారాకట్లోకి పిలుసుకుంటేనే యెవుర్నన్నా ఆడేకి వూరుకుంటాను. లేదంటే ఈడ యెవ్వొవ్వుర్ని ఈ పొద్దు ఆడ్నీనంటాని మొండి కేసుకుని డిస్సి.

యేంటికి ఆడ్నీ వతినీ - అంటాని యెదురుకత అడిగిడిస నడిమింటి బోడెక్క.

యే మమ్మా బోడెక్కా..... మా యింటి ముందుర బారాకట్ట ఆడకంట నన్నే ఆట్లోకి పిలుసుకోరా. యాప్మాను మాది. ఈ జాగా మాది. ఈ నీడ మాది. నాబ్బండ్లు కాలుకోకుండ నీ గుద్దు కింద యేసుకునిండే తలమెత్తు మాది. ఇన్నిట్టు మావి పెట్టుకుని నన్నేంటికి ఆట్లోకి పిలుసుకోరు సెప్పండమ్మా అంటనాని వాళ్ళుకి సిక్కుకోకుండ మాట్లాడిస్తి.

ఒప్పో! నీ వేమన్నా ఆ యాప్మానికి వుచ్చులు బోసి పెంచేవునా. యప్పుడో మీ తాత సదివే నాగప్ప ఇల్లుకట్టే తప్పుడు యేసిన యాప్మానంట. దానికివ్వడు నూరేండ్లే దాటుంటావి. ఆ మాను పుట్టినప్పుడు నీవు యాడుంటివో. ఈ పొద్దు మా యాప్మాను అంటాండావే ఇట్లా గుద్దులో గిరుగిత్తులన్ని నీకు తెలుసా అంటాని కుండ్రంగన్న పెండ్లాము నా మూతిమీద పొడిసి పొడిసి అడిగిడిస.

ఒంగే.... వొంగేయ్! నా కట్లా సుద్దులన్ని తెలువుల్యాగాని మీకి పున్నిముంటాది నన్ని ఆట్లోకి పిలునుకోండి. అని బతిమిలాడుకొంటుంటే.....

ఏమి క్కేయ్.... యెయ్యిరాదా! ఆ వగులు నాబట్టతో నేమిగాని, నీవు సంపుటాట యేసి కాయిబెట్టు. కట్లో కాయిని బెయిటికి తీసి నీ కాయిని సంపుతా సూడిమరి. నాకి యన్ని బడినా ఇప్పుడు నీకాయిలు సచ్చి పోతాయి. అంటాని మా రాణెక్క బోడెక్క మీద గెలిసేకి వురుకు లాడతాండాది.

ఒపేయ్ రాణెక్కా! నన్ని ఆట్లోకి పిలుసుకో వేమపే... నీ ఇస్టము సూడమ్మా నాకి తిక్క రేగిందంటే మంచినా కొడుకుని కాదు, యేమన్నాసేసి ఆట సెడు గోడుతానని సబుదుము సేసిడిస్తిని.

పోరేయ్ యక్కడ దప్పిన్నా బట్టా. ఏమి సేసుకుంటావో సేసుకోపో - అంటాని రాణెక్క ల్యక్కల్యాకుండ మాట్లాడిడిస.

కిమ్మలంగ ఇంట్లాకి పాయ్యి గుండాలు నిండ నీళ్ళు ముంచుకుని మడసనంగా సిద్దక్కవ్వాళ్ళు కట్టమిందనుంచి మా పెద్దింటి గూట్లోకాళ్ళుపెట్టి పై గూటుము పట్టుకొని మిద్దెక్కిడిసి, కుంబీకింద దాబెట్టుకుని సరిగ్గ బారాకట్ట ఆడేవొళ్ళు మిందికి నీళ్ళు సొల్లిడిస్తిని.

వొవరేయ్..... లంజనాబట్టా! ధూ నీనోట్లాకునా సాడు మంచి ఆట్ని పెడిపిడిస్తిలి కదరే పాడునాబట్టా - అంటాని మా యమ్మ వులిగెమ్మవ్వ అవలాస్తాంటే, వాళ్ళు యెదురొద్దులు బెలిగెంటి పెద్దమ్మ గుంతకంటి పెద్దమ్మ కెక్కెక్కెకంటాని నొగుతాండారు.

సాందునూసి గుద్దిలెయ్యర్రా మొండేలినాగా - అ మదరాసు అయమ్మసొండ్లుతుక్కసూసుకుంటా, "నా తెలుసమ్మో... మా వులిగెమ్మవ్వ గాజిలో గింజాలు తీ సూసుకోకుండతీసుకొచ్చేవ. అంటానికటికేఅయమ్మ కన్నెత్తి సూడుకోకుండానే జబాబు సెప్పిడిస్తి.

మా రాణెక్క కేమొ కుతికిలితాకి కొచ్చేద కోప్మ. నిలబడతినీ నీ సొట్టగాళ్ళు ఇరుగ్గొడు తాననని పైకిలేసిడిసేద. సొట్టగాళ్ళు అంటావా అంటాని సెంబునిండ నీళ్ళు తీసుకుని మిద్ది మింద నుంచి మడి పోసిడిస్తిని.

ఓ నాయినా.... వాడు నూడి నీళ్ళు యట్ల పోస్తుండాడో అంటాని రాణెక్క మా నాయనికి సెప్పితే, మా నాయిన వొలేయ్ గుండేలక్క మిండాగాడా ఆడపిల్లోళ్ళు మిందికి ఆట్ల నీళ్ళు పొయ్యిరాదురా అంటాని బుద్ధి మాట సెప్పిడిస.

నూడి నాయనా మడినన్ని బారాకట్లోకి పిలుకోమంటే పిలుసుకోరని రోంత తగ్గి మాట్లాడితి.

నీవేమన్నా ఆడదానవ్యారా! బారాకట్ట అడేకి - అంటాని రాణెక్క అనిడిన. యేంటికమ్మా బారాకట్ట ఆడొళ్ళె ఆడాలని గోర్మెంటు రూలుండాదా. సెప్పమరి అంటాని ఎదురడిగిడిస్తిని రాణెక్కని.

నీ కిట్లు గాదతినీ మిద్దిమిందికొచ్చి తొంతానుండని మిద్దెక్కికి వొస్తుండాది రాణెక్క.

మా మిద్దికి మెటుకులు లేవు కదా. ఆడొళ్ళు మిద్దెక్కళ్ళంటే సానా కస్టము. అందుకని ఆడొళ్ళు యెవురు మా మిద్దిని యెక్కులేరు. నిన్నపిల్ల కదా మా రాణెక్క. లంగాని గోసిపోసుకుని యెక్కినా యెక్కేదే.

వోయమ్మా లే. రాణెక్క మిద్ది యెక్కిన్నాటికదా. సూసుకుందాము. ఆయమ్మ మిద్దెక్కె తలకాల అవతులుపక్కి తలారి నాగన్నోళ్ళు కుంబీమిందునుంచి యెనికిపక్కిదిగి పారిపోవచ్చని నాకిదేరు ముండాది. అందుకని మా ఇంటి సిమెంటు కుంబీమింద నిలబడి జగ్గినక్క జగ్గినక్క.

జనకనకన, జగ్గినక్క జగ్గినక్క అంటాని కునుస్తుండాను.

రాణెక్క మిద్ది యెక్కల్యాక తండ్లాడు తాండాది.

నేనేమెు ఆడొళ్ళుని బారాకట్ట ఆడుకుండ సేసేనని సొంతోసుముతో డ్యాంచు సేస్తుండాను.

పులికట్ట ఆడే మొగొళ్ళంతా నా డ్యాంచు సూసి వొగిటే నగతాండారు.

ఓ సొట్టగాళ్ళు అతినీ నీ వగులున్నిగాని కిందికి సూసుకో అతినీ. కుంభీమిందు నుంచి కాలుజారి పడేవు నంటే యముకు కూడసిదురు సిక్కుదు అంటాని మార్లమడికాయమ్మ యెచ్చిరిస్తాండాది.

నా సోగులు సూల్యాక మా యమ్మకి యానురుకొచ్చి పాండ్లు వటవటుమని కొరుకుతాండాది. ముక్కు దిబ్బులు యెగురు పడతాండాయి. కొండ్లులోన రొగుతుము దిగేద. మిద్దిమింది కొచ్చి కొట్లేదు. నేనేమెు సేతికి సిక్కేతట్ల లేను. యేమిసెయ్యల్లో అర్తము గాక రాజీకొచ్చిడిసెద.

వావరేయ్... మడసనంగా వొచ్చి ఆటాడే తట్లుంటే ఆడు. లేదంటే నీ ఇస్టము. సేతికి సిక్కేవు నంటే మాత్రుము నీ పెయ్యి సున్నుము అయితాది సూడి అని సొగుము తొగ్గి సొగుము ఆడ్రిచ్చినట్ల మాట్లాడిడిసేద మాయమ్మ.

మీయమ్మ తోడు సెప్పిమ్యా! నన్ని బారాకట్లోకి పిలుసుకుంటావా - అంటాని దావుకొచ్చిడిస్తి.

నీ నోట్లాకినా యాడో... రావరే... మాయమ్మ తోడు ఆట్లోకి పిలుసుకుంటాను రమ్మని కుడిసెయ్యి తీసుకుని నెత్తి మింద బెట్టుకునెద.

మాయమ్మని యక్కవ కస్టము బెట్టేది మంచిది కాదు. మా యమ్మకి క్వాప్మాచ్చేద్దుంటే దేవున్ని గూడ ల్యక్కు సెయ్యిదు. మా యమ్మ సెప్పినట్ల ఇంటేనే యెవుడన్న బూడిదేసేది. లేదంటే బసుమయ్యి పావ్వల్సిందే. నాకి తెలుసు కదా మా యమ్మ సంగితి.

మాయమ్మ రాజీకి వొచ్చినప్పుడు మనుము గూడ తొగ్గి రాజీ పడల్లని మడసనంగా మిద్ది మింద నుంచి దిగొచ్చి బారాకట్ట ఆడేకి కుసినిడిస్తి.

మాయమ్మ వులిగెమ్మవ్వ వొగ జత. నాను బెలిగెంటి పెద్దమ్మక్వాల్లి మెలిగేలి ఈరమ్మ వొగజత. అంటే మాయమ్మ జత మాజత పగదార్లు అనమాట. అంటే శత్రువులు అనమాట.

ఆట మొదలాయ. సేతిలో సింత పిచ్చిక పట్టుకోని అయిదేసి, కాయిల్ని మట్టసనంగ జారిడిసి, సేతులో కాయిని వాటుము సూసి యల్లలుకులు ఇడిసి ఆరుసేసిడిస్తీ. కాయిలు యెక్కిచ్చిడిస్తి. దొంగాట ఆడతాండానని అందిరికి తెలిసినా నన్ని పట్టుకునేకి వాళ్ళికి సాన్సుల్యా.

మాయమ్మ నన్ని వొక్కంటితో కనిపెట్టుకొనే ఆడతాండాది. మాయమ్మ కూడ కస్టపడి కాయిలన్నీ యెక్కిచ్చుకునేద. వాళ్ళ కాయిలు మా కాయిలు వొగురెనుక వొగురువి యనకాముందులా నడుస్తుండావి. ఇద్దిరికీ సంపుడు దొరుకులేదు. సంపుడు దొరుకులేవు కనుకే యెవురు కాయిలు లోపులికి పాయ్యేకి లేదు. అందురుకాయిలు ఇంటికట్ట ఇడిసి బయట బయట్నే తిరుగుతుండాయి. ఆడేవొళ్ళుకి నూసేవొళ్ళుకి ఆత్రుము యక్కవయ్యి పాయ్యిడిసేద. మా రాణెక్కొళ్ళు వాళ్ళాట యెత్తిపెట్టి మా ఆట సూస్తుండారు. మా ఆట నూన్తుంటే కురుచ్చేత్రుము యుద్దములక్క వుండాది.

నేను స్యాన్సుకోసుము సూస్తుండాను. చక్రుము తిప్పాలని. అందురు కండ్లు నా మిందే వుండాయి. నాను యట్లన్నా మోసుము సేసి మా యమ్మ కాయిలు సంపుతానని తెలుసు. యట్లాగన్నా నా మొండాట్ని పట్టుకోవల్లని అందురు నా సేతులు తుక్కే సూస్తుండారు.

సింతు పిచ్చుకులు బాగ వూపీ వూపీ యేసిడిస్తి. అవి నాలుగే యల్లలుకులు పడేవ. పిచ్చుకులు యేసిన సెయ్యి పెయ్యికి తియ్యి బొయ్యి యెవురికి కనబడకుండ బటుకునేలుతో నా కాయిని వొగ ఇల్లు ముందుకనిడిసెన. సరిగ్గ నాలుగో ఇంటిలో మాయమ్మ కాయి వుండాది.

ఇంగే ముండాది. సంపుట ఇయ్యాల. సంపుటాట మింద పిచ్చుకులు యేసి మిగిలిన కాయిల్ని మాయమ్మ కాయిలుకు సిక్కుకోకుండ లోపిలికి పాయ్యిడిసేవ. నేను నా కాయిని జరిపిండేది యెవురు సూసుకోల్యాక పాయ్యేరు గాని, నేనేమె సేసేనని మాత్రుము అందిరికి తెలుసు. మా యమ్మకి యక్కడ లేని క్వాప్ము వొచ్చేద. అయినా యేమి సేసేకి ల్యాక నా తుక్క గుడ్లు వురిమురిమి సూస్తుండాది.

వీడేమె సేసేడ్నప్పా! ల్యాకపోతే వీడు ఈ పొద్దు సంపేకే సొందు లేనేలేదు కదాంటాని వులిగెమ్మవ్వ అనుమానుము పడిడిస.

వొవ్వే.... వీడు సూసేకి సిమింతున్నా సిట్లుబార్లు పడుతాడు. యెవురన్నా మన గేర్లోవొళ్ళు పనిసెప్పితే ఇన్నే ఇండు. అదే ఇసువురక్కొళ్ళు వళమ్మ పని సెప్పేతలకాల ఎగురుకుంట పోతాడు. అవుతులు గేరొళ్ళుకి మాటిన్నట్ల మనగేరొళ్ళుకి మాటిండు. అంగిడికట్లా దాన్కి పాయ్యినా మదరాసు ఆయమ్మొళ్ళు ఇంటికే పోతాడు. ఇంగెవురన్నా అంగిడికి పొమ్మన్నా "పోడే పోడు" - అంటాని రాణెక్క యెగిరిపడిడిస.

ఇతినికి యేరిగితే గుద్దు కడుక్కునేకి రాదు. ఇతిని ఇసువురక్కొళ్ళు ఇంటి సుట్టు సిత్తకార్తిలో కుక్కలక్క తిరుగుతుంటాడమ్మా. ఈయప్ప ఇప్పుడే ఇట్ల వగులు పడతాండాడే ఇంగ పాయిమొచ్చే తలకాల ఈ వూర్లో ఇంగ పాయిమొచ్చే తలకాల ఈ వూర్లో ఆడొళ్ళందురు సాలుకొస్తారేమె అంటాని వులిగెమ్మవ్వ అంటాండాది.

ఈనా బట్ట పెద్ద మొగొళ్ళు సరిగ్గా మదురాసు ఆయమ్మొళ్ళు అంగిడికి పాయ్యి కొట్టుకోకుండ కనురెవ్వ నూన్కుంటుంటాడమ్మా. వులిగెమ్మవ్వా! ఇపుడు నువ్వు ఆకొక్కుకి పంపించింటివి కదా. వీడు మాదేవప్పాళ్ళు దిబ్బులో సత్త తీసుకొని జొండ్లులోకి కలుపుకోని పాయ్యేడ. యెవురు సూల్లేదులే అనుకోనుండాడు ఈనా బట్ట. నాను కొమ్ముకర్రన్నొళ్ళు జలాట్లో కాలు మడుసుకంట సూస్తినని కుండ్రంగన్న పెండ్లాము నాదంతా కడిగిపారేసిడిస.

పాప్ము వాళ్ళేదో సెడి సొంతూరిడిసి బతికేకి వూరుగాని వూరుకి వొచ్చేమని యెవుర్ని యేమన ల్యాక మడసనంగ యాపారుము సేస్కుంటుంటే ఈ మొగునా బట్లు ఆ మదరాసు

ఆయమ్మ సొండ్లు ఇంతింతలావు వుండావని, అంతలావు సొండ్లు ఈ వూర్లో యెవురికి లేవని జల్లిడి పట్టే తప్పుడు బలే వూపుతాదని యక్కడప్పిన్నా బట్లంతా పొయ్యి పొయ్యి ఆయమ్మ అంగిడి ముందే వుంటారు.

వాళ్ళు దేసుము తుక్కేమొ యదమింద కొంగు వుండాదా లేదా అంటానాని ద్యాసానేవుండునే వుండుదంట. మొగోనిలక్క ఆడోళ్ళు కొంగును దీసి నడుముకి సుట్టుకొని పని సేస్తారంట. మనసా బట్లు యాపొద్దన్నా నాలుగు వూర్లు తిరిగి నాలుగు ఇసయాలు తెలుసుకునింటే కదా. యంతసేవు ఈనాబట్లులక్క ఆడోళ్ళు గుద్దనుట్టు తిరుక్కుంటుండే నాబట్లుకి లోకుములో యేమి జరుతాదో యేమిలేదో యేమి తెలుస్తాయి - అంటాని నడిమింటి పెద్దమ్మ సెప్తుండాది.

ఏమనా... నిన్నే... ఇంటుండావా? నీ కొడుకు సేస్తుండే "కతులు" అంటాని మాయమ్మ మా నాయిన్ని కూతేసిడిస.

వానికేమి మొగోనికి. మొగోడు మొగోని పనిసేసేడ. ఈ ఆడమ్మ గార్లికి వానితో న్యాస్తమేమిటంట. పతి వొగాయమ్మ వానికే పని సెప్పేది. పతి వొగాయమ్మ వానితోనే సక్కందు మాడేది. వాడు మాత్రుము యేమి సేస్తాడు. ఆ మదరాను ఆయమ్మకి బుద్దుండొద్దా. మొగొళ్ళు సూస్తుండారని తెలిసి యదమింద కొంగు ల్యాకుండ వూపివూపి జెల్లిడి తిప్పకుపోతే మడసనంగా యద మింద కొంగేసుకొని సాట్లోపోసి సెరుగొచ్చు కదా. యాపారుము బాగ జరిగితే సాలని అంగిడికొచ్చిన అడ్డమయిన మొగోన్ని అరువు ల్యాకుండ సూస్తుంటే ఇంగేమి సేస్తారు. సొంగు కారుసుకోకుండ. అంటాని మా నాయిన నాతుక్క మాట్లాడిడిస.

నా కాయి వొగిటి బయిటుండాది. మాయమ్మ కాయిలన్నీ వరుసుబెట్టుకొని కాసుకొని బయిట్నే వుండాయి. సంపుటీ కోకుండ నా కాయిని లోపులికి తెచ్చుకుంటే మాయమ్మకి పీతకచ్చ యెక్కిచ్చినట్లే.

మా నాయినాళ్ళు వులికట్ట అయిపాయ్యినట్లుండాది. ఆట యెత్తి పెట్టి అందురు కలిసి ఇట్లా వుద్దురు నుద్దులు మాట్లాడకంట మా తుక్క తిరిగిడిసేత.

సూస్తిరాండమ్మా అతిని సాస్త్రాలు. వాళ్ళ నాయిన అట్లా యెనిక్కేసు కొస్తుండబట్టే ఈనాబట్ట సిమింత వొయిసులోనే సిత్రాలు సేస్తుండాడు - అంటాని మాయమ్మ నా కాయికెల్లే సూస్తుండాది. అదొక్కిటి యట్లగన్నా లోవులుకి యేసుకుంటే మా యమ్మని వోడిచ్చినట్లే. మా యమ్మకి యక్కడ దప్పిన క్వాప్ము కుతికిలిమిందకి వొచ్చేద. మొగుము యర్రబడిడిసేద.

వోప్లేయ్ నరసక్కా! నీ కొడుకు మొన్న యేమిసేసేన్నో తెలుసా. గింజులు తీసుకుని మదరాసు ఆయమ్మొళ్ళు అంగిడి కొచ్చేడ. ఆయమ్మ యేమిటికో ఇంట్లోకి పోతే ఈనాబట్ట మంచి గింజుల్లోకి, అంగిట్లో సెరిగి పడేసిన సొరుగుని తీసుకోని సెర్లోకేసుకొని సప్పిడి కాకుండ నిలబడిడిసేడ. మదరాసు ఆయమ్మ ఇంట్లో నుంచి వొచ్చి అంగిడి పెట్టి మింద కుసున్యాక గింజులు తీసి సాట్లో పోసిడిసేడ. యేం పాపాడా ఇంత సొరుగు సొరుగు వుండాయి గింజులు అంటాని ఆయమ్మ గింజులు జెల్లిడి పడతాంటే ఈ నాబట్ట ఆ మదరాసు ఆయమ్మ సొండ్లు తుక్కు సూస్తుండాడు కదా. యంత మిడుమాలువోడంటే నీ కొడుకు కన్నుకొట్టుకోకుండ, అమ్మమ్మో.... నేను సెప్పలేను తల్లోయ్... అంటాని మార్లమడికి పెద్దమ్మ అనే తలకాల ....

నేను నరిగ్గ బారా యేసిడిసేన. అవుతులు నుంచి వొగేసారి నాకాయి లోపులు కొచ్చి పడిడిస.

యే మరే దొంగనాబట్టా. సిమింతలేవు. నీకి అంత రిమ్మితెవులు బుట్టేదనా. సిన్నా పెద్దా ల్యాకుండా మదురాసు ఆయమ్మని నూసే మొగోడయ్యే వేమతినీ. యేమొ పోన్లే పిల్లోడనుకుంటే నీ వగులు దినదినానికి మించిపోతుండాది. సూస్తుంటే రంకులు తెచ్చి పెట్టే తట్లుండావే అంటాని, పక్కులో పెట్టుకున్న కంచు సెంబు తీసికుని సప్పరిచ్చి నా నెత్తిమింద గుద్దిడిసిడిసేద మాయమ్మ.

యమ్మోలేయ్... మా యమ్మ సంపిడిస నప్పోయ్... వోయమ్మో.... వోయప్పో అంటాని లబ్బాలబ్బా నోరు కొట్టుకుని పార్లాడి పార్లాడి యేడిసిడిస్తి.

వొవరేయ్... తొండ్లాడొద్దు వుండ్రేయ్ అంటాని ఆడోళ్ళంత పట్టుకుంటుంటే ఇదిరిచ్చి ఇదిరిచ్చి తంతుండాను.

కట్టమింద కుసినిన మా నాయిన ఇంగా ఆడుండిన మొగొళ్ళందురు వొచ్చి నన్ని కదిల్నీకుండ కాళ్ళు సేతులు పట్టుకుని అదిమి పట్టిడిసేర.

మాయమ్మ కంచుసెంబుతో కొట్టింటే బుర్రపగిలిడిసేద. రొగుతుము కారుతుండాది. నేనేమొ పెద్ద నోటికేసుకుని అరుస్తుండాను. అవుతులు గేరొళ్ళు ఇవుతులు గేరొళ్ళు కుప్పయ్యిడిసేర.

బుర్రు పగిలిన కాడ నసిపాడి వొత్తుమని వొగురు, పెంచుమింద మసి కొబ్బిరినూని సున్నుము కలిపి పెట్టమని వొగురు, వూరికే పాతబట్ట నీళ్ళులో అద్ది తడిబట్ట కట్టమని వొగురు అంతా కలిసి అగులు బుగులు సేస్తుండారు.

నీ వ్యట్లాదానివే నరసక్కా.... అంట్లేసిన కంచుసెంబుతో పిల్లోని నెత్తిమింద యట్ల కొట్టేవినే. యేమంత సేయి గూడుని పని సేసేడ వాడు అంటాని ఇసువురక్కొళ్ళు వాళమ్మ మా యమ్మని తిడతాండాది.

నా కొడుక్కి నీ బిడ్డమింద మొనసుండాదంట. కాపురానికి పంపిస్తావా మరి. యేమింగేయ్.... నిన్నే అడిగేది. యేమనా మాట్లాడువు - అంటాని మాయమ్మ ఇసువురక్కొళ్ళు వాళమ్మని నిలబెట్టిడిసేద.

నరేలే మొండి నరసక్కా.... నీ వగులు మాట్లకేమిగాని ఇంత నసిపాడి వొత్తి కట్టకట్టు. నీ కొడుకు అంత మొగోడు అయినప్పుడు నూసుకుందాములే అనింది ఇసువురక్కొళ్ళు వళమ్మ.

బుర్రు పగిలినికాడ నసిపాడి వొత్తే తలకాల, సుర్రుమని మంట తీసుకునే తలకాల గెట్టిగ అరిసిడిస్తి. లేదిప్పే లేదిడి. అయిపాయ అయిపాయ అంటాని గుంతకంటి పెద్దమ్మ వొదారుస్తుండాది.

ఇతిని సానా వొగులు పడుతుండాడు లేండమ్మా నరసక్క మంచేటేసిడిసేద. ఇంగోసారి మదరాసు ఆయమ్మ అంగిడింటికి పామ్మంటే "పోడేపోడు" నూడండి అంటాని కెంచమ్మవ్వ శాస్త్రుము సెప్పిడిస.

ఆ పొద్దుట్నుంచి "పోడే పోడు। ఎన్నే పోడు", అనేది నాకి అడ్డపేరయ్యేద.

ఇ పొద్దు బడి తప్పాయ్యేదని సానా సొంతోసుము పడుతుండాను. నిన్న సంకరప్ప అయివారు సెప్పిన సక్రొడ్డి ల్యక్కులు సెయ్యిలేదు. కర్నుము అయివారికి ఇదే సొందు. నన్ని తొన్నేకి. యట్లరా దేవుడా ! గండుము గడిసేదని అపలాసన సేసుకుంట వుంటే నడిమింటి పెద్దమ్మొచ్చి కార్యములోకి పిలిసేద.

మా యమ్మ యేమో వొవరే! బడికి పోదురా అనిసెప్పక. వొప్లే నరసక్కా..... నీ కింతుగూడ బుద్ది లేదు సూడుప్లే. నీ వేమన్నా అనుకో ఇంట్లో కార్యము పెట్టుకొని ఈ పొద్దన్న ఇంత పొద్దు గాలుగ వొచ్చి ఆ పనీ ఈ పనీ సూసుకోకు పోతే యట్లప్లే. వొక్కొడుకు కొడుక్కాదు వొగుబిడ్డ బిడ్డగాదు అనేర. నాకి సేసే వొళ్ళు యెవురుండారు నువ్వే సెప్పు. ఈ పొద్దన్న నువ్వింత ఆపిల్ల దెగ్గిరుండి పూజార్లు అడిగినివి అందిస్తే బాగులేదా. అది అసులే తిక్క పిల్లట్లాది. బసివి రాలుని ఇడిస్తాము అనిన పొద్దుట్నుంచి వొగిటే యేడుపు యేడుస్తుండాది. యంత సెప్పినా వూరుకోదు. నన్ని బసివురాలు ఇడద్దండో ..... యెవుడుకన్న కూలి సేసుకొని తినేవోనికి ఇచ్చి పెండ్లి సెయ్యండి. రెక్కులు కష్టము సేసుకొని బతుకుతామని వొగిటే తరాగా యేడుస్తుండాది. మాకేమొ..... వుండేది వొగితే కదా యాడన్నా బసివిరాల్ని ఇడుసుకుంటే కొండ్లముందు వుంటాదని ఆస. నీడ పాట్న సుకంగ వుంటాది. ముసులు ముప్పతనానికి మమ్మల్ని మడసనంగా సూసుకుంటాదని మా అపలాసన - అంటాని వొగిటే యతార సేసుకుంట మా యమ్మకి సెపుతుండాది నడిమింటి బెలిగింటి పెద్దమ్మ.

పదక్కే.... వొస్తాను పదా. పొయ్యి మింద బూవుడుకుతాది గెంజి వొంచి వొస్తాను పదా అనె మాయమ్మ.

ఏం ప్లే.... ఇంట్లో కార్యము పెట్టుకుని బూ వొండుకుంట కునునేవ్నా. సానా యక్కడ దప్పిందానువు వున్నట్లుండావే. అనిడిన నడిమింటి పెద్దమ్మ.

పిల్లాల్లుండే పని గదిక్కే. కార్యమన్నంక యాలా తప్పతాది కదా. పిల్లాల్లకి ఆకిలయినప్పుడు ఇంట్లో వుంటే యేసుకొని తింటారు. ల్యాకపోతే పనిసేయినీకుండ గుద్దెనుక యేడుసుకుంట తిరుగుతారు. అంటాని మా యమ్మ పడసాల కట్ట మింద నుంచి పొయ్యిగడ్డతాకి పాయ.

వొప్పో..... సాల్రాప్పో. యల్లల్లు బీలు యల్ల సదివేవగాని. ఈ పొద్దు వొగిటి బడికి పోకుంటే ఆడేమి దేసుము కుంటుపడేది లేదు. బోడెక్కని బసివురాలు ఇడుస్తుండాము కదా సుట్టాలంతా వొచ్చేర. వాల్లికి యేమన్న నీళ్ళు గీళ్ళు అందిచ్చుకంట వుండుకుండ బడికి పోతానని పలకా బుక్కులు తీసుకునేవునే. అంటాని బెలిగెంటి పెద్దమ్మ మా ఇంట్లో నుంచి బయిటికి పొయ్యిడిస.

గలీకలుము. బయట ఈదురుగాలి

ఈస్తుండాది. గవాసులెంట గాలి లోపులికి వొస్తుంటే పొగ బయటికి పొయ్యేకిల్యాక ఇంటినిండ ముసురుకునేద. పొగ దెబ్బికి కండ్లు మండుతుండాయి. కండ్లో నుంచి ముక్కులో నుంచి నీళ్ళు కారుతుంటే మాయమ్మ వొగు సేత్తో సీమిడి సీది పొయ్యిలో యేసి కొంగుతో సమట తూడుసుకుంట గంజి వొంచుతుండాది. ఇదే సొందురా నాయినా బడి తప్పిచ్చుకునేకని సేతిలో పలకా బుక్కాలు గూట్లో సప్పిడి కాకుండ పెట్టిడిసి మెల్లిగ బయిటికి జారుకునేన.

పెండ్లికి యేసినట్లు పందిరి యేసిడిసేర. బోడెక్కొళ్ళు ఇంటికాట్నించి మాదిగ్గేరి నిండ యేసిడిసేర. కల్లెన్నొళ్ళు ఇంటి కాన్నుంచి మా ఇంటి వరుకు వొగిటే పందిరి యేసిడిసేర. బుంగులు నాటి తడుకులు యేసి బసిరాకుతో వందిరి యేసిండే గేరంతా యంత బాగుండాదని. పందిరి కింద కుండ్రంగన్నొళ్ళు ఇల్లు, వులిగెమ్మవ్వొళ్ళు ఇల్లు, కల్లెన్నొళ్ళు ఇల్లు, గుంతుకంటి ఆయమ్మొళ్ళు ఇల్లు, మాపెద్దిల్లు, మా సిన్నిల్లు, నట్టనడుమ బోడెక్కొళ్ళు ఇల్లు యంత కళకళలాడుతాదని.

బోడెక్కొళ్ళు ఇంటి ముందు నాలుగు బసిరికట్లు నాలుగు దిక్కులు తుక్క నాటి ఆటికి జమ్మాకు కట్టేర. యరుమొన్ను సున్నము పట్లు పెట్టేర. మద్దిలో కుంకుము బుక్కు పిండితో బొట్లు పెట్టేర. నాలుగు గుంజులు నడిమద్దిలో కమ్మిడి పారిసి సాసుకుము యేసేర. ముందురు పక్క రెండు దిక్కులు రెండు రాసులు జొండ్లు పోసి మూడు ఆకులు రెండు వక్కులు పెట్టేర. వొగ పక్కి కలుసుము పెట్టేర. కలుసుము మద్దిలో ఆకులు పెట్టిన గిన్నిలో ఈబీతి పొండు తీసుకుని కల్లెన్న కొడుకు మల్లన్న మామ అందిరికి అడ్డు బొట్లు పెడుతుండాడు. బోడెక్కొళ్ళు వలన్న వులిగెన్న, మల్లన్న మామ పణమింద పెట్టిన ఈ బీతిపొండు అడ్డు బొట్లుమింద మద్దిలో కుంకుము బొట్టు పెడుతుండాడు. ఇంతులోకి తలారి నాగన్న మల్లన్న మామని అరిసిడిస.

వొసన్.... మల్లగా... పిల్లొల్లుకి ఆడొళ్ళుకి రెండు రెండు బొట్లు పెట్టు, మొగొళ్ళుకి మూడు మూడు బొట్లు పెట్టు. శ్యాన్నన్నము తప్పకూడుదు. తెలిసేద్నా. అదేమర్రి మరిసి పోకుండ సెయ్యి. లేదంటే నాకిట్టీ అనిడిస.

ఓ తలారాతినీ.... నాకి తెలుసులా సామీ. అవుతులు గేర్లో వుసేనక్కని బాసివిరాలుని ఇడిసినపుడు నేను కార్యము సేసేది సూస్తిని. అనమక్కని బసివిరాలుని ఇడిసినపుడు నేను దెగ్గిరుండి సూస్తిని. వులిగెమ్మవ్వని బసివిరాలు ఇడిసినపుడు కూడ సూసేనకాని సరింగ గురుతులేదు. అపుడు నాను సిన్ని పిల్లోన్ని అనుకో. ఇదేమన్న పెద్ద ఇసిత్రుమా. నాకి ఇడిసి పెట్టండి మరి. ఈ పాద్దు బోడెక్కని బసివిరాలు ఇడిసే పనంతా నేనే సేస్తాను.. యేమనుకునేర మడినన్ని. మిమ్ముల్ని వొగిటి గూడ అడిగితే అపుడు అనండి. అవుర్రా మల్లగాడు పెద్ద ముసులోని లక్క యంత బాగ సేసేడ కార్యము అనల్ల - అనిడిస మల్లన్న మామ.

యే మండమ్మా.... ఇంగా అయ్యేద్దాన్ని లేదా. యాలా తప్పతాది. పిల్లని తీసుకు రాండమ్మా. కర్నుము సామి సెప్పిన మూర్తానికి కరెట్టుగా ద్యావుర్లు గట్టల్ల. రాండి రాండి. ఇంగా యేటికి పొయ్యి సానుము సేస్కొని ఇంగా యాడ పాద్దు వుండాదని అట్లా తాసికారుము సేస్తుండారని లాలప్ప తాత కూతేసిడిస.

"జుమ్ చుక్‌నక్ - జుమ్ జుమ్ చుక్‌నక్ - జుమ్ జుమ్ చుక్‌నక్" అంటాని బ్యల్దాని బైనే ఆయప్ప జమిడికి అనిపిచ్చేతలకాల అందిరి సెవులు నిగిరి బొడిసిడిసేవ.

ఇంగేమి సూస్తారు తీసుకోండలేయ్. ఇంగా యంతసేపని కాస్తారు ఆ తప్పిట్లుని - అని కందరప్ప పెద్దప్ప అనే తలకాల ... "జగ్గణకణకణ, జగ్గణ కణకణ, జగ్గణకాన్ - జగ్గణకణకణ, జగ్గణకణకణ, జగ్గణకాన్" - అంటాని తప్పిట్లు, తాసాలు వర్రర్రర్రాని మోగుతుండాయి.

యక్కక్కట్నుంచో వొచ్చిన బసివురాళ్ళంతా ముందు గుంపుగ నిలబడి పాట్లు పాడుతుండారు. మద్దిలో వొగ పెద్ద బసివురాలు వొడి నిండ గింజులు పోసుకుని రెండు సేతుల్లో రెండు యాపమండ్లు పట్టుకోని యెంటుకులు ఇరుబోసుకుని మకుమునిండ బండారు బూసుకోని పణిమింద కుంకుము బొట్టు పెద్దిది పెట్టుకుని, కండ్లు మూసుకోని మెల్లిమెల్లిగ నడుస్తుండాది. ఇంగా వులిగెమ్మవ్వ పెయ్యిలోకి వొచ్చినట్లు లేదు. అండ్కనేమొ ఆయమ్మ యేవేమి వూగుకోకుండ మట్టసనంగా కదులుకుండ నొడుస్తుండాది.

మొగొళ్ళంతా తపిట్లు సుట్టూత సేరేర. తప్పిట్లొళ్ళు యెగిరెగిరి కొడుతుండారు. బైనే ఆయప్ప జమిడికి నుట్టు బసివురాళ్ళు ముసురుకునేర. జమిడికి శబుదుము, తప్పిట్లు తాసేలు అన్ని కలిసి వొగిటే రొవుసుమింద వాగుతుంటే నుట్టుముట్టు వూర్లుకి ఇనిపిచ్చేతట్లుండాది.

యేమలే కందరగా... యేమంటివి. నీబిడ్డ పసిపిల్లా. నోట్లో యేలుబెడితే కొరుకుదేమతినీ. యదమింద కొంగు తీసేస్తే సారుట్లావు వుండావిసాండ్లు. వూర్లో మొగొళ్ళంత ఆ మాదిగీబోడెక్కిని యప్పదు బసివిరాల్ని ఇడుస్తారా. యప్పదు బొట్టుకట్టి పెట్టుకుందామని యెదురు సూస్తుంటే. యేవి వగులుమింద మాట్లాడు తుండావు మాదిగతినీ..... దానికేల్యా అంటారు పెద్దొళ్ళు "మాలోన్ని సెప్పకుండ తవ్వళ్ళ - మాదిగోన్నిసెప్పి తవ్వళ్ళ"ని - సానా రవును మింద మాట్లాడిడిస బాయిగద్దు అమమంతు.

యనకాల బోడెక్క యేడుసుకుంటా మునుగేనుకోని తలకాయి వొంచుకోని మెల్లిమెల్లిగ నడుస్తుంటే ఆయమ్మ సుట్టు అవుతులు గేర్లో ఆడొళ్ళు ఇవుతులు గేర్లో ఆడొళ్ళు, వూర్లునుంచి వొచ్చిన సుట్టాలు సానామంది ముగుబడిడిసింటే తిర్నాలు నాడు తేరుసుట్టూరుగ వూరంతమంది కదిలి పొయ్యినట్లుండాది.

సిన్నసిన్న పిల్లకాయలంతా క్యాకులేసుకుంట యెగురుకంట ముందు ముందు పారిపోతుండారు.

జాతర యల్లబారినట్లు మాదిగ్గేర్లో నుంచి వూరేగింపు బయలు దేరిడిస. నవురమ్మ గుడితాకి వొచ్చి, వొగకాయి కొట్టుకొని గోందిరొడ్డొళ్ళు ఇంటి ముందెల్లి ఈడిగి రంగయ్యొళ్ళు ఇంటికాట్నించి సింత మాకుల్లోని బాయితాకి వొచ్చేతలకాల రెండుగంట్లు సేపు అయ్యింటాది.

వక్కుపాడి కొరికే తలకాల పారిపొయ్యి పారొచ్చేంత దూరుము లేదు ఇది. అట్లా దానికి ఇదింత వూరేగింపు వొచ్చేదానికి రెండు గంట్లు టెయిము బట్టేద్దుంటే ఇంగ సూస్కోండి ఈ జనుము యంత యెగురుడుము యెగిరేర్నో, యంత కునీసేస్కుంట కునునుకుంట వొచ్చేర్నో.

ఇంగ తప్పిట్లు ఆపండప్పా. తప్పిట్లు ఆపి తాగేవొళ్ళు యెవురో బిరీన కొల్లూ సరాయి తాగండి. బీడీల్లు గీడీలు తాగి తప్పిట్లు కాపుకోని రెడీగుండల్ల నూడీ. తాని కార్యము సెయ్యికుండ పిలిసే తలకాల యెత్తుకోవళ్ళ - అంటాని సెప్పి దుబ్బీరన్న బాయిగడ్డతాకి పాయ.

తప్పిట్లు కొట్టేవొళ్ళు తప్పిట్లు యండికి పెట్టి ఈడిగి రంగయ్యొళ్ళు ఇంటిముందు దుమ్ములోనే కుసినిడిసిరి. ఈడిగి రంగయ్యొళ్ళు ఇంటి ముందుర కట్టమింద వూర్లో వొళ్ళు కుసునేర. దుమ్ములో కుసునేకి ఇస్టము లేనొళ్ళు నిలబడుకొనే వుండారు.

బాయి గడ్డ మింద ఆడొళ్ళు గుంపులు గుంపులు నిలబడేర. మొగొళ్ళంతా అట్లా దూరము నిలబడేర. అది సూసేకి అగాదము లోతు బాయి. నాకి బుద్ది వొచ్చినప్పట్నించి ఆ బాయిలో సుక్కు నీళ్ళు వూరింది లేదు. వాండ్లు కాలుము పడిన్నీళ్ళు మూడు దినాలకి, రెట్లు గాలే పెంచుమిందికేసిన నీళ్ళులక్క పీరుసుకు పోతాయి. యండ కాలుము అయితే అవుర్లా వుర్లు వొస్తాయి బాయిలో నుంచి. ఇంత నీళ్ళుకి కొరువు వుండే వూరు ఈ దేసుములో యావూరు వుండుదేమో.

మాదిగ్గేర్లో యేకార్యము అయినా గంగకంటాని పాయ్యిరావల్లని సెంబునిండో కడువునిండో నీళ్ళు తీసుకోనొచ్చి, వొట్టి బాయిలోకి దిగి బొట్లు బెట్టిన రాయి మిందే తెచ్చిన నీళ్ళు గుమ్మరిచ్చి శ్యాస్త్రము అయ్యిపాయ్యిడిసేదని అనిపిస్తారు.

ఇపొద్దు బోడెక్కని బసివిరాల్ని ఇడిసే కార్యము అంటే సానా పెద్దకార్యము. నుట్టమిట్టు వండెండూర్ల మంది సూసేకొచ్చేర. దూరాబారుము నుంచి సుట్టాలు గిట్టాలు వొచ్చింటే వూరంతుటికి పండుగున్నట్లు వుండాది. కల్లేగొట్టు పూజార్లు, గట్టుమల్లయ్య, గొరువయ్యిలు, వులిగి పెద్దమ్మ, ఇంగా రానేరాలేదు. వాళ్ళందరికి బొస్సు అబ్బినట్లు లేదు. వొస్తారు వొస్తార్లే ద్యావుర్లు కట్టే తలకాల అనుకొంటుండారు.

బాయిగడ్డ పెయ్యి మెటికిలు మింద మ్యాకు పోతుమ్యడికి యాపాకు మండ్లు కట్టి, పణమింద కుంకుము బుక్కు, పిండి పెట్టి దాన్ని దువ్వుతుండారు పెద్ద మనుసులు.

బంగారప్పాళ్ళు ఇంటిముందుర బసిరి మానుకాడ అయిదేండ్లు నుంచి వులిగెమ్మవ్వకి ఇడిసిన బోడెక్కొళ్ళు దున్నుపోతుని కట్టేసి పెట్టేర.

అయిదేండ్లు కింద ఇన్నూ ర్రూపాయిలికి పెదరొడ్డొళ్ళు యనుగొడ్డుకి పుట్టిన దున్నుపోతు పిల్లిని బోడెక్కొళ్ళు నాయిన నడిమింటి కందారప్పకొని వులిగెమ్మకని ఇడిసిడిసేడ. అది సముచ్చురము తలకాల నేమికంటొళ్ళు ద్యావురు పోతని నుట్టుమిట్టు వూర్లొళ్ళు అందిరికి తెలిసేతట్ల తిరిగి మేసి బలిసిడిసేద. వున్నట్టుండి వొగు సొమ్మచ్చురము కనబడుకుండ పాయ్యిడిసేద. బోడెక్కొళ్ళు తిరిగిన వూర్లేకుండ తిరిగితే, అక్కడ యక్కడో పడుమిటుదిక్కు కనుడు దేనుములో వుండాదని తెలిసి మాదిగొళ్ళందురు ఇంటికో మనిసి పాయ్యి అదిలిచ్చుకొచ్చేర. అయిదేండ్లు అయ్యే తలకాల దాన్ని సూసేకి బయిమయ్యేతట్ల వుండాది. బోడెక్కిని యప్పుడు బసివిరాల్ని ఇడుస్తారో ఈ దున్నుపోతు బాద యప్పుడు తప్పతాదో అంటాని రెయితులు అపలాసన సేసుకుంట వుండ్రి.

వొగునాడు బోడెక్కొళ్ళు నాయిన్ని బజార్లోకి పిలిసుకొని వూర్లోవొళ్ళంతా పంచాద పెట్టిడిసేర.

ఏం కందారప్పా! ద్యవురుపోతు వూరందురు సేండ్లోపడి పయిర్లు పాడు సేన్తుండాదని వూర్లో రెయితులందురు బాదపడుతాండారు. మడి నువ్వు ఏమంటావో సెప్ప - అంటాని కాలుమింద కాలేసుకుని యడుముసేత్తో మీనుము దువ్వుకుంట పెదరెడ్డి అడిగిడిస.

రేడీ రూము ముందు పందులు పార్లాడే దుమ్ములో మాకాళ్ళు మద్దిలోకి మాసేతులు పెట్టుకుని కుసినిన నడిమింటి కందారప్ప, నెత్తిమింద రుమాలు తీసి సంకులో పెట్టుకొని రెండు సేతులు యెత్తి మొక్కి మాట్లాడేది మొదులు పెట్టిడిస.

నిజమేరొడ్డీ! పయిర్లు కాపుకొచ్చిన మాట నిజమే. నా ద్యావురుపోతు యాటకొచ్చిన మాట నిజమే. రవుసు మింద వున్నింది రైయ్యిమని పాయ్యి పయిర్లు మింద పడి మేసింది నిజమే. మడి నన్నేమి సెయ్యిమంటావు రొడ్డీ. వూరుకట్టిడి పకారము, మాకులాచారము పకారము, మా యింటి దేవితి వులిగెమ్మ మొక్కిబడి పకారము సాతనయిన పనిసేస్తిని. అప్పుడు సెయ్యి తిరుగుతుండా రెండు నూర్లు పెట్టి నీ మాట పకారము నీ యెనుగొడ్డుకి పుట్టిన దున్నుపోతునే కొని ద్యావురుకి ఇడిస్తిని. ఇప్పుడు కార్యము సెయ్యల్లంటే సిన్నపనా. మా యట్లా సన్నాళ్ళుకి అయ్యేపనికాదు. నాబిడ్డ ఇంగా పెద్దమనిషి అయ్యిలేదు. పసిపిల్లిని పట్టుకుని బసివిరాలిని ఇడసల్లంటే మొనుసు యెగుదుసూడి రొడ్డీ - అంటాని నడిమింటి కందారప్ప అంటాండగానే....

యేమలే కందరగా... యేమంటివి. నీబిడ్డ వసిపిల్లా. నోట్లో యేలుబెడితే కొరుకుదేమతినీ. యదమింద కొంగు తీసేస్తే సారుట్లావు వుండావిసొండ్లు. వూర్లో మొగొళ్ళంత ఆ మాదిగి బోడెక్కిని యప్పుడు బసివిరాల్ని ఇడుస్తారా, యవ్వపుడు బొట్టుకట్టి పెట్టుకుందామని యెదురు సూస్తుంటే, యేమి వగులుమింద మాట్లాడు తుండావు మాదిగతినీ..... దానికేల్యా అంటారు పెద్దొళ్ళు "మాలోన్ని సెప్పకుండ తన్నల్ల - మాదిగోన్ని సెప్పి తన్నళ్ళ"ని - సానా రవుసు మింద మాట్లాడిసి బాయిగడ్డ అనుమంతు.

పెదిరెడ్డి అతిని మాట్లుకి అడ్డుము తగిలి "నూవ్వుండప్పా అనుమంతూ. నేనుండాను గదా, మాట్లాడేకి" ... ఏం కందారప్పా ఇప్పుడు సెప్ప. నీ బిడ్డికి వొయిసెంత.

పదేండ్లు రొడ్డీ!

అవ్వుర్రా మొగోడా! నీ బిడ్డికి పదేండ్లని నువ్వు సెప్పితే నమ్మేకి మేమేమన్నా తిక్కనా కొడుకులు అనుకునేవునా. ఆ పిల్లని సూస్తే పదయిదేండ్లన్నా దాటుంటాయనిపిస్తాది. ఆ పిల్లికి పెండ్లి సేసింటే ఈ పాటికి నలుగురు పిల్లులన్న పుడుతుండ్రి. అయినా పదేండ్లు అయితేనేమతినీ. పాయ్యి నేడు నాను వులిగి జాత్రికి పాయ్యింట్ని. ఆడనూస్తే నాకే ఆచ్చర్యము యేసేద. సిమింత సిమంత పసిపిల్లుల్ని బసివురాళ్ళుని ఇడుస్తుండారు. మీరు నిజము సెప్పితే ఇంటారు. అపద్దము సెప్పితే ఇంటారు. మాయమ్మ తోడు సెప్పతుండాను.... వాగూరొళ్ళు సంకలో పిల్లనే

బసివిరాళు నిడిసిడిసిరి. మగా అంటే మూడేండ్లు వుండువప్పా. దీనికేమంటారు. సెప్పండప్పా. అంటాని బాయిగడ్డ అనుమంతు లాపాయింటు తీసి కట్టమింద కుసినిన పెద్ద మనుసులు, వూర్లో వొళ్ళుని కట్టకింద దుమ్ములో కుసినిన మాలొళ్ళు మాదిగొళ్ళు అందిరిని నిక్కి నిక్కి సూసిడిస.

నిజమే గద కందారప్పా! అన్ని వూర్లులోన వదేండ్లుగాని లేని పిల్లాల్ని బసివిరాలుని ఇడుస్తుంటే మనూర్లో మాత్రము యేంటికి ఇడును గూడుదు సెప్ప. మీ మాదిగొళ్ళుకి యంత సెప్పినా అర్తము గాదు. కొమ్ము నరసప్ప బిడ్డ వులిగమ్ముని బసివిరాలుని ఇడినెనప్పుడు ఇదే రంకు. మస్తానమ్మ బిడ్డ అనుమక్కని బసివిరాల్నుని ఇడిసినప్పుడు ఇదే రంకు. యాటకని మిమ్ముల్ని వోరునుకునేది సెప్పండప్పా. అనిడిస రెడ్డి.

అదిగాదు రొడ్డి. బూమి బుట్రు లేనొళ్లము. యాదో మీకింద కూలీ నాలీ సేసుకోని బతికే వొళ్ళము. మా మింద అట్లా కోప్ము అయితే యట్లద్యావురా. మీరే యట్లన్నా దెయిదలనండని కీసన్న తాత మట్టసనంగా మాట్లాడిడిస.

నువ్వు సెప్ప కందారప్పా. అస్సులు నీ బాదేందో అందురుముందు ఇప్పిసెప్పిడి. అని పెదిరెడ్డి ఆడ్రేసిడిస.

నరే రొడ్డి. మీరు సెప్పితే కాదంటానా. కాదని మేము ఈ వూర్లో బూడిదేసేమ్నా. పెట్నా మీరే కొట్నా మీరే. మీ మాట పకారమే నా బిడ్డి బసివిరాల్ని ఇడిస్తాను - అంటాని వొప్పేసుకు నిడిస నడిమింటి కందారప్ప.

అది నరేనప్పా. మడి ద్యావుర్నిసేసేకి ఇబ్బందులు గిబ్బందులు వుండావంటివి. కీసన్నగూడ అదేమాట్ని సెప్పిడిస. ఆ నంగితి కూడ ఇపిడే కడా తెంపులు సేసుకుంటే కార్యము సేసేకి కర్నుముసామి మూర్తము కడుతాడు మడి. కర్నుముసామి గూడ యాయాల్నుంచి కదులుకుండ యేంటికి కుసునేడ అనుకునేర.

కార్యము అంటే మీకి తెలీంది యేముంది రొడ్డి. కర్చుకందాయిము వుంటాది కదా. అనె కందారప్ప.

మడి అదేనప్పా. నిన్ని సెప్మనింది. యంత కొర్చు అయితాది. సెప్పితే వూర్లో వొళ్ళు అంతా కలిసి తలాకింత ఇచ్చిడిస్తారు. "వొండుకొని తినిందానికి వొగిటే రకుమంట. అడుక్కోని తినిందానికి అరవయ్యి ఆరువంటకాలంట" - అంటాని వూరికే అనేర్నా పెద్దొళ్ళు... అడుగడుగు నీ కర్చుయంతో అంటాని వొగ శ్యాస్త్రుము యేసి సెప్పిడిన పెదిరెడ్డి.

అదిగాదు రొడ్డి. వూరంత మంది ఇచ్చేది వొగెత్తు. మనూరి పెదరొడ్డొళ్ళు ఇచ్చేది వొగెత్తు. అంటాని మా వ్యద్దొళ్ళు యప్పుట్నుంచో కతులు సెప్పుతుంటే ఇంటుండాము. మా ఆసంతా మీ మిందే కద రొడ్డి. మడి మీ మాటేంటో సెప్పనే లేదు. అంటాని అడ్డుము తగిలి మాట్లాడిన గుంపులో నుంచి లాలప్పతాత.

మీ పెద్దొళ్ళు సెప్పితే ఇనే మంటావే. నువ్వు సూల్లేద. ఈ వూర్లోనే కాదు ఈ ఆలూరు తాలూకాలోనే నేమికంటి పెదిరొడ్డొళ్ళంటే సానా మంచొళ్ళని పేరు తెచ్చుకునేమ కదా. మేము ఇనాము ఈకుండా ఈ వూర్లో యెవుడవ్నా కార్యము సేనుకునేడ్నా యేమి. సెప్ప లాలప్పా... సెప్ప. అంద్కనే కదా కందారప్పని కర్చెంతో సెవ్మని వదిమంది ముందే అడుగుతుండాను. అనిడిన పెదిరొడ్డి.

వాలేయ్ కందారుగా.... నీకేమన్నా మతిపాయ్యేద్దేమిలేయ్. పెదిరొడ్డి పెద్ద నోటికేనుకోని అడుగులే ఇస్తానంటుంటే. అక్కడా ఇక్కడా సూసుకుంటా నెంగిసిల్లిలక్క నెత్తి గీక్కుంటుండావే. అందికే అంటారుమడి ... "మాదిగోనికి మల్లిపువ్వు ఇస్తే మడిసి గుద్దులో పెట్టుకునేన్నంట" - అంటారు పెద్దొళ్ళు. వాలేయ్... రా... రార్రా.... ఇట్లుర్రా... అంటాని నడిమింటాయప్పని గుంపులోకి పిలిసి గునుగునుమని సానా సానా ఇనయాలు సెప్పుతుండారు.

మాదిగొళ్ళుకి రొవుంత ముందు మాలొళ్ళు గుంపు కునునేద. వాళ్ళు కేమి పట్టినట్లు లేదు. వూరికే సూసుకుంట కూసునేర. అవుతులు పక్క బాయెళ్ళు గుంపు వుండాది. నబీసావొళ్ళు వోట్లువక్క తరుకొళ్ళు గుంపుకుసునేద. వాళ్ళకి యడమపక్క కటికే వొళ్ళు, దూదేకులొళ్ళు కునునేర. రేడీరూము కాంపొండుని ఆనుకొని వున్నిన మంగుళుసాపులు యనక పక్క మంగులొళ్ళు అంతా కునునేర. మంగులొళ్ళుకి యెనికి పక్క సాకులొళ్ళుకునునేర. రొడ్డొళ్ళు సరిగ్గపింజిరొళ్ళు బలిజేవొళ్ళు బైనేవొళ్ళు, ఈడిగొళ్ళు, క్వామిటొళ్ళు, కమ్మొళ్ళు పెద్ద మనుసులు కట్టమింద వుండారు. మిగిలిన కులాలొళ్ళు అంతా రేడీ రూము నుట్టూరుగ కునునేర. అన్ని కులుపాళ్ళందురు వున్నిన పండ్లన్నీ ఇడిసి పెట్టుకొని మునిమాపునే రేడీరూముతాకి వొచ్చి కునునేర

నడిమింటాయప్ప మా పెద్దమనుసులు సెప్పినివన్నీ ఇని పైకిలేసి రొడ్డికి సెపుతుండాడు.....'

జొన్ను బూకొసుము రెండు మూట్లు జొండ్లు. సామికి యడేసేకి, పెద్దమనుసులికి సాబూ పెట్టేకి వొగుమూట వొరిబీము, ద్యావురు నంజిరిలోకి యచ్చుము, అకులు పూజకి, దీపారాజనికి, పెద్దమనుసులు ఇనాము, తప్పిడి గొట్టేవొళ్ళు కర్సు - వాళ్ళు తాగే సారాయి కొల్లుకి, పూజార్లు, బసివిరాళ్ళుకి ఇచ్చేకి, అదీ ఇదీ కలిసి రెండు వెయ్యిలు అయ్యితాదేమొ నూడి రొడ్డి - అనె.

దుడ్లేమన్నా పెట్లుకు కాస్తాండా యనుకునేవునా. యేమిరా కందారుగా! నీ బిడ్డిని బసివిరాలుని ఇడిసేకి రెండు వెయ్యిలు అయితాదా? ఇదే రెండు వెయ్యిలికి కర్నాటకుములో అయితే వదిమందిని బసివిరాల్లునిడచ్చు. నీ బిడ్డేమన్నా బూలోకము రంబనుకునేవునా. అతి లోకము సుందరమ్మ అనుకునేవునా. ల్యాకు పోతే వూర్లో యెవ్వురు సూన్నట్లు సూపరమ్మ అనుకునేవునా. నువ్వు రెండువెయ్యిలు రూపాయిలు అనేతలకాలా ఇచ్చేకి. ఇంతుకు ముందు మీ మాదిగొళ్ళు పిల్లుల్ని యంత మందిని బసివిరాల్ను ఇల్లేదు. మేము దుడ్లు ఈలేదు. యంతిచ్చేవొళ్ళుము... మాకి బుద్దొచ్చినపుట్నుంచి బసివిరాలు కర్సుకింద అయిదారు నూర్లు, యెయ్యి రూపాయిలంటే మగా కస్టిము అప్పా! అట్లా దానికి వొగేసారి రొండు యెయ్యిలంటే మమ్మిల్ని యేమన్నా తిక్కనా కొడుకులు అనుకునేవునా

అంటాని లేసి అడిగిడిన కమ్మె నారానప్ప.

మీరు వూరుకోండప్పా. నేనుండాను కదా మాట్లాడేకి. అది కందారప్పవొగిని మాట కాదు గదప్పా. వాళ్ళ మందిగోళ్ళంత కలిసి మాట్లాడు కునిందే మనికి సెప్పేడ. అయినా వాళ్ళనని యేమిలాబ్ము సెప్పండప్పా. మిండ్లుకు బుట్టిన గోర్మెంటును అనల్లగాని. అమ్ముబోతే అడివయ్యేద కొనుబోతే కొరివయ్యేద. సంచినిండా దుడ్లు కండానిపోతే సంతులోకి, సారుట్లోకి గూడరావు సారుకులు. బసివిరాలు కర్సుకిందికిచ్చే రెండుయెయ్యిలికి లేని పోనీ మాట్లన్నీ అని యేంలాబ్ము. సూడండప్పా మన వూరికట్టిడి పకారము మాదిగి కందారప్ప తన బిడ్డ బసివిరాలు ఇడిసేకి సొంతోనంగ వొప్పుకునేడ. ఈ కార్యముకు అయ్యే కర్సులో సాగుబాగుము నేనొకున్నే బరించుకుంటాను. మిగిలింది వూరందురు కలిసి ఇయ్యండి.ఇంటికి రూపాయి యేసుకున్నా ఇట్లాకార్యాలు పదిసెయ్యచ్చప్పా. దీనికంత రాద్దాంతము యేంటికిగ్గాని... కందారప్పా ఇంగ పాయ్యి కర్సుముసామి సెప్పినట్లు మలుకులు పున్నుముకు నీ బిడ్డ పెద్దమనిషి అయితాది కదా. అందుకని ఆరెద్దులు కార్తి అయిన మూడు దినాలుకి నీ బిడ్డ బసివిరాల్ని ఇడిసిడి.యేమండప్పా వూరందరికి ఇది సమ్ముతుమే కదా అని పెదిరొడ్డి పంచాదతెంపే తలకాల యెవురింటికి వాళ్ళు యెగురుకుంట పాయ్యిడిసిరి.

ఆ పొద్దు రేడీ రూముకాడ జరిగిన పంచాద పొద్దునుంచి ఈ పొద్దు బోడెక్కిని బసివిరాల్ని, ఇడిసే వొరుకు, నెలదినాలు వూరువూరంతటికి పండుగున్నట్లే వుండాది. కాకుపోతే సద్దుసంగిట్లోకి జారిపాయ్యిన జొన్నగింజిలక్క బోడెక్క వొగితి ఆపొద్దుట్నుంచి ఈ పొద్దువొరుకు వొగిటే తరాగా యేడుస్తుండాది.

నీళ్ళులేని బాయిలో బోడెక్కకి గంగుసానుమని ఇంటి కాటినుంచి కడువులో యెత్తుకొచ్చిన నీళ్ళు నెత్తిమింద పోసిడిసిరి. పాత బసివిరాళ్ళంత కలిసి బోడెక్కికి ఇంటికాట్నించి కట్టిచ్చు కొచ్చిన తెల్లిసీర తెల్లిరెయికి ఇప్పిదీసి, ముందుగాలుగునే కట్టిపెట్టిన యాపాకు మండ్లుతో పయ్యంత సుట్టిడిసిరి. వొంటి మింద బట్టల్యాకుండ యాపాకు మండ్లుతోనే కాళ్ళుకాడ్నుంచి గొంతుకాటి వొరుకు యాపాకుతో పెయ్యి కనవడకుండ నుట్టిడిసేర. ఇదేదో ఆదిముకాలములో మనుసులు ఇట్లుండే వొళ్ళంటాని బాయిగడ్డ మింద వుండే ముసులొల్లు అనుకుంటుండారు.

బోడెక్క వొగిటే తరాగా యెక్కుళ్ళు బట్టేతట్ల యేడస్తుండాది. వూరుకోమ్మే.... వురుకుండు. "అమ్మ" కార్యమవ్వడు యేడుకూడుదు. వులిగమ్మవ్వకి క్వాప్మాస్తే జీవితాంతము ఇట్లే యేడునుకుంట బతుకుమని సాప్ము పెడతాదంట. మట్టసనంగా బసివిరాలు అయినోళ్ళని పచ్చనాకులక్క నల్లగ బతుకుమని వరుము ఇస్తాదంట.యేడద్దులేమ్మే యేడొద్దు. ఇంగ అయిపాయ్యిడిసేదకదా అంటాని వొగముసిలి బసివిరాలు సముదాయిస్తుండాది.

పయినిండ యాపకులుతోకట్టింటే సేతుల్నీ కాళ్ళు కదిలిచ్చేకి కస్టంగా వున్నట్లుండాది బోడెక్కికి. ఇపుడు బసివిరాళ్ళు యేమిసేసినా సేతులు అడ్డుము పెట్టేకిల్యాక పాయ. బసివిరాలు అనుమక్క డ్యాగురులోని బుక్కుపిండి తీసుకొని బోడెక్కముకుము నిండ బూసిడిసేద. బసివిరాలు వుసేనక్క కుంకుము బొట్టు పెట్టేద. ఇంగోగాయమ్మ యగ్గట్టిన కొవ్వని ఇప్పిదీని యెంటుకులు ఇరుబోసేద.యడముకాలు అరికాలికి అరిసేతికి మసిబొట్టు పెట్టిడిసేర. కాళుకిసేతులుకి పాసుపుపూసింటే పూలుపూసిన గూర్నాలు సేన్లక్క వుండాది బోడెక్క. జిట్టతగులుతాదని మసి బొట్టు పెట్టేర.

"అక్కుల్‌జోవ్.. జోక్కుల్‌జోవ్... జోగో జోగో" అంటాని మూడు సార్లు "జోగులు తట్ట" పట్టుకుని బసివి రాళ్ళు అందురు జోగేసిడిసిరి. బోడెక్కతుక్కు తిరిగి మూడు సార్లు, పడుముటు తిక్కు మూడుసార్లు, తూర్పుతిక్కుతిరిగి మూడు సార్లు మొత్తము తొమ్మిది సార్లు జోగేసి ..... "ఉదోవ్ ఉదో... ఉదోవ్ ఉదో"... అంటాని జోగులుతట్లు యడమ బుజుమింద పెట్టుకుని కుడిసేత్తో యపాకు మండ్లు పట్టుకుని బసివిరాళ్ళు అందురు క్యాకులేసిడిసే తలకాల బయినే ఆయప్ప జమిడికి బుజానికి తగిలిచ్చుకుని "ఝమ్‌చుక్‌నక్... జమ్‌ఝమ్ చుక్‌నక్... ఝమ్ ఝుముచుక్‌నక్" అంటాని వాయించ.

బుడ్డమారప్ప టంకాయి తీసుకుని పైకెత్తి బాయిగడ్డ మెటికులు మింద యేసి కొట్టే తలకాల పిచ్చులు పిచ్చులు అయ్యిడిసేద. ఆ కొబ్బరి ముక్కలు యేరుకునేకి పిల్లాళ్ళు తండ్లాడుతుంటే తప్పిట్లాళ్ళు "కణ కణ జగ్గణకణకణ...జగ్గణ కణ కణ .... జగ్గణ కణ కణ" అంటాని వూపు అందుకునిడిసిరి. యాడంటాడే కుసినీన వాళ్ళూ నిలబడి నోళ్ళు బాయితాకి వురికొచ్చిడిసిరి. బాయిలో నుంచి అడొళ్ళందురు గుంపుగా నిలబడి బోడెక్కిని మద్దిలోకి యేసుకోని మెల్లిమెల్లిగ మెటికులు యెక్కిచ్చుకుంట పెయికి తీసుకోని వొచ్చేర.

బంగారప్పాళ్ళు ఇంటిముందు బసిరి మానుకింద కట్టేసిన ద్యావురుపోతుని తాళ్ళు ఇప్పి సుమారు నూరుమంది బల్లుమయిన మొగొళ్ళు ఇగ్గి పట్టుకునేర. దున్నపోతుని యక్కడ కదులునీకుండ ముక్కలో నులుక్కి రెండు తాళ్ళు కట్టేర. కొమ్ములికి రెండు తాళ్ళు కట్టేర. నాలుగు కాళ్ళుకి నాలుగు తాళ్ళు కట్టేర. గొంతుకి రెండు తాళ్ళు కట్టేర. మ్యల్లోనుంచి ముందురు కాళ్ళు మద్దిలోకి గుదిగి కట్టి కట్టేర. నూరు మంది మొగొళ్ళు పెయినే ఇగ్గిగ్గి పట్టుకుంటుంటే దున్నపోతు బునులు కొట్టుకంట అక్కడా ఇక్కడా సిమ్ముట్లాడు తాండాది.

ద్యావురుకి మూడుదినాలు ముందు పోతునిపట్టుకుని కట్టేసి ముక్కుకుట్టి ముగుతాడు యేసేర.రేపు ద్యావురనంగా తిరిగి ద్యావురుపోతును కాళ్ళుగట్టి కిందికేసి బండి గూటాలు, బానేకట్లు, అనుసుకట్లు తీసుకుని తిరిగీన తుక్కల్లా కొట్టి కడువులుతో సన్నీళ్ళు యెత్తేర. అయిదేండ్లు అడ్డుముల్యాంకుడ రాజ్జమేలే వొళ్ళు మేసినట్లు మేసి బూమింద కాలు పొందుబెట్టుకోకుండ సిమ్ముట్లాడు కంట తిరిగీన పోతును కట్టేసి కొట్టిండే కొట్టుడానికి పెయ్యిలోపల యముకులునంజిరి ముద్దు ముద్దు అయ్యిపాయ్యింటాది. దాని నంజిరిని కురాకు వొండుకొని తినినా రుసి వుండుదు.

అట్ల అణగొట్టింబే అది ఇంగా యక్కడ బడితే అక్కడ సిమ్ముకొని పొయ్యేకి సూస్తుండాది. పాయిఃము మొగొళ్ళంతా తాళ్ళు ఇగ్గిపట్టి నిలేస్తుండారు.

చ్యావురుపోతు నంజిరి కాపుదనుమొళ్ళు తిండ్రుగదా. వూర్లో నంజిరి తినే వొళ్ళందిరికి కలిసి రెండుమ్యాకుపోతుల్ని ద్యావురికి ఇడిసేర. ఇంగా రోంతుమంది కోళ్ళుని ద్యావురికి ఇడిసేర.

ద్యావురికి ఇడిసిన మ్యాకుపోతుల్ని నాకారుపిల్లాల్లు తాళ్ళుతో పట్టుకుని అవిటికి యాపాకు తిని పిచ్చకంట యెగురుకుంట వొస్తుండారు. మ్యాకు పోతులు యనక తప్పిట్లాళ్ళు వుండారు. తప్పిట్లు కొట్టేవొళ్ళుని ముందికి అడుగేయ్యినీకుండ తాగినొళ్ళంత సావుసేను, జగ్గిపులేసుకుము, రాకేనురోలు ఆడుతాండారు. తప్పిట్లాళ్ళు గూడ ఆడేవొళ్ళు సరింగ యెగురుకంట తప్పిడి కొడుతుండారు. తప్పిడి రంగన్న అయితే రూపాయి బిల్లులు తప్పిట్లోకి యేపిచ్చుకుని కింది నుంచి సిటుకులు కొడితే తప్పిట్లో దుడ్లన్ని పెయికెగిరి కింద పడుతుండాయి. కిందపడిన దుడ్లుని యేరుకొని యేరుక్కొని జోబులోకి యేసుకుంటుండాడు. అది సూసి తత్తారి గుడ్డాయప్ప రెచ్చిపాయ్యి రూపాయి నోటుని మొంట్లో వడేపిచ్చి తాసే కొట్టకంట, ఆపుకోకుండ కంటి రెప్పలుతో రూపాయి నోటుని పట్టుకుని పెయ్యికి లేసిడిసేడ. తప్పిటి రంగన్నకి రోసుమొచ్చి పావులా బిల్లులు న్యాలుమిందేసి తప్పిడి కొట్టకంట, ఆపుకోకుండ తలకాయి బార్లేసి పొండుకొని మగుముని మొంట్లో అట్లా ఇట్లా పొర్లాడిచ్చి పావులా బిళ్ళని పణమింద అంటిచ్చుకుని పెయ్యికి లేసి తప్పిట్ని యెగిరెగిరి కొడుతుంటే సుట్టుముట్టు సూసేకి ముసురుకునిన జనుము ఈలులు యేసి క్యాకులు యేసి అరుసుకంట యెగురు తుండారు.

తప్పిట్లాళ్ళుకి యెనకాలే దానిరి లసమక్క గలుస్తంబుము పట్టుకుని గంట కొట్టుకంట, దీపారాజ్జిము వొత్తిని యెగేసు కంట వొస్తుండాది. ఆయమ్మ యనుకునే బైనే ఆయప్ప జమిడికి వాయిస్తుండాడు. ఆయప్ప యనకాల్నే జోగులుతట్లు పట్టుకొని జోగేసుకుంట 'ఉదో ఉదో' అంటాని బసిరాళ్ళు వొస్తుండారు. బనవిరాళ్ళు యనక దుబ్బీరక్క కలుసుము పట్టేద. కడాకి ఆడోళ్ళంత గుంపు గుంపు నడుసుకుంట మద్దిలో బోడెక్కిని నడిపిచ్చుకుంట వొస్తుండారు.

బోడెక్కని సూసేకి యక్కుడక్కుడోళ్ళు యగుబడు తాండారు. గుంపులో వుండే బోడెక్క సరింగ కనబడుదు. దూరుము నుంచి సూసే వొళ్ళుకి బోడెక్క ఇరుబోసుకునిన నెత్తి, బండారు వూనుకునిన మగుము రోంతురోంత కనబడతాండాది. మద్దిలో మద్దిలో ఆడోళ్ళు అట్లా ఇట్లా కదిలినపుడు పయ్యంత బట్లు ల్యాకుండ సుట్టిన యాపాకు కనబడతాంది. తేరు పరిసట్లా జనుము కండ్లుకొట్టుకోకుండ బోడెక్కిని నూసేకి తండ్లాడుతాండారు. వొగిబేతరాగ బోడెక్క యేడిసీ యేడిసీ కండ్లు యర్రగ సింతు పిచ్చుకులు అయ్యేవ. కన్నీళ్ళు తూడునుకునేకి బోడెక్క తలకాయి వొంచుకున్నపుడు ఆ గుంపులో నుంచి యేమేమి కనుపడుదు.

వూరేగింపు బాయిగడ్డతా నుంచి ఈడిగిరంగయ్యోళ్ళు కల్లుప్యంటుతాకి వొచ్చే తలకల్ల, గోయిందు రొడ్డోళ్ళు మిద్దిమింద వూర్లోజనుము సేరేర. బోడెక్కిని సూసేకి వూర్లోజనుము సేరేర. బోడెక్కిని సూసేకి వొచ్చినవూర్లో ఆ డోళ్ళంతా గోయిందు రొడ్డోళ్ళు మిద్దిమింద, బడేసావొళ్ళు మిద్దిమింద, ఇంగా ఇంటిమింద, బడేసావొళ్ళు మిద్దిమింద, ఇంగా తురుకోళ్ళు బాయెళ్ళు, వొడ్డేవొళ్ళు మిద్దులు మింద నగ్గా జనుము నిలబడిడిసేర.

యేమి నిపారన్తయిన జనుము కలిసేర్రా! ఇట్లా జనుము పెద్దరొడ్డోళ్ళు పెండ్లికి కలిసేర్రా! ఇట్లా జనుము పెద్దరొడ్డోళ్ళు పెండ్లికి కలిసేర్రా ! సూసేమ గూడ కలిసుండ్రు సూడండప్పా ! సూసేమ గాని, యంతు మందునో బసివిరాళుని ఇడిసేది. బోడెక్క అద్రుస్టమే అద్రుస్టము అంటాని మంది అంతా అనుకుంటుండారు.

వూరేగింపు సవురమ్మగుడి తాకి సేరేద. మా వూర్లో వులిగెమ్మవ్వగుడి లేదు. అందుకనే సవురమ్మవ్వ గుడిలోనే వొగు మూలుకి జొండ్లు పోసి, జొండ్లు మింద మరువుపెట్టి మరువు మింద ముంత పెట్టి, ముంతు మీద పీసుతీని ట్యంకాయిపెట్టి దానికి మూడు బండారుతో అడ్డు బొట్లుపెట్టి, దాని మింద పూలుదండ యేసి దేవుతిని సేస్తారు. దానికే కొత్త బట్లు సుట్టి, బట్లు కట్టిచ్చేమ అంటారు. సాత నైనోళ్ళు యెండితో మీసాలు, కండ్లు సేపిస్తే, ఇంగా కలిగి నోళ్ళు మగుమే సేపిచ్చికొచ్చి కార్యము సేస్తారు. ఈ పాడ్డు బోడెక్కిని బసివిరాలుని ఇడిసేకి అట్లే సేస్తుండారు.

సల్లు నీళ్ళు కడువు తీసుకోనొచ్చి పాదాల కట్టకడిగిడిసిరి. బండారు పూసి కుంకుము సల్లి నిమ్ము కాయిలు వుల్లిగడ్లుకోసి గండ్రాగొడ్లి, యాటకొడివెండ్లుకి వూజ్జేసి ట్యంకాయి కొట్టిడిసిరి. పోతుని, బోడెక్కిని గుడిసుట్టు మూడు సార్లు తివ్వుకోని వొచ్చి గుడికి ముందుగాల పాదాలు కట్టకాడ నిలిబెట్టిడిసిరి. ఆడొళ్ళుని పిల్లాల్లుని దూరుము జరిపిడిసిరి. కొత్త వూర్లొళ్ళుని ఈ డ్యాడ వుండొద్దండప్పా. మడసనంగా పెపుతుండాము దూరుము పోండి. యేమండప్పా ఇది పెద్ద మనుసులు మాట. యేరేవూరొళ్ళు పాలికండాని పాయ్యేకి వొచ్చింటారు. వుండూరొళ్ళంతా పెయినిండ కండ్లు బెట్టుకొని ఆయుదాలు పట్టుకొని వుండండని లాలప్పతాత క్యాకేసిడిన.

పదేండ్లు దాటిన పిల్లాల్లు నుంచి ముసిలిముసిలొల్లు వరుకు మొగొళ్ళంతా, కట్లు, కటార్లు, బల్యాలు, బాకులు, పిడికత్తులు, యాటకొడివెండ్లు గండ్రాగొడ్డెండ్లు అనుసుకట్లు వురిబల్యాలు బానేకట్లు, బండిగూటాలు పాదాలు కట్టకాడ పెట్టి పూజ్జేసినవన్నీ తలాకొకిటి మా మాదిగోళ్ళంత తీసుకునిడిసేర. పెండ్లయిన మొగొళ్ళు పెండ్లాల తాళిబొట్టుని కుడిసేతికి కట్టుకునేర. పెండ్లికానోళ్ళు మలతాడు తీసుకొని కట్టుకునేర. ఇట్లా తప్పుడు యేమన్నా అయ్యి పానుము బోతే వొచ్చుము వొస్తాదని నమ్ముకుము. బాయెళ్ళు గూడ వొగురో ఇద్దరో వొచ్చి నిలబడేర. ద్యావురుపోతుని నరికినపుడు దాని రొగుతుము యంత దూరుము సిట్టుతాదో అంత దూరుములో కొత్త వూర్లొళ్ళుని వున్నీకుండ దూరుము పొమ్మ నేరగదా. ఇంగ మిగిలిన మా వూరొళ్ళంత దున్నపోతునీ ఈ యేడు యెవుడు మూడేట్లుకి నరుకుతాడోనని సూసేకి తొక్కులాడుతుండారు.

అయిదారేండ్లు నుంచి అదేపనికి గండ్రాగొడ్లి సేపిచ్చుకుని కొబ్బరి బల్లుము, సెలిమిండి ముద్దులట్లా యచ్చుముతినుకంట అయిదారుమంది వుండారు. పూరుము కాలుములో అయితే వొగిటే యేటికి

దున్నపోతుని నరికేవొళ్ళు అని మా తాతొళ్ళు సెపుతుండారు. డొనుమొద్దు అట్లా దున్న పోతు మ్యడిని వొగిటే యేటికి తుంట్లుబడేతట్ల యట్ల నకుతారప్పా అంటాని ఆచ్చర్యము పొయ్యెవొళ్ళుము. ఇప్పుడు నానాకు మొందులు కూడుతివే ఈ నాయండ్లు సాతనేమయితాది. అట్లాదానికే మూడేట్లుకి కన్నా మూడేట్లుకి నరకుమని కట్టిడి సేసేర. నరుకు లేనోనికి వొగు మీనుము కొరిగిచ్చి వూరేగిస్తారు. మూడేట్లుకి నరికినోనికి మూడు తులాలు బంగారుము ఇస్తారు. ఇంతకత వుండాది కనుకే మరి వొగినిమింద వొగుడు పోటీపడి యడీ గండ్రాగొడ్డెండ్లు అదే పనికి సేపిచ్చుకుని పిక్క మింద కండ పురి తిరిగేతట్లా యచ్చుము తిని బలుస్తారు. పై పందాలు గూడ నగ్గా కాస్తారు.

ఈ యేడు ద్యావురు పోతుని నరికే వొంతు తలారి నాగన్న కొడుకు రామిగిరికి వొచ్చేద. తోడు పెండ్లికొడుకు లక్క వొగురు నరుకు ల్యాకపోతే కార్యుము ఆగిపొయ్యి అవుచారుము అయితాదని మిగిలిన అయిదారు మందిని నరికేకి వుండల్లని పెద్ద మనుసులు వొప్పందమంట. అంద్కని రామగిరి సరిగ్గ, దుబ్బిరన్న కొడుకు ముక్కిడి రామాంజిని, రోగాయప్ప కొడుకు ఈరుగాడు, సిన్నాయప్ప కొడుకు మల్లికార్జిని, కీసన్న కొడుకు నరసప్ప, యెదిరింటి కందా రప్ప కొడుకు ఇనువురప్ప, గోసులు పోసుకుని అంగీలు వుప్పేసి రెక్కీలికి తాయెత్తులు కట్టుకుని, కుడిసేతి కంకనానికి పెండ్లాలు తాలిబొట్లు కట్టుకుని, మీసాలు పురిపెట్టి తొడగొట్టి ఆయుదాలికి మొక్కి గండ్రాగొడ్డెండ్లు తీసుకొనెర.

దున్నపోతు ముందుకాళ్ళుకిందినుంచి కాడేమాను యేసి గొంతుని కాడేమాను మిందపెట్టి యక్కుడొళ్ళు అక్కడ బిగబట్టేర. యెనికిపక్కి కూడ దున్నపోతుని కదిల్నీకుండ కడుపుకిందికి అవుతులు నించి, ఇవుతులు నించి, కాడే మాండ్లు యేసి ఇరుగు బట్టుకునేర.

రామిగిరి వొచ్చి ద్యావురుపోతు మ్యడకాడ నిలబడి రెండు సేతులుతో గండ్రాగొడ్డిని పైకెత్తి ద్యావురుపోతు మ్యడమింద మెల్లగ అనిచ్చి పైకెత్తి, అట్ల రెండు సార్లు సామిని మొక్కి నట్లు సాంపులు సూసినట్లు సేసి వొగుసారి నిక్కి నీలిగి గండ్రాగొడ్డుని బలుముకొద్ది రెండు సేతులుతో పైకెత్తి వాటుము సూసి అడ్డుము బెట్టి వొగిటే యేటు నరికితే సరి, దెబ్బకి దున్నపోతు తలకాయి తెగితుండు బడిడిస. దున్న పోతు తలకాయి కాడిమాను మిందు నుంచి యాలడపడేతలకాల గొంతుకింద యేలంత కరుసుకునీన తోలుగూడ తెగిపాయ్యిడిసేద. తప్పిట్లు తాసాలు జమిడికులు, బసివిరాళ్ళ "ఉదోఉదో" అరుపులు మద్దిలో వొగిటే క్యాకులు ఈలులు యేను కుంట రామిగిరిని పెయికెత్తి వూలుదండ్లుయేసి యెగురేన్తుండారు అరుసుకుంట.

మూర్తుము దాటి పోతాది పదండప్పా పదండని బోడెక్కిని గుళ్ళోకి తీసుకుని పొయ్యి పూజ్జేసి జోగుళ్ళు యేసి "ఉదోఉదో" అనిడిసిరి. పయ్యంత సుట్టిన యాపాకుమండ్లు ఇప్పి అదరాబదరా పసుపు పచ్చసీర, రెయికి తొడిగిచ్చి ద్యావురుకట్ట ముందు నిలిబెట్టిచ్చి కర్నుము సామితో కాలు తొక్కిచ్చి బయినే రామన్నతో దావుర్లు కట్టిపిచ్చిడిసిరి.

అయిపాయ నడిమింటి బోడెక్క బసివిరాలు అయ్యేద. ఈ పొద్దుట్నుంచి నడిమింటి బోడెక్కిని యెవుని సాతనైతే వాడు పెట్టుకో వొచ్చు. సిత్తకార్తిలో ఆడుకుక్కుసుట్ట అరువయ్యి ఆరు మొగుకుక్కులు సేరినట్ల, యట్లాగో వొగట్ల యేసుకో వళ్ళని సూస్తాయో ఇంగట్లా, బోడెక్కికి కన్నిరికుము పెట్టి సాతనైనన్నాల్లు పెట్టుకునేకి వూర్లో వొళ్ళంత కాపులు కాస్తుంటారు.

సిత్త కార్తిలో అరవయ్యి ఆరు మొగుకుక్కులు సొంగు కారునుకుంట ఆడుకుక్క తాకి వొచ్చేకి సూసినా సాతనైన వొగిటే వొగు మొగుకుక్క యెక్కి పిట్లేసుకున్నట్ల వొయిను అయిపోయ్యే వొరుకు ఇంగోర్ని దరికి రానీకుండ బసివిరాలుని వొలుసుకుని తినేకి యక్కడ దప్పిన్నా యాండ్లు అందురు యెదురు సూస్తుండారని మాయమ్మ ఇంగా యేమేమొ సెప్పతుంటే...

బోడెక్క ఇంగా పెద్దమనిసి కూడ అయిలేదు కదమ్మా, ఈ పొద్దు బసివిరాలుని ఇడిసేరకదా. ఆ ద్యావుర్లు గట్టిన పూజారాయప్ప, కాలు దొక్కిన కర్నుము సామి, కంకునుము గట్టిన గొరువయ్య - ముగ్గురు ముసిలినా బట్లు కలిసి, సామి కార్యుమని ఆ పిల్లిని ఈ రాతిరికే వొగుడయినంక వొగుడు పక్కులో పొండు బెట్టు కుంటారంట. అన్నిము పున్నిము యెరుగుని నడిమింటి బోడెక్కిని బసివిరాల్ని సేసి బజారికి యేసిడిసిరి. పెద్దమనిసి అయ్యే తలకాలే యంత మంది ముట్టుకుంటారో. పాయిము అయ్యిపాయ్యే తలకాల యంతమంది పిల్లల్ని వుట్టిస్తారో. ముసిలిముప్పతనానికి ముద్దేసేకి యెవురు మిగులుతారో. ఆ బగుమంతునికే తెలల్ల తల్లోయ్... తలుసుకుంటేనే బయమయితాది అంటానీ దీర్గాలు తీసిడిన గుంతకంటి మస్తానమ్మ పెద్దమ్మ.

ద్యావురుపోతుని వగులుగోసి తోలుఇడిపిచ్చి నంజిరి కుప్పలు యేస్తుండారు. ఇంటి కొకిటి లక్క కుప్పలేసేర. మేము పెద్దింటి మాదిగొళ్ళుము. మాకి మేలేటు ఇయ్యల్ల. మా నాయిన సానా వగులు మొగోడు కదా. అట్లాతాకిరాడు. మా పెద్దప్పకేమొ యంతుసేపు సేన్లు సేన్లు అంటాని సేన్లోపడి సేన్లోనే సచ్చిపోతుండాడు. మా ఇంటికి నేనే పెద్ద కొడుకుని. నిమింతున్నా ఈడు సిట్లుపడతాడని మాయమ్మ నాకి బిరుదు ఇచ్చేద.

త్యామ్మే త్యారాదా ! గుడికట్టకాడ ద్యావురనంజిరి కుప్పలేసేది అయిపాయ. నీకి డ్యాగురు కడిగేదే కాలేదు. యట్లాగో అట్లాగ వుంటే వున్నీ త్యామ్మే అంటని డ్యాగురు తీసుకుని గుడితాకి పొయ్యి ద్యావురుపోతు నంజిరిలో మా పెద్దింటి కుప్ప యెత్తిచ్చుకుని నెత్తిమింద పెట్టుకుని ఇంటికి వొస్తుంటే పెయిన కాకులు, గద్దులు, నడిమింటి బోడెక్కిని వూర్లో వొళ్ళు తన్నుకు పొయ్యినట్లు నంజిరికండ్లుని తన్నుకుపొయ్యేకి గంగురాటుము తిరిగినట్లు తిరుగుతుండాయి.

నేనేమన్నా సిన్న మొగోన్ని అనుకునేర్నా. నెత్తిమింద నంజిరిడ్యాగిరి పెట్టుకుని యగమసెత్తో డ్యాగురు వట్టుకుని కుడిసేతులోని సిల్లా కట్టితో సాము కట్టి తిప్పకంట కాకులు గద్దుల్ని నంజిరికండ్లుని తన్నుకు పోనీకుండా ఇల్లుసేరిడిసేన.

మాయమ్మకి ఓనామాలు గూడ రావు. అ ఆలు నేరుసుకోమ్మా అంటే అడుక్కుతినే నా బట్టా నాకేంటికిరే సదువు అంటాది. సదువుకుంటే సానా ఇసయాలు తెలుస్తాయంటమ్మా. ఇద్య లేకపోతే ఇంత జంతువు అంటారమ్మా అంటాని మాఅయివారమ్మ సెప్పిన సంగతి సెప్పేకి పూనుకునే తలకాల, ఒవరేయ్ యక్కడ దప్పిన్నాబట్టా సదువుకున్నోను కంటే సాకులోడు మేలు, సాకులోని కంటె మ్యాకులోడు మేలు, మ్యాకులోని కంటె మంగులోడు మేలు, మంగులోని కంటె మాదిగోడు మేలు అంటారు మరి. అంటాని మా యమ్మ యేదాంతమే సెప్పిడిస్తాండాది. మాయమ్మకి గువ్వక్క అంటాని వాళ్ళు తమ్ముణోళ్ళు అడ్డపేరు పెట్టుకునేర. మాయమ్మ గూట్లో గువ్వలక్కే ఉంటాది గాని దేసములో యాడాడ ఏమేమి జరుగుతాయో అవన్నీ తెలుసుకోనుంటాది. నాకీ ఈరారెడ్డి మనుమురాలికీ జతుండాదని మాయమ్మకి తెలిసిడిసేద!

ఈరారెడ్డికి ఏడుమంది కొడుకులు. మూడోకొడుకు సినప్పరెడ్డి బిడ్డ ఉమక్క. ఉమక్కొళ్ళ నాయిన బెంగుళూరులోన డాక్టరంట. ఈరారెడ్డి కొడుకులందరు ఇదేసాల్లోన వుద్యోగాలు, యాపారాలు సేసుకుంటుండారు. లంకట్లా కొంప. నూరారు యకరాలు బూమి. కూకోని తింటే మూడు తరాలకి సరిపడే గింజులు, సొమ్ములు, సమందాలు ఉండాయి. ఈరారెడ్డికి ఇద్దు వ్యండ్లాలు. ఒగాయమ్మకేమో పిల్లుల్లేరు. ఆయమ్మకి సముసారము మింద ఉన్న అపులాసన, ఏడుమంది మొగుపిల్లుల్ని అయిదుమంది ఆడిపిల్లుల్ని కనిన ఈరారెడ్డి సినపెండ్లాముకు కూడా అంత అపలాసన ఉండుదు.

ఈరారెడ్డికి వొగ పిండి జన్నా ఉండాది. ఒగపత్తిజిన్నా ఉండాది. ఒగ గురుము బండి ఉండాది. వొగ కారు ఉండాది. వొగ ట్రాక్టరు ఉండాది. మూడంతస్తులు మ్యాడ ఉండాది. మాడీ మింద కోళ్ళుఫారుము ఉండాది. పసులుకట్టేసే పెద్దదొడ్డి వుండాది. వాళ్ళింట్లో పనిచేసేకి మాదిగ్గేర్లో కెంచమ్మొళ్ళు వుండారు. ఈరారెడ్డికి అన్నీ ఉండాయిగాని మగుము నూసుకునేకి మనుమలు, మనుమరాళ్ళు ఊర్లో లేరు. యాడాదికో, మూడేండ్లకో వొగసారి ఇదేసాల్లో వుండేవాళ్ళు వొచ్చిపోతారు. ఆ పాద్దు ఊరు ఊరంతటికి పండగలక్క సేసిడిస్తారు. ఈరారెడ్డేమొ ఊరిడిసిపోడు. అతని కొడుకులేమొ పిల్లుల్ని ఊర్లో అడిసిపోరు. అట్లుచేసి ఇట్లుచేసి బెంగుళూరులో ఉండే సినప్పరెడ్డిని వొప్పించి ఉమక్కని ఈరారెడ్డి తెచ్చుకునేడ.

మావూర్లో వుండేది సర్కారు బడి వొగిటే. రెడ్డి బిడ్డఅయినా గాసగాడు మాదిగోని బిడ్డ అయినా అదే బడిలో సదువు కోవళ్ళ. ఊర్లో వాళ్ళంత వొగెత్తు అయితే నేను మాయక్క వొగిటే వొగెత్తు. నేనూ మాయక్క బడికి పొయ్యేతప్పటికి మాలమాదిగ గేర్లో ఎవురూ బడికి పోయే వొళ్ళు కాదు. మాయక్క నాల్గో తరగతి నేను మూడో తరగతి. ఈరారెడ్డి మనిషిని పెట్టి పంపిచ్చి అతని మనుమరాలుని మూడో తరగతిలో సేరిపీయనేడ. సాలుమాను అయివారు ఆ పిల్లని పేరడిగితే "ఉమ" అని సెప్పిడిస.

ఇంగ నువు పొయ్యి రెడ్డికి సెప్పప్పా! "ఉమ"ని బడిలో సేరుసుకునేనని. పాద్దును

బడి ఇడిసే తలకాల అమిలి పాద్దు అయితాది. వన్నెండు గంట్లు తలకాల వొచ్చిడిసి అమ్మాయిని తీసుకుపో. రెడ్డిని అడిగిత్నాని సెప్పపో అంటాని సల్మాను సారు సెప్పి ఈరారెడ్డి పనిమనిషిని బయిటికి పంపిచ్చిడిస.

ఈరారెడ్డి మనుమురాలు ఉమక్కకి మా బడిలో ఎవురూ సరివుద్ది లేరు. ఆ పిల్ల బెంగుళూరులో సదివొచ్చెద్దుంట. ఆ పిల్లకి ఇంగ్లీసు తప్పిస్తే ఇంగేమీ రాదంట. మన బాస వొగిటి మాట్లాడేకి వొస్తదంట. తెలుగులో రాసేకీ, సదివేకీ రాదంట. ఇంగ ఈపాద్దుట్నుంచి తెలుగు నేరునుకుంటాదని, సాల్మాను అయివారు సెపుతుంటే అంజనేయులు అయివారు, కరుణుమయ్యివారు, బూదళ్ళయ్యివారు, అయివారమ్మ అంతా ముక్కు మింద ఏలేసుకుని ఇంటుండారు.

పద్దున లేసి నాయాల నుంచి రేతిరి నిద్రపాయ్యి వొరుకు మాయమ్మతో ఒగిటే సిత్రసమ. పొద్దన లేస్తేనే పొండ్లు తిక్కొని నాలిక తోముకుని కన్నిగ మగుము కడుక్కోమంటాది. అదరాబదరా కడుక్కొని బూకికూనుంటే వొప్పుకోదు. ఇంగేమన్నా అంటే ఎగిచ్చి ఎగిచ్చి తన్ని మడీ కడుక్కోమంటాది. వారానికి మూడుసార్లన్నా నీళ్ళు పోసుకోవాళ్ళంటది. ఊర్లో జనమంతా నెల్లాలికి వొగునాడు నీళ్ళు పోనుకుంటే మగా కష్టమనుకుంటే మాయమ్మేమొ మమ్ముల్ని తన్నితన్ని వారానికి మూడుసార్లు నీళ్ళుపోస్తాది. నీళ్ళు పోసిన్నాడు మాకి సింతపాండు సార్నిల్లే. మాకాళ్ళు మాసేతులు రుద్దిరుద్ది నీళ్ళు పోస్తాది. నీళ్ళు పోసిన్నాడు తెప్పలు తెప్పలు మురికి ఎల్లుతుంటే. ఇతరంగ మొంట్లో పొర్లాడి మురికి పెట్టుకునేర్నె సదువుకొని ఇంగేటికి లాబ్కు.., నాకొచ్చిన తిప్పలు కాకపోతే యప్పుడుదప్పుడు కన్నిగకడుక్కోలేరా. ఇరవయ్యి నాలుగు గంట్లు సేపు అల్లరవుట్లక్క మొంట్లోపడి ఆడుకోకపోతే బుక్కు పట్టుకొని సదువుకునచ్చు గదా! అంటాని నీళ్ళుపోసె కంచుసెంబు తీసుకుని దబామని యాడబడితే ఆడ యనకా ముందు సూడుకోకుండా ఈపులు మింద గుద్దిడిస్తాది.

మాయమ్మ నాకి జడేసేదంటే బడిలో అయివారమ్మ మెచ్చుకుంటాది. "అ ఆలు రాని మీయమ్మ ఇంత సుబ్రంగా పిల్లల్ని తయారుచేసి బడికి పంపిస్తుందంటే - చాలా మంచిదనమాట" అంటాని అయివారమ్మ మెచ్చుకుంటాది. అదొచ్చి మాయమ్మకి సెప్పితే - "సాల్లే రే వగుల్నాబట్టా తన్నులు తప్పించుకునేకి వగులు సుద్దులన్నీ సెప్పతావు' ' అంటాది. కావాలంటే రాజెక్కని అడగమ్మా అంటే ఆ కర్రిమకుము దానికి ఏమి తెలుసు. గోడుగ్గొట్టిన ప్యాడ తప్పలాగ, తింటివా బసవన్నా అంటే తలూపుతాది, తిన్లేద బసవన్నా అంటే తలూపుతాది. యన్నన్న సెప్పండి మాయమ్మ మాటే మాట. అరి అర బ్రమ్మాదులు వొచ్చినా గెలుసులేరు. నేనమ్మ మొగోన్ని అనినోడు కూడా మాయమ్మ ముందు లగంట్లు గొట్టి సలాము జెయ్యాల్సిందే. మాయమ్మతో తన్నులు తప్పించుకునేకి ఏదో వొగిటి వుపాయము ఏసుకొని పోతానుకాని అది పారదు.

ఈనాబట్టకి ఆడదానికి పెరిగినట్లు యెంటికులు యట్ల పెరుగుతాయి సూడిక్కెయ్ -అంటాని పెద్దింటి పంచుకి కుచ్చోని నా నెత్తి సూసుకుంటా నడిమింటి పెద్దమ్మకి మాయమ్మ సెప్పతుండాది.

నువు వగులు దానివి కాకపోతే పిల్లోడు పెద్దోడయిపోతుండాడు. ఇంగన్నా పుట్టెంటికులు తీపీయల్లని యతార ల్యాకపోతే యట్లప్లే. వుట్టెంటికులు యాడన్న యాడదతలకాల తీపిస్తే పిల్లాల్లు కోలుకుంటారమ్మ. యంత పూరిసెత్తుకు లేదనుకుంటే మూడేండ్లు తలకాల యాడాడ వున్నీరు. నువ్వేమొ లోకుము లేని పెద్ద కొడుకు నీకే వున్నట్లు మూతిమీద మీసాలు మొలిసే వొయిసాచ్చే వొరకు పుట్టెంటుకులు తీకుండ జడేసి బడికి పంపిస్తాండావంటే వాందేమి తవ్వమ్మా! ఏమన్నంటే నిన్ననల్లగాని పాప్పుపున్యము ఎరుగునోడు వాన్నేంటికనల్ల అంటాని నడిమింటి పెద్దమ్మ అందుకునిడిస.

వొంగేయ్ ఓ లంజావుడో ఈనాబట్ట పాప్పు పున్యము యెరుగునోడా? సూసేకి సిమింతున్నా యక్కడ దప్పిన పల్లన్ని సేస్తాడు. నిన్నగాక మొన్న ఈరారెడ్డి మనుమురాలు బడిలో సేరేదునో లేదో అప్పుడే ఆ పిల్లతో న్యాస్తము సేసేన్నంట. అహ అనే తలకాల ఇద్దరుగలిసి, సెండాట, కండ్లుముచ్చేఆట, ముక్కులుగిచ్చేఆట,. బొడ్లేకాయట, పిటుకులాటలు ఆడతాడంట. ఊరులో పిల్లాల్లంతా తొంతామన్నా ఈరారెడ్డి మనుమురాలు న్యాస్తము ఇడిసి పెట్టుడంట. ఒగునాడు కర్ణమయ్యివారే వాడు మాదిగోళ్ళు పిల్లోడు మీరు రెడ్డోళ్ళు. వాన్ని ముట్టుకోకూడుదని సెప్పినా ఆపిల్లకూడా ఇనిపిచ్చుకోదంట. ఆ ఈరారెడ్డి మనుమురాలు గూడా ఇంగ వూర్లో ఎవురెవురు పిల్లాల్లు లేనట్లు ఈనాబట్టతోనే న్యాస్తము సేస్తాదంట. ఇంగా యేమిల్యాయక్కడల్యా ఇప్పిటికే ఇన్ని రంకులు తెచ్చేన్నే పాయమొచ్చే తలకాల మమ్మల్ని బతికి నిచ్చినా ఇనాబట్ట అంటాని- మాయమ్మ అపలాసన సేస్తాండాది.

మొగోనికేమిప్లే, ఆడవుట్లకి బుద్దుండాలి గాని యేలుకునే వోనికి యేడుమందంట. ఈరారెడ్డి మునుమురాలు మాదిగ రంగన్న కొడుకుతో న్యాస్తము సేసేదంటే ఇంగ సూసుకో... ఇంగెవురేమి జేస్తారు. ఈరారెడ్డొచ్చినీ కాళ్ళు పట్టుకొంటాడు. సినప్పరెడ్డి సుంద్రాజుగాని కళ్ళుగడిగి బిడ్డిచ్చి పెండ్లి సేసిడిస్తాడు. ఇంగ అయిపాయ్యిడిస ఇడి. వాళ్ళ ఆస్తిలో మీకి సగుము రాసిస్తారు. నువ్వు ఈరారెడ్డి ఇయ్యంకురాలయ్యేవునంటే ఊరంతమందికి రెడ్డమ్మయ్యినట్లే - అంటాని బెలగంటి పెద్దమ్మ బెలిగిచ్చి బెలిగిచ్చిసుద్దులు సెప్పతుంటే మా మాదిగ్గేర్లో ఆడోళ్ళంతా క్కెక్కెక్కెక్కని నగింది నగిందే. నాకి నగువొచ్చేద. నగుదామంటే మాయమ్మసేతిలో నాయెంటకులుం డాయి. నేను తలకాయెంచుకోని న్యాలని సూస్తుంటే మాయమ్మ నానెత్తిలో పేండ్లు సూస్తుండాది. గేర్లో ఆడొళ్ళంతా మాయమ్మని ఆటపట్టిచ్చే తలకాల ఆ కోప్పు ఎవురిమింద సూపియాల్లో తెలియక నామింద ఏసిడిస.

ఆడదాన్లక్క నాకి జడెయ్యి, రుబ్బెన్లుపెట్టు, పూలుకొనిమ్మని అడుగుతావే, ఇతరంగ పేండ్లు పడేవునే, నెత్తిసూసేకి పెండ్లి సేసుకోవయ్! నీ పెండ్లామయితే వోపికితో పేండ్లన్ని యేరేసి సిక్కుదీసి నూనిబెట్టి జడేసి పూలుపెడతాది. ఈ పాద్దుట్నుంచి నా పక్కలో పండుకోవద్దు. నీ నెత్తులో పేండ్లన్ని నాకెక్కుతాయి, అనిడిసమాయమ్మ. మరియాడ పండుకోమంటావమ్మా అంటాని అనిడిస్తి గబాల్న. అవుర్రా నీ నోట్లోకి నాసాడు... అప్పుడే యాడ పండుకోవాల్లని అడిగేవోడివయ్యేవునా? ... ఈరారెడ్డి మూడంతన్నులు మ్యాడుండాదినాడి. మ్యాడమింద తూగుతొట్లలో సినప్పరెడ్డి బిడ్డ సిత్రాంగి సన్నపదాలు పాడుకుంట పొండుకునేద్దుంట.

పాయ్యి ఆయమ్మ పక్కలో ఫాండుకోవయ్యే! అంటాని మాయ్మ, నన్నెత్తిమింద సక్కుపాపిడి తీసేకి రెండు పక్కలకి తీసి రెండు సేతుల్లా వట్టుకునిన యెంటుకులు వట్టి ఎత్తికుదిచ్చేసిడిసేద.

నీయమ్మయాడో... నన్ను సంపిడిస్తివే... అంటాని నేను లబ్బలబ్బ నోరు కొట్టుకునే తలకాల బొమ్మలాట్ని సూసినట్లు మా తల్లీ కొడుకుల యవ్వారము సూసుకంట కుసినిన మాదిగ్గేర్లో ఆడోళ్ళంత కడుపులుబ్బేతట్ల పడిపడి నగతాండారు.

ఇంగ లెయ్యతినీలెయ్యిరాదా ! సాబ్బేను కుని మగుము కడుక్కొని పవుడ్రుగివుడ్రు పూసుకొని కండ్లుకి కాటుకి పణమింద కుంకుము బొట్టు పెట్టుకుని గండజోగమ్మ పాయ్యినట్లు నన్ని సూడండమ్మా అంటాని బజార్లో యెళ్ళి బడికి పోదురావయ్యే. మాపు సారి వొచ్చేతలకాల అయ్యయ్యో కున్నెమ్మట్లా నాకొడుమింద ఎన్నికండ్లు పడేవునో. అంటా మీయమ్మ దిష్టితీసి మంటేసి మెరపకాయులు కాలుస్తాది, గేర్లో వాళ్ళందరికి తెలిసేతట్ల - అంటాని ఇసువురుక్కొళ్ళు అమ్మ యగసక్కము ఆడిడిస.

అవున్లావెమ్మె! యంతన్నా బాదల్యాకుండ యట్లుంటాది. నీబిడ్డిడిసి పెట్టి నా కొడుకు ఈరారెడ్డి మనుమురాలుని పెట్టుకునేన్నంటే ఆ మాత్రము ఆడిపోసుకోవల్లేమరి... అట్లజేసి ఇట్లజేసి వాన్ని న్యాన్తము జేనుకొని బిడ్డి తగులుగట్టల్లనుకునేవ. వాడేమొ మంచి రుసి మెరిగిన మొగోన్లక్క యాది మంచి మంచిగ కనపడితే దాని జత బట్టకంట ఈపాద్దుటికి ఈ రారెడ్డి మనుమురాలు మింద మనును పెట్టిడిసేడ. ఇప్పుడు నీ బిడ్డ బతుకేమి గావల్లనని నీ అపలాననగదా అంటాని మాయమ్మ ఇసువురక్కొళ్ళు అమ్మని అంటుకునిడిసి. వొగుర్నిమించి మరొగరు మాదిగ్గేర్లో ఆడోళ్ళంతా మాట్లాడుతుంటే రాజ్జిమేలే ఇందిరమ్మ వొచ్చిఈళ్ళతో ఇద్ది నేర్సుకొని పోవళ్ళరా దేవుడా అనిపిస్తాండాది.

ఇయ్యేడు ఆగష్ట వద్దైదోతేది బడిముందర రంగుపేపర్లు జండాలు బార్లు బార్లు కట్టేర. జండా కట్టికి మూడు రంగుల జండాని ముడుతలుబెట్టి పూలుసుట్టికట్టి తాడుని యాలాడ దీసేర. పిల్లాల్లంత ఎవురు తరగతోళ్ళు వాళ్ళు లాగ వరుసులు నిలబడేర. అయ్యివార్లంత వొగుతుక్కు నిలబడేర, అయివారమ్మమా మూడో తరగతి పిల్లాల్లుదగ్గర నిలబడిఉండాది.

బూదళ్ళయ్యివారు ఎడ్డుమాస్ట్రు అయ్యేడ! జండాకట్టికి బారుడు దూరములో టేబూళుయేసి నాలుగుకురిసీలు యేసేర. జండాయెగిరేసికి అన్ని సరిసేసేర కాని యంతసేపుకి జండా యెగిరెయ్యకుండ పిల్లాల్ని నిలబెట్టి వుంచేతలకాల అల్లరి సేస్తుండారు. లెయ్యే అరద్దండ్లేయ్! వూరుకోవుండండ్లే అంటే అర్థము కాదలే - అంటాని కర్ణమయ్యివారు కట్టి తీసుకునే తలకాల యక్కడ పిల్లాల్లు అక్కడ నోరు మూసుకునేర. వరుసబెట్టి లెక్కబెడితే నాలుగో తరగతిలో మా యక్క మూడో తరగతిలో నేను మాత్రమే దూరంగ ఊర్లో పిల్లుల్లాల్లుకి తగులుకోకుండా నిలబడి ఉండాము. అందురుకి తెలుసు మేము మాదిగొళ్ళు పిల్లాల్లుమని. మమ్ముల్ని ముట్టుకుంటె మైలు పడతారని, అందుకనే మమ్మల్ని అయ్యివారే దూరంగ ఎవురికి మైలు అంటుకోకున్నట్ల అలాది నిలబెడతారు. అయితే నేమి అందురుకంటె మాదిగొళ్ళు పిల్లాల్లే సుబ్రంగా నీళ్ళుపోసుకొని నెత్తిదువ్వుకోని పొడ్రుగీడ్రుకొట్టుకుని సానాకన్నిగ బడికి వొస్తారని పేరు తెచ్చుకునేమ.

బుర్రు.... మని కారొచ్చి ఆగిడిన. దానియనకాలా గుర్రుముబండి వొచ్చి ఆగిడిస. కార్లో నుంచి సినప్పరెడ్డి, ఉమక్క, వాళ్ళఅమ్మా, ఈరారెడ్డిపెండ్లాలు ఇద్దురు దిగిడిసిరి. గుర్రుము బండ్లోనుంచి ఈరారెడ్డి వొగుడే కిందికి దిగిడిస. మా అయివార్లంత పాయ్యి రెడ్డొళ్ళకి నమస్కారము పెట్టిడిసిరి. ఈరారెడ్డి దాగితిని కుడిసేత్తె యగపెట్టుకుని యడమసేత్తో మీనుము దువ్వుకుంట ముందు నడునుకుంట జండాకట్టితాకి వొచ్చిడిన. అయివార్లు మిగిలినరెడ్డొళ్ళు నిలబడి సూస్తుంటే ఈరారెడ్డి జండాతాడు పట్టుకుని ఇగ్గిడిన. జండాలో పెట్టికట్టిన వూలు రాలి మొంట్లోపడిడిస. మూడు రంగుల జెండా సిగ్గిడిసన సిన్నపిల్ల లక్క ముడుసుకుండేది యెడెల్పు అయ్యిడిన. గాలిలో రెపరెపలాడుతాది. గాలివాటంగా పరుగులు తీసే జవాను లక్క మూడు రంగుల జెండా యాటికో పారిపోతున్నట్లు వుండాది. అయినా పెద్ద తాడుతో కట్టేసేరగదా, యంత ఎగిరెగిరి పడినా ఆ మూడురంగుల జెండా ఆ జండాకట్టి చుట్టే కొట్టుకు చావాల్సిందే! ఆ కట్టినిడిసి ఒకడుగు ముందుక్కూడ జరుగులేని పరిస్థితిలో మూడు రంగుల జెండా వుండాది.

ఈరారెడ్డి జండా తుక్కుసూసి సెయ్యెత్తి 'జై' అనే తలకాల పిల్లాల్లంతా జైజై అంటాని క్యాకులేసిడిసిరి. యెడ్డుమాస్ట్రు సూసినంతసేపుసూసి ఇంగ సాలుసాలు సైలెన్సు అనిడిస. ఈరారెడ్డి మూడడుగులు

అర్రెర్రెర్రె.... ఈడూ మాదిగ రంగన్న కొడుకేనా బాగునే పాడతాండాడే. ఇంతలేసిన వూర్లోన ఇంతమంద పిల్లాల్లుండారు వొగుడు గూడ జాతిగీతము పాల్లేర అంటరాని పిల్లాలు పాడుతుంటే మనుమందుర తలొంచుకొని నిలబడాల్సి వొచ్చిందే.

ముందుకొచ్చి పిల్లాల్లకి ఎదురుగుండ నిలబడ. సినపరెడ్డి వాళ్ళ ఆడోళ్ళు ఆరెడ్డికి ఎన్కపక్క అక్కడదిక్కరోంతమంది ఇక్కడదిక్క రోంతమంది నిలబడిడిసిరి. యెడ్డుమాస్ట్రు నాలుగో తరగతి పిల్లాల్లు తుక్కుసూసి యెనకాల అందరికి దూరంగ నిలబడిన మా యక్కని "ఒప్లేయ్ రాణక్కా" ఇంగరా వొచ్చి గాందిపాట పాడు" అనిడిస.

"బలే బలే మన బాపూజీ
బాలల దాత బాపూజీ
బోసి నవ్వుల బాపూజీ
తెల్లదొరలను ఓడించాడు
స్వాతంత్రం మన కిచ్చాడు
కులమత బేదం వలదన్నాడు
అందరి కొకటే మతమన్నాడు
కలసి ఉంటే బలమన్నాడు
అహింసే ఆయుదమన్నాడు"

అని మా రాణెక్క పాటపాడే తలకాల ఒగిబే నప్పట్లు కొట్టిందే కొట్టిడిసిరి. అందురు అయ్యివార్లు కలిసి మమ్మల్ని అట్లా ఊర్లో వొళ్ళకి బయపడి దూరుము పెడతారుగాని ఏమన్నా కార్యము అయ్యేతలకాల మాతోనే పాట్లు పాడిస్తారు. ఎవురన్నా ఏమయ్యివారు మాదిగొళ్ళు పిల్లాల్లుతో పాట్లు పాడిస్తావు. అంటే... ఆ మాదిగ పిల్లాల్లక్క మనూర్లో ఏ పిల్లాల్లు పాట్లు పాడురు అంటారు.

మా యక్క పాటపాడి వొస్తుంటే ఈరారెడ్డి నూని ఎవురు ఈ పిల్లని యెడ్డుమాస్ట్రుని అడిగిడిస. ఈ పిల్ల మాదిగ రంగన్న బిడ్డ రెడ్డీ! అని సెప్పిడిస యెడ్డు మాస్ట్రు. సెబాస్... మాదిగ రంగుని బిడ్డ ఇంతబాగా పాడతాందా! అని ఈరారెడ్డి మెచ్చుకునిడిస.

ఇంగొగపాట ఉండాది రెడ్డీ అదొగటి పాడిపిచ్చేస్తే ఈ కార్యము అయిపొయ్యినట్లే

మీరు యెల్లిపొవ్వొచ్చని... యెడ్డు మాస్టు నా తరగతి పిల్లాల్లు తుక్కు నూసి ఒలేయ్ సుంద్రాజుగా! ఇంగరారా యేసుకో నీ మూడు రంగుల పాటని అనిడిస.

మా యక్క తనపాటని పాడుతున్నవ్వట్నించి నా పాటని నా వొంతువొచ్చినప్పుడు తప్పల్లేకుండా ఇంగాబాగా పాడాడని అనిపిచ్చుకోవళ్ళని నోట్లో నెమరేసుకుంటుండాను గదా యెడ్డు మాస్టు పిలిసిడిసే తలకాల కాళ్ళు వొనుకుతుండాయి. నిక్కార్లో ఉచ్చలు రాలుతుండాయి. ఇంగ యట్లాగో తప్పదు గదాంటాని వొణుక్కుంట వొచ్చి జండాకట్ట ముందు నిలబడి కండ్లుమూసుకొని

"మూడు రంగుల జండా - ముచ్చటైన జండా

ఆశోకు చక్రముతో నింగికెగిరే జండా

స్వతంత్ర జండా - సర్వజనుల జండా - అంటాని వొందులు పెట్టి అయ్యి పాయ్యెవొరుకు వొగచ్చురుము తప్పపోకుండ, గుక్కు ఇడుకుండా గట్టిగ పాడిడిస్తి.

ఈరారెడ్డి నాముందురికి వొచ్చి తూర్పు దిక్కవొగిటి పడమిటి దిక్కవొగిటి సరిగ్గ నన్నెత్తిమింద కుందేలుకి సెవులున్నట్లున్న నా రెండు జడలను రెండు సేతులతో మెల్లగా పట్టుకుని అటు ఇటు ఇర్సి నాదవుళ్ళు పట్టుకొని ఎవుడీ పాట్టేగాడు అని అడిగిడిస.

అప్పిటికే పాట అయ్యిపాయ్యిడిసేద పాట బాగా పాడేనని అయ్యివార్లు పిల్లాళ్ళు సప్పట్లు కొట్టిందే కొడుతుండారు. ఈరారెడ్డి వొచ్చి నన్ను ముట్టుకునే తలకాల కర్ణమయ్యివారు మగుములో కోప్మాచ్చినట్లుయిడిస.

రెడ్డీ - రెడ్డీ.... వాడు మాదిగ రంగన్న కొడుకు రెడ్డీ. వాన్ని ముట్టుకునిడిస్తివే అనిడిస.

అర్రెర్రెర్రె.... ఈడూ మాదిగ రంగన్న కొడుకేనా ! బాగునే పాడతాండాడే. ఇంతలేసిన వూర్లోన ఇంతమంది పిల్లాల్లుండారు వొగుడు గూడ జాతిగీతము పాల్లేర. అంటరాని పిల్లాలు పాడుతుంటే మనుమందురు తలొంచుకొని నిలబడాల్సి వొచ్చిందే. మీరంతా ఏమి సేస్తుండారు అయ్యివార్లంత. ఆ మాదిగ పిల్లాల్లుపాడే మంచి మంచి పాట్లన్ని ఊర్లో పిల్లాల్లుకి యేంటికి వేర్పులేదు... అంటాని ఈరారెడ్డి అయ్యివార్లు మింద కోప్ముతెచ్చుకుంట నన్ను ముట్టుకునిన సేతులుని కూజాలోని నీళ్ళు తెప్పించుకొని కడుక్కొని తడిసేతుల్ని దాగితికి తుడ్సుకునిడిస.

అదిగాదు రెడ్డీ! అందురికీ వొగిటే రకుమసదువు సెప్తుండాము. ఇంగా ఆ మాదిగొళ్ళు పిల్లాల్ని దూరువేకుసోని బెడుతుండాము. ఇది గవుర్మెంటు బడిగదా అట్లా సెయ్యికూడదు. అయినా ఈ వూరు కట్టిడి వకారమే నడుసుకుంటుండాము. అయినా ఊర్లో పిల్లాల్లు కంటె ఆ మాదిగ పిల్లాల్లే బలేట్సపట్టుకునిడిస్తారు. గొంతుకూడ అంతే! నువ్వే సూస్తివికద రెడ్డీ. ఆ పిల్లాల్లు కున్నెమ్మలక్క పాడిడిసిరి. అదేమి ఇసిత్రమో ఆ మాదిగ పిల్లాల్లక్క మానూర్లో ఎవురెవురు పాడల్లేకుండారు. దానికి మేమేమి సేతుము రెడ్డీ అంటాని సాల్మను అయివారు సద్దిసెపుతుంటే మిగిలిన అయివార్లు అందరు ఈరారెడ్డికి కోపము తగ్గేటట్లు నుద్దులు సెపుతుండారు.

ఇదంతా దేవునాట వున్నట్లుండాది. అంటరాని పిల్లకాయిలు ఇంత అద్భుతంగా పాడుతుండారంటే నేను నమ్మలేకుండాను. అందుకేనేమో యేదాలు సదివేడని రాముడు శంబుకుని నాలుకు కోసేన్నంట. ఇప్పుడు అట్ల సేసేకి ల్యాకుండా గొర్మెంటు మాలమాదిగోళ్ళుని బుజాలు మింద ఎక్కిచ్చుకొని తిరుగుతుండాది ఏమి సేస్తాము. అంతా మనకర్మ... సరేసరే ఒరేయ్ ఇట్లా రాలేయ్! అంటాని ఈరారెడ్డి నన్నిపిలిస. నేను పాయ్యి దూరంగ బయపడకంట నిలబడి వుండాను. ఈరారెడ్డి జేబులోకి సెయ్యి పెట్టి కున. అతని జుబ్బా జోవులోకి సెయ్యిపెట్టుకునే తలకాల ఏమితీస్తాడో, ఏమిసేస్తాడో నంటానినాకి బయిమేసిడిస. అయ్యివార్లు, పక్కునుండే రెడ్లాళ్ళు అట్లే సూస్తుండారు. సినప్పరెడ్డి సెయ్యిపట్టుకుని నిలబడిన ఉమక్క నాతుక్కే సూస్తుండాది.

ఈరారెడ్డి జోబులోనుంచి సెయ్యి బయిటికి తీసిడిస. ఆసేతిలో ఒక రూపాయి కాయితముండాది. పాట సానాబాగాపాడేవలేయ్. ఏమన్నా కొనుక్కుని తిను అంటాని నాసేతికి ఇచ్చేకి వొచ్చిడిస.

కురిసీలోకునినీన ఈరారెడ్డి లేసి దూరంగ నిలబడిన నాసేతిలో రూపాయి కాయితము పెట్టేకినూసి అంతకుముందే అందురు సూసేతట్ల ముట్టుకునేడ కదా అందురు ఏమన్నా అనుకుంటారని సెయికడుక్కుని తుడుసుకునేడ కదా మడి ముట్టుకుంటే యట్లనుకునేన్నేఏమొ నాసేతిలో రూపాయి కాయితము పెట్టబోయి సిందికి ఇడిసిడిస.

రూపాయి కాయితము నాకాళ్ళముందు పడిడిస

ఈరారెడ్డి పాయ్యి గుర్రుము బండి ఎక్కిడిస

సినప్పరెడ్డి, ఈ పాద్దుటితో మా పాపకు ఈ స్కూలుతో సంబంధం అయ్యిపాయ్యింది. మాతో పాటే మా ఉమని బెంగుళూరుకు తీసుకుపోతుండామని బూదళ్ళయ్యి వారికి సెప్పిఉమక్కతో సాకులేట్లు అయ్యివార్లుకి వంచి పెట్టించి మిగిలినవి పిల్లాల్లుకి వంచిపెట్టమని సెప్పిపాయ్యికారుఎక్కి కుసునిడిస. కారుకిటికీలో నుంచి నాతుక్కే సూస్తున్న ఉమక్క కుడిసేతులోన పట్టుకునిన సాకులేటుని నాకు సూపిచ్చిడిస. కారు కదిలిడిస.

కర్ణమయ్యివారు నాకాళ్ళముందుర పడిన రూపాయి కాయితము తీసుకోమని అరుస్తుండాడు. అయ్యివారు సెపుతుండాడు కదాని రూపాయిని తీసుకుందామని కిందికి వొంగే తలకాల అది అప్పటికే గాలికి ఎగురుకుంట, ఎగురుకుంట పిల్లాల్లు గుంపులోకి పోతుండాది. పట్టుకోండ్లే అంటాని పిల్లాల్లంతా ఈరారెడ్డి రూపాయికాయితము ఎంటపడిసిరి.

ఉమక్క ఎక్కిన కారు దుమ్ములేపుకుంట పోతుండాది. సేతిలో పట్టుకున్న సాకులేటు తీసుకోమ్మనట్లు కిందికి జారిడిసిడిస. ఈ పాద్దుటికి బడి అయ్యిపాయ్యి డిసనిసెప్పి అయ్యివార్లు ఇంటు ముకుము పట్టిడిసిరి.

ఉమక్క ఎక్కినకారు ఆగిన తాకి పాయ్యి ఆ పిల్ల నాకే అన్నట్లు పారేసిన సాక్లేటు కోసుము యెతుకుతుండాను కదా ఆ సాక్లేటు మొంట్లో యాడబడేద్నో యేమో నాకి కనపన్నే కనపల్లా.

పాద్దు మునిగి నాసుకయ్యేద!

ఉమక్క పారేసిన సాక్లేటు సిక్కినేలేదు.

ఇంగారోంచేవుకన్న సిక్కుకుండ పోతాదా అంటాని ఆసితో బుడుక్కుంటే వుండాను.

గూట్లో దీపాలు యేసిడిసిరి!

కీర్నసంయగనాలు యుయ్యద్మంట్నే!

నీయక్కడ తప్పిన్నోట్లాక్కా సాడు.... సందుసూసి గుద్ది లెయ్యల్ల కాని నా సాతకాదు నన్నేమి సెయ్యిమంటావంటే యట్లరే..... అడుక్కుతిని బోకులు పగులేసే నాబట్టా.... యట్ల బతికి బయిలయ్యి పోతావురేయ్ బాన్నాబట్టా..... పొద్దుమునిగి నీసుకు అయ్యేకన్నా లేదు, గూట్లకింత దీప్మన్నా యేసేకిలేదు అపుడేనన్ని సూడండమ్మా అనకంట సేనికాడ్నుంచి ఇంటికొస్తే ఆడ నీమిండాగాడు కావిలి వుంటాడా.... కష్టిపడి కాసుకొచ్చిందంతా వొగునాడే దొంగులుకొని పోతాయి దొంగనాలంజలు.

కాయి కనురు అని కూడ బుట్టినా లంజలు. ఈ వూర్లో అట్లా సూడుకోకుండా సొందు దొరికితేసాలు సందులు బాయినాలంజిలు యావూర్లో వుండువు. సేనుకొని దొంగులుకు పోతాయి, మిండ్లుకు కన్నుమూసి కన్నుతెరిసే తలకాల కష్టము సేనుకొని వండించుకునీన వంటనంత దొంగులుకుపోతాయి. వీళ్ళు మాలొల్లు, వీళ్ళు మాదిగొళ్ళు వీళ్ళు మనకంటే తక్కువొళ్ళు, వీళ్ళు సేండ్లో దొంగులుకోరాదని కూడ అరువు ల్యాకుండ మాకేపుట్టిన లంజిల్లక్క మా సేండ్లుకే కాసుకోని వుంటాయి.

అక్కుడొక కాలేనుకొని ఇక్కుడొక కాలుయేసుకుంటా అగడ్నాబట్టలక్క ఈడగేర్లో తిరిగే కంటే ఆడ సేనికాడవుంటే యేమయితాది. ఇంగా నిన్నఅనంగా గుద్దిలేసేర. అప్పుడే సావుసేను ఆడేకి పెద్ద మొగోని లక్క తయారయ్యేవు నేమప్పా. సావుసేను ఆడే మొగొల్లు కూడ ఆయాల దాక పన్లుసేనుకొని బూలు గీలు తిని బాగ పొద్దుపాయ్యినంక పాయ్యి సగురుపొద్దుదాక సావుసేను ఆడి మరి తెలారుజాముతలకాల యెవురు పన్లుకి వాళ్ళు పోతారు.

సిమింతులేవు ఇట్ల సిట్లు పడుతావే. వొగిటన్న ఇంత సెప్పినమాట ఇనుకుండ వుండావే.... నీయప్ప నీయమ్మ సంపాదిచ్చి పెట్టింది యేమన్నా గొంటువుండా దనుకునేవునా. సేన్లో పట యెవురన్నా దొంగులుకొనిపోన్లే. ఇంట్లోసోని తిందాము అనేకి... అంటాని ఈ పొద్దు ఇంత బీరీన యర్నాలు సేనుతానుంచి ఇంటికి వొచ్చేనంటాని మా యమ్మ వొగిటే తిట్టుడుము తిడుతుండాది.

మాయమ్మ పెద్దనోటికి యేసుకోని అరిసేద్దుంటే అవుతులు గేరికి, ఇవుతులు గేరికే కాదు మాలొల్లు గేర్లోకి కూడ ఇనబడతాది. మాయమ్మతిట్టే తిట్టడానికి సేనికాడ యెవురు లేరని తెలిసి సెంబుతీసుకోని దొడ్డికి పాయ్యినట్లు పాయ్యి తమేటికాయిలు, సెండుబూలు, సిర్రాకు, పుండుకూర, అవీ ఇవీ అన్నీ కలిపి వొడినిండ తరుసుకొచ్చు కుంటారు. మా గేర్లో వొళ్ళే వొగోగప్పుడు.

యవ్వడన్నా లటుక్కున దొరికేర్నుకో... అదికాదు పాపాడా! సామీ రామా అనీ బూలాకీ యేమి ల్యాక పోతే ఇంత పాప్పు సేసుకుందామంటాని పుండుకూరికి వొచ్చింట్నీ. నువ్వేమొ సేన్లో యాడకనపల్లా. అందుకని ఇంత పుండుకూర కోసుకునేన. ఇంగ దాంట్లాకీ ఇన్ని మ్యరుపు కాయులు తమేటుకాయులు కావల్లకదా అందుకని అవిన్ని తెంచుకునేన. ఆడదానికి యంతసామ్ము సమందుము ఇచ్చినా సొంతోసుము వుండదంట.. కొప్పలోకి వొగు పువ్వు పెడితే కొండ మిందకోతిని తెచ్చిచ్చినట్ల నంబురుము వడతాదంట అంటాని దొంగతనానికి వొచ్చిన ఆడమనిసి దొరగానికి

కన్నుగొట్టి అది నూపిచ్చి న్యాల్నేపిచ్చేద అన్నట్లతప్పిచ్చుకోని పాయ్యిడిస్తాది.

మా సుట్టుముట్టు వూర్లన్నిటికి మా వూరు బాయొల్లే పెద్ద దొంగునా కొడుకులు. పయిర్లు కాలుము వొచ్చేద్నుంటే యెవురుసేన్లు ఇడిసిపెట్రు. రొండ్నాళ్ళు సేన్లో కూడ దొంగుతనుము సేస్తారు. వొగుసారి ఇట్లా సేన్లుమింద దొంగతనానికి పాయ్యింటే నగరదానోళ్ళు వొగ బాయాయప్పని కొట్టి నంపేసిడిసేర. అయినా బాయొల్లుకి బుద్ధిరాలేదు. మొగొల్లు రేతిరి దొంగతనానికి పోతే ఆడొళ్ళు వూర్లుముందు సేన్లులో మనునులులేందినాని మడననంగా యేసుకుని పోతారు. యెవురు దొంగతనుము సేసినా బాయొల్లు మిందికే వొస్తాది. అందుకని బాయొళ్ళు సాట్ల సొందు దొరికితే సాలు అన్నా తమ్ముడు అని సూడుకుండ పక్కునోని సేన్లో పంటనంతట్నీ దొంగులు కుంటారు.

బాయొళ్ళు కంటే బూములు బుట్రా లేవు. సేసుకుంటే కూలి పని సేసుకోవళ్ళ. లేదంటే కొండుకుపాయ్యి కంకర కొట్టుకోవళ్ళ. పాద్దంత వనిసేసినా వదిరూపాయలు రానప్పుడు దొంగతనుమే సానా మంచిపని అనుకునేర బాయొళ్ళు. మడి మిగిలిన రయితులుకేమి అయ్యేద్నుని దొంగతనుము సేసి నప్పిడికాకుండ పెద్దమనునులక్క వుంటారు.

ఇంట్లో దొంగని ఈసువురుడు కూడ పట్లేడన్నట్ల మా వూర్లో పతినా కొడుకు దొంగనాకొడుకే. అదేమికతో మడి దొంగనాకొడుకులు అనే తలకాల బాయొల్లే గురుతుకొస్తారు. యెవురు సేన్లో దొంగుతనుము జరిగినా బాయొళ్ళుని తిట్టేదే. ఏంతన్నా తిట్టు యేమన్నా సెయ్యి బాయొళ్ళు దొంగుతనుము ఇడిసిపెట్రు. ఇంగేమన్నా అంటే బాయొళ్ళంత కలిసి వూరంతమందిని తన్నిడిస్తారు. వొగొగుసారి వూరి సేసే రెడ్డికన్నా బయపడ్రుకాని బాయొళ్ళు అనే తలకాల మీసాలు మెలేసిన మొగోడు గూడ యెనిక్కి తగ్గిడిస్తాడు.

మాయమ్మ సేతులో ఈ పాద్దు సచ్చిపాయ్యి నట్లేరా అంటాని బయపడకంట సవురమ్మ గుడికాడ కునునేన. వూరంత యెత్తుకు పాయ్యినట్ల తిట్నుంత సేపు తిట్టి రెట్లు సేసేకి కుసునేద మాయమ్మ.

మాయమ్మ రెట్లు సేస్తాండాదంటే మాదేవప్పాళ్ళు ఇంటితాకి ఇనబడతాది. జిన్నా ఏండినిపిసేకి, పిండిబండమిందయేసి రెట్టిని రెండుసేతులుతోన టప్పాటప్పా అంటాని కొడుతుంటే పెదనరసక్క రెట్లు సేస్తాండాదిరా అంటాని అందిరికి తెలిసిడిస్తాది. మాయమ్మ సేసినట్లా పెంచెడెల్పు పేపరట్లా పలసాగు రెట్లు ఇంగెవురు సెయ్యిలేరు. రెట్లు సేసే దాంట్లో మాయమ్మ పాసెల్లేద.

యాపొద్దన్నా వొగునాడు వొస్తాడో లేదో మా పెద్దిరన్న మామ.... గువ్వక్కా నీకి రెట్లు సేసేకి కూడ రాదే ముసిలిదానివి అయ్యిపోతివి ఇంగెప్పుడు నేర్సుకుంటావు... వొగుతుక్క పచ్చిపచ్చిగ వుంటే వొగుతుక్క మాడుగొట్టి పెట్టేవునే.... ఇక్కడనూడీ... అంచులు అస్సులే కాల్లేదని, సుట్టూరు అంచులన్నీ ఇరిసేసి మంచిమంచి గుండే మద్దిలోన రొవుంత తుంచుకోని తింటాంటాడు పెద్దిరన్న మామ.

సిన్నవ్వాడు ఇట్లారెట్లుకి కొట్లాడుకుంటాండానే మాయమ్మసేతిని మా పెద్దిరన్నమామ బిల్లెటుతో కోసేన్నంట. ఇప్పిటికీ మాయమ్మ కుడిసేతిమింద జాండు పాడువు బెందు వుండాది. "నీ యమ్మ మిండ్లుకు బుట్టిన్నా కొడకా... ఆడపిల్లని సంపేసిడిస్తివి కదల్లే" - అంటాని మా సవ్వప్పతాత సలకాల తీసుకోని పెద్దిరన్న మామని సితక తన్నేన్నంట. మాయమ్మమాత్రుము రగుతుము గిగుతుము సూడుకోకుండ పెద్దిరన్నమామసేతులోనిరెట్టిని గుంజుకొని యేడుసుకంటే తినేద్నంట.

ఒపే... రాణెక్కా! అమ్మ ఈ పాద్దు నా మింద సానా కోప్పుమింద వుండాది. యట్లాగన్నా వొగురెట్టి కనపడకుండ తీసుకురాపే. వుత్తు రెట్టే తిని క్వలాయి కాడ నీళ్ళు తాగుతాను లేమ్మా. పోపే ఆకిలేస్తుండాది. కావల్లంటే రేపు నాబాగుములో నీకి ఇస్తాన్లేమ్మా - అంటాని బతిమలాడుకుంటుండాను మా రాణెక్కని.

లాలుసావు పీర్లగుడికాడ్నించి తప్పిట్లుకొట్టేది ఇనపడిడిన. సావుసేనికి టెయిమయిడిసేద్నని అక్కడా ఇక్కడా సూసిడిస్తిని. యెవురెవురు మొగొళ్ళు లేరుగేర్లోన. ఈ యాలికే సావుసేనిఆడేకి పాయ్యింటారా అనకంట బజార్లోకి యల్లబారిడిస్తి. ట్యాంగుతాకి పాయ్యేతలకాల పింజిరొళ్ళు సావుసేనుగుంపు వుసేనిసావుపీర్లు గుడితుక్క పోతాండాది.

ఆకువచ్చబనీన్లు, యర్రని నిక్కార్లు తొడుక్కొనేర. తలకాయికి యర్ర రిబ్బాన్లు సుట్టుకునేర. ముడ్డికి గజ్జలమడార, బొడ్డుకింద పనకట్లు, కాళ్ళుకి గజ్జిలు కట్టుకునిసేతిలోన బల్లాలు గండ్రా గొడ్డెండ్లు యాటకొడువెండ్లు, అణుసుకట్లు, బానేకట్లు పట్టుకుని "సావుసేన్ దూలేయ్... సావు సేన్ దూలేయ్" - అంటాని కునిసికునిసి ఆడకంట, మాదిగ ఈరిగాడు తప్పిటి కొడుతుంటే ఆడకంట దుమ్ములేపుతుండారు. నబీసావు వోట్లు కాట్నించి వంద్రప్ప కట్టదాటి ట్యాంగుముందు యెల్లి నర్సింగప్ప అంగిడిదాటి కటికేవొళ్ళు గేర్లోకి పోయ్యేవొరుకు పాతురు గడ్లుకాడ నిలబడి సూసీ సూసీ నాకీ రవుసు వొచ్చిడిస.

సావుసేను ఆడల్లంటే వొగురు గుంపులాకి వొగుర్నిరానీరు. వొగుకులుమొల్లు వొగొగు గుంపులక్క ఆడకంటపాయ్యి పీర్లగుడిముందు అలాయిగుంతసుట్టు సగురుపాద్దు వొరుకు ఆడతారు. వూర్లోవొళ్ళు అన్ని కులాలొల్లు సావుసేని ఆడుతారుకాని మాలా మాదిగొళ్ళుని సావుసేను ఆడునీరు.

మా మాదిగొళ్ళును అయితే తప్పిటికొట్టే నాకొడుకులు మీకేంటికిలే సావుసేను. లంజిలికి పారేసినట్ల దుడ్లు పారేస్తాండాము. తప్పిటి కొట్టండ్లే. అంతేగాని వూర్లోవొళ్ళు సరింగ పీర్లపండుగులో సావుసేనుఆడతామంటే మేమెట్ల వొప్పుకుంటామండ్లే అంటాని రెండు యేండ్లు కిందునుంచి పెద్దరంకే జరుగుతాండాది పీర్లపండుగ సంగితిమింద. ఇప్పటికీ పీర్లు పండగ వొచ్చేద్నుంటే మాకీ బాయొల్లుకి వొగిటే రంకు. వాళ్ళు మేము కొట్టుకునేది. పెద్దమునునులు వొచ్చి రాజీసేసేది.

మా మాదిగొళ్ళు తప్పిటి కొట్టము అంటే వొగురంకే. కొట్టినా వొగురంకే. యంత బాగ తప్పిటి కొట్టినా, మాదిగనాకొడుకా ఇట్లేనాలే తప్పిటికొట్టేదని తంతారు. మేము తప్పిటి కొట్టము అంటే.... యెవునికి పుట్టేర్లే మీరు.... మాదిగనాకొడుకులంటే సెప్పలు సెయ్యల్లా, తప్పిటి కొట్టల్లా. తప్పిటి కొట్టుమంటే మేమెట్ల వొప్పుకుంటాము వాయ్... గుద్దులాకి తంతాము యానా కొడుకునన్నా తప్పిటి కొట్టుమంటే అంటాని రంక బెట్టుకొని వూరంత మందిని మా మాదిగ్గేరి మిందికి తోలుకోని వస్తారు.

వాళ్ళు వగులేమి వగులు వూర్లో నాకొడుకులు కతే సూసుకుందాము. రాండ్లే అంటాని మా మాదిగ పెద్దమనుసులు మాలా మాదిగొళ్ళు అందిర్నీ పిలిస్తే మాలొల్లు ..... యెందుకప్పా! పెద్దకులస్తులతోన రంకులు, రామాయనాలు, అంటాని తప్పిచ్చుకునేర. వుండేది పదిండ్లయినా మాదిగ నాకొడుకులు వూరిమిందికే తిరుగుబడుతాండారు. ఈ నాకొడుకుల్ని యట్లా గన్నా అనుకువుకి యేనుకోవళ్ళని యన్ని దినాలు నుంచి వూర్లోవొళ్ళు సూస్కుంట వుండారు.

మావొళ్ళు యేమన్నా సిన్న మొగొళ్ళా! తాగేకి గెంజిల్యాకపాయ్యినా నా లంజికి వొగ బులాకు అంటాండారు. పట్టుమని పదిమంది మొగొళ్ళన్నా లేరు. అయితే నేమి వూర్లో వుండే అన్నికులాలొల్లుని పారాడిచ్చి తంతామంటాని మొండికేసుకోని మాట్లాడుతాండారు.

ఇక్కడదిక్క వుసేనుసావువొళ్ళు

పీర్లగుడిముందర, అక్కడదిక్కు లాలుసావువొళ్ళు పీర్లగుడిముందుర రవురవుమంటాని అలాయిగుంతమంట మండతాండాది. ఈ యేడు మొక్కుబళ్ళుయక్కువయ్యేవ. పెద్దపెద్ద యాప్నాల్లన్నీ నరుక్కొచ్చేరఅలాయి గుంతులాకి యేసేకి. వొగొగు తడువు కట్టేసి నూనిపోసి మంటలేపినట్లల్లా సావుసేను ఆడేవొళ్ళుకి వూపు వొచ్చిడిస్తాది. ఆయప్పగార్లు అడ్డములాయ్యకుండ అరునుకంట ఆడేతలకాల తప్పిటికొట్టే మాదిగొళ్ళు తిప్పులు యాడబన్నా పోవు. తప్పిటి కొట్టీకొట్టీ బటుకునేళ్ళు పగిలిపాయ్యిరగుతుము కారుతుంటే యేళ్ళుకి బట్లు సుట్టుకోని నొప్పి కనబడుకుండ గుడ్డికయివుకి వడేతట్ల బట్టీసరాయితాగి సచ్చేసావుకి తప్పిటికొడుతారు. సముచ్చరుము పాడుగున సావు తినీన సగితినంత ఈ పీర్లు పండుగులో సావుసేను తప్పిటికొట్టేకి సరిపాయిడిస అంటాని మా వులిగెమ్మ అవ్వ వొగిటే యేడువు యేడుసుకంట, ఇసువురప్ప అన్నకి పొద్దున లెయ్యిల్యాక పొండుకునింటే పాయ్యిమింద పెంచుపెట్టి తడిబట్టతో కాపుతుంటే మాగేర్లో వొళ్ళంతా సూళ్ళాక సచ్చిపాయ్యే వొళ్ళుము.

వుసేనుసావువొళ్ళు పీర్లగుడితుక్క పాయ్యేవొళ్ళు వుసేనుసావు పీర్లగుడితుక్క పోతాండారు. లాలుసావువొళ్ళు పీర్లగుడితుక్కు పాయ్యేవొళ్ళు లాలుసావువొళ్ళు పీర్లు గుడితుక్కు పోతాండారు. బజార్లోని పాతురుగడ్లుకాడ నిలబడి అన్ని గుంపుల్ని సూస్తుండాను. నాకి యా గుడితుక్క పొవ్వళ్ళో అర్తుము గాక కంపుము వట్టిడిసేద. కొడుపులోనేమో సులుక్కు సులుక్కు అంటాండాది. యప్పుడో మద్దేనుముకాడ సేనుతాకి కట్టుకోనిపాయ్యిన జొన్న నంగిటి యెల్లిపాయి మెరప్పాడి ఇంతతినింటే అది ఇయ్యాలదాక యట్లపనిసేస్తాది సెప్పండప్పా. ఇంటికి పాయ్యి బూతిందామంటే మాయమ్మ సేతికిగీన సిక్కేన్నంటే, నన్నిసింతపొండు సార్నీల్లు సేస్తాది. యట్లాగన్నా ఈ పొద్దురేతిరికి మాయమ్మకంటికి పడుకపోతే పొద్దునతలకాల క్వాప్ముసల్లారి పాయ్యి "సేనితాకి పోదురారేయ్ బాన్నాబట్టా!' ' అంటాని సద్ది కట్టిస్తాది.

గుంపులు గుంపులు ఆడొళ్ళు అంతా సావుసేను నూసేకి పీర్లగుడితుక్క పోతాండారు. త్యల్లవార్లు సలికి సావుసేను సూడళ్ళకదా. సావుసేను ఆడేమొగొళ్ళు కమి, వొగు తుక్కు అలాయిగుంతులోని మంట తగులుతుంటాది. ఇంగోతుక్కు సముటుపట్టేతట్ల యెగురు తాంటారు. మొగొళ్ళుకి ఇంక సలి కనబడుదు. ఆడొళ్ళు అందురు గుంపులు గుంపులు కుసోని యెగిరే మొగొళ్ళుని నూడళ్ళకదా. సలిసంపేస్తాంటే రొగ్గలు, బంతులు, సీరబట్లు, కొంగులు కవ్వకోని గుడినుట్టార యాడసొందుదొరికితే ఆడ కుసోనిసూస్తారు. నసిపాడితిక్కేవొళ్ళు, ఆకొక్కుయేసుకునేవొళ్ళు తుపుక్కు తుపుక్కు మంటాని వుముస్తుంటే ఆ గుంపులో యెవురుమిందికివడతాందో యెవురిమిందికిలేదో ఆ పీర్లుదేవునికే యెరిక. మొగొళ్ళు రొవుంత అట్లా సందిడిస్తేసాలు వొయినులోవున్న ఆడపిల్లాల్లు అందురు లేనిడిసి అలాయిగుంతుమింద వుండే గడ్డమింద పాట్లుపాడకంట గంగురాటుము తిరిగినట్ల రవ్వారవ్వా పారిడిస్తారు. ఆ వొగిసిపిల్లాల్లు సీర్లు, లంగాలు యగబెట్టుకొని కొంగులు నడుముకి బిగనుట్టుకోని అలాయిగుంతునుట్టు పాట్లుపాడకంట వురుకుతుంటే ఇంగ సూడండప్పా సెప్పేకి సాతకానేకాదు. మొగొళ్ళందురు అల్లాడే ఆడిపిల్లాల్లు సొండ్లుతుక్క మాకాళ్ళువొరుకు సీరల్యాకుండ కనబడే సరీరముతుక్క సూసి సూసి జొళ్ళు కారుసుకుంట నిలువుగండ్లుకి యేసుకోని నిలబడిడిస్తారు. యాయప్పకన్నా యాయమ్మకన్న సొమ్మందుము వుండాదనుకో మొబ్బులోన రొవుంత సాటు దొరికితేసాలు గ్వాడుమొరుక్కిపాయ్యి ఇంగ యేమేమి సేస్కుంటారో యేమొ అల్లాపీరుకే తెలల్లా. అట్లాదాన్కేనేమో పీర్లవండగ అనేతలకాల యట్లావొళ్ళుకి యక్కుల్లేని సొంతోసుము వొచ్చిడిస్తాది.

నేను నూన్కంటే వుండాను. పాయ్యేవొళ్ళు కనవల్లా. యేమొల్యా... ముందుగాలుగ లాలుసావొళ్ళు పీర్లుగుడితాకి పాయ్యి ఆడ నూస్కొని, ఆడ ల్యాకపోతే వుసేనుసావు వొళ్ళు పీర్లు గుడితాకి పోదామంటాని పాతురుగడ్లుతా నుంచి యలబారిడిస్తి.

నబీసావు వొళ్ళు వోట్లు దాటి సాలెంజొళ్ళు ఇంటిముందురు యెల్లి ఇంగా లాలుసావొళ్ళుగుడిముందికి పాయ్యేకన్నాలేదు వూర్లో పిల్లనాకొడుకులు గుంపు నన్ని సుట్టుకునిడిస.

యేమలే మాదిగ నా లంజకొడుకా... పీర్లగుడితాకి వొచ్చే మొగోడయ్యేవునా. నిరుడు మీ వొళ్ళుని పారాడిచ్చి పారాడిచ్చి తన్నింది మరిసిపాయ్యేర్నా - అంటానాని అక్కుడొకుడు ఇక్కుడొకుడు యక్కడబడితేఅక్కడ ఇగ్గేనా కొడుకులు ఇగ్గుతుంటే తొన్నేనాకొడుకులు తొంతుంటే తిట్టేనాకొడుకులు తిడుతుంటే నాకి ఇంగ యక్కల్లేని కోప్కువొచ్చేద. ఇంగ యేమన్నా గాండ్లే అంటాని, అయ్యిన రొంకు అయ్యేదనుకోని యట్లబడితే అట్లా రెండుసేతులుని ఇసురుకంట అంతమందిని తిప్పలాడిస్తాండాను. ఆ నాయండ్లు తన్నా నేనూ తన్నా. అనా కొడుకులు అంతమంది వుండారు.

మా మాదిగొళ్ళుమ అయితే తప్పిటికి నాకొడుకులు మీకేంటికిలే సావుసేను. లంజలికి పారేసి దుడ్లు పారేస్తాండాము. తప్పిటి కొట్టండ్లే. అంతేగా వూర్లోవొళ్ళు నరింగ వీర్లువండుగులో సావుసే ఆడతామంటే మేమెట్ల వొప్పుకుంటామండ్లే అంటాని రే యేండ్లు కిందుమంచి పెద్దరంకే జరుగుతాండ పీర్లపండుగసంగితిమింద. ఇప్పటికీపీర్లువండగవొచ్చేద్ద మాకీబాయెల్లుకి వొగిటోరంకు. వాళ్ళుమేముకొట్టుకుని పెద్దమునుసులు వొచ్చి రాజీసేనేది.

నేను వొగిన్నే వుండాను. వొగుడే ఇంత మందిని తిప్పలాడిస్తాండాడు కదా అంటాని ఆనా కొడుకులికి రాసుమొచ్చిడిసేద. వొగొగుడు యెగిరెగిరి తొంతుంటే నాకి యాడ తగులుతాందో నాకేతెల్దు. నేనేమొ ఆయేట్లు తప్పించ్చుకునేకి పారాడుతానే దొరికినోన్ని దొరికినట్ల డొక్కుల్లాకి గుద్దిడిస్తాండాను. వొగురు ఇద్దురు పిల్లునాయండ్లుని సావుగుద్దులు గుద్దేతలకాల మిగిలిన నాయాండ్లు మిడుదేలిడిసి సేతికి యేడిది దొరికితే దాంతో నిన్ని కొడతాండారు.

నీయమ్మ మాదిగనా కొడుకా పీర్లుగుడితాకి వొచ్చిందికాక పెద్దకులుమొల్లు అనేది కూడ నూడుకుండ మమ్ముల్నే కొడతావాలే - అంటాని నానరింగ సదివే బాయెల్లు అయివ్వ జయరాములు అయివారు కొడుకు, వాళ్ళున్న పదో తరగతి సదివే బాస్కారుగాడు నన్ని సందులు కేసుకోని కరుసుకోని డొక్కులు డొక్కులు గుద్దుతుంటే వోయమ్మో..... వోయప్పో... అంటాని అరిసిందే అరుస్తాండాను. ఇడిపిచ్చే నా కొడుకు వొగుడన్నా కనపల్లా.

అలాయిగుంతులోమంట మిద్దెత్త మిద్దెత్తు లేసి పడతాంటే మొబ్బుల్లో మిద్దిలు మింద ముసుగులేసుకోని కుసినిన ఆడొళ్ళు పీర్లుదేవుని తుక్కు, సావుసేను ఆడేవొళ్ళతుక్కు సూస్తుండారు కాని నా తుక్కు సూన్నే నూల్లేదు.

వూరెత్తుకోనిపాం య్, యేడూర్లుకి ఇనిపిచ్చేతట్ల సచ్చేసావుకి తలకాయి వొంచుకోని కొమ్ము కర్రన్న, వులిగమ్మకొడుకు ఇసువురప్పఅన్న, తత్తర్రి గుడ్డి ఆయప్ప, తప్పిటి కొట్టే రంగన్న తప్పిట్లు కొడుతాండరు. "సావుసేను దూలేయ్... సావుసేను దూలేయ్...

అల్లేసావు ఆవో ఆవో... పీరుసావు పీరుపీరు.... సావుసేన్ దూలేయ్.. సావుసేన్ దూలేయ్" - అంటాని గుంపులు గుంపులు సావుసేను ఆడతాండారు. వొడ్డేవొళ్ళు, కుమ్మరొళ్ళు, బలిజేవొళ్ళు, పింజిరొళ్ళు ఇంగా యేరే యేరే కులాలొళ్లు అంతా గుంపులు గుంపులు సావుసేని ఆడతానే వుండారు.

మా ఇస్కూల్లో నదివేవోడు నేసే ఈరాసామి గాడు ... వొలేయ్.... మాదిగ నాకొడుకా... బల్లో అట్టే మమ్ముల్ని యేడిపిస్తాండావు. మడి మా పీర్లుగుడితాకివొచ్చి మాతోకలిసి సావుసేను ఆడతావేమలే... మీ మాదిగనా కొడుకులికి యేలుబెట్టేకి సొందుఇస్తే కాలేపెట్టిడిస్తారు. మిమ్ముల్ని యాడబెట్టే నాకొడుకుల్ని ఆడే పెట్టల్లలేయ్... ఇంగేమి సూస్తారు యెయ్యండ్లే యెయ్యండి ఈ మాదిగ నాకొడుకుని అంటాని సేతులో వుండే సలకాలు కాముతో సప్పరిచ్చి నా పణమింద కొట్టేతలకాల బుర్రుపగిలిడిస. రగురగండ్లము రగుతుము నిమ్మిడిన. వల్లల్లాల్లల్లని... నేను పెద్దనోటికియేనుకోని అరనకంట నోరుకొట్టుకునే తలకాల ఆనాకొడుకులు అందురు నన్ని ఇడిసిపెట్టిడిసి యక్కుడాడుఅక్కడ పారిడిసిరి. మగుముమిందునుంచి నత్రుకారు తుంటే అక్కడా ఇక్కడ సూసి సాలంజొళ్ళు ఇంటి మోటుకుండే కట్టతాకి పాయ్యి గోడుకు పెట్టిన సేతిలావు రాయి తీసుకోని తిరిగి సూసేతలకాల దిక్కులు కొకుడు పారిపోతుండారు. యెవుని మిందికి రాయి యెయ్యల్ల. యెవున్నో వొగిన్ని బర్రు పగులు గొట్టల్లని సూస్తాండాను.

నా ముందేయెల్లి బాయిఅనుమంతు కొడుకు పారిపాయ్యి అల్లీపీరొళ్లు ఇంటి ముందు జలాట్లో దాబెట్టుకునిడిస.

నీయమ్మ మ్లిండ్లుక్కుబుట్టిన్నా కొడకా దొరికిడిస్తివి కదా అనుకొని సప్పిడి కాకుండ పాయ్యి జలారు సాట్ల దాపుకి కాసుకోని నిలబడిడిస్తిని.

మంచి సగురుపాద్దు అయ్యిడి సేద. రవ్వారవ్వా రాయి కరిగే యాల. అలాయిగుంతులో మంట దగా అంటే కనబడతాండాది. ల్యాకపోతేల్యా. కండ్లు పొడుసుకున్నా కనపన్నట్లా మొబ్బు. యంతసేపు లోపులదాబెట్టుకుంటావో దాబెట్టుకోవాయ్ బాయతినీ... బయిటికి రాక పోతావా... నా కొడకా నిన్ని వొగేటన్నా యేసుకోక పోతానా అంటాని సేతులో రాయితో జలాటు సాట్నే నిలబడిడిసేన.

పట్నుమొల్లు స్నానాలు సేసే రూము గదంటారే - అట్లాదే మా వూర్లల్లో యదులెత్తు రాళ్ళుతో కట్టిన ఆడొళ్ళు "నీళ్ళు పోసుకునే" (తానుము. యేంటికంటే అక్కడుతుక్కు ఆంధ్రావొళ్ళుకి నీళ్ళు పోసుకోవడుమంటే, కానుపు అయ్యేద్దని అర్తుమంట గదండప్పా) పై కప్పు, వాకిలి లేని పందులు గూడట్లా దాన్నే జలారు అంటారు. జలారు మద్దిలో కుసునేకి వొగు రాయి యేసుకోని దానిమిందకుసోని ఇప్పేసినసీర్ని వాకిలికి అడ్డముయేసుకోని నీళ్ళు పోసుకుంటారు. దాంట్లో నీళ్ళు యక్కిడికి పొయ్యేకిల్యాక అదింతుట్లోనే ఆగింటాయి. ఆ గ్వాల్లోనే నీళ్ళన్ని ఆరన్న పావ్వళ్ళ లేదంటే రాళ్ళుకిందయెల్లి బయటకన్నా పావ్వళ్ళ. ఆ నీటి సలువుకి పురుగు పుట్రా సేరుతుంటాయి. అప్పుడప్పుడు నీళ్ళు పోసుకునే ఆడొళ్ళు ఆ పురుగా పుట్రుని సూసి అదిరిపడి క్యాకులేసిడిస్తే మొగొళ్ళు పాయ్యి సంపేస్తాంటారు. యెవుడన్నా మిండ్లు కుబుట్టిన్నాయాండ్లు మిద్దిలు మిందికియెక్కి ఆడొళ్ళు నీళ్ళుపోసుకునేది సూస్తాంటారు. అదిగీన ఆడొళ్ళు సూసేర్నంటే పెద్ద రంకులే అయితాయి. ఇంగేమన్నా అంటే... అంత మీ ఆడవుట్టిని బెమ్మ దేవుడు కూడ సూడుకుండ వుండల్లంటే సిలుకులు మ్యాడి కట్టిచ్చుకొని పెట్టు కోండప్పా - అంటాని అడ్డము తొడ్డము ల్యాకుండ మాట్లాడుతాంటారు మతి తప్పిన్నా కొడుకులు.

జలాటు బక్కులోవుండే కప్ప దబిక్కిన యెగిరి మిందపడినట్లుండాది.

వొక్కుసారి అబ్బిరిచ్చుకోని జలాట్లోనుంచి బయటికివొచ్చిడిస బాయి అనుమంతు కొడుకు.

కాసుకోని వుండానుకదా!

నీయమ్మ నాకొడకా... అంతమంది కలిసి నన్ని బుర్రుపగులుగొడుతారేమలే... సూస్కో నాతడాకా అంటాని సేతులోరాయి తీసుకోని సప్పరిచ్చి మగుముమింద గుద్దిడిస్తి.

బాయిఅనుమంతు కొడుక్కి యాడతగిలేద్నో, యంత బర్రుపగిలేద్నో, రాయి సేతులోనే వట్టుకోని యెనిక్కి తిరిగిసూడుకోకుండ మాదిగ్గేరితుక్క దవుడు తీసిడిస్తిని.

మాదిగ్గేరి మోట్లోకి పాయ్యిడిసేన. ఆయాసము యెక్కేతట్ల పారి!

వుసేనుసావు పీర్లుగుడి తుక్కునుంచి పట్టండ్లే పారండ్లే పట్టుకోండ్లే, కొట్టండ్లే, యెయ్యండ్లే దంచండ్లే, సంపండ్లే అంటాని గుంపులు గుంపులు మనుసులు అయుదాలు పట్టుకోని వురికి వురికి వొస్తాండారు.

అయ్యి పాయ్యిడిసేద. రంకు బడేద్నంటే ఇంగ ఆగేదే లేదు. వూరంత మంది మాదిగ్గేరి మింద పడేర్నంటే ఇంగ వొగ మాదిగోడుగూడ మిగుల్నుర్రా అనకంట దొమ్మెక్కేతట్ల పారి పాయ్యి కొమ్ము కర్రెన్నొళ్ళు ఇంటికాడ గుంపులు గుంపులు నిలబడిన ఆడొళ్ళు దాపుకి పాయ్యి ఆగిడిస్తి. మొబ్బులోన వొగురు మొగాలు వొగురికి కనపన్నే కనపడువు.

ఈ మాదిగి నాబట్టుకి అడ్డము పెడ్డముల్యాదు. సిన్నా పెద్దా బేదముల్యాదు. వూర్లో వొళ్ళు సరింగ పీర్లు గుడికాడ సావుసేను ఆడతారంట. మాదిగోడు మంచోడు కదాని మంచుము యెక్కిస్తే మంచమల్లా పియ్యసేసేన్నంట. యేమొల్యా పోతేపోనీ అనుకుంటే దినదినానికి మాదిగ నాయాండ్లు వగులే యక్కువయ్యి పోతాండాది. వొగొగున్ని అడ్డముపెట్టి నరికితే అప్పుడు తెలుస్తాది. అంటాని బాయొళ్ళు ఆడొళ్ళు మాదిగ్గేరి మోట్లోవుండే కొమ్ము కర్రెన్నొళ్ళు ఇంటికాడ నిలబడి మాట్లాడుకొంటాండారు. నన్ని గుర్తుపట్నట్టు లేరు. కొమ్ముకర్రెన్నొళ్ళు ఇంట్లోకి పోదామంటే వాళ్ళు వాకిలి యేసుకునేర. సప్పిడి కాకుండ మొబ్బులోనే సవురమ్మ గుడి దాటి ఈడిగి రంగయ్యొళ్ళు ఇంటి మోట్లోకి పాయ్యిడిసి సూస్తిని కదా...

అంటండ్లేయ్....మాదిగ నా కొడుకుల్ని..... ఇడిసి పెట్టద్దండ్లే... ఈపొద్దు యెవున్నన్న వొగిన్నన్న సంపుకుపోతే ఆనా కొడుకులికి బుద్ధిరాదు. ల్యాకపోతే మనుము మాదిగ నాయాండ్లికి పుట్టినట్లే - అంటాని యెరిసామిగుట్టు తుక్క అరసుకంట బాయొళ్ళు వూర్లో వొళ్ళు అంటతాంటే మా వొళ్ళంతా సేన్లుమిందవడి వెలిగేలి తుక్క పారిపోతాండారు. మా వొళ్ళు ముందురు పారుతాంటే బాయొళ్ళు యనక తరుముతాంటే కురుచేత్రుము ఆట్లక్క వుండాది.

ఆ అర్ధరేతిరికాడ మాదిగొళ్ళు యాటికి పారిపోతారో బాయొళ్ళు యంటబడి యేమి సెయ్యల్ల అనుకునేర్నో ఆ పరమాతుమునికే తెలల్ల.

ఈడిగి రంగయ్యొళ్ళు ఇంటిమోట్లో నుంచి యెనిక్కితిరిగి మాదిగ్గేర్లోకి సూస్తిని కదా...

అన్నిండ్లువాకెండ్లు యేసి గెడిపెట్టి వుండాయి. సీము సిటుక్కుమన్నా ఇనపడ తాండాది. మాదిగ్గేరంత జపారు మంటాండాది. ఇండ్లుల్లో దీపాలు కూడ ఆర్పేసిడిసేర. ఇంట్లో దీప్కు కనబడితే మనసులు వుండారనుకోని వొచ్చి యక్కడకొట్టి నంవుతారోనని. గాడాందుకారములో మా ఇంటికే పోదాము అనుకునేన గాని ఈ యేసుకుములో మాయమ్మ నన్ని సూసేద్నంటే....

"నీగ్గలేన్నాబట్టా ! బుర్రు పగులుగొట్టిచ్చుకోని వొచ్చేవునే సిగ్గులేదేమిరే

బాడోడా.... తన్నులు తినేకి.....తన్నన్న తన్నల్లా ల్యాకపోతే తన్నిచ్చుకోకుండ పారన్నరావళ్ళ. నలుగుర్ని తన్నొచ్చినోడు మొగోడ్రే" అంటాని తిడతాది. అనులే మాయమ్మ వరమ రాచ్చనట్లాది. ల్యాకపోతే వూరంతమంది దీపాలుఆర్పుకోని వాకెండ్లుయేనుకోని గెడిపెట్టుకోని వూరిరి ఇడుకోకుండ బయంగబయంగ వుంటే; మాయమ్మ దీప్ము ఆర్పుకోకుండ ఇంటి ముందుర నిలబడి....ఈవూరు నాబట్టుకి యప్పుడు పోయ్యేకాలుము వొస్తాదో... ఈండ్లు వొంసిము పాడయ్యి నిసంత్రుము అయ్యిపోను మాటెల్లే తలకాల మా మాదిగ్గేరి మిందికి కాలెత్తుకోని వొస్తారు. ఇంగ్యంత కాలుము ఇట్లా పారిపోతారు... తిరగబడి సంపన్న సంపండ్లే ల్యాకపోతే సచ్చన్నపాండీ పీడ ఇరుగుడు అయితాది.... ఇట్లా యాడిదికి వొగునాడు పారాట యెల్లేది యేమని యంత సెప్పినా యక్కడ దప్పిన్నా బట్టుకి రాసుమేరాదు. అగున్నా బట్టు వూరుకేనన్న వుండుకోకుండ సావుసేను ఆడొద్దనేరని వొగుర్ని ద్దుర్ని తన్ని పారిపోకుపోతే యెవున్నన్న వొగున్ని సంపేసేదే ! ఇంగొగుడు ముందుకి రాడు కదా...అంటాని ఇంటి ముందుర నిలబడి పెద్ద నోటికి యేసుకోని అరస్తాండాది మాయమ్మ.

బ్యల్దాన సినిరప్ప తాత మాయాప్పాను కట్టమోటు కింద అనుక్కోని... "ఓ ప్లేయ్... నరనక్కా.... ఇంట్లోకి పోప్లేయ్.....వూర్లో నాయాండ్లు ఆడమనిసి అనికూడ సూడుకుండ కొట్నాకొడుతారు. ఈ పాద్దు మనొళ్ళే బాయినా కొడుకుల్ని బాగ కొట్టేర్నంటల్యా. సానమంది వూర్లో వొళ్ళుకి పెద్ద పెద్ద ద్యబ్బులు తగిలేవునంటల్యా. ల్యాకపోతే వూర్లో వుండే మిగితా కులాలొల్లు అందురు యేకుమయ్యి మాదిగొళ్ళుని ఇడిసిపెడితే అందిర్నీ తంతారని, వాళ్ళంత కలిసి మనొళ్ళు మిందికి వొచ్చేర. అంత మందిని మనొళ్ళు యట్ల కొడుతారు సెప్పమ్మా ! యట్లా పాలేగాడన్నా వొగొన్ని వొగొగుడయితే నూను కుంటాడు. నూరారుమంది వూరిజనుము పదిండ్లు మాదిగొళ్ళు మింద ప్రతాపుము సూపిచ్చేకి వొస్తే ఇంగేమిసేస్తారు సెప్పమ్మా, ఇంగ యెవురన్నా కాని.....పో ప్లేయ్.....లోపులికి పోరద - అంటాని సినిరప్ప తాత యంత సెప్పినా మాయమ్మ ఇనిపిచ్చుకోకుండ ఇంటిముందు అట్లేనిలబడి వుండాది.

బ్యల్దాన సినిరప్ప తాత మడసనంగ మాయమ్మని ఇంట్లాకిపంపిచ్చి బయటవాకిలేసి నిలకపెట్టి వాళ్ళుఇంట్లోకి పాయ్యి దాబెట్టుకునేడ.

నాకి యక్కడ పావ్వల్లో అంతుసిక్కులా. ఈ యాలకాడ నన్నియేమి అనుకుండ ఇంట్లోకి పిలుసుకోని రగుతుము తూడిసి నెత్తికికట్టకట్టి బూపెట్టి పాండుకునేకి జోగాఇచ్చే వొళ్ళు యెవుర్రా... అనుకోని సింతసేనుకంట వుండాను. అయినా ఇట్లా టెయిములో యెవురు ఇంటితాకిపాయ్యి వాకిలితెరుమంటే వూర్లోవొళ్ళు అనుకోని వాకెండ్లు తెర్నే తెర్రు. యేమి సెయ్యల్లప్పా అనకంట సవురమ్మ గుడితాకి పోదాము అనుకుంటుంటే ఇసువురక్కొళ్ళు ఇల్లు గురుతుకి వొచ్చిడిస. యెవురన్నా యేమన్నా అనుకున్నీ అనిడిసి ఇసువురక్కొళ్ళు ఇంటి తాకి పాయ్యిడిస్తిని.

సప్పిడి సెయ్యికుండ మట్టసనంగా కెంచమ్మఅవ్వొళ్ళు ఇంటితాకిపాయ్యి సందులో నుంచి ఇసువురక్కొళ్ళు ఇంటిమోటులోకి పాయ్యి వాకిలి సాందులోనుంచి...వొక్యా...ఓ క్యాయ్ - అంటాని ఇసువురక్క వాళ్ళ అమ్మని మెల్లిగ యెవురికి ఇనపడుకుండ పిలిసిడిస్తి.

ఇంట్లోదీప్ములేదు. అంతా మొబ్బు మొబ్బు వుండాది. నిజ్జంగానే ఇంట్లో యెవురు లేరేమోనని బీగుముయేసి పాయ్యేర్నేమొనని సిలకపట్టుకోని సూస్తిని కదా బీగుము యేసి లేరు. లోవులువక్క గెడిపెట్టుకోని నప్పిడికాకున్నట్లుండారని తెలిసిపాయ. వాకిలిసాందులో నుంచి వొగుకన్నుపెట్టి లోపలికి మడసనంగా సూస్తిని కదా ఇసువురక్కొళ్ళుమ్మ వాకిలి మ్యార్నేకుసోని సేతిలో యరుకులు కొడివిలి పట్టుకోని వుండాది.

వాయమ్మో.... నందులో నుంచి సెయ్యిపెట్టి గెడి తీసింట్నా నా సెయ్యి రెండు తనుకులయ్యేతట్ల ఇసువురక్క వాళ్ళమ్మ నరికి వుండేది. ఈ పాద్దు యెవురు మొగుము సూసేన్నో బతికి పాయ్యేన్రా...అనుకొని

వొక్కేయ్....నేను.....నుందు రాజు గాన్ని....రొవుంత వాకిలి తెరిక్కేయ్ - అంటాని గొంతు ఇనపడేతట్ల పిలిసి బంగు పాతిని.

ఆయమ్మ నాగొంతు గురుతు బట్టి వాకిలి తీసేకి అక్కడా ఇక్కడా సూసి సేతిలో కొడివిలి కిందికి పెట్టేద.

యేమరే లంజనాబట్టా ! ఇయ్యాల కాడ వొచ్చేవ అంటాని, బిరీన లోపిలికిరా - అని లోపులికి పిలిసి వాకిలేసి గెడి పెట్టిడిస.

లాలుసావు పీర్లగుడికాడ వూర్లో పిల్లనాయాండ్లు నన్నివట్టుకోని బుర్రుపగులుగొట్టిడి సేర - అంటాని జరిగిన కతంతా సెప్పిడిస్తిని.

వొసేనీ యాడో..... యేమి పాయ్యేకాలుము వొచ్చేద. ఇట్లా పాపిస్టు పన్లు సేన్తుండారు ఈ వూరు నా బట్లు.... యేమనా....నిన్నే.....అగ్గిపెట్టి ఇట్లీ....ల్యాకపోతే, అక్కుడే ఆ యడుము సెయ్యి తుక్క పాయ్యిగడ్డమింద దీప్ము వుండాది సూడి. అగ్గిపుల్లుగీసి దీప్మంటిచ్చి వొత్తి తగ్గీ అంటాని ఇనువురక్కొళ్ళు వళమ్మ అనే తలకాల యర్రసుంకన్న మామ అగ్గిపుల్ల గీసిడిస.

అగ్గిపుల్ల గీసేతలకాల కరెంటు లెయిటు యేసినట్ల ఇల్లంత కనపడిడిస. అప్పుడు సూస్తిని కదా....నాకి బుర్రుపగిలి రగుతుముకారుతున్నిన సంగతిగాని, నెత్తంత పోటెక్కి నొప్పి నొప్పిగుండే సంగతిగాని యక్కడపోయ్యేద్నోకదా... నాకి వొగిటే నగువు వొచ్చిడిసేద.

యర్రసుంకన్నమామ గాది యెనిక్కి దాబెట్టుకోని కుసినిడిసేడ. ఇసువురక్క రెండు సేతులునిండ కారుముపొడి పట్టుకోని కుసునేద. వాళమ్మ యెరుకలికొడివిలి పట్టుకోని పక్కులో రాకిలిబండ పెట్టుకోని వాకిలికి అవుతులుదిక్క కుసునేద, వాకిలేసుకోని. మొగొళ్ళుని యెతుక్కుంట వూర్లోవొళ్ళు వొస్తే, వాళ్ళుగీన ఇంట్లోకి జొరబడిడిస్తే, కండ్లులో కారుము సల్లిడిసి సంపేకి దేరుము సేసి కుసునేర.

సెంబుతో నీళ్ళు తీసుకోని బట్ట తీసుకోని తడిబట్టతో రగుతుము తూడిసి,. బుర్రుపగిలిన కాడ నసిపోడి వొత్తి నెత్తికి కట్టకట్టి నాకి బువ్వపెట్టి పాండుకోమని సేప్పే వొరుకు నాకి వొగిటే నగువు వొస్తుండాది.

నగితే ఇనువురక్కొళ్ళు వాళమ్మ యాడతన్ని బయటికి వంపిస్తాదోనని, ల్యాకల్యాక ఇసువురక్కొళ్ళు వాళ్ళుఇంట్లో పాండుకునే సాన్సు దొరికేద కదాని నగువుని బిగుపట్టుకోని సప్పిడి కాకుండ గెట్టిగ కండ్లు మూసుకునేన.

ఇసువురక్కొళ్ళు వాళ్ళనాయన గాది యెనికిపక్కే పాండుకునేడ. పడసాల్లో మేము ముగ్గురుము పాండుకునేమ. అవుతులుపక్క ఇసువురక్క ఇవుతులుపక్క నేను మద్దిలో ఇసువురక్కొళ్ళ వాళమ్మ పాండుకునేమ.

పాండుకోని రోంచేపు అయ్యినంక ఇసువురక్క ఊ.....అంటాని వూపిరిడిసి అట్లా ఇట్లా నసిలింది.

నాను యప్పుడు నిద్రు పాయ్యేన్నో నాకే తెల్దు.

ఇనువురక్క వాళమ్మ కనువు వూడుసుకంట నన్ని లేపిడిస.

కండ్లు తెరిసి సూస్తినికదా..... అమిలి పాద్దు అయ్యేద!

నన్నడిగితే నేనేమి సెప్తానప్పా !
మద్దికేరి మార్తమ్మ కత సెప్పల్లంటే..... ఆ పిల్ల !
మాదిగొళ్ళు పిల్ల. కర్నూలు జిల్లాలో మద్దికేరి మాదిగ్గేరిలో వుండే
కుంటికాలు యర్రన్న బిడ్డని సెప్పితే సరిపోతాదా?!!

యర్రన్న కుంటోడు యట్లయ్యే డంటే..... క్వామిటొళ్ళు జిన్నాలో పనిసేస్కంట కాలు పోగొట్టుకునేడ అంటాని సెప్పల్ల.

కుంటికాలు యర్రన్నబిడ్డంటే యెవురికి తెలుస్తాది సెప్పండప్పా. ఆయప్ప కంటే మార్తమ్మకే మంచి పేరుండాది.

మంచి పేరు అంటే....

ఆ పిల్ల యేమున్నా ఇందిరమ్మ మనుమురాళ్ళక్క పేపర్లుకి ఎక్కేద్నేమి. యదవనా కొడుకు వొంటి మింద కన్నేసేడని కాపలా కుక్కల్ని పిలిపిచ్చి కరిపిచ్చేకి ఈ మాదిగి పిల్లేమున్నా మారాణీ అనుకునేర్నేమి. మామూలు అంటే మామూలు మనిసి. అందురు మాదిగొళ్ళులక్క మడసనంగా పని సేసుకొని బతికే పిల్ల.

సరేనప్పా ! అన్నీ బాగ్నే వుండాయి.

ఇంతికీ ఆ మద్దికేరి మాదిగ మార్తమ్మ కతేమి అంటే.... *Cut to....*

● ● ● ●

SCENE - I

Press Club
Hyderabad
10-8-1996

మార్తమ్మని మానుబంగుము సేసి సంపేసేర్నని పేపుర్లో సదివి నాను నమ్మల్యాక పోతి. మూడుదినాలు పేపుర్లు ఇదే ఇసియము రాసిందే రాస్తుంటే..... అపద్దాల కోరుపేపుర్లా కొడుకులు అపుడపుడు నిజాలు గూడ రాస్తుంటార్లే అంటాని మా సిరిసిరి మువ్వ ఆయప్ప సెప్పిన మాట గురుతుకి వొచ్చినట్లయ్యి. ఇపుడు యేమి సెయ్యల్లప్పా అంటాని నింత సేను కుంట కునునేన సెంట్రాలుఇనువరిసీటిలోన.

నాకి "సండాల సాటింపు" పుస్తుకుము ఇడదల సేసే కార్యము రేపు లేదు. మర్నాడే వుండాది. మద్దికేరొల్లు నుంచేమొనాకి యా సంగితికి జాబురాలేదు గీబురాలేదు. మద్దికేరి నాయిండ్లికి యంత మేలుజేసేన్నో వానాయిండ్లికే తెలుసు నాకి తెలుసు. యేమన్న జరిగితే ఇది ఇసియుము అని ఆ నాకొడుకులు నాకి ముందు గాలగ తెలుపునే తెలుపురు. అదే నాకిబాద. అన్ని ఇసయాలు నేనే యాడన్న తెలునుకోని వూరికి పాయ్యి "యేమండప్పా....ఇట్ల సేసిడిసేర. నాకి సెప్పింటే ఇయ్యాలతలకాల అజ్జేసి ఇజ్జేసి గొర్మెంటొళ్ళుతో కొట్లాడన్నా మీకి నాయుము సేపిచ్చి వుండేవోణ్ణి" అంటానంటే తప్పయ్యి పాయ్యేదన్నా, ఆ లాయారాయప్ప నేను సూసుకుంటాన్లే అంటాని ఇట్ల సేసిడిసేడ - అంటాని వొగినిమింద వొగుడు సెప్పి తప్పిచుకునేర.

పాయ్యినేడే కదా మద్దికేరి మాదిగినాయిండ్లు ఆరుమందిని వూర్లో వొళ్ళు తలకాయిలు నరికేరని, మాదిగొళ్ళు అందిర్నీ వూరిడిపిచేర్నని వుద్దెమము సేసీ సేసీ అందిర్నీ అడిగి మేలుజేసింది. అంత సేసినా ఇంగన్నా బుద్ధొచ్చి దెరుము తెచ్చుకొని

మడసనంగా కలిసిమెలిసి బతకండ్లే అంటే వాడంటే వీడికి పడుదు. వీడంటే వాడికి పడుదు. ఈ మాదిగ నాయిండ్లు కతులే ఇంతని వూర్లో నాకొడుకులు యాడాదికొకుసారి వూరి కట్టిడిలక్క మాదిగ్గేరి మింద ఇరుసుకు పడతాండారు. ఈ యేడు అడపిల్లని మానుబంగుము సేసి సంపేసేర్నంటే ఇది సిన్ని ఇసిము మేమి కాదు. ఇంత పెద్ది ఇసియము జరిగిందంటే నాకి యట్ల సెప్పంపీకుండ వుంటారు. సెప్పంపిచ్చేకి పురిసెత్తికి ల్యాకపోతే ఇంత జాబన్నా రాసుండేవొళ్ళకదా. సర్లే జరిగిందే నిజమయితే ఆ నాయాండ్లు నాకి సెప్పినంకే సూసుకుందామంటాని నా సండాలపాటింపు పుస్తుకుము అచ్చొత్తిచ్చుకునే పనిమింద బడి తిండీ తిప్పలు ల్యాకుండ తిరగతాండాను అయిదరాబాదులోన.

సరింగ సండాల సాటింపు పుస్తుకుము ఇడదల సేసేనాడే పత్తికొండునుంచి టెలిగారుము వొచ్చేద, సావొప్పగారిఈరన్న నుంచి. జెరిగేదంత జెరిగిపాయ్యేద జెల్దీరమ్మని. ఇక్కిడేమొ మాపుసారికి ప్రెస్సుక్లబ్బులోన సండాల సాటింపు కార్యముండాది. మద్దేనుము కాడేమొ టెలిగారుము వొచ్చేద. ఇపుడు యేమి జెయ్యాల్లో కాలు జేతులు ఆడుకుండ వుండాది. బుక్కార్యము వాయిదా వేద్దామంటేనేమొ టయిము లేదు. సర్లే యట్లయితే అట్లయితాదంటాని వూరికి మూడాములు దూరముండే సంట్రాలు ఇనువరిసిటీ నుంచి "మాదిగ సాయిత్య యేదిక" పిల్లుకాయులు అందిర్నీ తీనుకొని మిగిలిన పెద్దకులాలు పాట్లేగాండ్లుని మాపుసారికాడ బొస్సుకి రమ్మని సెప్పి దావు బట్టిడిస్తిని.

ముగ్గురు నలుగురన్నా వొస్తారో లేదో.... "మాదిగ సాయిత్య యేదికి" పేరు మింద మొదుట సారి కార్యము సేస్తుండామని యదార సేసుకుంట వుంటే, కుసునేకి నిలబడేకి సోటు లేకున్నట్లూసీములు పుట్టులక్క ఇపిరీతంగా మనునులు వొచ్చిడిసేర. ఇదేమి సిత్రమప్పా. నాగప్పగారి సుంద్రాజుగాని పుస్తుకుము ఇడదాలు కార్యముకి ఇసికేస్తే కింద పడనట్లా జనుము వొచ్చేర. పెద్ద పెద్ద కవులు సబులుకి రానట్లా వొళ్ళందురు వొచ్చేరంటాని మగుమయి నోళ్ళు మగుమయినోళ్ళు మాట్లాడుకొంటుండారు.

"మాదిగ దండోరా" పెద్ద నాయికుడు కిష్ణా మాదిగాయప్పని నండాల సాటింపు ఇడదల కార్యముకి ముక్కి అతితిగా రాప్పా అంటానంటే రానంటే రానని రెండో నాయికుడు కుపాకరు మాదిగాయప్పని పంపిచ్చేద. గొల్లాల్లు పెద్ద మనిసి అయిలయ్య సామి, ఇరుసుము పెద్ద మనిసి నత్తినారాయనప్ప, ఇరుసుము పెద్ద మనిసి నారానిసామి. మాలొల్లు పాట్లేగాండ్లు కలేకూరి పసాదు, కొయ్యి కొటేశ్రాపు, మా యవ్వ మాదిగ పెద్దనరసమ్మ టేజీ మింద కుసోని యెలిగి పోతాండ్రి. కార్యము మద్దిలోన జనుము క్యాకులేసి అరిసే తలకాల నిన్ని టేజిమిందికి పిలిసిడిసిరి.

కుపాకరు మాదిగాయప్ప మాట్లాడుకుంటా.... ఈ మాదిగ సాయిత్తిము అంతా మా మాదిగ దండోరాలోనిదే అనిడిస. అయిలయ్య సామేమో ఇది మాదిగొళ్ళ పెద్ద వండగ అనిడిస. ఇంగా వున్నినోళ్ళంతా యేమేమ్మొ మాట్లాడిసి నన్ని అట్లాకవి ఇట్లాకవి అంటాని పొగిడిందే పొగిడిడిసిరి. నా మననంతేమొ మద్దికేరి మార్తమ్మ పెయినే వుండాది. కడాకి నన్నీ మాట్లాడమని పిలిసిడిస నబుకి అద్దెచ్చుడుగా వున్నీన కుపాకరు మాదిగాయప్ప. యేమి మాట్లాడల్ల సెప్పండప్పా!.....అంటాని మొదులు పెట్టిడిస్తిని.

నేనేమి మాట్లాల్లేను. నన్ని సెమించండి. నేనేమి మాట్లాల్లేని స్తితిలో వుండాను. నిజంగా సెప్పల్లంటే ఇపొద్దు దుర్దినుము. నేను ఇట్లంటే మీ అందిరికి కోప్మురావొచ్చు. బాద కలుగొచ్చు. మిమ్ముల్నందిర్నీ బాద పెట్నందికి సెమించండి నన్ని. అయినా నిజుము సెప్పక తప్పదు. మద్దికేరిలో మన మాదిగ పిల్లని పట్టపొగులు నట్టినడి వూర్లో ముగ్గురు మొగొళ్ళు కలిసి మానుబంగుము సేసి సంపింటే మనుము ఇక్కడ మాదిగొళ్ళు పండగంటాని సండాల సాటింపు పుస్తుకుము ఇడదల సబని జరువుకుంటా వుండాము కదా ఇది సానా సెమించరాని తప్పని నాను అనుకొంటా వుండాను. అయితే ఈ పొద్దుటి వొరుకు ఈ సంగితి నాకి తెలీక ఈ పొద్దు కార్యము పెట్టుకునేన. జరిగిందేదో జరిగిపొయింది. మనుము అందురుము కలిసి మద్దికేరి మాదిగ మార్తమ్మ ఇసెయమమింద పెద్ద వుద్దెమము సెద్దాముర౦డి. "ఈ సండాల సాటింపు సబని మార్తమ్మ సంతాపు సబ"గా తీరుమానించు కుందామని సెప్పిడిసి కుతికిలోకి వొచ్చిన యేడుపుని ఆపుకుంటు నా వుపన్యానుము ముగిచ్చిడిస్తిని.

మిగిలిన నంగుతులు పిల్లకాయుల్ని సూసుకోమని సెప్పి ఆరేతిరికి రేతిరే మద్దికేరికి అయిద్రాబాదు నుంచి యల్లబారిడిస్తిని.

Cut to....

● ● ● ●

SCENE - II **Madiggeri, Maddhikera.**

సెప్పితే యానాకొడుకు నమ్ముడు.

ఆ పిల్ల మాదిగి జాతిలో యట్లా పుట్టేద్నో యేమోగాని బంగారు లక్క వుంటాది. కొటారు యేసినట్లా ముక్కు. ముట్టుకుంటే మాసిపొయ్యే తట్లా తెల్ల వొన్ని. గుండ్రాయి అట్లా మగుము. గురిగి పువ్వులట్లా కండ్లు. తమేటు పొండ్లు అట్లా పెదువులు. కర్రీతో గీసినట్లా కనుబొమ్మలు. ముడి ఇప్పి జెడేస్తే వీరుదులు దాటి పిక్కల్ని తగిలే తట్లు వుండాని యెంటుకులు. అడుగు తీసి అడుగు యేస్తే నాయమ్మనా తల్లి నేముకంటి బొమ్మలక్క వుంటాది మార్తమ్మ. దేవుడు మతి మరిసిపొయ్యి యా బాపునొళ్ళు కడుపులోనో యెయ్యాల్సింది. పొయ్యి మాదిగొళ్ళు కడుపులో యేసిడిసేడని సూసినోళ్ళంతా అంగులారుస్తుంటారు.

మీరు యేమి సెప్పినా ఇంటారప్పా!

మాయమ్మ తోడు అపద్దము సెప్పను.

మద్దికేరి మాదిగ మార్తమ్మ అంటే కుందునపు బొమ్మ లక్క వుంటాది.

మార్తమ్మ కున్నెమట్లా పిల్ల. నేను సిన్నప్పట్నుంచి సూసిన పిల్ల. వొజ్రము అట్లా కరెట్టయిన మనిసి.

కుంటికాలు యర్రన్నొళ్ళు మూడు తరాలు నుంచి క్వామిటొళ్ళు ఇంట్లో పని సేస్తుండారు. క్వామిటొళ్ళు యర్రన్నొళ్ళుకి యేమిస్తారో, యర్రన్నొళ్ళు క్వామిటొళ్ళు ఇంట్లో యేంటికి పని సేస్తారో తెల్నే తెల్దు.

కుంటికాలు యర్రన్న తాత క్వామిటొళ్ళు ఇంట్లోనేపుట్టి సచ్చిపొయ్యేవొరుకు పని సేసేన్నంట. యర్రన్నొళ్ళు నాయిన మేము సూడంగా వాళ్ళింట్లోనే ఆపనీ ఈపనీ సేసి వాళ్ళు పెట్టిన సద్దిదో బద్దిదో ఇంత బువ్వ దొరికితే సాల్లే అంటాని వాళ్ళింటి వంచనే వుండి క్వామిటొళ్ళు రుణుము తీరునుకోకుండానే సచ్చిపొయ్యేడ. వాళ్ళప్ప మిగిలిచ్చి పొయ్యిన బాకీ కిందికి యర్రన్న క్వామిటొళ్ళు ఇంట్లోనే గాసానికి నిలబడిడిసేడ.

మద్దికేరి నట్టినడిమద్దిలో వుండాది క్వామిటొళ్ళు పిండిజన్నా. ఆ పిండిజన్నాలోనే సెన్నిక్కాయిలు ఆడిచ్చేజిన్నా, క్వర్లు, వొడ్లు, పిండి ఆడిచ్చే మిసుండ్లు అన్నీ వుండాయి. ఆ జిన్నా దెయ్యాలు బంగళాలక్క వుంటాది. యర్రన్న జిన్నాలో కసువూడుసు కోవల్ల. జిన్నాలు ఆడిపియ్యల్ల. యేమ: మిసుండ్లు సెడిపొతే సిన్నిసిన్ని పన్లన్నీ సేసుకొంటా: క్వామిటొళ్ళు యాపారము అంతా

యాపారము ఇనియుములో కట్టుకునీన పెండ్లాముని నమ్ముకురు. కడుపులో పుట్టిన బిడ్డ నన్న నమ్ముకురు. కాని యర్రన్నని నమ్ముకోరు. ముద్దుకూటికోసము పాణము ఇచ్చే తట్లా ఇసువాసంగా యర్రన్న వుండాడు. అట్లా దానికే క్వామిటొళ్ళు జిన్నా అంతిట్నీ యర్రన్న మింద నమ్ముకుముతో ఇడిసిడిసేర.

వొగునాడు....

పిండి జిన్నా పట్టా వూడి పాయ్యిడిసేద. పిండిమిసిని అపుసేసి పట్టాని బిగుస్తుండాడు యర్రన్న. ఆవుతులు పక్క క్వర్లుమిసిన్లో క్వర్లు అయిపాయ్యిడిసేవ. క్వర్లు అయిపాయ్యే తలకాల క్వర్లు మిసుండ్లోకి పాయ్యికిపోతే మిసినిసెడిపోతాది. మిసిని సెడిపోతే సానా దుడ్లు పెట్టి రిపేరన్నా సేపీయ్యల్ల. ల్యాకపోతే కొత్త మిసినన్నా కొనుకొని రావళ్ళ. అట్లుగీనసేస్తే క్వామిటొళ్ళు సావుకార్లు సానా బాద పడుతారు. సావుకార్లుని నొప్పిపెట్టే పనులు యర్రన్న యపుడు సెయిడు.

పిండిజిన్నా పట్టాని బిరిబిరి బిగిచ్చి సెక్రానికి యెక్కిచ్చి మిసిని సిచ్చే సిడిసి; ఆవుతులు పక్కి క్వర్లు మిసిని తుక్క దాటిపాయ్యేకి సూసిడిసేద యర్రన్న. ఆత్రుములోన అదరాబదరా పట్టా బిగిచ్చి సెక్రాలికి యెక్కిచ్చింటే, అది కరెంటు యేసే తలకాల రయ్యిన వొగు తిరుగు తిరిగేకన్నా లేదు. పటామని తెగిపాయ్యి ఇవుతుల్నించి అవుతులికి దాటిపోతున్న యర్రన్న కాలికి తగిలేతలకాల వొగిటే దెబ్బికి కాలు రెండు తనుకులైయ్యిడిసేద. తెగిపాయ్యిన కాలు యెగిరిపాయ్యి వాకిట్లో పడిడిస్తే యర్రన్న పాయ్యి క్వర్రుపాట్లో పడిడిసేడ. రగుతుమంతా జిన్నా నిండ సిమ్మిడిసేద. సూసేకి సాతకానట్లా బెయిమేస్తుండాది. జిన్నాలో వుండే వొళ్ళంతా బయిపడి బయిటికి పారిపాయ్యిడిసేర.

పిండి జిన్నా కొచ్చిన ఆడొళ్ళు పిల్లొల్లు అరుసుకుంట బయిటికి పాయ్యిడిసే తలకాల నీళ్ళు ట్యాంకుతో వుండే మొగొళ్ళందురు పారొచ్చి కరెంటు ఆపుసేసి, సచ్చిపాయ్యి నోనిలక్క మొబ్బొచ్చి పడిపాయ్యిన యర్రన్నని వూపిరి సూసేర. బతికే వుండాడు. క్వామిటొళ్ళు అంగిటి ముందుర కసువు వూడుసుకంట వున్నిన యర్రన్నబిడ్డ మార్తమ్మని వాళ్ళ అన్నొళ్ళుని పిలునుకొచ్చుకోమని సెప్పేతలకాల... ఆ సిమింత పిల్ల లబ్బా లబ్బా నోరుకొట్టుకుంట మాదిగ్గేరి తుక్కుపారిపాయ్యిడిసేద.

యర్రన్న కొడుకులు, పెండ్లాము, పెద్దబిడ్డ, అల్లుడు ఇంగా మాదిగేర్లో వొళ్ళు అందురు క్వామిటొళ్ళు జిన్నాతాకి వొచ్చే తలకాల ఆడ యెవురులేరు.

యేమండప్పా ! మాయవ్వకి దెబ్బతగిలేద్నంట.... యాడండప్పా...అంటాని యర్రన్న కొడుకులు అడగతాండ్రి. క్వామిటొళ్ళు గుంతుకంటికి యేసుకొని పాయ్యేరని అడుండేవొళ్ళు సెప్పేతలకాల ఆట్నించి అట్లే ఇన్కాలు బస్టాండుతాకిపాయ్యి బొన్సు యెక్కిడిసి గుంతుకంటికిపాయ్యిడిసిరి.

ఇవ్వార్లోనే గోర్మెంటు ఆసిపెత్రి పెట్టుకొని గుంతుకంటికి యేంటికి యేసుకొని పాయ్యేర్నప్పా ! అంటాని వొగాయప్ప అడగతాండాడు పంచాయితి ఆపీనుకాడ. గుంతుకంట్లో అయితే మంచి ఆసిపెత్రులు వుండాయిగదా అంద్కని - మరోగాయప్ప సెప్ప తాండాడు. అట్లయితే అది అనంతపురుము జిల్లాకిందికి వొస్తాదికదప్పా. మనిది కర్నూలు జిల్లా కదా! డాకటర్లు యట్ల సేర్పించుకుంటారని అడిగిడిస ఆయప్ప. ఒసెనా యాదో.....నీవు యెద్దువు తద్దువు అట్లావోడు వున్నట్లుండావే. గోర్మెంటు దాంట్లో సేర్పిస్తే కేనయితాది. క్వామిటొళ్ళు యేమన్నా తిక్కనాయాండ్లా. పోలీసొళ్ళుకి దుడ్లు కట్టుకొని పరువేటు ఆస్పత్రిలో సేర్పించి బాగుసేపించి పంపిచ్చిడిస్తారు అంటాని ఇవరంగ సెప్పిడిస ఆవుతులాయప్ప.

పోతే పోన్లేప్పా. మంచి ఆసిపెత్రిలో సేర్పించి పాణము బతికిస్తే సాలు. వూపిరి వుంటే వుప్పు అమ్ముకోని బతకచ్చు. కేసులు గీసులు అంటే యేమొస్తాది. కచ్చేరి సుట్టు తిరిగేకంటే కానికి పాయ్యేది మేలంటారు పెద్దొళ్ళు. యర్రన్నగాని పాణము బతికిస్తే క్వామిటొళ్ళుకి పున్నిమన్నా వొస్తాది అంటాని అంగలారుసుకుంట అడిగిడిస ఇవుతులాయప్ప.

మరదేనప్పా! అడిగే నా కొడుకు ల్యాకపోతే "అమ్మునే నాయాలి అంటారంటా యక్కడ తప్పిన్నాయాండ్లు" - ఎద్దట్లా మనిషి కాలు ఇరిగిపోతే వానికి ఇంత నష్టము గిష్టము కట్టిచ్చేది గాని, ల్యాకపోతే బతికేకి ఇంత యేమన్నా దావు సూపిచ్చేది కాని ల్యాకుండ వొయిద్దిము సేపిస్తే సాల్లే అనుకుంటే ఆ క్వామిటి నా కొడుకులికి యేమన్నా ఆస్తుల్లేవాపాస్తులు లేవా. ఆ యర్రన్నగాడు ఇంటికి పుట్టిన ఎద్దులక్క రేతిరనక పగలనకా కష్టిము సేసి సంపాదించి పెట్టిందే కదా. ఆ క్వామిటొళ్ళుకి ఈ పాద్దు ఇంత ఆస్తి అని సెప్పకునేకి వుండేది. అయినా మనకేమి వొచ్చింది, వదండప్పా అంటాని మాట్లాడుకుంటున్నవూర్లో వాళ్ళంతా ఆట్నించి ఇండ్లికి యల్లబారిడిసిరి.

నెల్లాల్లు ఆసిపెత్రిలో వుండి కుంటికాలుతో ఇంటికొచ్చిడిసయర్రన్న. ఆ పాద్దుట్నుంచి యర్రన్నని కుంటికాలు యర్రన్న అంటాని పిలుస్తుండారు.

కుంటికాలు యర్రన్నకి ఇంత బూమి లేదు. బుట్రు లేదు. యప్పుడో వాళ్ళు తాతులు నాటి పాతిల్లు వుండాది. మిద్ది మిందికి ఇంత పాడు మొన్ను యేసుకునేకి కూడా దుడ్లు లేవని ఆ పాడు బడిన ఇంట్లో అట్లే కాపురము సేస్తుండారు. నాలుగు సినుకులు పడితే సాలు ఇల్లంత పాటుకులు పెట్టిడిస్తాది. సిన్నిసిన్ని వాండ్లుకి అయితే పాటుకులు పడేకాడ తపేల్లు, సెంబులు, గుండాల్లు, డేగిసాలు, పొప్పటుకులు, బద్దిసిప్పలు ఇంగా ఇంట్లో వుండే సత్తులోటాలు, గలాసులు, గిన్నులు, అన్ని పెట్టిడిసి నీళ్ళు బట్టి బయట పోసి ఇల్లు తడుసుకోకుండ సేసుకొని వాన తగ్గినంక పొండుకుంటారు. ఇంగ యేమన్నా పెద్దవాన్లో, నానుపు వాండ్లో, జెడివాండ్లో, తుపాండ్లో పెట్టుకుంటే యెవురువన్నామంచి మిద్దిలు సూసుకొని తట్టాతపేర్లన్ని సర్దుకొని పాయ్యిడిస్తారు. పాయ్యినేడు ఇట్లా తుపాన్లుకే పాతబడిన మిద్ది గనుక గ్వాల్లు నానీ వొగుతుక్కు మిద్దింత కునునుబడిడిసేద. వొగు దూలుము రెండు కంబాండ్లు మిందే సాగుమే సాగుము ఇల్లు మిగిలుండాది. అదింతట్లోనే వాళ్ళు కాపురము సేస్తుండారు. వాకిలి యేసేకి లేదు తీసేకి లేదు. సాగుము వాకిలి కునును బడిడిసేద. యప్పుడు. యెవురోవొగురు ఇంటికాడ కావిలుండాల. ల్యాకపోతే కుక్కులు, పిల్లులు, జొరుబడి సేసి పెట్టుకునిన బువ్వంత తినిపాయ్యిడిస్తాయి. ఇంగేమన్నా వాటుము తప్పిడిస్తే తాగుబోతు నాకొడుకులు తపేలు సెంబులు యెత్తుకొని పాయ్యి అమ్ముకొని సారాయి తాగిడిస్తారు.

యర్రన్నకి వొక్కాలు కుంటిది అయ్యిడిసే తలకాల సంకులో రెండు కట్లు పెట్టుకొని నడిసే కాలుమొచ్చిడిసేద. ఇప్పుడు యేమిపని సెయ్యిలేడు. కాలిరిగి సరీరములోని రగుతుమంత పాయ్యిడిసి ఈ పాద్దోరేపో సచ్చిపాయ్యేవోనిలక్క వుండాడు. పెండ్లాము సాతుగానిది. ఆయమ్మని సేసుకునిన్నాట్నించి కుసోనిబెట్టి సాకిందే కాని ఆయమ్మ ఇంత పనిసేసి సంపాదిచ్చింది యేమిలేదు. యేమన్నా అనే తలకాల అలిగిపాయ్యి వాళ్ళ అమ్మొల్లు ఇంట్లో బార్లు పొండుకుంటాది. ముసిల్ది అయ్యిడిసేద ఆయమ్మకి ఇంతన్నా అరువు లేదు. సేతుకొచ్చిన పిల్ల యాలాపాలా అనుకోకుండ [illegible] వనికంటే వాళ్ళువనికి పాయ్యి

ACC No. 12 4469

A word About
MADIGA SAHITYA VEDIKA- A.P.

Madiga Sahitya Vedika - A.P. is found by a handful of students of Central University - Hyderabad, in the year 1995, most of them are research scholars in Telugu department.

Madigas are the Cablar Community in Andhra Pradesh and other Southern States, from among the untouchables, similar to that of Chamars of North India, Placed at a very low level in the 'Brahmanical Social Order', they were denied Education and all sorts of benefits and kept away from all the developments in the Society, since thousands of years, along with the Sudras in general and Ati-Sudras (Untouchables) in particular. They are the worst hit among the major communities of the present generation.

Madigas who constitute about 55% of total untouchables of A.P. are hardly found in the Bureaucracy, Political Leadership or any other key positions in the society. At least 70% of Madigas are illiterates even after 50 years of Independance. From such a sad and dark atmosphere a ray of hope sparkled from the Central University of Hyderabad, under the abled leadership of Nagappagari Sundar Raju. That is in the shape of Madiga Sahitya Vedika.

In a span of two years, Sahitya Vedika could shape into a movement and started taking its roots into the masses. In contrary to all other literary organisations, M.S.V state Conventions are well attended in thousands Even District and Mandal level Conventions are organised in similar fashion. This shows the commitment and concern these young writers have towards their community from which they happened to come from This have not only being reflected in their writings but also in the activities, Programmes and Life they are living . As a result, slowly Telugu Literature is being freed from the Brahmanical clutches, which was confining the literature only to the most privileged section of the Society, who are selfish and believe in maintaining the Status quo of this rotten society M.S.V. is determined to work for the revolutionary changes in Telugu Literature in its Form and Content.

So far M.S.V has brought out the Literary works such as 'GUNDE DAPPU','CHANDALA CHATIMPU', 'MADIGA CHAITANYAM' (Poetry books) and presently 'MADIGODU' (real life stories) which are already creating a tremendous impact on Telugu Literature and Literary Circles

Production of good literatured emands certain requirements . 1 The writer should come from down the earth. 2 The writer should have Courage and Guts with a Vision and Commitment. 3. Contemporary Socio, Politico, Literary and Cultural movements which could inspire the writters 4 Organisational support with missionary zeal & strong personalities that can take lead and give lead Incidentally - Madiga Sahitya Vedika has an adventage of having support of most of them

'MADIGODU' - the real life stories told by Nagappagari Sunder Raju, which is expected to open a new Chapter in Telugu Literature, is basically about Life , Psychology, Culture and Miseries of Madigas of Rayala seema (Kurnool -Dist) narrated in Kurnool dialect (Kurnool jilla Mandalikam) in which real life Characters are potrayed.

'MADIGODU' is *dedicated to* Konganapalli Netti Kantamma of Konganapalli Village of Ananthapur - Dist , a victim of upper caste arrogancy (by being thrown acid on her face) and this book is *released by* Nadiminti Bodekka a Basiviralu (Jogini or Devadasi from Nemakallu village of kurnool -Dist) in the Second State Convention of Madiga Sahitya Vedika held on 4th Jan'98 at Indira Priyadarshini Auditorium Public Gardens- Hyderabad

In the Second State Convention of M S V along with Literary people all those who ever have contributed to strengthen Madiga Sahitya Vedika irrespective of their Caste Creed and Class are honoured and awarded with **'Dr.B.R.Ambedkar's Gold Medal** and a Certificate of Participation'

In addition - M S V has also realised that no single Cast in India however strongly and organised it be can neither find a solution for there problems nor can change the system [illegible] for their miseries unless the victims of the society (all the exploited castes unite and struggle [illegible] Hence these young Poets and writers of M S V have determined their [illegible]

"Madiga Sahitya Vedika is by Madiga Writers [illegible] Madiga Writers [illegible] Madiga Writers themselves Madiga Sahitya Vedika is for Madiga people and as well as entire Bahujan Samaj".



"నాపాట నేనే పాడుకుంటా

మాదిగ పాట మధురంగా పాడుకుంటా" - అని సానా రొవుసుమింద మాట్లాడి తెలుగు సాయిత్తులో "సెండాల సాటింపు" యేసిన నాగప్పగారి సుంద్రాజుగాడు, ఇరుబై రొమ్మిదేండ్లు కిందుట కర్నూలు జిల్లా "నేమకల్లు" లో మాదిగ రంగుడు పెద్ద నరసక్కకి పుట్నాడు. పెరిగింది మాత్రము "మాదిగొళ్ళు కొట్టాల్లో"నే ల్యాండప్పా!

గుంతకంట్లోన, పత్తికొండులోన, అనంతపురుములోన యస్సల్సీ ఇంట్రుమేటు, డిగిరీలు పుల్లసదివిడిసి అయిద్రాబాదు సెంట్రాలు ఇనువరు సిటీలోన అడుగు పెట్టిడిసి యమ్ముయే, యమ్ఫీలు సేసేసిడిసి ఇపుడేమో పీయచ్చిడీ సేస్తాండాడు.

అంట్రాని తనుము కిత్తలు వొంతిని మింద చదీసీ, సడీసీ, పేదరికుము నిప్పలు ఉప్పిన్లో తడిసీ తడిసీ "గుండే మాదిగ డప్ప" లక్క మారు మోగుతాండాడు.

సెంట్రాలు ఇనువరు సిటీలో అంట్రాని ఇద్దార్తులు అందిరికీ అందగా నిలబడిడిసి, ఇనువరుసిటీలో యెదురు ల్యాకుండా యదువ పండ్లు సేస్తున్న బ్రాహ్మనువాదుము మంటలుమింద బయ్యము ల్యాకుండా ఉచ్చులు పోసిడిసినాడు.

ఇద్దార్తి నాయుకుడుగా, పరిసోదుకుడుగా, కవిగా, ఇంగా ఇంగా యన్నెన్నో లవుతారాలు యెత్తిడిసి కులుతత్తుము జుట్టుపట్టుకొని వొంగుబెట్టి గుద్దుమింద తొంతాండాడు.

నాగప్పగారి సుంద్రాజుగాడు అంటేనే బో..... తలతిక్కనాకొడుకు. ఈడు పట్టుకునీన కుందేలికి మూడేకాళ్ళు అంటాడు. పట్టుకోని కుందేలికి అస్సలు కాళ్ళేలేవు పోండ్లే అంటాడు.

బావునోళ్ళకి బలే బలుమయిన సామ్రాజ్యము సెంట్రాలు ఇనువర్సిటీలో "దళిత సాయిత్య యేదిక" పెట్టిడిసి, ఇనువరుసిటీ ఇద్దార్తులు కయితలుతో 'గుండె డప్ప' మోగించి, అంతటితో ఆళ్ళోకుంచా, "మాదిగ సాయిత్య యేదిక " పెట్టిడిసి, "సెండాల సాటింపు" కయితా సంపుట కండానొచ్చి, రాస్ట్రము మొత్తుమ్మింద ఇరుబై ఆరుమంది మాదిగ కవులు కయితలుతో "మాదిగ చైతన్నిము" కండానొచ్చి, మాదిగ సాయిత్యానికి నాటుపోసి నీరు పోసిడిసినాడు.

ఇద్దో..... ఇవ్వుడు ఈ "మాదిగోడు" కతులు బుక్కా కండానొస్తాండాడు. మల్లా మాదిగ "నవులు" కోసురుము ఈడి కలుము కండ్లో వొత్తులేసుకోని కస్టపడుతాండాడు. ఇంగా ఈని కలుము యేమేమి సేస్తాదో యేమో యెవునికి తెలుసప్పా!